ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

7-9-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 219, పేజీలు : 10+4 వెల : 6.50



జి20 సదస్సుకోసం 1.30 లక్షల మందితో బందోబస్తు 2లో

ప్రధాని భద్రత బృందం ఎస్పీజీ చీఫ్ కన్నుమూత 5లో


## ఉరి వేసుకుని కానిస్టేబుల్ ఆత్మహత్య

**ఆదోనిటౌన్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా ఆదోని టౌన్, డీయస్పీ కార్యాలయంలో 2011 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ సందీప్‌కుమార్ (32) కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం ఉదయం ఇంట్లో బెడ్ రూమ్‌లో ఫ్యాన్‌కు జంక్షన్ వైరుతో సందీప్‌కుమార్ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం హాలులో తల్లీ, కుమార్తె పడున్నారు. డాడీ అని రూములోకి కుమార్తె వెళ్లి చూడగానే ఫ్యాన్‌కు సందీప్ కుమార్ వేలాడుతున్నాడు. భార్య హేమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూటౌన్ సీఐ శ్రీనివాస నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సందీప్ కుమార్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని చెప్పారు. జీవితంపై విరక్తి చెంది క్షణికావేశంతో జంక్షన్ బాక్సు వైరుతో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఉదయం నిద్రలేచిన కుమార్తె అనూషశ్రీ గది లోకి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు వేలాడు ≫2

## వర్సిటీల్లో సిబ్బంది

# భర్తీకి చర్యలు

### 16 విశ్వవిద్యాలయాల్లో 3480 పోస్టులు ఖాళీ

### శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాలు

### 474 ప్రొఫెసర్, 859 అసోసియేట్, 2147 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల గుర్తింపు



**విజయవాడ, సెప్టెంబరు6, ప్రభాతవార్త ప్రతినిధి :** ఉన్నత విద్యారంగంలో నాణ్యతా ప్రమాణాలు పెరగాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో యుద్ధప్రాతిపదికన బోధన, బోధనేతర సిబ్బంది పోస్టుల ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని నిర్ణయించారు.బోధన సిబ్బందితో పాటు ప్రతి విశ్వవిద్యాలయంలో అడమిక్ నాన్ వేకేషన్ పోస్టులు తప్పని సరిగా ఉండాలని ఆదేశించారు. అందుకు అనుగుణంగా ఇప్పటికే ఆయన ఉన్నత విద్యా అధికార యంత్రాంగం, వివిధ విశ్వవిద్యాలయాల ఆచార్యులు,ఉపసంచాలకులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలోనే ఉన్నత విద్యాశాఖలో సిఎం జగన్మోహనరెడ్డి పలు సంస్కరణలు తీసుకుని వచ్చారు. ఇందులో భాగంగా ప్రతి విశ్వవిద్యాలయంలో ఖాళీలను గుర్తించాలని ఆదేశించారు.ఉన్నత విద్యాశాఖ, సమాచార పౌరసంబంధాల శాఖల ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి పాఠశాల విద్యతో పాటు ఉన్నత విద్యలోను సంస్కరణలు తీసుకుని రావాలని సిఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు. విశ్వవిద్యాలయాల గ్రాంట్ కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా అశాస్త్రీయంగా రేషనలైజేషన్ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంది.దాంతో పలు విశ్వవిద్యాలయాల్లో అవసరానికి మించిన సిబ్బందిని చూపించారు. యుజిసి నిబంధలకు విరుద్ధంగా యూనివర్శిటీ యూనిట్‌గా కాకుండా పాఠ్యాంశ మాధ్యం వారిగా కాకుండా రేషనలైజేషన్ జరిగిందనే ఆరోపణలు వచ్చాయి.

దీంతో పలువురు కోర్టును ఆశ్రయించారు. రేషనలైజేషన్ అనేది రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పూర్తిగా విస్మరించి జరిగిందనే ఆరోపణ ఈ సందర్భంలో ఆయా విశ్వవిద్యాలయాల బోధనా సిబ్బందిచేసారు. ఈ అంశాన్ని గమనిం ≫2

## టిటిడి బోర్డులో

# నేరచరితులున్నారా?

### వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశం




**విజయవాడ, సెప్టెంబరు 6, ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) కొత్త పాలక మండలిలో నేరచరిత్ర కలిగిన వారున్నారే అంశంపై హైకోర్టు ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది.విజయవాడకు చెందిన రైల్వే మాజీ ఉద్యోగి చింతా వెంకటేశ్వరరావు టిటిడిలో నేరచరిత్ర ఉన్నవారు సభ్యులుగా ఉండటంపై ఆక్షేపణ చేస్తూ, వారిని తొలిగించాలని కోరుతూ న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ ద్వారా హైకోర్టులో ఫిల్ దాఖలు చేసారు.ఈ కేసును హైకోర్టు విచారణకు చేపట్టింది.పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న జగ్గయ్యపేట శాసన సభ్యుడు, శాసనసభలో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను,లిక్కర్ స్కామ్‌లో నిందితుడిగా వున్న శరత్‌చంద్రా రెడ్డి, మరో స్కామ్‌లో నిందితుడిగా ఉన్న డాక్టర్ కేతన్‌లను టిటిడి సభ్యులుగా నియమించడం సరికాదని పిటీషనర్ తన ఫిల్‌లో వివరించారు.

తిరుపతి వంటి పవిత్ర దేవస్థానంలో నేరచరిత్ర ఉన్నవారు ఉండటం భక్తుల మనోభావాలకు తీవ్ర విఘాతం కలిగించే విధంగా ఉన్నాయని తెలిపారు. ఈ కేసును ఈ రోజు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి,జస్టిస్ రఘునందన్‌రావు ధర్మాసనం విచారించింది. ప్రతివాదులుగా ఉన్న దేవాదాయశాఖ కమీషనర్, తిరుమల తిరుపతి దేవస్థానం కార్య నిర్వాహణాధికారిని వివరణ కోరుతూ నోటీసులుజారీచేసింది. టిటిడి బోర్డులో నేరచరిత్ర కలిగిన వారుంటే,వివరణ ఇవ్వాలని ఆదేశించింది.ఈ కేసు తదుపరి విచారణను వచ్చే బుధవారానికి వాయిదా వేసింది.


## అగ్రిగోల్డ్ కుంభకోణంపై ఇడి చార్జిషీటు దాఖలు

2లో


## ఆయేషా మీరా హత్యకేసు

# సాక్షుల విచారణ పూర్తి

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన బి,ఫార్మసీ విద్యార్థిని అయేషా మీరా హత్య కేసులో సాక్షుల విచారణ ముగిసింది. బుధవారం సిబిఐ కార్యాలయంలో సిబిఐ ఎఎస్పీ సిఆర్ దాస్ బృందం సాక్షులను విచారించారు.అయేషా మీరా కేసు న్యాయవాది వెంకట కృష్ణ ప్రసాద్ ఈ కేసులో సాక్షిగా ఈ విచారణకు హాజరయ్యారు.,హత్య జరిగిన తరువాత ఏ టైంకు నేను హాజరు అయ్యానో సిబిఐ అధికారులు అడిగారు. అయేషా మీరా హత్య జరిగిన తరువాత నేన స్వయంగా ఇంక్వేస్ట్ రిపోర్టు రాసానన్నారు.మృతదేహంపై గాయాలు ఉన్నాయా అని సిబిఐ అధికారులు అడిగారు.అప్పటి అధికారులు ఎవ్వరు తెలుసా అని అడి ≫2



మాజీమంత్రి కాలువ శ్రీనివాసులు

## రాయదుర్గానికి మాజీమంత్రి కాల్వ

### టిడిపి అభ్యర్థిని ప్రకటించిన చంద్రబాబు

**అనంతపురం, సెప్టెంబరు 6 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురంజిల్లా పర్యటనలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఎన్నికల నగార మోగించారు. వచ్చే ఎన్నికల్లో రాయదుర్గం శాసనసభ స్థానం నుంచి మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులే టిడిపి అభ్యర్థిగా బరిలోకి దిగుతారని, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించడం విశేషం. కాలవ శ్రీనివాసులును టిడిపి అభ్యర్థిగా బరిలో దిగుతారని, టిడిపి అధినేత ప్రకటించడంతో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. కాల్వ శ్రీనివాసులు ఎంపిగా బరిలో దింపి, రాయదుర్గం నుంచి దీపక్‌రెడ్డి లేదా పూల నాగరాజు బరిలోకి దింపే అవకాశం ఉందని కొద్ది కాలంగా ప్రచారంలో ఉంది. అయితే మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మాత్రం నా విషయంలో మాబాస్ క్లారిటీతో ఉన్నారు. రాయదుర్గం నుంచి ≫2








24.5 cm డిస్ప్లేతో స్మార్ట్ మిర్రర్ మోనిటర్^




ఇల్యూమినేటెడ్ స్కఫ్ ప్లేట్^



అడ్వాన్స్డ్ ఆంబియెంట్ లైటింగ్ సిస్టమ్^




పడల్ ల్యాంప్^

for a test drive, call on 1800 315 4444. select variants available in CSD. special offers for defence personnel, government, PSU and corporate employees. for bulk enquiries, contact corpsales@renault.com

for further details, connect on renault.co.in

terms and conditions apply. *benefits up to ₹65 000/- are applicable on select variants of the BS6 step 2 range. benefits include cash up to ₹25 000/- on select variants, exchange benefits up to ₹20 000/- on select variants & loyalty cash up to ₹20 000/- on select variants. Renault Urban Night Edition is available in all models - TRIBER / KIGER / KWID - for a limited period till stocks last in a single color option - stealth black. ^accessories shown as part of the Urban Night Limited Edition are exclusive to the edition and are covered by warranty for 2 years or 50 000 km, whichever is earlier (same as the vehicle). all mentioned benefits except cash benefits shall be applicable on the Urban Night Limited edition variants. any other accessory purchased in addition to these, will be subject to standard accessory warranty of 1 year or 20 000 km. every precaution has been taken to ensure that this publication is accurate and up to date on the date it is printed. please contact your nearest dealer for the latest information. all rights are reserved. the reproduction in any format and by any means of all or part of this publication without prior written authorization from Renault is prohibited. corporate/PSU/defence personnel/government employee/professional benefits applicable on each model are basis eligibility of the customer and based on submission of required proof by the customer. for detailed offers, visit www.renault.co.in/offers. Renault India Pvt. Ltd. reserves the right at its absolute discretion to withdraw the offer, or vary any of these terms and conditions at any time without prior notice. offers may vary across variants and cities. the above mentioned offers & benefits are valid till 30th September 2023 and can be availed through Renault dealerships. Renault India Pvt. Ltd. shall not be liable for any loss or damage arising from your failure to comply or understand the offer details. in the event of any dispute, all matters shall be governed by all applicable laws of India, and court at Gurugram shall have the exclusive jurisdiction. for detailed terms and conditions, please visit www.renault.co.in

SHOWROOM: ANDHRA PRADESH: VIJAYAWADA: RENAULT Vijayawada Mob: +91 8860638606.





విదేశీ అతిథులకు ఉపయోగించే వెండి, బంగారు పాత్రలు

# జి20 సదస్సుకోసం 1.30 లక్షలమందితో బందోబస్తు

## మూడురోజులపాటు ఢిల్లీలో అన్ని స్కూళ్లు, ఆఫీసులు బంద్

## 18 కోట్లతో విదేశీ అధినేతలకోసం లిమోసిన్ అధునాతన వాహనాలు

## సదస్సు ప్రాంతంలోనే 1500 మంది ఢిల్లీ పోలీసులు

## యాంటీడ్రోన్ వ్యవస్థలు, కేంద్రీకృత హెల్ప్‌లైన్ ఏర్పాట్లు

## విదేశీ అతిథులు బసచేసే హోటళ్లవద్ద హైసెక్యూరిటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** భారత్ అధ్యక్షస్థానంలోప్రతిష్టాత్మకంగా జరుగుతున్న జి20 దేశాల సదస్సుకోసం మొత్తం 1.30 లక్షలమంది భద్రతా సిబ్బందిని నియమించారు. ఈనెల తొమ్మిది పది తేదీల్లో జరిగే ఈ సదస్సుకోసం విదేశీ నేతలు అత్యధికంగా హాజరవుతుండటంతో సదస్సును ప్రతిష్టాత్మకంగా భారత్ నిర్వహిస్తోంది. సదస్సు జరిగే ప్రాంతంలో యాంటీడ్రోన్ వ్యవస్థలను ఏర్పాటుచేసారు. ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో ఈనెల 9, 10 తేదీల్లో ఈ సదస్సు జరుగుతుంది. ఈ ఒక్కప్రాంతంలోనే 1500 మంది ఢిల్లీపోలీసులు నియమితులయ్యారు. ఢిల్లీ నగరం మొత్తం 1.30 లక్షల సెక్యూరిటీ అధికారులు పనిచేస్తారు. సదస్సులు జరిగిన రోజుల్లో అంటే 8వ తేదీనుంచి పది తేదీవరకూ ఢిల్లీలోని ప్రభుత్వ కార్యాలయాలు, రవాణా సర్వీసులు అన్నింటికీ సెలవులు ప్రకటించారు. 160 దేశీయ విమానసర్వీసులను రద్దుచేసారు. నోయిడా, ఘజియాబాద్, గురుగ్రామ్‌ప్రాంతాల్లోని కొన్ని ఆఫీసుల్లో ఉద్యోగులకు వర్క్‌ఫ్రం హోం అనుమతించారు. అగ్రరాజ్యాల అధినేతలకోసం బుల్లెట్‌ప్రూఫ్ లిమోసిన్‌లను వినియోగిస్తున్నారు. 45వేల మంది ఢిల్లీపోలీసులు, కేంద్ర బలగాలు నీలిరంగు దుస్తుల్లో కనిపిస్తారు. ఖాకీదుస్తులు వేసుకోరు. 45వేల మంది సిబ్బంది కమాండోలు కేవలం పర్సనల్ సెక్యూరిటీ అధికారులుగా వ్యవహరిస్తారు. వీరంతా అత్యధికప్రాధాన్యత కలిగిన ప్రముఖులకు భద్రతగా ఉంటారు.

భారత పౌరవిమానయానశాఖ ప్రత్యేకించి ఒక స్పెషల్ ఆపరేషన్స్ దిక్సూచీ కేంద్రాన్ని (ఒడిసి)ని ఏర్పాటుచేసింది. సెక్యూరిటీ ఏజెన్సీలతో సమన్వయంచేసుకునేందుకు ఈ ఏర్పాట్లు జరిగాయి. ఎలాంటి హెచ్చరికలు, ముప్పు,ప్రమాదం ఎదురయ్యే సంఘటనలను అయినా ఎదుర్కొనేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఎయిర్‌ఫోర్స్‌తోపాటు భారత సైన్యం ఢిల్లీపోలీసులు, పారామిలిటరీదళాలు యాంటీ డ్రోన్ వ్యవస్థలు వంటివి పనిచేస్తాయి. మొత్తం 400 మంది ఫైర్‌ఫైటర్స్‌ను సిద్ధంగా ఉంచారు. 18 కోట్లతో 20 బుల్లెట్‌ప్రూఫ్ లిమోసిన్‌లను కేంద్రం ప్రత్యేకించి ఈ సదస్సుకోసమే కొనుగోలుచేసింది. ప్రపంచ అధినేతలను స్వాగతించేందుకు ఈకార్లను వినియోగిస్తారు. ప్రభుత్వం కూడా ఇతర విదేశీ అధినేతలు తీసుకువచ్చే కార్లను ఎలాంటి ఆంక్షలు లేకుండా అనుమతించేందుకు తగు సూచనలు కూడా చేసింది. ప్రగతి మైదాన్‌లో ప్రత్యేక సెక్యూరిటీ రూమ్‌లు ఏర్పాటుచేసారు. ఐటిసి మౌర్య వంటి ఫైవ్‌స్టార్ హోటళ్లవద్దప్రత్యేక భద్రత ఏర్పాట్లుచేసారు. ఐటిసి మౌర్యలోనే యుస్ అధ్యక్షుడు జోబైడెన్ బసచేస్తారు. జి20 సదస్సుకోసం ఢిల్లీపోలీసులు డ్రెస్ రిహార్సల్స్‌కూడా నిర్వహించారు. జి20 సదస్సుకోసం కార్‌కేడ్స్‌ను ఎలా రక్షణగా వెళ్లేదీకూడా రిహార్సల్స్‌చేసారు. ఇందుకోసం ప్రత్యేక జి20 వర్చువల్ హెల్ప్‌డెస్క్‌ను కూడా ఏర్పాటుచేసారు. ఎయిర్‌పోర్టులు, రైల్వేస్టేషన్లు, బస్‌టెర్మినళ్లనుంచి ప్రయాణీకులు రాకపోకలకు వీలుగా వీరు సూచనలుచేస్తారు. ఢిల్లీప్రత్యేక కమిషనర్ మాధుప్ తివారి మాట్లాడుతూ జి20 సదస్సుకు నియమితు లయిన సిబ్బందికి సూక్ష్మస్థాయి శిక్షణ ఇచ్చామన్నారు.

# సిబ్బంది భర్తీకి చర్యలు

≫ చిన సిఎం జగన్ ఉన్నత విద్యలో విశ్వవిద్యాలయాలు,సాంకేతిక కళాశాల్లో పోస్టులపై దృష్టి పెట్టారు. వీటికి సంబంధించి అవసరమైన చర్యలు చేపట్టారు.విశ్వవిద్యాలయాల్లో యుద్ధప్రతిపాదికన శాశ్వతపోస్టుల భర్తీని చేపట్టారు. విశ్వవిద్యాలయాల్లో పని భారం,కేడర్ నిష్పత్తికి అనుగుణంగా ఫ్యాకల్టీని ప్రభుత్వం రేషనలైజెషన్ చేసింది.అందులో భాగంగానే అనంతపురం జెఎన్‌టియూ మాజీ వీసీ ప్రొఫెసర్ కె,లాల్ కిశోర్ అధ్యక్షతన అయిదుగురు సభ్యులతో సలహా కమిటీని సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ఉన్నత విద్యాశాఖ ఏర్పాటు చేసింది.ఈ కమిటీ విశ్వవిద్యాలయాల్లో అన్ని విభాగాల పనితీరును పూర్తి స్థాయిలో అధ్యయనం చేసింది. యూజీసీ నిబంధనల ప్రకారం ఉండాల్సిన పోస్టులపై గైడ్‌లైన్స్ రూపొందించింది. విశ్వవిద్యాలయాలతో చర్చలు జరిపిన తరువాత ఆయా విభాగాల వారిగా పోస్టులకు సంబంధించి రేషనలైజేషన్ నివేదికను రూపొందించింది.

ఇవన్నీ గమనించిన సిఎం జగన్ యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్(యూజీసీ) నిబంధనలకు అనుగుణంగా వర్శిటీల్లోని ప్రతి డిపార్ట్‌మెంట్‌లో ఒక ప్రొఫెసర్,రెండు అసోషియేట్, నాలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఉండేలా యూఫిఫార్మల్ రేషనలైజెషన్ చేయాలని ఆదేశించారు.అధ్యయన కమిటీ నివేదిక ఉన్నత విద్యాశాఖ 16 వర్శిటీల్లో 3,480 పోస్టులను గుర్తించింది.ఇందులో 474 ప్రొఫెసర్,859 అసోషియేట్ ప్రొపెసర్, 2,147 అసిస్టెంట్ ప్రొపెసర్ పోస్టులు గుర్తించారు.రాష్ట్రంలోని వర్శిటీల్లో పోస్టులతో పాటుగా ట్రిపుల్ ఐటీల్లోని 660 పోస్టులను అంటే ప్రొపెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు,అసిస్టెంట్ ప్రొపెసర్, లెక్చరరు పోస్టులన భర్తీని ఒకే రిక్రూట్‌మెంట్లో చేట్టాలన్న సీఎం ఆదేశాలను అనుసరించి ఆ పోస్టులన్ని మంజూరు చేయాలని ఉన్నత విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది.వాటి భర్తీకి ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలోనే ప్రత్యేక పోర్టల్ వర్శిటీల వారీగా నోటిఫికేషన్లు జారీ అవుతాయి. అభ్యర్థులు వాటిని చూసుకొని నచ్చిన వాటికి పోర్టల్ ద్వారానే దరఖాస్తు చేసుకోవచ్చు. తద్వారా సమయం ఆదాతో పాటు దరఖాస్తు రుసుము తగ్గుతుంది. విశ్వవిద్యాల యాల్లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న వారికి ఏడాదికి ఒక మార్కు చొప్పున గరిష్టంగా 10 మార్కుల వెయిటేజీని ప్రభుత్వం కల్పిస్తోంది. గతప్రభుత్వ హాయంలో రేషనలైజేషన్‌లో చోటు చేస్తున్న విధానాలను సిఎం జగన్ ప్రభుత్వం సరిచేసింది.

# అగ్రిగోల్డ్ కుంభకోణంపై ఇడి చార్జిషీటు దాఖలు

**విజయవాడ, సెప్టెంబరు6, ప్రభాతవార్తప్రతినిధి:** అగ్రిగోల్డ్ కుంభకోణంపై ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాఖలు చేసింది.అగ్రిగోల్డు ప్రమోటర్లు ఏవీ రామారావు, శేషునారాయణరావు, హేమసుందర వర ప్రసాద్ పేర్లను చార్జీషీటులో చేర్చింది. అగ్రిగోల్డు ఫామ్ ఎస్టేట్స్ సహా 11 అనుబంధ కంపేనీలపై ఇడి చార్జ్‌షీట్ దాఖలు చేసింది.ఇడి దాఖలు చేసిన చార్జీషీట్‌ను నాంపల్లి ఎంఎస్‌జె కోర్టు విచారణకు స్వీకరించింది. అక్టోబరు3న కోర్టుకు హాజరు కావాలని అగ్రిగోల్డు ప్రమోటర్లు,కంపెనీలు ప్రతినిధులకు కోర్టు సమన్లు జారీ చేసింది.32లక్షల మంది డిపాజిటుర్లను రూ.6,380 కోట్ల మేర మోసం చేసినట్లుగా అగ్రిగోల్డుపై అభియోగాలు దాఖలయ్యాయి.ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే రూ.4,141 కోట్ల మేర ఆస్తులను ఈడీ అటాచ్‌హ చేసింది.

# సాక్షుల విచారణ పూర్తి

≫ గారు. అయేషా మీరా కుటుంబ సభ్యులకు తనకు ఉన్న పరిచయాలు గురించి అడిగారు. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేయాలని విచారణకు వచ్చిన ప్రతిసారీ అడుగుతున్నా, విచారణ చేస్తున్నాం అని చెప్పారు తప్పించి అరెస్ట్ చేసిన పరిస్థితులు లేవన్నారు.

హత్య జరిగి 15 ఏళ్లు అవుతుంది, తమకు న్యాయం చేయాలని కుటుంబసభ్యులు కోరుతున్నారన్నారు. సిబిఐ అధికారులు న్యాయంచేస్తారని తాము భావిస్తున్నామన్నారు.2007 డిసెంబరులో ఇబ్రహింపట్టణంలో ఓ హాస్టల్‌లో హత్య అనంతరం అయేషామీరా హత్యకు గురయింది.ఈ కేసులో పోలీసులు నందిగామ (అనాసాగరం)కు చెందిన పిడతల సత్యంబాబును నిందితునిగా అభియోగించారు.

పోలీసుల అభియోగాలు విజయవాడ కోర్టు నిర్ధారించి అతని జీవితకాల ఖైదును విధించింది.అయితే దాదాపు ఏడేళ్ల అనంతరం ఈ కేసును హైకోర్టు కొట్టేసింది.సత్యంబాబును నిర్దోషిగా తెల్చింది.ఈ పరిణామాల నడుమ ఈ కేసు విచారణను సిబిఐకి ఎపి ప్రభుత్వం అప్పగించింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:06/09/23

DAY - SINGAM SERIES Dr No:203
1st Prize Rs.100000/- 391205
2nd Prize Rs.7000/- 21778
3rd Prize Rs.3500/-
07857 24279 28063 57547 65636
78746 82709 84574 97494 99173
4th Prize Rs.200/-
1421 1680 3860 4510 6235 6369 6989
7340 7859 9809
5th Prize Rs.100/-
0610 1713 2845 5282 5695 6305 7944
8565 8652 9276
6th Prize Rs.50/-
0057 1787 2997 4930 6361 7989 9104
0319 1981 3127 4950 6395 8145 9165
0425 2212 3132 5005 6487 8197 9167
0518 2246 3230 5078 6539 8237 9174
0766 2350 3408 5183 6620 8239 9304
0780 2412 3527 5240 6878 8246 9316
0870 2477 3876 5440 7281 8398 9320
1026 2492 4011 5467 7294 8733 9426
1167 2567 4305 5541 7531 8735 9721
1237 2645 4474 5610 7584 8799 9979
1499 2839 4546 5824 7613 8892
1558 2913 4573 6117 7622 8926
1619 2924 4647 6183 7823 9053
1715 2938 4667 6264 7878 9061
1764 2944 4906 6317 7924 9090

DAY - KUIL SERIES Dr No:203
1st Prize Rs.100000/- 576816
2nd Prize Rs.7000/- 92790
3rd Prize Rs.3500/-
03467 08775 09621 52505 78992
80509 84767 96178 97007 97617
4th Prize Rs.200/-
0901 2498 3342 5018 5390 5979 6430
6722 8950 9426
5th Prize Rs.100/-
2679 3046 4055 4700 5635 5895 7220
8434 8547 9463
6th Prize Rs.50/-
0072 0992 2784 4285 5555 7477 9292
0142 1234 2812 4293 5653 7509 9343
0151 1239 3011 4389 5729 7596 9346
0158 1332 3030 4441 5787 7761 9352
0208 1485 3294 4580 5844 8015 9450
0264 1628 3388 4635 6014 8035 9462
0344 1659 3534 4643 6062 8078 9699
0401 1787 3879 4976 6244 8198 9796
0589 1834 3922 5047 6386 8346 9924
0741 2089 4007 5071 6610 8355 9954
0762 2200 4091 5078 6676 8416
0854 2260 4149 5338 6946 8419
0877 2335 4164 5407 7034 9220
0900 2620 4278 5475 7096 9223
0944 2692 4284 5537 7360 9243

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:06/09/23

DAY - ROSA SERIES Dr No:203
1st Prize Rs.100000/- 781832
2nd Prize Rs.7000/- 70394
3rd Prize Rs.3500/-
14344 14563 25163 27028 58071
63373 69156 70499 94884 97923
4th Prize Rs.200/-
0180 0664 0743 1687 1690 4041 7632
8154 8540 9941
5th Prize Rs.100/-
0170 3660 3790 4507 5017 6084 6425
6516 6954 7787
6th Prize Rs.50/-
0077 1372 2348 3928 5681 7345 9089
0088 1465 2513 4154 5720 7590 9216
0219 1508 2718 4294 5816 7792 9243
0246 1570 2990 4297 5876 7836 9329
0632 1649 2997 4325 6137 7877 9607
0818 1651 3028 4418 6164 7905 9755
0827 1674 3055 4466 6255 8096 9781
0852 1689 3059 4667 6374 8115 9858
0923 1847 3091 5116 6585 8226 9965
0928 2113 3136 5146 6596 8537 9985
0948 2197 3279 5249 6599 8810
1043 2257 3292 5362 6615 8874
1186 2259 3384 5515 7069 8935
1216 2265 3697 5574 7117 9074
1224 2274 3723 5620 7140 9087

DAY - DEAR SERIES Dr No:203
1st Prize Rs.100000/- 158400
2nd Prize Rs.7000/- 92377
3rd Prize Rs.3500/-
08302 13515 21149 28314 28922
35053 46695 69573 76699 98856
4th Prize Rs.200/-
0666 2172 2246 3996 5525 6387 8029
8095 8331 8466
5th Prize Rs.100/-
0343 1562 2083 2478 2983 3246 3896
4654 6549 9291
6th Prize Rs.50/-
0050 1734 2889 3670 5791 7393 9370
0068 1971 2954 4111 5858 7507 9401
0149 2075 2961 4669 5867 7582 9422
0420 2225 3156 4901 5971 7696 9442
0499 2278 3160 4952 6214 7745 9489
0781 2364 3211 4958 6349 7838 9704
0833 2498 3218 4966 6379 7943 9758
0960 2607 3248 4985 6381 8172 9810
1122 2608 3391 5122 6530 8277 9837
1239 2630 3422 5173 6792 8295 9912
1337 2764 3551 5477 7144 8407
1457 2806 3592 5504 7202 8659
1495 2852 3621 5631 7236 8808
1505 2864 3636 5665 7316 8910
1598 2876 3646 5726 7346 8987

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:06/09/23

DAY - THANGAM SERIES Dr No:203
1st Prize Rs.100000/- 213999
2nd Prize Rs.7000/- 80131
3rd Prize Rs.3500/-
01347 05683 13058 29512 40193
48501 55897 60601 98177 99671
4th Prize Rs.200/-
1580 1956 3680 7383 7522 7546 7718
8535 8838 9989
5th Prize Rs.100/-
0783 1043 1340 4129 4274 4680 5567
7009 7520 7560
6th Prize Rs.50/-
0116 1724 2926 4046 6046 7292 9085
0148 1765 2950 4116 6141 7481 9210
0160 1770 3131 4198 6225 7497 9241
0191 1841 3258 4228 6260 7529 9243
0330 1855 3393 4557 6297 7629 9294
0375 2011 3436 4606 6395 7737 9653
0513 2114 3441 4702 6461 7746 9695
0656 2281 3493 5046 6501 7793 9750
0670 2284 3546 5474 6648 7962 9779
0727 2537 3656 5483 6754 8649 9973
0855 2619 3715 5499 6802 8835
1180 2667 3785 5533 6822 8893
1328 2676 3803 5563 6831 8952
1488 2756 3925 5686 6882 8970
1505 2868 4044 6044 7198 8984

DAY - VAIRAM SERIES Dr No:62
1st Prize Rs.50000/- 965463
2nd Prize Rs.7000/- 34344
3rd Prize Rs.3500/-
01571 02668 20007 31124 34132
37303 55297 61539 67376 89872
4th Prize Rs.200/-
0720 1518 4116 5141 5181 5585 6341
8626 8673 9955
5th Prize Rs.100/-
0336 2509 3953 4227 4707 5100 6600
6972 8238 8430
6th Prize Rs.50/-
0029 1278 3529 4627 5819 7226 8611
0039 1495 3539 4786 5883 7397 8701
0059 1585 3577 4806 6203 7484 8788
0198 1593 3723 4863 6307 7505 8807
0249 1778 3743 4946 6349 7584 8843
0348 1853 3794 5174 6523 7627 9386
0376 2346 3835 5405 6666 7692 9423
0409 2650 3855 5413 6849 7789 9452
0570 2672 3884 5487 6982 8000 9734
0590 2903 3907 5499 6988 8064 9954
0793 2918 3936 5558 7006 8141
0946 3066 3989 5568 7111 8152
0967 3082 4031 5600 7177 8167
1031 3222 4484 5696 7180 8448
1274 3496 4598 5738 7201 8484

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:06/09/23

DAY - NALLANERAM SERIES Dr No:203
1st Prize Rs.50000/- 647739
2nd Prize Rs.7000/- 96236
3rd Prize Rs.3500/-
00060 08099 23457 28343 49675
50388 77242 81848 85601 92312
4th Prize Rs.200/-
0088 0453 0555 1365 1793 3763 4930
6665 9737 9958
5th Prize Rs.100/-
0474 0567 1716 5042 6002 6060 6938
8891 9605 9870
6th Prize Rs.50/-
0006 1593 3344 4795 6358 7884 8930
0048 1623 3352 4926 6359 7970 9086
0080 1630 3416 5249 6379 8090 9091
0273 2047 3424 5256 6589 8184 9274
0506 2082 3482 5294 6763 8197 9278
0709 2085 3582 5303 6944 8206 9286
0822 2141 3639 5313 7075 8375 9329
1058 2233 3695 5396 7130 8412 9620
1073 2236 3947 5726 7179 8568 9623
1303 2416 4145 5900 7220 8581 9846
1361 2660 4171 5923 7246 8655
1397 2704 4486 5954 7396 8690
1399 2916 4537 6253 7437 8699
1486 2986 4769 6293 7438 8832
1580 3171 4788 6353 7568 8889

DAY - MANI SERIES Dr No:62
1st Prize Rs.50000/- 913740
2nd Prize Rs.7000/- 29060
3rd Prize Rs.3500/-
05218 09797 19752 26683 28753
42725 64764 68206 83213 85233
4th Prize Rs.200/-
0223 1386 1622 1853 2266 2643 4392
4942 6347 7625
5th Prize Rs.100/-
1305 3357 3458 3531 3590 3622 3947
5792 6621 8848
6th Prize Rs.50/-
0037 1823 2977 3969 5306 6537 8392
0130 1898 2994 4035 5512 6657 8560
0410 1955 3139 4136 5637 6658 8854
0513 1972 3187 4223 5648 6839 8920
0580 1999 3245 4231 5683 7002 9079
0713 2036 3320 4249 5709 7074 9388
0772 2096 3397 4281 5717 7279 9584
1160 2342 3513 4391 5822 7288 9597
1206 2360 3565 4857 5827 7548 9625
1337 2396 3642 4865 5846 7684 9869
1406 2550 3648 5056 5910 7689
1410 2711 3660 5229 5955 7782
1631 2834 3853 5239 6107 7873
1764 2880 3856 5253 6500 8028
1811 2920 3938 5271 6505 8072

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:06/09/23

DAY - KUMARAN SERIES Dr No:203
1st Prize Rs.50000/- 285211
2nd Prize Rs.7000/- 75340
3rd Prize Rs.3500/-
12358 13951 50368 50885 54586
58442 69613 73034 94671 94851
4th Prize Rs.200/-
1324 1752 2918 4275 5779 6191 6422
7186 9280 9522
5th Prize Rs.100/-
0510 1744 2750 5793 6535 6779 7330
8208 8270 9359
6th Prize Rs.50/-
0080 1657 3374 4172 6349 7341 9344
0113 1962 3457 4304 6390 7369 9394
0243 1985 3481 4496 6459 7690 9421
0250 1993 3488 4653 6585 7805 9433
0355 2033 3627 4805 6612 7824 9561
0363 2188 3728 5053 6714 7932 9565
0434 2386 3756 5194 6753 8205 9640
0614 2414 3844 5232 6828 8264 9772
0763 2630 3859 5602 6868 8364 9821
0984 2655 3949 5746 6888 8528 9906
1082 2664 3957 5817 6970 8653
1106 2768 3970 5950 6991 8719
1175 2842 3992 6193 7022 8976
1346 3138 4009 6271 7052 9155
1560 3334 4097 6300 7164 9250

DAY - VISHNU SERIES Dr No:203
1st Prize Rs.50000/- 146124
2nd Prize Rs.7000/- 35720
3rd Prize Rs.3500/-
00531 13953 19313 20338 47815
48031 57403 73744 81833 93169
4th Prize Rs.200/-
1714 2464 3184 4138 4511 5020 7247
7703 8323 8473
5th Prize Rs.100/-
0064 0941 5239 5373 5714 5832 6597
8290 8515 8914
6th Prize Rs.50/-
0040 1834 3121 4208 5300 6803 8934
0093 1875 3288 4209 5545 6902 8965
0103 1900 3314 4225 5574 7143 9069
0184 1907 3350 4259 5656 7181 9156
0323 1966 3373 4289 5660 7215 9295
0735 2135 3383 4493 5711 7375 9435
0749 2235 3432 4513 5770 7729 9584
0812 2316 3639 4523 5824 7761 9716
1060 2340 3846 4814 5905 8338 9744
1066 2408 3869 4843 5973 8419 9872
1093 2426 3922 4858 5998 8454
1318 2452 3941 4860 6150 8458
1331 2658 3946 5070 6362 8578
1598 2873 4177 5081 6789 8644
1774 3073 4202 5240 6796 8679

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:06/09/23

SWARNALAXMI SERIES Dr No:203
1st Prize Rs.50000/- 281105
2nd Prize Rs.7000/- 57449
3rd Prize Rs.3500/-
13735 24611 35525 46401 57835
68638 79106 79240 81529 92321
4th Prize Rs.200/-
0191 0627 0734 2966 3437 5456 6134
7744 7968 9536
5th Prize Rs.100/-
2641 3413 3709 4143 4718 5228 5849
6271 7916 9639
6th Prize Rs.50/-
0003 1062 3036 4745 5594 7283 8694
0009 1133 3115 4769 5697 7285 8786
0115 1379 3222 4790 5934 7343 8866
0164 1416 3339 4819 6154 7583 9137
0187 1509 3424 4917 6162 7597 9204
0285 1685 3457 4962 6337 7989 9408
0358 1981 3869 5083 6371 8011 9588
0491 2060 3908 5126 6424 8031 9611
0544 2114 4020 5138 6425 8047 9930
0580 2176 4222 5208 6742 8084 9938
0817 2220 4356 5340 6771 8149
0844 2270 4357 5369 6855 8186
0955 2387 4691 5500 6876 8366
0976 2764 4710 5562 7025 8378
1027 2982 4728 5589 7223 8448

DAY - LION SERIES Dr No:62
1st Prize Rs.50000/- 612717
2nd Prize Rs.7000/- 45969
3rd Prize Rs.3500/-
12266 23362 34727 45255 56324
67452 78414 89739 91392 91808
4th Prize Rs.200/-
0387 1441 3268 3861 4533 5577 8411
8459 8688 8814
5th Prize Rs.100/-
0118 0396 0664 4453 4844 5082 7365
7774 9304 9443
6th Prize Rs.50/-
0070 1217 3100 5001 6320 7786 8964
0099 1408 3157 5340 6365 7796 9103
0125 1486 3487 5498 6392 7825 9129
0266 1536 3800 5545 6552 7984 9136
0277 1763 3803 5661 6689 8073 9180
0284 2047 3922 5728 7114 8091 9474
0378 2092 4069 5776 7172 8242 9634
0718 2218 4148 5784 7200 8367 9645
0759 2305 4172 5910 7444 8383 9875
0942 2435 4345 5926 7497 8428 9925
0992 2690 4580 5928 7562 8566
0998 2701 4722 6179 7627 8642
1103 3010 4761 6182 7665 8793
1159 3071 4771 6276 7702 8863
1206 3080 4975 6287 7767 8937

# మరో 3 రోజులు భారీ వర్షాలు

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో వర్షాలు కొనసాగుతున్నాయి.పలు జిల్లాలో సామాన్యస్థాయి వానలు నుంచి భారీ వర్షాలు కురిసాయి.కొన్ని ప్రాంతాల్లో ముసురు వాతావరణం కొనసాగింది.పలు ప్రాంతాల్లో వాగులు, వంకలు, ఉపనదులు పరవళ్లు తొక్కుతున్నాయి. కృష్ణా,గోదావరి నదులకు భారీగానే వర్షపు నీరు చేరుతుంది. చెరువుల అలుగు బారుతున్నాయి. బంగాళా ఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వానలు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో జన జీవనానికి ఇబ్బంది కలిగిస్తున్నాయి.అనంతర పరిణామాల్లో నిన్న బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం దక్షిణఒడిశా, ఉత్తరాంధ్రతీరాల నడుమ బుధవారం క్రమంగా బలహీనపడుతుందని వాతావరణ శాఖ తెలిపింది,అల్పపీడన అనుబంధ ఉపరితల ఆవర్తనం ఫలితంగా దక్షిణ అంతర్గత ఒడిస్సా,సరిహద్దు ప్రాంతాల్లో సముద్ర మట్టం నుంచి 7.6 కిమీ ఎత్తువరకు విస్తరించి,నైరుతి వైపుకు వంగి ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వాయవ్య బంగాళా ఖాతా నుంచి తెలంగాణా వరకు ఒక ద్రోణి కొనసాగుతుందని తెలిపారు.దీంతో రాగల 72 గంటల పాటు(మూడురోజులు) కోస్తా, రాయలసీమల్లో అనేక చోట్ల వర్షాలు,అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనావేసింది.

వాతావరణంలో చోటు చేసుకున్న ఈ ప్రభావంతో తేలికపాటినుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది,30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని తెలిపింది.రాష్ట్రంలో నేడు వానలు కురుస్తూనే ఉన్నాయి.కొని ్న చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడ్డాయి.అల్పపీడన ప్రభావంతో విజయనగరం, అల్లూరిసీతరామరాజు, పార్వతిపురం మన్యం,కాకినాడ జిల్లా వర్షాలు భారీగా కురుస్తున్నాయి.విజయనగరం జిల్లా బాదంగి మండలంలో 139మిమీ వర్షపాతం నమోదైంది.

అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం 70.25 మి.మీ,శ్రీకాకుళం జిల్లా లావేరు మండలంలో 69.5 మిమీ వర్షపాతం నమోదైంది. విజయవాడ, పరిసర పట్టణాలు, గ్రామాల్లో ఎడతెరిపిలేని వాన జనజీవనానికి తీవ్రఇబ్బందిని కలిగించింది. విజయవాడలో వాన బీభత్సవాన్ని మూడు రోజులుగా సృష్టిస్తుంది.ఈ వాన జల్లుగా ఆరంభమై ఒక్కసారి భారీవర్షంగా మారుతుం డటంతో ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది.జాతీయ రహదారులపై వాన నీరు భారీగా వచ్చి చేరడంతో వాహనాలు రాకపోకలకు కొంత ఇబ్బంది కలిగింది. కరెన్సీనగర్, క్రీస్తు రాజు పేట సమీపాల్లోను, జిజిహెచ్ నుంచి గుణదల వైపుకు వచ్చేదారుల్లోను. కార్ల్‌మార్క్స్,మహాత్మాగాంధీరోడ్డపై కొన్ని క్రాస్‌ల వద్ద వాన నీరు చేరింది.దీంతో వాహనదారులు, కీలకంగా టూవీలర్లుల చోదకులు ఇబ్బంది పడ్డారు. కొన్ని చోట్ల భారీవానలకు డ్రైయిన్లు పొంగాయి. గుంటూరు.రాజమం డ్రి,కాకినాడ, భీమవరం ఏలూరు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం,కర్నూలు.ఒంగోలు.తిరుపతి,మచిలీపట్టణ ం,భీమవరం నగరాలపై చిన్నపాటి జల్లుల నుంచి భారీ స్థాయిలో వాన ప్రభావం కన్పించింది. గుంటూరు జిల్లాల్లోని వివిధ ప్రాంతాలను వాన ము ంచెత్తింది. నగర ంలోని రోడ్లు జలమయమ య్యాయి, పల్లపు ప్రాంతాల్లోని కాలనీల్లోకి నీరు చేరింది. వాగులు పొంగిపొర్లాయి. కొన్ని చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.కోస్తా జిల్లాల్లోను వాన ప్రభావం కన్పిస్తుంది.

# కానిస్టేబుల్ ఆత్మహత్య

≫ తున్న దృశ్యాన్ని చూసి తల్లికి చెప్పిందన్నారు. ఈ విషయం తెలుసుకుని సంఘటనా స్థలానికి వెళ్లి, మృతదేహాన్ని ఫ్యాన్ నుంచి తీసి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించడం జరిగిందన్నరు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

**మృతదేహం సొంతూరుకు తరలింపు**

సందీప్‌కుమార్ స్వగ్రామమైన ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలం గుమ్మనూరు గ్రామానికి అంత్యక్రియల నిమిత్తం అంబులెన్స్‌లో తరలించారు.

**పోలీసులే దగ్గరుండి....**

ఆత్మహత్య చేసుకున్న సందీప్‌కుమార్ విషయాన్ని తెలుసుకున్న డీయస్పీ శివనారాయణస్వామి, సీఐలు విక్రమసింహా, శ్రీనివాసనాయక్, ఎస్ఐ చంద్ర, సిబ్బంది లక్ష్మణ్, విష్ణు తదితర పోలీసులు వెంటనే కానిస్టేబుల్ ఇంటికి చేరుకున్నారు. ఫ్యాన్‌కు వేలాడుతున్న దృశ్యాన్ని చూసి ఆశ్చర్యపోయారు. వెంటనే మృతదేహాన్ని కిందకు దింపి, అంబులెన్స్‌లో పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అదేవిధంగా సొంతూరుకు మృతదేహాన్ని తరలించేందుకు దగ్గరుండి చర్యలు తీసుకున్నారు. విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేసి అనారోగ్యం కారణంగా క్షణికావేశంలో సందీప్‌కుమార్ ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమని పోలీసులు వాపోయారు.

# రాయదుర్గానికి మాజీమంత్రి కాల్వ

≫ బరిలోకి దిగేది నేనే అంటూ చెబుతూ వచ్చారు. బుధవారం రాయదుర్గం పర్యటనలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అధికారికంగా కాలవ శ్రీనివాసులు పేరు ప్రకటించారు. ఎన్నో ఏళ్ల పాత్రికేయ వృత్తిలో కొనసాగిన కాలవ శ్రీనివాసులు 1999 లోక్ సభ ఎన్నికల్లో అనంతపురం పార్లమెంట్ నుంచి టిడిపి అభ్యర్థిగా బరిలో దిగారు. జిల్లా రాజకీయాల్లో ఉద్దండుడిగా గుర్తింపు ఉన్న అనంత వెంకటరామిరెడ్డిని కాంగ్రెస్ అభ్యర్థిగా అనంతపురం లోక్ సభ ఎన్నికల్లో ఆ ఎన్నికల్లో బరిలో నిలిచారు. ఎవరూ ఊహించని విధంగా 1999 ఎన్నికల్లో అనంత వెంకటరామిరెడ్డిపై కాలవ శ్రీనివాసులు గెలిచి అప్పట్లో సంచలనం సృష్టించారు. ఆ తర్వాత 2004 ఎంపి ఎన్నికల్లో అనంత వెంకటరామిరెడ్డి చేతిలో కాలవ శ్రీనివాసులు ఓడిపోయారు. 2014 ఎన్నికల్లో రాయదుర్గం శాసనసభ స్థానం నుంచి కాలవ శ్రీనివాసులు టిడిపి అభ్యర్థిగాపోటీ చేసి విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగిన కాపు రామచంద్రారెడ్డిని ఓడించి టిడిపి ప్రభుత్వంలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రిగా పని చేశారు. టిడిపిలో ఒకవైపు పొలిట్‌బ్యూరో మెంబర్‌గా పని చేస్తూ, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వంలో కీలకంగా పని చేసి చంద్రబాబుకు దగ్గరయ్యారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో రాయదుర్గం స్థానంలో టిడిపి అభ్యర్థిగా బరిలో దిగిన కాలవ శ్రీనివాసులును వైఎస్సార్సీ అభ్యర్థి కాపు రామచంద్రారెడ్డి గెలుపొందారు. 2019 ఎన్నికల్లో వైఎస్సార్సీ హవాలో కాలవ కూడా ఓడిపోయారు. రాబోయే 2024 ఎన్నికల్లో రాయదుర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా కాలవ శ్రీనివాసులు బరిలో దిగి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి లేదా మాజీ ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి బరిలో దిగే అవకాశం ఉంది. వైఎస్సార్సీ తరుపున ఎవరిని బరిలో దింపుతారన్నది స్పష్టత రావాల్సి ఉంది.

## వారం - వర్జ్యం

**7-9-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, నిజ శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పుబ్బ
అష్టమి రా.07-23; రోహిణి మ.02-40
వర్జ్యం ఉ.06-32 ల 08-09
తిరిగి వర్జ్యం రా.08-28 ల 10-07
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించడం మంచిది.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ధన లాభం. వ్యాపారులకు పోటీ అధికం.

**మిథునం:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కర్కాటకం:** విద్యార్థులకు విజయం లభిస్తుంది. ఉన్నతాధికారం లభిస్తుంది.

**సింహం:** బంధు, మిత్రులతో ఉత్సాహంగా గడుపుతారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కన్య:** రుణాలు చేయాల్సి వస్తుంది. కుటుంబంలో ప్రతికూలతలుంటాయి.

**తుల:** కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**వృశ్చికం:** వృత్తి వ్యాపారులకు పోటీ ఉంటుంది. విద్యార్థులకు విజయం.

**ధనుస్సు:** బంధు, మిత్రులతో ఉత్సాహంగా గడుపుతారు. ఆలయాలు సందర్శిస్తారు.

**మకరం:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం:** ప్రయాణం లాభిస్తుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మీనం:** ఆరోగ్య సమస్యలు ఉంటాయి. వ్యాపారులకు శ్రమ అధికంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# భక్తుల మధ్య బ్రహ్మోత్సవాలు



## 18నుండి26వరకు మాడవీధుల్లో వాహనసేవలు

## తొలిరోజునే పట్టువస్త్రాలు అందించనున్న సిఎం

## సామాన్యభక్తుల దర్శనాలకే ప్రాధాన్యత !

**పి.పద్మనాభమ్/తిరుమల**

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఈ ఏడాది జరగనున్న రెండు బ్రహ్మోత్సవాల్లో సెప్టెంబర్ 18నుండి 26వతేదీ వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు కొండ ముస్తాబవుతోంది. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, అలంకరణలు, భక్తులకు సకల సౌకర్యాల కల్పన పనులు జోరుగా సాగుతున్నాయి. దేవుని ఆశీస్సులతో ఈ ఏడాది వాహనసేవలను ఆలయమాఢవీధుల్లో భక్తుల మధ్య నిర్వహించనున్నారు. ఏడుకొండలస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు, కైంకర్యాలు జరుగుతుంటాయి. వీటిల్లో సంవత్సరానికోసారి జరిగే తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత వుంది. సాక్షాత్తు బ్రహ్మదేవుడే కలియుగానికి విచ్చేసి దేవదేవునికి ఉత్సవాలు నిర్వహిస్తాడని ప్రతీతి. భక్తులు కూడా లక్షలాదిమంది ఈ తొమ్మిదిరోజులు తిరుమలలోనే వుండి తమ ఇష్టదైవం వాహన సేవల్లో పాల్గొంటూ ముక్తికోసం తపిస్తుంటారు. ఈ ఏడాది అధికమాసం రావడంతో తిరుమలేశునికి రెండు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.

బ్రహ్మోత్సవాల నిర్వహణ విషయంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని తిరుపతి జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని విజయవంతంగా భక్తుల నడుమ బ్రహ్మోత్సవాలను వైభవంగా జరిపించేలా ప్రణాళికలు రూపొందించారు. పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశముంది. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేశారు. సామాన్యభక్తులకు ఎక్కువగా దర్శనసమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తొలిరోజు సెప్టెంబర్ 18వతేదీ సోమవారం సాయంత్రం ధ్వజారోహణంరోజునే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుమలకు చేరుకుంటారు. అదేరోజు సాయంత్రం రాష్ట్రప్రభుత్వం తరపున వెంకన్నకు పట్టువస్త్రాలు సమర్పింస్తారు. బ్రహ్మోత్సవాల్లో పూర్తిగా సర్వదర్శనం మాత్రమే ఉంటుంది. శ్రీవాణి ట్రస్టు దాతలకు, ఇతర ట్రస్టుల దాతలకు దర్శన టిక్కెట్లు రద్దుచేశారు. భక్తుల రద్దీకి తగ్గట్లు లడ్డూలు బఫర్ స్టాక్ ఉంచుతున్నారు. భద్రత పరంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, వాహనాల పార్కింగ్‌కు అసౌకర్యం కలగకుండా పోలీసులతో సమన్వయంతో ఏర్పాట్లు చేపడుతున్నారు. అలాగే అక్టోబర్ 15వతేదీ నుంచి 23వతేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు.

**18న సాయంత్రం తిరుమలకు సిఎం జగన్:**

శ్రీవేంకటేశ్వరస్వామికి తొమ్మిదిరోజులపాటు జరగనున్న సాలకట్ల బ్రహ్మోత్సవాలకు 17వతేదీ సాయంత్రం అంకురార్పణం, 18న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారు. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు జరిపిస్తారు. తొలివాహనసేవగా 18వతేదీ రాత్రి పెద్దశేషవాహన సేవ మొదలవుతుంది. తొలిరోజునే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తిరుమలకు చేరుకుని, స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాల సమయంలో ఆ తొమ్మిదిరోజులు సెప్టెంబర్ 18నుండి 26వతేదీ వరకు, అక్టోబర్ 15నుండి 23వరకు అష్టదళపాదపద్మారాధన, తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది. ముందస్తుగా ఆర్జిత బ్రహ్మోత్సవం సేవా టిక్కెట్లు బుక్‌చేసుకున్న భక్తులను నిర్ధేశిత వాహనసేవకు మాత్రమే అనుమతినిస్తారు.

**సెప్టెంబరు 18నుండి పెరటాసి శనివారాలు:**

ఏడుకొండలవాడికి అత్యంత పవిత్రమైన పెరటాసి మాసం కూడా సాలకట్లబ్రహ్మోత్సవాలు జరిగే సెప్టెంబర్‌నెలలోనే రావడంతో తమిళభక్తులతోబాటు తెలుగురాష్ట్రాలు, కర్నాటక, ఉత్తరభారతదేశం నుండి భక్తులు భారీగా తిరుమలకు చేరుకునే అవకాశం ఉంది. సెప్టెంబర్ 18వతేదీ పెరటాసి మాసం ఆరంభమైతే 23వతేదీ తొలి శనివారం, 30వతేదీ రెండవ శనివారం, అక్టోబర్ 7వతేదీ మూడవవారం, 14వతేదీ నాల్గవవారంతో ముగుస్తుంది.

**వాహనసేవల వివరాలు:**

| | తేదీ | ఉదయం | రాత్రి |
|---|---|---|---|
| 18 | సోమవారం | ధ్వజారోహణం | పెద్దశేషవాహనం |
| 19 | మంగళవారం | చిన్నశేషవాహనం | హంస వాహనం |
| 20 | బుధవారం | సింహవాహనం | ముత్యపుపందిరివాహనం |
| 21 | గురువారం | కల్పవృక్షవాహనం | సర్వభూ పాలవాహనం |
| 22 | శుక్రవారం | మోహనీఅవతారం | గరుడవాహనం |
| 23 | శనివారం | హనుమంతవాహనం, స్వర్ణరథం | గజవాహనం |
| 24 | ఆదివారం | సూర్యప్రభవాహనం | చంద్రప్రభ వాహనం |
| 25 | సోమవారం | రథోత్సవం | అశ్వవాహనం |
| 26 | మంగళవారం | పల్లకీఉత్సవం, చక్రస్నానం | ధ్వజావరోహణం |



## విజయవాడ రైల్వేస్టేషన్‌కు అరుదైన గుర్తింపు

### ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ద్వారా హరిత రైల్వే స్టేషన్‌గా గుర్తింపు

### అత్యున్నత ప్లాటినం రేటింగ్ సర్టిఫికేషన్

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ రైల్వే స్టేషన్‌కు జాతీయస్థాయిలో అత్యున్నత గుర్తింపు లభించింది. ఇప్పటి వరకు గోల్డ్ రేటింగ్‌లో ఉన్న విజయవాడ రైల్వే స్టేషన్ ఇప్పుడు అరుదైన ప్లాటినం రేటింగ్ సర్టిఫికేషన్ పొందింది. దేశంలో అత్యుత్తమ స్థాయి స్టేషన్‌గా గుర్తింపును పొందింది. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్‌ద్వారా గ్రీన్(హరిత) రైల్వే స్టేషన్‌గా గుర్తింపు పొందింది. ప్లాటినం సర్టిఫికేషన్ యొక్క అత్యున్నత ప్రమాణాన్ని సాధించి దేశంలోనే ఏ-1 స్టేషన్‌గా నిలిచింది. దక్షిణమధ్య రైల్వేలో ప్రతి సారి సికింద్రాబాద్ స్టేషన్‌తో పోటీపడుతూ వచ్చిన విజయవాడ ఎప్పటికప్పుడు తన ప్రత్యేకతను నిలుపుకుంటుంది.

ఈ పర్యాయం ఎనర్జీ ఎఫిషియన్సీ గ్రీన్ ఇనీషియేటివ్స్‌లో భాగంగా జాతీయ స్థాయిలో రికార్డును సాధించింది. ప్లాటినం రికార్డును సాధించింది. విజయవాడ రైల్వేస్టేషన్ అతిపెద్ద జంక్షన్‌గా ఉన్న మొదటి నుంచి ప్రయాణీకుల రద్దీని తట్టుకుంటూ తన సొగసులను కాపాడుకుంటుంది. రైల్వే స్టేషన్ ముఖ ద్వారామే అందంగా ఆకర్షణీయంగా విదేశీ స్థాయిలో ఉంటుంది. చిన్న,చిన్నలోటు పాట్లును అధిగమిస్తూ స్టేషన్ పలు సౌకర్యాలను సమకూర్చుకుంది. ఈ రైల్వే స్టేషన్ చూడటానికి ముచ్చటపడి, ఇక్కడ గడపటానికి వివిధ ప్రదేశాల పర్యటకులు రావడాన్ని విశేషంగా గుర్తించాల్సిన అవసరంఉంది. బెజవాడ స్టేషన్‌నేపథ్యంలో తెలుగు సాహిత్యంలో అనేక నవలలు, కథలు, నాటక రచనలు సాగాయి. పలు చిత్రాల్లో చెన్నయి సెంట్రల్ రైల్వే స్టేషన్ తరువాత విజయవాడ రైల్వే స్టేషన్‌కే స్థానం దక్కింది. ఈ స్టేషన్ ఒక నాటి బొగ్గుబండి ప్రతిరూపం, క్లాక్ టవర్, పలు ఇతర ప్రతిమలతో కూడిన ఉద్యానం ఆకర్షణీయం.

ప్లాట్‌ఫామ్‌లపై మహాత్మాగాంధీ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో విజయవాడ రైల్లో పర్యటన వివరాలతో సహా అనేక స్వాతంత్ర్యఉద్యమ చరిత్రను వివరించే భారీ చిత్రాలతో పాటుపలు ఆధునీక సదుపాయాలు, ఆహారకేంద్రాలుఉంటాయి.

భారీ టీవీలు ఇంకా ఎన్నో ఆకర్షణీయంశాలు కన్పిస్తాయి. ఇక విజయ వాడ నగరాభివృద్ధి ఈ రైల్వే స్టేషన్‌తోనే ముడిపడిందంటే ఆశ్చర్యంకాదు. అటువంటి విజయ వాడ రైల్వే స్టేషన్‌కు జాతీయ పురస్కారం, గుర్తింపు లభించడం పట్ల పలువురు ప్రయాణీకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



కలెక్టర్ కార్యాలయం ఎదుట తాము పొందిన జనన ధృవీకరణ పత్రాలు చూపుతున్న సంచార జాతుల వారు

## దశాబ్దాలుగా ఓటు హక్కు లేని సంచారజాతి

### ప్రభుత్వ సంక్షేమానికి ఆమడదూరం

### కలెక్టర్ చొరవతో సమస్యకు పరిష్కారం

**శ్రీసత్యసాయి జిల్లా, సెప్టెంబరు 6, ప్రభాతవార్త ప్రతినిధి:** దశాబ్దాలుగా సంచార జాతి వారికి ఓటు హక్కు లేకపోవడంతో నేతల ఆదరణకు నోచుకోక, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆమడ దూరంలో ఉంటూ దుర్భరమైన జీవితాలతో కాలం వెళ్లదీస్తూ వచ్చారు. శ్రీసత్యసాయి జిల్లాలోని కొత్తచెరువు మండలంలో దశాబ్దాలుగా గుడారాలు వేసుకొని ఉంటున్న 74 మంది సంచార జాతి సంక్షేమానికి కలెక్టర్ అరుణ్‌బాబు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించారు. వీరికి దశాబ్దాలుగా జనన ధృవీకరణ పత్రం లేకపోవడం కారణంగా అధికారులు ఆధార్‌కార్డు మంజూరు చేయక ఓటు హక్కులేక నేతల నిరాదరణకు గురై చివరికి ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతూ వచ్చారు. రెండు రోజుల క్రితం గ్రీవెన్స్ డే నందు సంచార జాతి వారు కలెక్టర్ అరుణ్ బాబాను కలుసుకొని తమకు జరిగే అన్యాయాన్ని గురించి వివరించారు. సంచార జాతి వారికివెంటనే జననధృవీకరణపత్రాలను మంజూరు చేసి, ఆధార్ కార్డులకు అవకాశం కల్పించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు దరిచేర్చాలని కలెక్టర్ అరుణ్ బాబు స్థానిక రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆగమేఘాలపై కొత్తచెరువు రెవెన్యూ అధికారులు బుధవారం 74 మంది సంచార జాతి వారికి జనన ధృవీకరణపత్రాలను మంజూరుచేశారు. దీంతో వారికి ఆధార్‌కార్డు మంజూరుకు మార్గం సుగమం అయ్యింది. ఎన్నో ప్రభుత్వాలు మారినా తమబతుకులు మారలేదని ఆవేదన చెందుతూ వచ్చిన సంచారజాతి వారి సమస్య పరిష్కారానికి కలెక్టర్ చొరవ తీసుకోవడంతో ఆ నిరుపేదల సంతోషానికి అవధులు లేకుండా పోయింది.



## తిరుమలేశునికి 108 బంగారు తామర పుష్పాలు బహూకరణ

### లలితజ్యుయెలరీ యాజమాన్యం భక్తి

**తిరుమల, సెప్టెంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి ప్రతిమంగళవారం ఉదయం నిర్వహించే అష్టదళపాదపద్మారాథన సేవకు అవసరమైన 108 బంగారు తామరపుష్పాలను దాతలు విరాళంగా బహుకరించారు. లలితజ్యువలరీస్ అధినేత కిరన్‌కుమార్, దాత రాజీవ్‌రెడ్డి ఈ బంగారు తామరపుష్పాలను బుధవారం ఉదయం స్వామి వారికి అలంకరిచేందుకు టిటిడి అధికారులకు అందజేశారు. తమ భక్తిని చాటుకున్నారు.

## కర్ణాటక హైకోర్టు సిజె జస్టిస్ వరాలేకి స్వాగతం

**తిరుమల, సెప్టెంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమలకు విచ్చేసిన కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ ప్రసన్న బి వరాలేని బుధవారం ఉదయం పద్మావతి అతిధి గృహంలో కలుసుకున్నారు. మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువతో సత్కరించారు. గురువారం ఉదయం స్వామివారిని దర్శించుకోనున్నారు.

# వెంకన్న భక్తులకు కర్రే 'రక్ష'!



### ఆత్మస్థైర్యం నింపేందుకు దోహదం

### అలిపిరి వద్ద చేతికర్రలు పంపిణీ

**తిరుమల,సెప్టెంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** "గోవింద...గోవింద"నామంతో ఏడుకొండలకు కాలినడకన వచ్చేభక్తులకు క్రూరమృగాల నుండి స్వీయరక్షణతో బాటు ఆత్మస్థైర్యం నింపేందుకు చేతికర్రలు దోహదపడుతాయని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. చేతిలో కర్ర ఉంటే ఏ జంతువైనా వెనుకాడుతుందని శాస్త్రీయ పరిశీలన ద్వారా రుజువైందన్నారు. వేల సంవత్సరాల నుండి గ్రామాల్లో, అటవీసరిహద్దు ప్రాంతాల్లో ప్రజలు పొలాలకు, అడవులకు వెళ్లేటప్పుడు చేతిలో కర్రలను తోడుగా తీసుకెళ్లడం ఇప్పటికీ జరుగుతోందన్నారు. భక్తులకు చేతికర్ర ఇవ్వడమేగాక వారి భద్రతకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. భద్రతలో ఒకభాగంగా ఉచితంగా చేతికర్రలు అందించేందుకు టిటిడి నిర్ణయించిందన్నారు. బుధవారం సాయంత్రం తిరుపతి అలిపిరి కాలినడక మార్గంలో మెట్లపై నడచివచ్చే భక్తులకు చేతి కర్రలను అందజేశారు. ఈ కర్రలను నడకమార్గంలోనే లక్ష్మీనరసింహా స్వామి ఆలయం దాటిన తరువాత అటవీశాఖ సిబ్బంది తిరిగి తీసుకుని తిరుపతికి చేరుస్తుందన్నారు. తొలివిడతగా 10వేల చేతికర్రలు తీసుకు రావడం జరిగిందన్నారు. త్వరలోనే మరో 10వేల కర్రలు వస్తాయన్నారు. ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజూ 15వేలమంది భక్తులు నడకమార్గంలో తిరుమలకు వస్తున్నారని, చేతికర్రను ఇచ్చి టిటిడి బాధ్యతతీరినట్లు భావించడం లేదన్నారు. భక్తులను గుంపులుగా పంపుతున్నామని, వీరికి సెక్యూరిటీగార్డులు భద్రతగా ముందూ వెనుకీ ఉంటున్నారని తెలిపారు. అక్కడక్కడ పోలీసు సిబ్బంది కూడా రక్షణగా ఉంటారని చెప్పారు. టిటిడి చేపట్టిన చర్యల్లో భాగంగా అటవీప్రాంతంలో బోనులు ఏర్పాటుచేసి ఇప్పటివరకు నాలుగు చిరుతలను బంధించడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియ అటవీప్రాంతంలో చిరుతలు, ఎలుగుబంట్లు సంచారం లేదనే సమాచారం అటవీశాఖ అధికారుల ద్వారా నిర్ధారించుకునే వరకు కొనసాగుతుందని ఛైర్మన్ తెలిపారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం తిరుమల శిలాతోరణం వద్ద, ఏడోమైలు వద్ద చిరుతల సంచారాన్ని ట్రాఫ్ కెమెరాల ద్వారా గుర్తించామన్నారు. ఈ నేపథ్యంలో గాలిగోపురం నుండి వందమంది భక్తులను గుంపులుగా గోవింద నామస్మరణ చేసుకుంటూ వెళ్ళాలని సూచిస్తున్నామన్నారు. ప్రతి ఐదునిమిషాలకు ఒకసారి బ్రాడ్‌కాస్టింగ్ ద్వారా అటవీజంతువుల సంచారం, జాగ్రత్తల గురించి సమాచారాన్ని తెలియజేస్తున్నామని వివరించారు. భక్తుల భద్రత కోసం అటవీశాఖ ప్రత్యేకంగా వందమంది సిబ్బందిని నియమించుకుందని, వాళ్లు కూడా విధులు నిర్వహిస్తున్నారని ఇఒ తెలిపారు. ప్రస్తుతం 12ఏళ్ళలోపు పిల్లలను మధ్యాహ్నం 2గంటల వరకు మాత్రమే అనుమతినిస్తున్నామని, ఘాట్‌రోడ్లలో సాయంత్రం 6గంటల తరువాత ఉదయం 6గంటల వరకు ద్విచక్రవాహనాలను నిషేధించా మన్నారు. అలిపిరి కాలినడక మార్గం రిజర్వుఅటవీప్రాంతంలో ఉందని, ఇక్కడ ఇనుపకంచే వేయడానికి కేంద్ర అటవీశాఖకు, వైల్డ్‌లైఫ్ మేనేజ్‌మెంట్ ఆఫ్ ఇండియాకు ప్రతిపాదనలు పంపామని, తగిన డిజైన్లతో అంగీకారం తెలియజేస్తే కంచే నిర్మిస్తామని ధర్మారెడ్డి తెలిపారు. చేతికర్రలకోసం అడవిని నాశనం చేయడం లేదని, పదివేల కర్రలకు 45వేల రూపాయలు చెల్లించి తీసుకున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, టిటిడి డిఎఫ్ఒ శ్రీనివాస్, అటవీశాఖ తిరుపతి డిఎఫ్ఒ సతీశ్, టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, విజిఒ నందకిశోర్ పాల్గొన్నారు.

# సిఎంకు కౌంట్‌డౌన్ స్టార్ట్

### ఆయన లండన్‌లో ఉన్నా 'యువగళం' గుర్తుకొస్తోంది: అచ్చెన్నాయుడు



**అమరావతి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో లోకేష్ 'యువగళం' శ్రేణులపై దాడి చేసి అక్రమ కేసులు పెటిన అరెస్టుం చేయటం జగన్‌రెడ్డి సైకో తత్వానికి అద్దంపడుతోందని, జగన్ తీరు అప్రజాస్వామికంగా ఉందని ఎపి టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు అన్నారు. సిఎం తీరు రాజ్యాంగ వ్యతిరేకంగా ఉందన్నారు.. దమనకాండతో యువగళాన్ని అడ్డుకోలేరన్నారు.. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు అన్నివర్గాల ప్రజల నుంచి వస్తున్న విశేషమైన స్పందనను చూసి అక్రమ కేసులతో ఆటంకాలు సృష్టించటం వైఎస్సార్సీ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. లండన్ పర్యటనలో ఉన్నప్పటికీ జగన్‌రెడ్డికి యువగళమే గుర్తుకొస్తోందన్నారు.

యువగళం పాదయాత్రపై దాడి చేసిన వైఎస్సార్సీ శ్రేణులను వదిలి. టిడిపి శ్రేణులపై అక్రమ కేసులు పెట్టటం అప్రజాస్వామికం అన్నారు. వైఎస్సార్సీ నేతలు నరరూప రాక్షసుల్లా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు.. కొందురు పోలీసు అధికారులు వైఎస్సార్సీ నేతలకు సహకరిస్తూ ప్రజాస్వామ్యానికి మాయని మచ్చలా మారారని అన్నారు.. రాజ్యాంగం కల్పించిన హక్కులకు విఘాతం కల్గిస్తున్న పోలీసులపై ప్రైవేటు కేసులు వేస్తామన్నారు.. రాజ్యహింసను ప్రేరేపిస్తూ అమాయకులపై అక్రమ కేసులు పెడుతూ, ప్రజల కోసం పనిచేసే టిడిపి శ్రేణులపై జగన్ ప్రభుత్వం సాగిస్తున్న దమనకాండకు స్వస్తి పలికే రోజు దగ్గర్లోనే ఉందన్నారు.

# కండలేరు ఖాళీ, వరుణునికి లేదు రైతులపై జాలి



తెలుగుగంగ కాలువలో తగ్గిన నీటి సరఫరా

## ఆగిన గంగ: రైతుల్లో బెంగ

**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** తిరుపతి, పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలకు సాగునీరు, తాగు నీరు అందించే తెలుగుగంగ పథకం ప్రధాన జలాశయం కండలేరు నీరులేక ఖాళీ అయ్యింది. ఎండిపోయింది. అన్నదాతలపై వరుణుడు జాలి చూపలేదు. దాంతో వ్యవసాయం భారంగా మారింది. ఆగిన తెలుగుగంగతో రెండు జిల్లాల్లో తెలుగుగంగ పథకంకింద వ్యవసాయం చేసే అన్నదాతల్లో బెంగ చోటు చేసుకుంది. మూడు రోజులుగా తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలు పండిన పంట చేతికందే దశలో తడిసి ముద్ద అయ్యింది. ఖరీఫ్ సీజన్‌లో పండించే పంట 50శాతం ఒబ్బిడి జరగలేదు. కోత దశలో తుఫాను వర్షం రైతులను కన్నీటికి గురి చేస్తుంది. ఉత్తరాంధ్రాను వర్షాలు ముంచెత్తి ముంచుతుంటే వరుణుని కరుణ లేక దక్షిణాంధ్ర మంచినీరు, సాగునీటి కోసం పరితపిస్తుంది. సాధారణంగా ఈ ప్రాంతాల్లో వర్షాలు ఈశాన్య రుతుపవనాలతో అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు విస్తారంగా కురుస్తాయి. ఈ ఏడాది ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో కురవాల్సిన వర్షాలు కురువలేదు. దాంతో ఈ ప్రాంతాలకు ప్రాణాధారమైన వర్షం లేక జలాశయాలు ఎండిపోతున్నాయి.

**గంగజలాశయాలు ఖాళీ:**

రాయలసీమలోని చిత్తూరు, నెల్లూరుజిల్లాలో దుర్భిక్ష పరిస్థితిని గమనించిన నాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుగంగను పైప్ లైన్ ద్వారా చెన్నైకు అందించే పథకాన్ని గ్రావిటీపై తరలించటానికి దీని ద్వారా వర్షాభావ పరిస్థితిని ఎదుర్కొంటున్న నెల్లూరు, తిరుపతి జిల్లాలకు సాగునీరు, పుణ్యక్షేత్రాలైన తిరుపతి శ్రీకాళహస్తికి మంచినీరు అందించుటకు రూపకల్పన చేసి అమలు చేసారు. దీని ద్వారా 3.75లక్షల ఎకరాలకు సాగునీరందించుటకు తెలుగుగంగ పథకాన్ని రూపొందించారు. ఇందులో 54వేల ఎకరాలు తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాలకు మూడులక్షలకు పైగా నెల్లూరు జిల్లాలోని ప్రాంతాలకు సాగునీరందించుటకు రూపకల్పన చేసారు. అయితే గత నాలుగేళ్లగా సుమారు 35 టిఎంసిల నీటిని సాగుకు, చెన్నైకు మంచినీటిని అందించారు. ఈ ఏడాది జలాశయాలు అండుగింటి పోయాయి. తెలుగుగంగ పథకానికి సంబంధించిన కండలేరు జలాశయం 68 టిఎంసిలతో రూపకల్పన చేసి నిర్మించారు. ఈ ఏడాది ఈ జలాశయంలో ప్రస్తుతం అందిన సమాచారం మేరకు 13.5 టిఎంసిల నీరుమాత్రమే ఉంది. ఇందులో 6 టిఎంసిలు డెడ్ స్టోరేజ్ పోతుంది. మిగిలిన నీటిని చెన్నై, పుణ్యక్షేత్రాలైన శ్రీకాళహస్తి, తిరుపతి నగరాలతో పాటు రేణిగుంట దాహార్తిని తీర్చటానికి గంగ అధికారులు ప్రణాళిక రూపకల్పన చేసారు.

**ఈ నెల 15నుంచి వ్యవసాయానికి నీరు బంద్:**

తెలుగుగంగ పథకంలో భాగంగా కండలేరు నుంచి వ్యవసాయానికి సాగునీరందించే వారు. అయితే ఈ సారి కండలేరు రిజర్వాయర్‌లో నీటి నిల్వ లేక పోయినందువల్ల ఈ నెల 15 నుంచి తెలుగుగంగ పథకం ద్వారా వ్యవసాయానికి అందిస్తున్న నీటిని ఆపివేయాలని గంగ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు గంగ అధికారులు అందించిన సమాచారం మేరకు సుమారు 15టిఎంసిల నీటిని అందించారు. దాంతో వ్యవసాయం ఎత్తుభారంగా మారింది. సిరులు పండించే పంట భూములు బీళ్ళుగా మారాయి. గత ఏడాది వ్యవసాయానికి అందించిన నీటి వివరాల మేరకు ఇలా ఉంది. పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలో 1.02లక్షల ఎకరాలకు, తిరుపతిజిల్లాలో 1.05లక్షల ఎకరాలకు సాగునీటిని అందించారు. ప్రస్తుతం గంగ కాలువ ద్వారా 600క్యూసెక్కులు నీటిని విడుదల చేసారు. ఇందులో చెన్నై దాహార్తిని తీర్చటానికి 300 క్యూసెక్కులు వ్యవసాయానికి 215 క్యూసెక్కులు తిరుపతికి రామాపురం రిజర్వాయర్‌ద్వారా 40క్యూసెక్కులు, శ్రీకాళహస్తికి 6 క్యూసెక్కులు, రేణిగుంటకు 4క్యూసెక్కుల నీటిని విడుదల చేసారు. దాంతో ఈ నెల 15 నుంచి వ్యవసాయానికి నీటిని కట్ చేయాలని నిర్ణయించారు.

**45 రోజుల పాటు నీటి బంద్:**

కండలేరు రిజర్వాయర్ నుంచి అందించే సాగునీటిని 45 రోజుల పాటు ఆపివేయాలని నిర్ణయించారు. అయితే ఈ కాలంలో ఈ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయి. దాంతో వ్యవసాయానికి ఇబ్బంది ఉండదని భావిస్తున్నారు. అయితే మంచినీటిని మాత్రం యథావిధిగా సరఫరా చేయటానికి నిర్ణయించారు.

## గోవిందకోటి రాసిన భక్తులు తిరుమల ఆర్జితం కార్యాలయాన్ని సంప్రదించాలి

### 10,01,116 సార్లు గోవిందనామాలు రాసిన వారికి ఆహ్వానం



**తిరుమల,సెప్టెంబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** సనాతన ధర్మ వ్యాప్తికి యువత, చిన్నారుల్లో భక్తిభావం పెంపొందించే లక్ష్యంతో 25 ఏళ్లలోపు యువత "గోవిందకోటి"రాస్తే, ఆ భక్తులు తిరుమల ఆర్జితం కార్యాలయంలో సంప్రదించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. రాసిన పుస్తకాలను తీసుకువచ్చి వారితో బాటు కుటుంబసభ్యులు ఐదుమందికి వసతి, విఐపి బ్రేక్ దర్శనం సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు.

అలాగే 10,01,116సార్లు గోవిందనామాలు రాసిన భక్తులు స్వామివారి దర్శనానికి ఇక్కడే సంప్రదించాలని సూచించారు. హిందూ ధర్మవ్యాప్తిని మరింత విస్తృతం చేయడానికి ధర్మకర్తలమండలి ఈ నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. భక్తులు భక్తితో ఈ కార్యక్రమం చేపట్టాలని కోరారు.

వార్త


మతిమరుపు లేనిదే
జీవితం కొనసాగలేదు.

- బల్జాక్

# కాలుష్యకాసారంలో నగరాలు!

కాలుష్య విషవాయువుల నుండి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాల మీద చట్టాలు చేస్తున్నా,ఎందరిపై చర్యలు తీసుకుంటున్నా కాలుష్య కాటుకు బలయ్యేవారిసంఖ్య అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ సమస్యను పరిష్కరించడంలో పాలకులు ఇలాగే జాప్యంచేస్తే కాలుష్యకాటుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది బలికాక తప్పదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. జీవించే హక్కు కల్పించాల్సిందిగా కోరుతూ ఎందరో ఈ కాలుష్యకాసారంలో చిక్కుకున్న నిర్భాగ్యుల వేదన అరణ్యరోదనగా మిగిలిపోతున్నది. కాలుష్య నియంత్రణకు మండళ్లను ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తెచ్చారు. చర్యలు తీసుకుంటున్నారు. అయినా అవేమీ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నాయి. ప్రధానంగా భారత్‌లో నగరాలలో కాలుష్యం అంతకంతకు పెరిగి ఇప్పుడు నగరాల పరిసరాల ప్రాంతాలకు విస్తరిస్తున్నది. ప్రపంచజనాభాలో ప్రస్తుతం సగం నగరాల్లోనే నివసిస్తున్నది. మరో మూడు దశాబ్దాల నాటికి నగరాల జనాభా మూడువందల కోట్లుపెరుగుతుందని అధికారుల అంచనా. భూభాగంపై నగరాల వైశాల్యం రెండు,మూడు శాతానికి మించకపోయినా కాలుష్యంలో మాత్రం ఇది ప్రపంచ జనాభా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే స్థాయిలో విస్తరిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా స్థూల దేశీయోత్పత్తిలో అరవైశాతం కేవలం ఆరువందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉందంటే నగరాల ప్రాధాన్యత ఎంతగా ఉందో వేరే చెప్పాల్సిన పనిలేదు. వ్యవసాయరంగంలో ఏర్పడిన సంక్షోభం గ్రామీణ ప్రాంతాలను అతలాకుతలం చేయడంతో వలసలు ఊహించని రీతిలో పెరిగిపోయాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుండగా పట్టణాల్లో జనాభా యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. భారతదేశంలో అయితే పట్టణీకరణ అందుకోలేనంతగా ఎగబాకుతున్నది. 2001లో పట్టణప్రాంతాల్లో జనాభా ఇరవైఎనిమిదిన్నర కోట్లుకాగా ఇప్పుడది నలభై కోట్లకుపైగా పెరిగిపోయింది. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పట్టణ నవీకరణ కార్యక్రమం (జెఎన్ఎన్‌యుఆర్ఎమ్) కింద పట్టణ ప్రాంతాలకు మరికొన్ని సౌకర్యాలు కల్పించి మెరుగైన జీవనం కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పెరుగుతున్న అవసరాలను జనాభాను అవి తీర్చలేకపోతున్నాయి. భారత్‌లో ఆరు మెట్రో నగరాల్లో గతంలో ఒక ప్రైవేట్ సంస్థ సర్వేచేస్తే వాయుకాలుష్యం వల్ల పౌరుల ఊపిరితిత్తులకు తూట్లుపడుతున్న విషయం వెలుగుచూసింది. ముఖ్యంగా చెన్నై, కోల్‌కతా, ముంబాయిల్లో వాహన కాలుష్యం తీవ్రంగా ఉంది. ఇక నీటికాలుష్యంలో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉంది. నిర్మాణ రంగం వల్ల పీల్చేగాలిలో అధికశాతం దుమ్ము ధూళి చేరుతుండడంతో ప్రజారోగ్యం ప్రశ్నార్థకంగా మారుతున్నది. హైదరాబాద్ మహానగరంలో ఈ వాయుకాలుష్యానికి నీటి కాలుష్యం తోడుకావడంతో పరిస్థితి మరింత ఆందోళనకరంగా తయారవుతున్నది. దేశంలో ఇతర నగరాల్లో కూడా నీటికాలుష్యం తీవ్రస్థాయిలో ఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. నాగరికతకు, సంస్కృతికి అద్దంపట్టే నదీతీరాల వెంబడి అనేక నగరాలు, పట్టణాలు వెలిశాయి. అవి విస్తరిస్తున్న కొద్దీ నదుల విస్తీర్ణం కుచించుకుపోవడంతోపాటు కలుషితమైపోతున్నాయి. పాలకులు కాలుష్య నివారణ కార్యక్రమాలను గంగా, యమున వంటి పెద్ద నదులకే పరిమితం చేస్తుండడంతో మిగిలిన నదులలో కాలుష్య పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతున్నది. గౌహతివద్ద ప్రవహించే బరాలీ, బహాని, వారణాసి గుండా వెళ్లే వరుణ, పూణె వద్ద ప్రవహించే మూల తదితర నదుల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కాలుష్యకాసారాలుగా మారుతున్నాయి. పారిశ్రామిక వ్యర్థాలు, మురుగునీరు, చెత్త వేయడంవల్ల నదీగర్భాలు మురికికూపాలుగా మారుతున్నాయి. గతంలో జీవధారాలతో స్వచ్ఛమైన నీటితో అలరారిన ఎన్నో నదులు నేడు మురికి కాలువలుగా మారిపోయాయి. ఒకనాడు చెన్నై మహానగర దాహార్తిని తీర్చిన కూవం, హైదరాబాద్‌కు నీటిదాతగా నిలిచిన మూసీ బెంగళూరులోని వృషభావతి తదితర ఎన్నో నదులు నేడు మురికికూపాలుగా మారి దుర్గంధభరిత వాసనలు వెదజల్లుతున్నాయి. విషపూరితమైన రసాయనిక కలుషిత జలాలను శుద్ధిచేయకుండా కలుపుతున్న పరిశ్రమలపై అంతంత మాత్రంగానే చర్యలు ఉండడంతో పరివాహక ప్రాంతాలు కాలుష్య కాసారంలో కొట్టుమిట్టాడుతున్నాయి. మూసీనది పరిస్థితి తీసుకున్నా నాలుగు దశాబ్దాల క్రితం ఈ పరిస్థితి లేదు. ఆ పరివాహక ప్రాంతాల్లో ఉన్న గ్రామాల్లో చెరువుల్లోని మంచినీటిని తాగేవారు. అంతకంటే ముందు చరిత్రను చూసినా ఇక్కడ చెరువుల నుండి కాకతీయుల కాలంలో మంచినీటిని వరంగల్‌కు తీసుకుపోయేవారని చెబుతారు. మంచినీరే కాదు చేపల పెంపకం ద్వారా ఎంతో మందికి జీవనాధారంగా ఉండేది. పాలకుల నిర్వాకం ఫలితంగా మూసే కాదు దేశవ్యాప్తంగా ఎన్నో నదులు కాలుష్యకాసారాలుగా మారిపోయాయి. ఇంకా మారుతూనే ఉన్నాయి. కొన్ని నదుల్లో, చెరువుల్లో ప్రస్తుతం చేపలు కూడా జీవించలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. జలచరాలు, పశుపక్ష్యాదులతోపాటు ఆ తర్వాత మానవ జీవనం కూడా ప్రశ్నార్థకంగా మారేరోజులు ఇంకెంతోదూరం లేవని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు తమ జీవితాలను తీర్చిదిద్దే పరిణామాలు, ప్రక్రియల్లో అర్థవంతంగా పాలుపంచుకోకపోతే జాతీయ మానవాభివృద్ధి పథంలో పయనం ఆశించిన మేరకు సుస్థిరంగా సాగదని ఐక్యరాజ్యసమితి మానవాభివృద్ధి కార్యక్రమం తాజా నివేదిక వెల్లడించిన అభిప్రాయాన్ని పాలకులు అర్థం చేసుకోవాలి.

దూరంగా ఉన్నా ఎప్పుడూ మనసులో ఉండేవారు నిజంగా దగ్గరగా ఉన్నట్లే. దగ్గరగా ఉన్నా ఎప్పుడూ మనసులో లేనివారు దూరంగా ఉన్నట్లే.



చాణక్యుడు

ఒక సవాలు ఎదురైతే నీలోని అహం ఎలా స్పందిస్తుందో నిర్ణయించేది నీ మనసు నాణ్యత.



స్వామి చిన్మయానంద

## ప్రజావాక్కు



### పేరులో మార్పును ఆహ్వానించాలి

జి 20 సదస్సు విందుకోసం ఇటీవల రాష్ట్రపతి పంపిన ఆహ్వాన పత్రికలో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని ఉండటంతో ఒక్కసారిగా ప్రతిపక్షాలు ఘోషిస్తున్నాయి. మనదేశానికి బ్రిటిష్ వారు, వారికి అనుకూలంగా పెట్టిన పేరు ఇండియాను గణతంత్ర భారతదేశంగా మార్చాలని నిర్ణయించినట్లు వార్తలు వస్తున్నాయి. మోడీప్రభుత్వం వచ్చినప్పటి నుండి బ్రిటిష్ కాలం నాటి ఎన్నో చట్టాలను రద్దు చేయడమో లేదా మార్పులు చేయడం జరిగింది. ఇటీవలే నేరచట్టాలను కూడా మార్చి పార్లమెంట్ అనుమతి పొందటం కూడా జరిగింది. ఈ నేపథ్యంలో కేంద్రప్రభుత్వం దేశంపేరులో అధికారికంగా మార్పు చేయాలనే ఆలోచన వచ్చిందని వార్తలు. స్వదేశీ విధానంతో మోడీ ప్రభుత్వం దేశం పేరును భార తదేశంగా మార్చాలని సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నట్లు, ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో బిల్లును తీసుకు వస్తుందని ప్రతిపక్షాల ఆరోపణలు. గతంలో కొన్నిదేశాల పేర్లు కూడా మార్చారు. అలాంటప్పుడు ఇండియాను భారతదేశంగా మారిస్తే ఎవరికీ అభ్యంతరం ఉండకూడదు.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ

### అవినీతి అంతం కావాలంటే!

అవినీతిలేని సమాజాన్ని చూడాలంటే ప్రతి వ్యక్తి నీతి నిజాయితీగాఉండాలి. వృత్తిపరంగా అవినీతిని ఎంతవరకు నిరోధిస్తున్నామన్నది ఎవరికివారే ఆత్మపరిశీలన చేసుకోవాలి. నేడు దేశమంతాఅవినీతి అల్లుకుపోవడంతో అన్నిరంగాలలోనూ అవినీతి జలగలు పాతుకుపోయాయి. సామాన్యుడు ప్రభుత్వ కార్యాలయాలకు పనుల కోసం వెళ్లినప్పుడు అక్కడ అవినీతిపరులతో తీవ్ర ఇబ్బందులకు గురవడం చూస్తున్నాం. అవినీతి భూతాన్ని అంతం చేయడానికి ఒక బలమైన స్వయం ప్రతిపత్తిగల చట్టం కావాలి. ఈ చట్టాన్ని అమలుపరిచే వారిలో చిత్తశుద్ధి ఉండాలి. దీనిపై సందేహాలుంటే వాటిని పరిష్కరించడానికి ప్రధాన న్యాయమూర్తుల సలహాలు తీసుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### చట్టంలో లొసుగులు

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఉన్న లొసుగుల కారణంగా సమస్యలు నానాటికీ జటిలమవుతూనే ఉన్నాయి. విభజన ప్రక్రియ పూర్తయిపదేళ్లు కావస్తున్నా, రాష్ట్రాలకు హక్కుల భంగం, ఆర్థిక నష్టమే మిగిలింది. గతంలో కొన్ని సందర్భాల్లో రెండురాష్ట్రాలు సఖ్యతతోముందడుగు వేసినప్పటికీ కేంద్రప్రభుత్వం సహకరించని కారణంగా చట్టంలోని అనేక అంశాలు అపరిష్కృతంగానే మిగిలాయి.

- ఆర్. శివ, సిద్ధిపేటజిల్లా

### గోవిందుని కోటి నామాలు

గోవింద కోటి రాసిన 25ఏళ్లలోపు వారికి వారి కుటుంబ సభ్యులతో కలిసి ఒకసారి తిరుమలస్వామి వారి బ్రేక్ దర్శనం కల్పించాలని టిటిడి బోర్డు నిర్ణయించడం సంతోషకరం. అలాగే పది లక్షల1,116సార్లు గోవింద నామంరాసిన వారికి దర్శనం కల్పించనున్నారు. తిరుమల శ్రీనివాసుని భక్తులు ఎందరో నిత్యం గోవింద నామాలు రాస్తూ స్వామివారి సేవలో తరిస్తుంటారు. అటువంటి భక్తులకు టిటిడి నిర్ణయం ఆనందాన్ని కలిగిస్తుంది. ఎన్నిసార్లు దర్శించుకున్నా తనివి తీరని ఆ రూపాన్ని గోవింద నామాలు రాయడం ద్వారా మరోసారి దర్శన భాగ్యం కలిగితే ఆ భక్తులకు అంతకన్నా ఆనందేముంటుంది. విద్యార్థులకు భగవద్గీతను పుస్తక ప్రసాదంగా పంపిణీ చేయనున్నారు. టిటిడి తాజానిర్ణయాలు యువతలో, విద్యార్థులలో హైందవ సనాతన ధర్మభావాలు కలగడానికి ఎంతగానో దోహదపడతాయి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### భాషా పండితులకు పదోన్నతులు ఇవ్వాలి

ఇటీవల విడుదలచేసిన ఉపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూల్లో భాషా పండితులకు అవకాశం కల్పించాలి. పండితుల అప్‌గ్రేడ్‌కు సంబంధించిన జీవోలపై సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు కోర్టులో కేసు వేశారు. దీనికి సంబంధించిన వాదనలు ఆగస్టు 11న పూర్తయ్యాయి. పూర్తివాదనలు విన్నజడ్జిగారుతీర్పు రిజర్వు చేయడం జరిగింది. ఇంకా ఆలస్యం కాకుండా తీర్పును వెలువరించేవిధంగా అధికారులు చర్యలుతీసుకోవాలి. ఈ షెడ్యూల్లోనే భాషా పండితులను స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించి, ప్రపంచ తెలుగు మహాసభలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చాలి. భాషా పండితుల కలసాకారం చేయాలి.

-యాడవరం చంద్రకాంత్‌గౌడ్, హైదరాబాద్

### ముఖ్యమంత్రి మాటల్లో నిజం ఉంది!

తమిళనాడు ముఖ్యమంత్రి కుమారుడు సనాతన ధర్మం గురించి చేసిన వ్యాఖ్యలు రాజకీయం కోసం, ఓటు బ్యాంకు కోసంచేసినప్పటికీ కొంచెం అతిగా అనిపించినప్పటికీ కొంత నిజం లేకపోలేదు. అమెరికా మన పెరటిలో ఉన్నట్టు మనికి అనిపిస్తూ ఉంటుంది. అమెరికాలో, ఆస్ట్రేలియాలో అత్యధికంగా ఉన్నవాళ్ల ఈ రోజు అగ్రవర్ణాలే సనాతన ధర్మాన్ని ఒకప్పుడుబాగాపాటించేవాళ్లే. అవన్నీ గాల్లోకి వదిలేయలేదా వదిలేయకపోతే అక్కడ ఉండగలరా? సనాతన ధర్మం నిజంగా గొప్పదే. చంద్రుడిని మామగ్రహం అని అనుకునేవాళ్లు. సూర్యుడిని, చంద్రుడిని గ్రహాలు అనుకునేవాళ్లు చంద్రయానం చేయలేదా? అద్భుతాలు సాధించడం లేదా?

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పోషకాహార లోపాన్ని అధిగమించేదెలా?

పౌష్టికాహార లోపం కేవలం ఆరోగ్యపరమైన సమస్య మాత్రమే కాదు. వ్యక్తి కుటుంబం, సమాజంపై ఇది విస్తృత దుష్ప్రభావాన్ని చూపుతోందని ప్రపంచ ఆరోగ్యసంస్థ పేర్కొంది. ఈ లోపాలు ఆర్థికాభివృద్ధిని దెబ్బతీస్తాయి. పేదరికాన్ని పెంచుతాయి. పేదరికం, పౌష్టికాహార లోపాలు అనేవి విషవలయాలుగా మారతాయి. శారీరక శ్రమశక్తిని తగ్గిస్తాయి. సంపాదనా సామర్థ్యం దెబ్బతింటుంది. ఫలితంగా ఉత్పాదకత తగ్గిపోతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ విశ్లేషించింది. రోగనిరోధకశక్తిని తగ్గించి అంటురోగాల దుష్ప్రభావాన్ని తీవ్రతరం చేస్తాయి. విద్య, అభివృద్ధిపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. ప్రపంచవ్యాప్తంగా 17 శాతం రోగభారానికి పౌష్టికాహార లోపాలు కారణమవుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది.



కామిడి సతీష్‌రెడ్డి

భారతదేశంలో పౌష్టికాహార లోపాలున్న పిల్లలు అధికంగా ఉండటం దేశ భవిష్యత్తుకు అనారోగ్యకరంగా మారింది. దేశంలో ఆరేళ్లలోపు పిల్లలు 22 కోట్ల మంది ఉన్నారు. రాబోయే కాలంలో వివిధ రంగాల్లో సేవలు అందించే ఈతరం ఆరోగ్యంపైనే దేశ ఆర్థిక వ్యవస్థ, సమాజ పురోభివృద్ధి ఆధారపడి ఉంది. వేగంగా మారుతున్న ప్రపంచంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్న తరుణంలో ఇప్పటికీ అనేక మంది బాలలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. భారతదేశంలో ఆకలి, పౌష్టికాహార లోపాలపై ఇటీవల విడుదలైన నివేదిక అందరిని స్పందించేలా చేసింది. వివిధ స్వచ్ఛంద సంస్థలు, పౌరవేదిక పౌష్టికాహార లోపాలపై నివేదికను తయారు చేసింది. దేశంలో అయిదేళ్ల లోపు పిల్లల్లో ఇప్పటికీ 44.3 శాతం మంది తక్కువ బరువుతో ఉన్నారని ఈ నివేదిక పేర్కొంది. వాస్తవానికి ఈ సర్వేలతో పోలిస్తే పౌష్టికాహార లోపాలతో బాధపడుతున్న పిల్లల సంఖ్య ప్రస్తుతం తగ్గింది. 2021-2023లో జిల్లాస్థాయి సర్వేలో ఇలాంటి తక్కువ బరువున్న పిల్లలు 53.1 శాతంగా వెల్లడైంది. మూడో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం దేశంలోని పిల్లల్లో 46 శాతం తక్కువ బరువుతో ఉన్నారు. ఈ సర్వేను భారత ప్రభుత్వానికి చెందిన ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ నిర్వహించింది. దేశంలోని మూడేళ్లలోపు పిల్లల్లో 47శాతం తక్కువ బరువుతో ఉన్నారని ఐక్యరాజ్య సమితికి చెందిన యునిసెఫ్ అంచనావేసింది. ప్రపంచంలోని మొత్తం పౌష్టికాహారలోపాలతో ఉన్నపిల్లల్లో మూడోవంతు మన దేశంలోనే ఉన్నారు. అయితే అధిక వృద్ధిరేటుతో ఆర్థికవ్యవస్థ పరుగులు తీస్తున్నకాలంలో కూడా 42శాతం మంది పిల్లలు పౌష్టికాహార లోపాలతో తక్కువబరువుతో ఉండటం ఆందోళనకలిగించే అంశం. ఇప్పటికీ 59 శాతంపిల్లల్లో వయసుకు తగ్గ ఎదుగుదల లేదు. ఈ సమస్య సగంమంది పిల్లల్లో మరింత ఎక్కువగా ఉంది. దీని ఆధారంగా ఆరోగ్యం, ముఖ్యంగా పిల్లల పౌష్టికాహార సమస్యలపై విధానపరంగా ఎలాంటి ప్రాధాన్యముందో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు ఆహార సంక్షోభం, ప్రపంచ ఆర్థిక మాంద్యం ఇప్పటికీ తీవ్రంగా ఉన్న పౌష్టికాహార సవాళ్లను మరింత జటిలం చేశాయని నివేదికలు తెలుపుతున్నాయి. పిల్లల్లోనే కాదు, తల్లుల్లో కూడా తీవ్ర పౌష్టికాహార లోపాలున్నాయని వివిధ అధ్యయనాలు తెలియచేస్తున్నాయి. దేశం సాధిస్తున్న ఆర్థిక వృద్ధిరేటుతో పోలిస్తే, భారతదేశం సాధించాల్సిన దానిలో కేవలం సగం మేరకే పౌష్టికాహార రంగంలో సాధించింది. దేశంలోని మొత్తం మహిళల్లో మూడోవంతు తక్కువ బరువుతో ఉన్నారు. సూక్ష్మ పోషకాల లోపాలు చాలా తీవ్రంగా ఉన్నాయి. దేశంలోని పిల్లల్లో 80శాతం, మహిళల్లో 56 శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. పోషకాహార రంగంలో కూడా తీవ్రస్థాయిలో సామాజిక, ఆర్థిక అంతరాలున్నాయి. సామాజిక, ఆర్థిక అసమానతలు పౌష్టికాహారలోపం కేవలం ఆరోగ్యపరమైన సమస్య మాత్రమే కాదు. వ్యవస్థలో ఉన్న లోపాలకు, ఆరోగ్యపరమైన లోపాలకు మధ్య స్పష్టమైన సంబంధం ఉందని వివిధ పరిశోధనలు తెలుపుతున్నాయి. ఇతర అన్నిరంగాల్లో మాదిరిగానే పౌష్టికాహార లోపాల్లోనూ అణగారిన వర్గాల ప్రజలు తీవ్ర స్థాయిలో వెనుకబడిఉన్నారు. దేశంలో ఉన్న ఇతరకులాల పిల్లలతో పోలిస్తే షెడ్యూల్డ్ కులాలు, తెగల పిల్లల్లో తక్కువ బరువున్న పిల్లలు 14 నుంచి 20శాతంవరకు అధికంగాఉన్నారు. అదేవిధంగా పౌష్టికాహార లోపాలను తగ్గించడం కూడా ఈ వర్గాల ప్రజల్లో మందకొడిగా సాగుతోంది. తక్కువ విద్యాస్థాయి ఉన్న తల్లులున్న కుటుంబాల్లోని పిల్లల్లో పౌష్టికాహార లోపాలు మరింత ఎక్కువగా ఉన్నాయి. బాలికల్లో పౌష్టికాహార లోపాలు ఎక్కువగా ఉన్నాయి.



ఇది వారిపట్ల నిర్లక్ష్యాన్ని సూచిస్తోంది. మనదేశంలో ఉన్న పరిస్థితికి భిన్నంగా చైనా, వియత్నాం, సెనగల్, థాయ్‌లాండ్, బ్రెజిల్, రష్యా, బ్రిటన్ లాంటి దేశాలు 2023 నాటికి పోషకాహార విషయంలో ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సహస్రాబ్ది లక్ష్యాలు సాధించే దిశగా ఉన్నాయి. అయితే భారత్ మాత్రం ప్రస్తుతం సాధిస్తున్న ప్రగతితో పౌష్టికాహార రంగలో సహస్రాబ్ధి లక్ష్యాన్ని సాధించాలంటే 2040 వరకూ ఆగాల్సిందేనని నిపుణులు చెబుతున్నారు. పౌష్టికాహార లోపాల వల్ల ఏర్పడే భౌతిక, ఆర్థిక, విజ్ఞానపరమైన నష్టం దేశ స్థూల దేశీయోత్పత్తిలో మూడుశాతంవరకూ ఉంటుందని అంచనా. పౌష్టికాహార లోపాలను సరిదిద్దడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేస్తున్నాయి. సమీకృత బాలల అభివృద్ధి సేవల పథకం (ఐసిడిఎస్) మధ్యాహ్నభోజన పథకం, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ (ఎన్.ఆర్.హెచ్.ఎం), గర్భిణుల, బాలల ఆరోగ్య కార్యక్రమం మొదలైనవి. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలు చౌక బియ్యం పథకంలాంటి కార్యక్రమాలను అమలుచేస్తున్నాయి. సమీకృత బాలల అభివృద్ధి సేవల పథకాన్ని1975లో ప్రారంభించారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశాలు ఆరేళ్లలోపు బాలల సమగ్ర అభివృద్ధిని సాధించడం, గర్భిణులు, పాలిచ్చే తల్లుల పౌష్టికాహారాన్ని, ఆరోగ్య విద్యను అందించడం, ఇది 33 ప్రాజెక్టులు, 4891 అంగన్‌వాడీ కేంద్రాలతో మొదలైంది. ఇప్పటివరకూ 7,076ప్రాజెక్టులను ఆమోదించారు. 19లక్షల అంగన్‌వాడీ కేంద్రాలను తెరిచారు. ఈ పథకం కింద లబ్ధిపొందుతున్నవారి సంఖ్య 959.22లక్షలు. ప్రజల పౌష్టికాహార స్థాయిని పెంచేవిషయంలో వ్యవసాయ అభివృద్ధి కీలకమైంది. ఎందుకంటే ఇప్పటికీ భారత ఆర్థికవ్యవస్థలో వ్యవసాయ రంగం పాత్రే ప్రధానమైంది. దేశంలోని మొత్తం శ్రమశక్తిలో 52 నుంచి 58 శాతం వ్యవసాయ రంగంలోనే ఉన్నారు. దేశంలోని మొత్తం గ్రామీణ ఆదాయంలో 55శాతం ఈరంగం నుంచే వస్తోంది. గ్రామీణ మహిళా శ్రమశక్తిలో 80శాతం వ్యవసాయరంగంలోనే ఉంది. కేవలం కొన్ని ఆరోగ్య, పౌష్టికాహార కార్యక్రమాల ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించలేం. వ్యవస్థాగత మార్పులద్వారా వ్యక్తిగత, సమాజ, కుటుంబ స్థాయిల్లో పౌష్టికాహార స్థితిగతులను మెరుగుపరచవచ్చు. చైనా తదితర దేశాల అనుభవం నుంచి తెలుసుకోవాల్సింది ఇదే. ప్రజల పౌష్టికాహార భద్రతకు, వ్యవసాయ అభివృద్ధి వ్యూహాలకు మధ్య సమన్వయాన్ని సాధించాలి. పంటల రంగంతోపాటు పశుపోషణ, కోళ్ల పెంపకం లాంటిరంగాలపై దృష్టి కేంద్రీకరించాలి. ఆహార పంటల సాగుకు అవసరమైన ప్రోత్సాహకాలను ఇవ్వాలి. పోషక విలువలున్న పంటల సాగుకు ప్రోత్సాహకాలు, పెట్టుబడులను సమకూర్చాలి. ఆహార ద్రవ్యోల్బణం కూడా పౌష్టికాహార లోపాలకు కారణమవుతోంది. దేశంలోని 30శాతం కుటుంబాలు పెరుగుతున్న ధరలవల్ల ఆహార వినిమయాన్ని తగ్గించుకోవాల్సివచ్చింది. దేశంలోని 29 శాతం పిల్లలు రోజంతా ఆహారం లేకుండా ఉంటున్నారని 'సేవ్ దిచిల్డ్రన్ ఇంటర్నేషనల్ అనేస్వచ్ఛంద సంస్థ జరిపిన సర్వేలో వెల్లడైంది. ప్రజల ఆహార భద్రతను రక్షించడంలో ఆహార ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం కీలకం. పౌష్టికాహార లోపం కేవలం ఆరోగ్యపరమైన సమస్య మాత్రమే కాదు. వ్యక్తి కుటుంబం, సమాజంపై ఇది విస్తృత దుష్ప్రభావాన్ని చూపుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. ఈ లోపాలు ఆర్థికాభివృద్ధిని దెబ్బతీస్తాయి. పేదరికాన్ని పెంచుతాయి. పేదరికం, పౌష్టికాహార లోపాలు అనే విష వలయాలుగా మారతాయి. శారీరక శ్రమశక్తిని తగ్గిస్తాయి. సంపాదనా సామర్థ్యం దెబ్బతింటుంది. ఫలితంగా ఉత్పాదకత తగ్గిపోతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ విశ్లేషించింది. రోగనిరోధకశక్తిని తగ్గించి అంటురోగాల దుష్ప్రభావాన్ని తీవ్రతరం చేస్తాయి. విద్య, అభివృద్ధిపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. ప్రపంచవ్యాప్తంగా 17 శాతం రోగ భారానికి పౌష్టికాహార లోపాలు కారణమవుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది. వీటిలో ముఖ్యమైనవి. తల్లుల విద్యాస్థాయి, కుటుంబ ఆర్థికస్థితి, కుటుంబ, సమాజస్థాయిలో పారిశుధ్య సేవల అందుబాటు, పరిశుభ్రత కుటుంబంలో మహిళల స్థితి, తల్లిపాలు పట్టటడం లాంటివి. విద్యకు ఆరోగ్యానికి, పారిశుధ్య సేవల అందుబాటు, పరిశుభ్రత, తాగునీరు పోషక స్థితికి మధ్యనున్న సంబంధాలను విధాన నిర్ణేతలు సరిగా అవగాహన చేసుకుని విధానాలను రూపొందించాలి. సమీకృత బాలల అభివృద్ధి సేవలపథకాన్ని మరింత బలోపేతం చేసేందుకు దాన్నిపునర్ వ్యవస్థీకరించడం, పౌష్టికాహార లోపాలు తీవ్రంగాఉన్న 260జిల్లాల్లో వివిధరంగాల్లో చర్యలను ఏకీకృతంచేస్తూ కార్యక్రమాలను చేపట్టడం, పౌష్టికాహార లోపాలపై జాతీయస్థాయి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించడం, వ్యవసాయ అభివృద్ధి పరిశోధన, ప్రజాపంపిణీ వ్యవస్థ, మధ్యాహ్న భోజనపథకం, తాగునీరు, పారిశుధ్య కార్యక్రమం, ఆరోగ్యం, ఆహార భద్రత మొదలైన కార్యక్రమాలకు పౌష్టికాహారలక్ష్యాలను జోడించడం. ●

# పల్లెలపై నిర్లక్ష్యం వల్లే కరవు,కాటకాలు!

తిరుమలశెట్టి సాంబశివరావు

నేడు మన ప్రభుత్వనేతలు పట్టణీకరణ, పారిశ్రామికీకరణ మోజులో గ్రామాలను నిర్వీర్యం చేస్తూ, చిన్న తరహా నీటి ప్రాజెక్టులను సైతం సకాలంలో పూర్తి చేయకపోవడం, స్థానిక సంస్థల బకాయి నిధులు విడుదల చేయకపోవడం, ఉపాధిహామీ పని దినాలను తగ్గించడం, తాగునీరు, సాగునీరు, ఉపాధి వంటి కనీస అవసరాలు లభించక గ్రామీణ రైతులు, రైతు కూలీలు పట్టణాల బాట పట్టటం ఎక్కువైంది. నిత్యం వేల మంది తమ బతుకుతెరువు కోసం నగరాలు, పట్టణాలకు వలసలు పోతున్నారు. కన్నబిడ్డలను సైతం వృద్ధ తల్లిదండ్రులకు అప్పగించి కన్నతల్లి వంటి పుట్టి పెరిగిన ఊరు వదిలి వెళ్లడం బాధాకరమే. మరోవైపు అక్కడఉన్న పెద్దల, పిల్లల ఆలనా, పాలనా చూసేవారు లేక, వలస వెళ్లి వారికేమో సరైనఉపాధి, ఆవాసం లభించక ఆ కుటుంబాల వారు ఎన్నోబాధలు పడుతున్నారు. ఇక పట్టణాలు, నగరాలు, వలసల ప్రవాహంతో కిక్కిరిసి మురికివాడలు, జల, వాయు కాలుష్యాల వంటి ఎన్నో సమస్యలకు తోడు, నేడు కొత్తగా ట్రాఫిక్ సమస్య తీవ్రమైంది. పోలీసు భద్రతలో తిరిగే మన మంత్రులకు ఈబాధలు తెలియకపోవచ్చు. నానాటికీ తగ్గిపోతున్న సిబ్బందితో కనీస పౌరసేవలు అందించలేక స్థానిక ప్రభుత్వ యంత్రాంగాలు సతమతమైపోతున్నాయి. గతంలో అమెరికా వంటి దేశాలు నగరాలపై ఒత్తిడి తగ్గడానికి గ్రామీణప్రాంతాల్లో నివసించాలనుకునే పౌరులకు ఎన్నో ప్రోత్సాహకాలు అందించాయి. తాజాగా జపాన్ ప్రభుత్వం కూడా వలసల బెడద తగ్గించడానికి గ్రామప్రాంతాల్లో నివసించగోరే పట్టణ పౌరులకు ఆరు లక్షల రూపాయలను ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించింది. మనదేశంలో కొందరు అధికార పెద్దలు, ప్రజాప్రతినిధులు కుటుంబ సేవే పరమావధిగా వందల ఎకరాల పేదల భూములను చౌకగా కొనుగోలు చేయడం, ప్రభుత్వ భూములను కూడా కబ్జాచేసి వెంచర్లు చేసి పట్టణీకరణను పెంచుతున్నారు. ప్రభుత్వాలు కూడా ఐటి, ఆటో వంటి అనుత్పాదక, వినిమయ రంగాలపై మోజుతో తిండిగింజల ఉత్పత్తికి కేంద్రాలైన గ్రామాలను, వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేస్తే ఆహారోత్పత్తుల కొరత ఏర్పడి ఈమధ్య అమెరికాలో బియ్యం కొనడానికి ప్రజలుమార్కె



ట్ల వద్ద క్యూల్లో ఎగబడినస్థితి కంటే ప్రమాదపరిస్థితి ఇక్కడ కూడా వస్తుంది. ఎందుకంటే నేడు మనదిఅధిక జనాభా, అధిక పేదలు కూడా ఉన్న దేశం. కార్లు, కంప్యూటర్లు, 5జీలు, 6జీలు మొబైల్ సౌకర్యాలు, కడుపు నింపవు. మన ప్రభుత్వాలుఅమెరికా బాటలో నడుస్తూ తక్కువ వడ్డీ రేట్లు, సులభ వాయిదాలు అని అవసరం లేకపోయినా వేలంవెర్రిగా కారు లోన్లు వంటి వాటితో విలాస, వినిమయ సంస్కృతిని పెంచుతున్నాయి. ఫలితంగా రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక అసమానతలు, సైబర్ నేరాల వంటివి కూడా విపరీతంగా పెరుగుతున్నాయి. కనుక ఇకనైనా మనకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐటి, ఆటో వంటి రంగాలపై మోజు తగ్గించుకొని గ్రామీణ ప్రాంతాలవైపు కూడా దృష్టిసారించి, మన గ్రామీణ ప్రాంతాల్లో కొత్తగా నివాసం ఉండాలని భావించే పట్టణ వాసులకు కొంత ఆర్థికసాయం చేయడం, వారికి చౌకగా, నిర్మాణ ఇబ్బందులు లేని ఫ్రీ ఫ్యాబ్రికేటెడ్ (రెడీమేడ్) ఇళ్లను అందుబాటులోకి తేవడం వంటి చర్యలు చేపట్టాలి. అట్టి గృహాలు ఇసుక, ఇనుము వంటి ప్రకృతి సంపద వినియోగం, ఖర్చులు కూడా గణనీయంగా తగ్గిస్తాయి. అక్కడే వుండి ఉపాధి లేక వలసబాట పడుతున్న నిరుపేద కుటుంబాలకు కూడా పొలం పనుల సీజన్ వచ్చేవరకు ప్రతినెలా కొంత ఆర్థికసహాయం, రేషన్‌బియ్యం, కంది పప్పు వంటి నిత్యావసరాలను ఉదారంగా అందించడం, పనికి ఆహార పథకం రోజులు పెంచి గ్రామీణ చెరువులు, కాలువల మరమ్మత్తులు చేయించడం, పాడిగేదెల కొనుగోళ్లకు నామమాత్రపు వడ్డీలకే రుణాలు ఇవ్వడంవంటి చర్యలతో పేద గ్రామీణులకు సాయం చేయాలి. బడా బాబులకు ఎన్నో ప్రయోజనాలను కల్పిస్తున్న మన ప్రభుత్వాలు సామాన్యులకు మేలు చేసే ఇటువంటి ఖర్చులకి వెనుకాడరాదు. అంతేగాక కేంద్రప్రభుత్వ నిధులను నేరుగా స్థానిక పంచాయతీలకే బదలీ చేయాలి. ఇక అన్ని మండల కేంద్రాల్లో సమగ్ర విద్య, వైద్యం, ప్రభుత్వ సిబ్బందికి నివాస భవనాల వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. అసంపూర్తిగా మిగిలిపోయిన హంద్రీనీవా, నగరి గాలేరు, వెలుగొండ, గత యేడాది వరకు కొట్టుకుపోయిన అన్నమయ్య వంటి చిన్నతరహా నీటిప్రాజెక్టులనైనా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి. అప్పుడే గ్రామాలు వలస ప్రవాహం తగ్గి, కళకళలాడుతాయి. నగరాలు, పట్టణాలు కిక్కిరిసిన జనంతో మురికి కూపాలుగా మారకుండా ఉంటాయి. త్వరలో మన ప్రజాప్రతినిధులు ఓట్ల వేటలో గ్రామాల బాటపడతారు. కనుక గ్రామీణులు, రైతులు అన్ని వర్గాల వారు తాత్కాలిక ప్రలోభాలకు లొంగక ఈ సమస్యలపై తమ గళం గట్టిగా వినిపించాలి. ●

# పామాయిల్ సాగును ప్రోత్సహించాలి



డాక్టర్ సంగని మల్లేశ్వర్

దేశ పురోభివృద్ధికి సేద్యం కీలకాధారం. జనాభాలో సగానికిపైగా వ్యవసాయం, దాని ఆధారిత వృత్తులోనే జీవిస్తున్నారు. ప్రపంచ దేశాల్లో వ్యవసాయం, అనుబంధ వ్యాపకాలను ఓ వృత్తిగా గాక, వ్యాపారంగా పరిగణిస్తారు. పంటలతోపాటు అందుకు అవసరమైన విత్తనాలు, రసాయనాలు, పరికరాలు, పంట శుద్ధి చేసి ఆహారంగా రూపుదిద్దడంలో పాలుపంచుకునే వ్యవస్థలన్నింటినీ వ్యాపార సరళిలోనే నిర్వహిస్తారు. అంతర్జాతీయంగా సేద్య ఉత్పత్తులు, ఆహారశుద్ధి వంటివి అనేక పరిశ్రమలకు ఆధారంగా భాసిల్లుతున్నాయి. సేద్యాన్ని వ్యాపార దృక్కోణంలో కాకుండా తరతరాల వృత్తిధర్మంగా పరిగణించడం భారత్‌లోనే జరుగుతుంది. దేశ ఆదాయంలో 18శాతానికి సేద్యమే ఆధారం. ఏడుదశాబ్దాల క్రితం 40కోట్ల ఎకరాల్లో 25కోట్ల వ్యవసాయ శ్రామికులతో ఉత్పత్తిచేసిన ఆహార ధాన్యాలు, అనుబంధ ఉత్పత్తులు 40 కోట్ల జనాభాకు సరిపోలేదు. అప్పట్లో విదేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుమతులకు అర్రులు చాచాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు అంటే భూమినుంచి 120 కోట్లకుపైగా జనాభాకు ఆహారం ఉత్పత్తి చేయడంతోపాటు వేల కోట్ల డాలర్ల విలువైన ఎగుమతులు చేయడం విశేషమే. వ్యవసాయసాంకేతికతతో వచ్చిన మార్పుల వల్లే ఇది సాధ్యమైంది. మూడు రెట్లు పెరిగిన జనాభాకు నాలుగు రెట్లు ఆహారధాన్యాలను భారత్ ఉత్పత్తి చేయగలిగింది. ఇది నిజమైన పురోగతి. అయినప్పటికీ అత్యధిక శాఖరులున్న మనదేశంలో అపరాలు, వంటనూనెల కొరతతో ఇప్పటికే వేలకోట్ల రూపాయల విలువ చేసే దిగుమతులు చేసుకుంటున్నాం. గడచిన అరవైఏళ్లలో వీటి ఉత్పాదకత, ఉత్పత్తులను దేశీయ అవసరాల మేరకు పెంచుకోవడంలో సఫలంకాలేకపోయాం. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ వ్యతిరేక విధానాలతో దేశంలో వంటనూనెల కొరత నెలకొంది. భారతదేశం ఆహార నూనెల వినియోగంలో మూడింట రెండువంతుల దిగుమతికి యేటాసుమారు రూ.70వేల కోట్లుఖర్చుచేస్తున్నది. ఈ నూనెల దిగుమతిలో ప్రధానమైనది పామాయిల్. ఎందుకంటే ఇది ప్రపంచ మార్కెట్లో చౌకైనది. ప్రధానంగా ఇండోనేషియా, మలేషియానుంచి దిగుమతి అవుతున్నది. దేశంలో విస్తారమైనవిభిన్న భూ, వాతావరణ పరిస్థితులు పామాయిల్ తోటల పెంపకానికి చాలా అనుకూలంగా ఉన్నాయి. ప్రస్తుతం దేశంలో ఆయిల్‌పామ్ కేవలం 8.25 లక్షలఎకరాలు మాత్రమే సాగవుతుండగా, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, అండమాన్, అస్సాం, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, ఒడిశా, తమిళనాడు, ఇతర ఈశాన్య రాష్ట్రాల్లో 48.25 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు సంభావ్యతను గుర్తించారు. ఒకసారి పామాయిల్ సాగు చేస్తే ఆ నాటిన మొక్క 30ఏళ్ల వరకు నిరంతర ఉత్పత్తి ఇస్తుంది. ప్రధాన పంటగా పామాయిల్‌తోపాటు ఇతర అంతర పంటలు వేసే అవకాశం ఉన్నది. పామాయిల్ తోటలు ఇతర నూనెగింజల పంటల కంటే ఐదు నుంచి ఎనిమిది రెట్లు ఎక్కువ దిగుబడి ఇస్తాయి. ప్రపంచంలోని కూరగాయల నూనె డిమాండ్‌లో పామాయిల్ 35 శాతం ఉన్నది. సాధారణంగా వేరుశెనగ నూనె వంటి నూనె ధరకంటే సగం ధర పామాయిల్‌కు ఉంటుంది. ఇప్పుడు దేశంలో మొత్తం తినదగిన నూనె వినియోగంలో దాదాపు 25 మిలియన్ టన్నులలో పామాయిల్ 30శాతం వాటా కలిగిఉన్నది. ఇది బేకరీలు మొదలు గృహాల్లో వినియోగం వరకు అన్నిరకాల ఆహార పదార్థాల్లో ఉపయోగిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యంత జనాభా కలిగిన దేశంగా భారతదేశం ఇటీవలే చైనా దేశాన్ని మించిపోయింది. ఎంతటి నిరుపేద వారైనా వంటలో మంచినూనె వేయకుండా వండుకోరు అంటే అతిశయోక్తికాదు. దేశంలో 85 శాతం మంది సన్న, చిన్నకారు రైతుల చేతుల్లో అత్యంత తక్కువ విస్తీర్ణం కలిగిన కమతాల సాగుకు ఖర్చు తగ్గించేలా వ్యవసాయ యాంత్రీకరణ జరగాలి. అన్ని విధాలుగా ఆయిల్‌పామ్ సాగుకు అనువుగా ఉండటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు పోటీపడి సాగు చేసుకుంటున్నారు. దాదాపు 143కోట్ల జనాభాకు దగ్గరవుతున్న భారతదేశప్రజలకు రోజుకు ఎంతమంది నూనెకావాలి. అసలు ఒక కిలోమంచి నూనె తయారు చేయడానికి ఎంత వేరుశెనగ గింజలు కావాలి. పొద్దు తిరుగుడు గింజలు కావచ్చు. నువ్వులు కావచ్చు. పామాయిల్ కావచ్చు. ఒక కిలో నూనె తయారు చేయడానికి కనీసం మూడు నాలుగు కిలోల గింజలుకావాలి. వినియోగదారుడి అవసరాలను గుర్తించి వ్యవసాయం చేస్తే పెద్దఎత్తున లాభాలు గడించే అవకాశం దక్కుతుంది. వ్యవసాయాన్ని సాంప్రదాయ వృత్తిగానేతప్ప వ్యాపార దృక్పథంతో అర్థం చేసుకుంటేనే ఈసమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పామాయిల్ సాగును ప్రోత్సహిస్తుంది. కనీసం ఎకరానికి 10టన్నులు దిగుబడి అనుకున్నా సంవత్సరానికి 1,35,000లు లాభంవస్తుంది. 30సంవత్సరాలపాటు పెట్టుబడి లేకుండా ఎకరానికి రమారమి1,35,000 అంటే రైతుకు నిజంగా కల్పవృక్షమే. రైతు ఆదాయంరెట్టింపు కావాలంటే వ్యవసాయాన్ని వ్యాపారంవైపు బదలాయించాల్సిన అవసరం ఉంది. ●

# జి-20 ఎఫెక్ట్.. 160 విమానాల రద్దు!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** ఢిల్లీ నుంచి రాకపోకలు సాగించే దాదాపు 160 దేశీయ విమాన సర్వీసులు రద్దు కానున్నాయని ఢిల్లీ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ ప్రతినిధి వెల్లడించారు. ఢిల్లీ నుంచి బయల్దేరే 80 విమానాలు, వచ్చే మరో 80 విమానాలు రానున్న మూడు రోజుల్లో రద్దయ్యే అవకాశం ఉందని చెప్పారు. జీ-20 సదస్సు కారణంగా రానున్న మూడు రోజుల్లో విధించిన ట్రాఫిక్ నిబంధనలతో ఈ పరిస్థితి తలెత్తిందని పేర్కొన్నారు. ఈ సదస్సు కోసం ఎయిర్ పోర్టుల్లో అన్ని రకాల పరికరాలు, పార్కింగ్ సౌకర్యాలను సిద్ధంగా ఉంచామని ఆ ప్రతినిధి వివరించారు. ఇప్పటి వరకు మా అంచనాల మేరకు మూడు రోజుల్లో రాకపోకలు సాగించే 160 దేశీయ విమానాలు రద్దవుతాయని భావిస్తున్నాం. సాధారణంగా ఎయిర్‌పోర్టు నిర్వహించే దేశీయ సర్వీసుల ఆపరేషన్లలో ఇవి 6 శాతానికి సమానం ఆంక్షల కార ణ ంగా అంతర్జాతీయ సర్వీసుల్లో ఎటువంటి ఇబ్బందులు లేవు. మేము ప్రయాణికుల అసౌకర్యాన్ని వీలైనంత తగ్గించేందుకు విమానయాన సంస్థలతో కలిసి పనిచేస్తున్నాం అని ఢిల్లీ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ ప్రతినిధి పేర్కొన్నారు. మరోవైపు విమానయాన సంస్థలు కూడా ప్రయాణికులకు అసౌకర్యాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టాయి. విస్తారా, ఎయిర్ ఇండియా సంస్థలు తాము ఎంపిక చేసిన, రీషెడ్యూల్ అయిన విమాన సర్వీసుల బుకింగ్స్‌ను వినియోగదారులు ఒకసారి మార్చుకొనేందుకు వీలుగా అదనపు ఛార్జీలను తొలగించాయి. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా ప్రకటించాయి. ఇక సెప్టెంబరు 8-11 మధ్యలో విమాన ప్రయాణాల సమయంలో సర్వీసుల స్టేటస్‌లను జాగ్రత్తగా చెక్ చేసుకోవాలని విస్తారా సూచించింది. ఎయిర్‌ఇండియా కూడా ప్రయాణాలను మార్చుకొన్న జాగ్రత్తగా చెక్ చేసుకోవాలని విస్తారా సూచించింది.

ఎయిర్ ఇండియా కూడా ప్రయాణాలను మార్చుకొన్న వినియోగదారులకు ఒకసారికి అదనపు ఛార్జీలను రద్దు చేసింది. మరోవైపు జీ-20 కారణంగా ఉన్న ట్రాఫిక్ నిబంధనలను దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులు తొందరగా బయల్దేరి విమానాశ్రయానికి చేరుకోవాలని స్పైస్‌జెట్ సూచించింది. చెక్-ఇన్ కౌంటర్లను ప్రయాణానికి గంట ముందే మూసివేస్తామని వెల్లడించింది.

# భారత్, సనాతన ధర్మంపై ఆచితూచి మాట్లాడండి



### మంత్రులతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ పేరిట రాష్ట్రపతి పంపిన ఆహ్వాన పత్రాలపై తాజాగా రాజకీయ దుమారం చెలరేగిన విషయం తెలిసిందే. అటు తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. ఈ రెండు అంశాలపై తాజాగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్పందించినట్లు తెలుస్తున్నది. ఈ విషయాలపై ఆచితూచి మాట్లాడాలని కేంద్రమంత్రులకు సూచించినట్లు సమాచారం. ఈ మేరకు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ భేటీలో భారత్ అంశాన్ని ప్రధాని ప్రస్తావించినట్లు తెలుస్తోంది. భారత్ అంశంపై అతిగా స్పందించవద్దని కేంద్రమంత్రులను ఆయన సూచించినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. కేవలం సంబంధిత వ్యక్తులు మాత్రమే దీనిపై మాట్లాడాలని మోడీ స్పష్టం చేసినట్లు తెలిపారు. రాష్ట్రపతి ఆహ్వాన పత్రికలతోపాటు జి20 విదేశీ అతిథులకు పంపిణీ చేస్తున్న పుస్తకాల్లో కేంద్ర ప్రభుత్వం ఇండియాకు బదులు భారత్ అని ముద్రించింది. దీంతో ఆంగ్లంలోనూ దేశం పేరు ఇక భారత్ మాత్రమే ఉండేలా మార్పులు తీసుకురానున్నట్లు ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపైనా ప్రధాని పరోక్షంగా స్పందించినట్లు తెలుస్తోంది. ఆ వ్యాఖ్యలను సమర్థంగా తిప్పికొట్టాలని కేంద్రమంత్రులకు ఆయన సూచించినట్లు సమాచారం. చరిత్రలోతుల్లోకి తొంగిచూడొద్దు. కానీ రాజ్యాంగం ప్రకారం వాస్తవాలకు కట్టుబడి ఉండండి. సమకాలీన పరిస్థితుల గురించి మాట్లాడండి. వివాదాస్పద వ్యాఖ్యలకు సమర్థమైన స్పందన అవసరం అని మోడీ సూచించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. గతవారం తమిళనాడులోని ఓ కార్యక్రమంలో ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి అంటూ వ్యాఖ్యానించారు. ఇది కాస్త తీవ్ర దుమారం రేపింది. ఆయన వ్యాఖ్యలపై బిజెపి నేతలు, హిందూ సంఘాల ప్రతినిధులు తీవ్రంగా విరుచుకుపడ్డారు. అటు విపక్ష పార్టీల కూటమి ఇండియాలోని కొందరు నేతలు కూడా ఉదయనిధి వ్యాఖ్యలను తప్పుబట్టారు. ఆయన వ్యాఖ్యలు మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయంటూ ఉదయనిధిపై తమిళనాడు, యూపిలో కేసులు కూడా నమోదయ్యాయి.

# తన సాయుధ రైలులోనే కిమ్ ప్రయాణం

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీకి కిమ్ పర్యటన

**సియోల్, సెప్టెంబరు 6:** ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్న తనకు సొంతంగా ఏర్పాటుచేసుకున్న ఆయుధ సంపత్తి ఉన్న రైలులోనే రష్యాకుప్రయాణంచేయనున్నారు. ఈవారంలోనే 20 గంటలపాటుప్రయాణించిర రష్యాకు వెళతారని దక్షిణకొరియా, అమెరికా నిఘా సంస్థలు వెల్లడించాయి. అంతేకాకుండా ఉక్రెయిన్ యుద్ధం కారణంగా రష్యా వద్ద ఆయుధ నిల్వలు అడుగంటుతుండటంతో రష్యాతో ఆయుధ డీల్‌కోసం కూడా పుతిన్ చర్చలుజరుపుతారని తెలుస్తోంది. కరోనా మహమ్మారి తర్వాత కిమ్ మొట్టమొదటిసారి రష్యా పర్యటనకు ఈనెలలో వెళుతున్నారు. క్రెమ్లిన్‌లో అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌తో సమగ్ర చర్చలు అనంతరం రష్యాకు ఆయుధ సరఫరాపైనా చర్చిస్తారని సమాచారం. ఇద్దరు నాయకులు రష్యా తూర్పునగరం వ్లాదివోస్టోక్‌లో భేటీ అవుతారని అంచనా. 2019లో కూడా ఈనగరంలోనే ఇద్దరునేతలు సమావేశం అయ్యారు. ఆసమయంలోనే కిమ్ తన ఆకుపచ్చ పసుపురంగు రైలును తీసుకునివెళ్లారు. పుతిన్ కూడా ఈ నగరానికి వార్షిక తూర్పు ఆర్థిక వేదిక సమావేశంకోసం రానున్నారు. ఆదివారంనుంచి బుధవారం వరకూ ఇక్కడే ఉంటారని అంచనా. ఇద్దరునాయకులుకూడా అమెరికాపట్ల వ్యతిరేకతతోనే ఉన్నందున అమెరికా చర్యలు, కార్యాచరణపై కూడా చర్చిస్తారని అంచనా. రైలు మార్గంలో కిమ్ 20 గంటలపాటు ప్రయాణించనున్నారు. అత్యంత విలాసవంతంగా ఉన్న రైలులో ప్రయాణించడమే ఆయనకు భద్రతాపరంగా మంచిదన్న వ్యూహంతో ఉంటారు. ఆయన తండి కిమ్‌జాంగ్‌ఇల్ కూడా ఇదే రైలులో ఒక డజనుకుపైగా పర్యటనలు చేసారు. 17 ఏళ్లపాలనకాలంలో చైనాకు సైతం ఈరైలులోనే వెళ్లారు. 2011లో రైలు పర్యటనలో ఉండగానే గుండెపోటుతో కిమ్‌జాంగ్ ఇల్ మరణించారని ఏజెన్సీలు వెల్లడిస్తుంటాయి. మాస్కోకు మూడు వారాలపాటు పర్యటన సందర్భంగా ఆయనతో వచ్చిన రష్యా అధికారి ఒకరు మాట్లాడుతూ తన రైలులో ఖరీదైన ఫ్రెంచ్‌వైన్, పంది మాసాంతోకూడిన వంటకాలు మెండుగా ఉన్నాయని చెప్పారు. ఈ రైలులోనే కిమ్ ఆయన వారసులుపర్యటించడానికి అసలుకారణం భద్రతపరంగానేనని తెలుస్తోంది. కిమ్ పర్యటనలోమూడురైళ్లు పాల్గొంటాయి. ముందుగా వెళ్లేరైలు ముందు రైలు మార్గం అధ్యయనంచేస్తుంది. తర్వాత అధినేత ఉన్న రైలు వెళుతుంది. ఆ వెనువెంటనే మూడో రైలు కూడా ఉంటుంది. మరెవ్వరూ ఆమార్గంలో వెళ్లకుండా ఈపర్యటన జరుగుతుంది. ఫ్లాట్‌స్క్రీన్ టివిలు ఏర్పాటుచేసారు. రైలునుంచే అధినేత తమ అధికారులకు ఆదేశాలు ఇచ్చే వీలుంటుంది. పుతిన్‌తోను, గతంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తోను, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌తోజరిగిన భేటీల్లోకూడా కిమ్ ఇదే రైలులో వెళ్లారు. 2018లో ఆగ్నేయ చైనానగరం దాలియన్‌కు 2018లో జిన్‌పింగ్‌ను కలిసేందుకువెళ్లారు. 1986లో కిమ్‌ఇల్‌సంగ్ రష్యాకు రైలుప్రయాణం తర్వా తమొదటిసారిగా కిమ్‌జాంగ్ ఉన్‌ఫ ర్యటించారు. కిమ్‌కు ఉన్న అధికార విమానానిన రీమోడల్ చేసారు. సోవియట్ తయారీ ఐఎల్ 62 విమానం



వాడుతుంటారు. ఉత్తరకొరియా ఈ విమానానికి ఛామ్మేవన్ అని పిలుపస్తారు. ఈ విమానంలో 200 మందివరకూ ప్రయాణించేవీలుంది. ఒకేసారి 9200 కిలోమీటర్లుప్రయాణిస్తుంది. పుతిన్‌కూడా ఉక్రెయిన్‌పై దండయాత్రచేస్తున్నప్పటినుంచి ప్రత్యే సాయుధ రైలులోనే ప్రయాణాలుచేస్తున్నట్లు సమాచారం. కిమ్ గతంలో చైనాకు నాలుగుపర్యాయాలు వెళ్లారు.

జిన్‌పింగ్‌నే కలిసారు. రెండురైలులోను, రెండుసార్లు ఆయన సొంత జెట్‌విమానంలోను వెళ్లారు. 2018 జూన్‌లో ఒక చైనా విమానాన్ని కొనుగోలుచేసారు. సింగపూర్‌లో ట్రంప్‌ను కలుసుకునేందుకు ఇదే విమానంలో వెళ్లారని అంచనా. అయితే ఆవిమానం తనకు రక్షణపరంగా మంచిది కాదని భావించిన కిమ్ హనోయిలో ట్రంప్‌తోసమావేశం జరిగినపుడు తన సొంత రైలులోనే వెళ్లారు.

రెండున్నరరోజులు ప్రయాణంచేసి హనోయికి వెళ్లారు. 2020లో కొవిడ్‌మహమ్మారి కారణంగా తన సరిహద్దులను మూసివేసిన కిమ్ ఆ తర్వాత విదేశీ నేత ఎవరినీ కలవలేదు. కిమ్ రెండోసారి రష్యాపర్యటన, చైనాతో సత్సంబంధాలు వంటివి దౌత్యపరంగా ముందుకువెళ్లడమేనని పలువురు మేధావులు పేర్కొంటున్నారు.

# ఎడిటర్స్ గిల్డ్ చీఫ్, జర్నలిస్టులకు సుప్రీం రక్షణ


**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** ఎడిటర్స్ గిల్డ్ అధ్యక్షుడు మరో ముగ్గురు సీనియర్ జర్నలిస్టులపై మణిపూర్ పోలీసులు జారీచేసిన అరెస్టు వారంట్‌పై సుప్రీంకోర్టు అత్యవసర విచారణజరిపి తాత్కాలిక బెయిల్‌మంజూరుచేసింది. మణిపూర్‌పోలీసులు ఈనలుగురిని అరెస్టుచేసేందుకు చూపిస్తున్న ఆధారాలు పక్షపాత ధోరణితో ఉన్నాయని స్థానిక మీడియాలో ఈ తెగలమధ్య జరుగుతున్న ఘర్షణలు కూడా పక్షపాతంతో వస్తున్నాయని అందువల్లనేఈ నలుగురిని అరెస్టుచేయక తప్పదని నిర్ణయించిన మణిపూర్ పోలీసులకు సుప్రీం షాక్ ఇచ్చింది. చీఫ్‌జస్టిస్ డివైచంద్రచూడ్ ఈకేసును ఈనెల 11వ తేదీకి వాయిదావేసి ఆరోజున సమగ్ర విచారణచేస్తామని అన్నారు.



అంతేకాకుండా మణిపూర్‌పోలీసులు ఎలాంటి ముందస్తు అరెస్టుచర్యలు తీసుకోరాదని ఆదేశాలు జారీచేసారు. సుప్రీంకోర్టు ఈనలుగురు పాత్రికేయులకు ముందు రక్షణ కల్పించింది. మణిపూర్‌లోజరిగిన హింసాకాండపై ఈ నలుగురు జర్నలిస్టులు నిజనిర్ధారణ నివేదిక కింద స్థానిక జర్నలిస్టుల పక్షపాత నివేదికలపై ఆధారపడి ఇచ్చారని మణిపూర్ పోలీసులు వాదిస్తున్నారు. దీనితో వారిని అరెస్టుచేసేందుకు మణిపూర్‌పోలీసులు వారంట్ జారీ చేయడంతో సుప్రీంను ఆశ్రయించారు. బుధవారం అత్యవసర విచారణకు వచ్చిన ఈ పిటిషన్‌పై చీఫ్‌జస్టిస్ వెంటనే స్పందించారు. మణిపూర్‌లో గిల్డ్ సభ్యులపై రెండు ఎఫ్‌ఐఆర్‌లను నమోదుచేసారు. రాష్ట్రంలో ఈ జర్నలిస్టులు నాలుగురోజులపాటు పర్యటించి ఈనెల 2వ తేదీ నివేదిక ఇచ్చారు. మణిపూర్ స్థానిక జర్నలిస్టులు పక్షపాతంతో వార్తలు ఇస్తున్నారన్న ఫిర్యాదులపై వారు విచారణచేసారు. మణిపూర్ ప్రభుత్వ పతిష్టకు భంగం కలిగించారని కూడా వీరిపై అభియోగాలునమోదుచేసారు. ఈనివేదికలు గిల్డ్ శనివారం ప్రచురించింది. కొన్ని మీడియా ఔట్‌లెట్లు ఏకపక్షంగా వార్తలు ప్రచురించాయని, ఘర్షణల సమయంలో రాష్ట్ర నాయకత్వం అంటే ప్రభుత్వం పక్షపాతంతో వ్యవహరించిందన్నారు.

# విక్రమ్ ల్యాండర్‌ను క్లిక్‌మనిపించిన నాసా ఉపగ్రహం

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** చంద్రయాన్-3లోని విక్రమ్ ల్యాండర్‌ను నాసా ఫొటో తీసింది. గత నెల 23న చంద్రయాన్-3 జాబిల్లి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ జరిగిన తర్వాత కూడా దాని గురించిన సమాచారం ప్రపంచానికి ఎప్పటికప్పుడు తెలుస్తూనే ఉంది. విక్రమ్ ల్యాండర్ చంద్రునిపై దిగడం, దాని నుంచి బుల్లి ప్రజ్ఞాన్ రోవర్ బయటకు రావడం, అది చేసిన విలువైన పరిశోధనలు.. ఇవన్నీ భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు ఎంతో కీర్తిప్రతిష్టలు తెచ్చిపెట్టాయి. ప్రపంచంలోని అగ్రదేశాలు సైతం చంద్రయాన్-3పై దృష్టి పెట్టాయన్న దానికి నిదర్శనంగా అమెరికాకు చెందిన నేషనల్ ఏరోనాటిక్స్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) చంద్రయాన్-3 ల్యాండర్ చిత్రాన్ని ఎక్స్ (ట్విట్టర్)లో పంచుకుంది. జాబిల్లిపై చంద్రయాన్-3 దిగిన తర్వాత నాలుగు రోజుల అనంతరం నాసా ఈ చిత్రాన్ని తీసినట్లు సామాజిక మాధ్యమాలలో షేర్ చేసింది. నాసాకు చెందిన ఎల్ఆర్ఓ (లూనార్ రికానజన్ ఆర్బిటర్) స్పేస్ క్రాఫ్ట్ ఈ ఫొటో తీసింది. చంద్రుడి దక్షిణ ధ్రువానికి ఒక చివరన 600 కిలోమీటర్ల దూరంలో చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ అయినట్లు నాసా వెల్లడించింది. ఆగస్టు 27న ఎల్ఆర్ఓ ఈ ఫొటోను తీసింది. జాబిల్లి ఉపరితలంపై ల్యాండర్ దిగుతున్నప్పుడు కలిగిన రాపిడి వల్ల ఒక తెల్లని వలయం ఏర్పడినట్లు ఈ ఫొటోలను బట్టి తెలుస్తోంది. ఇదిలావుంటే చంద్రుడి ఉపరితలం త్రీడీ అనాగ్లిప్ చిత్రాన్ని మంగళవారం ఇస్రో విడుదల చేసింది. ఈ చిత్రంలో విక్రమ్ ల్యాండర్ ప్రస్తుతం ఉన్న ప్రాంతంలో అంటే శివశక్తి ప్రాంతంలో చంద్రుడి ఉపరితలం ఎలా ఉందో స్పష్టంగా కనిపిస్తుంది. ప్రజ్ఞాన్ రోవర్‌కు అమర్చిన నావిగేషన్ కెమెరాలతో ఈ ఫొటోలను తీసి అనంతరం ఒక ప్రత్యేక పద్ధతిలో క్రోడీకరించి ఇస్రో ఎక్స్ (ట్విటర్) వేదికగా విడుదల చేసింది. స్టీరియో లేదా మల్టీ వ్యూ ఇమేజ్‌లను ఒకచోట చేర్చి అవి మూడు కోణాలలో కనిపించేలా చేయడమే ఈ అనాగ్లిప్. ప్రస్తుతం నిద్రావస్థలో ఉన్న మన ల్యాండర్, రోవర్ సెప్టెంబర్ 22న ఆ ప్రాంతంలో సూర్య కాంతి వెలువడితే తిరిగి మేల్కొనే అవకాశం ఉందని ఇస్రో భావిస్తోంది. ఈ అద్భుతం కోసం కూడా ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తలు ఎదురు చూస్తున్నారు. చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ జరిగి రెండు వారాలు కావస్తున్నప్పటికీ దేశంలో ఆ ప్రభావం ఇంకా కనిపిస్తూనే ఉంది. ఎక్కడికక్కడ చంద్రయాన్ పేరుతో కార్యక్రమాలు, కళాశాలల్లో ఉపన్యాసాలు జరుగుతున్నాయి. ఇదిలావుంటే శ్రీకృష్ణ జన్మాష్టమికి కూడా చంద్రయాన్-3 స్పెషల్ అట్రా క్షన్‌గా మారింది. ఉత్తరప్రదేశ్‌లోని కృష్ణ జన్మస్థానం మధురలో జరుగుతున్న వేడుకలను ఇస్రో శాస్త్రవేత్తలకు అంకితం చేస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ ప్రకటించింది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌కు మరింత విలువనిస్తూ మెరుగులు దిద్దిన భగవంతుడి నివాసానికి సోమ నాథ్ పుష్పబంగళా అని నామకరణం చేశారు. జన్మాష్టమి వేళ ఆలయంలోని కృష్ణుడి విగ్రహా నికి ప్రత్యేక వేషధారణ ఉంటుందని, దీనికి ప్రజ్ఞాన్ ప్రభాస్‌గా పేరుపెట్టామని చెప్పారు. గురువారం జరిగే కృష్ణాష్టమి వేడుకల్లో ఈ చంద్రయాన్-3 ప్రత్యేకత కూడా ఒకటి.



# నేతాజీ మనుమడు బిజెపికి రాజీనామా

**కోల్‌కత్తా, సెప్టెంబరు 6:** స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ మనవడు బెంగాల్ బిజెపి మాజీ ఉపాధ్యక్షుడు చంద్రకుమార్‌బోస్ ఆ ఆపార్టీని వీడారు. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు బుధవారం ప్రకటించారు. నేతాజీ దార్శని కతను ప్రచారం చేస్తామన్న హామీని కాషాయ పార్టీ నిలబెట్టు కోలేదని అందుకే ఆ పార్టీ నుంచి నిష్క్రమిస్తున్నట్లు బోస్ వెల్లడించారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాకు తన రాజీనామా లేఖను పంపించారు. బిజెపి వేదికగా నేతాజీ సోదరులు సుభాష్, శరత్‌చంద్రబోస్ సిద్ధాంతాలను నేటి తరానికి అందచేయాలని తాను భావించానని, ఇందుకు గతంలో పార్టీ హైకమాండ్‌కూడా హామీ ఇచ్చిందని, అయితే ఈ లక్ష్యాలను చేరుకోవడంలో జాతీయ, రాష్ట్రస్థాయిలో పార్టీ నుంచి నాకు సహకారం లభించడం లేదన్నారు. నా ప్రతిపాదనలను పట్టించుకోడంలేదని ఆయన తన రాజీనామాలేఖలో పేర్కొన్నారు. ఈలేఖపై బెంగాల్ రాష్ట్ర బిజెపి ప్రతినిధి శామిక్ భట్టాచార్య స్పందించారు. చాలాకాలంగా ఆయన పార్టీతో టచ్‌లో లేరని తెలిపారు. చంద్రకుమార్‌బోస్ 2016లో బిజెపిలో చేరారు. ఆ ఏడాదిజరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ టికెట్‌పై పోటీచేసి ఓటమి పాలయ్యారు. తర్వాత 2019 లోక్‌సభ ఎన్నికల్లోను పోటీచేసి ఓడిపోయారు. పార్టీలో చేరిన తర్వాత ఆయనను బెంగాల్ బిజెపి ఉపాధ్యక్షుడిగా నియమించారు. అయితే 2020లో పార్టీ పునర్‌వ్యవస్థీ కరణలో భాగంగా చంద్రకుమారను ఆ పదవినుంచి తప్పించారు. కాగా బోస్ గతంలో పలుమార్లు సొంతపార్టీని వ్యతిరేకిస్తూ వార్తల్లో నిలిచారు. పౌరసత్వ సవరణ చట్టం సిఎఎపై పార్టీ విధానానికి వ్యతిరేకంగా 2019లో బహిరంగంగానే తన నిరసన తెలిపారు. ప్రజాస్వామ్యదేశంలో ఏ చట్టాన్నీ ప్రజలపై బలవంతంగా రుద్దకూడదని అన్నారు. చట్టసభల్లో ఆధిక్యం ఉన్నంత మాత్రాన భయపెట్టే రాజకీయాలు అవలంభించవద్దని ఆయన హితవుపలికారు.



# ప్రత్యేక సమావేశాల్లో ఈ 'తొమ్మిది' ఉండాలి: ప్రధానికి సోనియా లేఖ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** ఎలాంటి ఎజెండాను ప్రకటించకుండా కేంద్ర ప్రభుత్వం పార్లమెర్ ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయడంపై ప్రతిపక్షాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. ఈ విషయమై తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ, ప్రధానమంత్రి నరేంద్రమోడీకి లేఖ రాశారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల ఎజెండా ఏంటో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ ఎజెండాలో 9 అంశాలను చేర్చాలని ఆమె లేఖలో పేర్కొన్నారు.' ఇతర రాజకీయ పార్టీలను సంప్రదించకుండానే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల తేదీలను ప్రకటించారు. ఈ సమావేశాల ఎజెండా ఏంటో మాకెవరికీ కనీస అవగాహన లేదు. మొత్తం ఐదు రోజుల పాటూ ప్రభుత్వ ఎజెండాకే కేటాయించినట్లు మాకు తెలిసింది. అయితే వచ్చే సమావేశాల్లో కొన్ని అంశాలను చర్చకు తీసుకురావాలని మేం కోరుతున్నాం' అని సోనియా గాంధీ తన లేఖలో పేర్కొన్నారు. అదానీ అక్రమాలు, మణిపూర్ అల్లర్లు, రైతు సమస్యలు, కనీస మద్దతు ధర విషయంలో ఇచ్చిన హామీ, కులాల వారీగా జనగణన, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రోజురోజుకీ దిగజారుతున్న సంబంధాలు, ప్రకృతి వైపరీత్యాల నుంచి ప్రజలను ఆదుకోవడం, హర్యానా సహా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో చెలరేగుతున్న మత ఘర్షణలు, సరిహద్దుల్లో కొనసాగుతున్న చైనా ఆక్రమణలపై చర్చ చేపట్టాలని ప్రధాని మోడీ కోరారు. ఇదిలా ఉండగా, పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు ఇండియా కూటమిలోని పలు భాగస్వామ్య పక్షల నేతలు మంగళవారం భేటీ అయిన విషయం విదితమే. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో కాంగ్రెస్, డిఎంకె, ఎన్సీపీ, సిపిఎం, సిపిఐ, ఆప్, టిఎంసి, ఆర్జేడీ, ఎస్పీ, జెఎంఎం తదితర పార్టీల నేతలు పాల్గొన్నారు.' మోడీ చాలీసా కోసం మేము పార్లమెంటుకు వెళ్లం. సమావేశాల్లో ప్రజల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం' అని భేటీ అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తెలిపారు.

# ఇది సరికొత్త భారత్, మోడీ సరికొత్త ప్రధాని

## జి20 సదస్సు వేళ జైశంకర్ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** ఇది సరికొత్త భారత్ అని, ప్రధాని మోడీ నేతృత్వంలో సరికొత్త పాలన అందుతోందని కేంద్రమంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. అంతర్జాతీయ వేదికలపై భారత్ ప్రాధాన్యం పెరగడం వెనుక ఘనత మోడీకి దక్కుతుందని అన్నారు. ఓ వార్తసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలపై స్పందించారు. ఈ సరికొత్త ప్రపంచంలో భారత్ సరికొత్త దిశగా పయనిస్తోంది.

మోడీ నేతృత్వంలో ప్రభుత్వం భిన్నంగా పాలన సాగిస్తోంది. అందుకే మీరు గతంలో చూడని అంశాలు కనిపిస్తున్నాయి అని జైశంకర్ అన్నారు. మారుతున్న ప్రపంచానికి తగ్గట్లుగా, అలాగే క్లిష్టమైన పరిస్థితులు నెలకొన్న సమయంలో భారత్ సరికొత్త బాధ్యతలు నిర్వహిస్తోందన్నారు. ఈ వారంలో భారత్ జి20 సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్న నేపథ్యంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే అమెరికా అధ్యక్షుడు హాజరుతో జి20 సదస్సు ఉద్దేశం మరుగునపడుతుందా? అనే అనుమానం వ్యక్తం కాగా మంత్రి స్పందించారు. ఇదిభారతదేశం. ఈ ప్రపంచంతో ఎలా వ్యవహరించాలో మనకు తెలుసు. నన్ను నమ్మండి అంతా సక్రమంగానే ఉంటుంది. గత పదేళ్లలో ఆ విషయాన్ని నిరూపించాం అని అన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఈ సదస్సుకు గైర్హాజరు కావడంపై స్పందిస్తూ, అందులో ఆశ్చర్యం ఏమీ లేదన్నారు. ఇది సదస్సు లక్ష్యాలపై ఎలాంటి ప్రభావం చూపదన్నారు.

మరోపక్క కేంద్రం తన అధికారిక పత్రాల్లో ఇండియా స్థానంలో భారత్ అని పేర్కొనడంపై రాజకీయంగా వివాదం జరుగుతోంది. దీనిపై మంత్రి స్పందించారు.

ఇండియా అంటే భారత్ అని రాజ్యాంగంలో ఉంది. ప్రతి ఒక్కరు దానిని చదవాలని కోరుతున్నాను అని అన్నారు.



# కర్ఫ్యూ అమలులో ఉన్నా ఆగని హింసాకాండ

## బారికేడ్లు దాటేందుకు ఆందోళనకారుల విఫల యత్నం

**ఇంఫాల్, సెప్టెంబరు 6:** కర్ఫ్యూ ఉన్నప్పటికీ మణిపూర్‌లో హింసాత్మక సంఘటనలు ఎక్కడా ఆగడంలేదు. కర్ఫ్యూ అమలులో ఉన్నా ఆందోళనకారులు ఆంక్షలను అధిగమించి ముందుకు దూసుకువస్తుండటంతో రక్షణదళాలు భాష్పవాయుగోళాలు ప్రయోగించారు. బారికేడ్లు దాటుకుని రాకుండా ఈ చర్యలు చేపట్టారు. కుకీ మెజార్టీ అయిన చుర్‌చాంద్‌పూర్, మైయితీ మెజార్టీ ఉన్న బిష్ణుపూర్‌జిల్లాల్లో ఈహింస ఎక్కువ సాగుతోంది. భారీ సంఖ్యలో నిరసనకారులు బారికేడ్లను దాటుకుని వచ్చేందుకు రపయత్నించడంతో ముందు రబ్బరు బుల్లెట్లుప్రయోగించారు. మైతీ గ్రూపులకు చెందిన కోకోమి పిలుపునివ్వడంతో భారీ ఎత్తున కర్ఫ్యూనుసైతం ఉల్లంఘించేందుకు ఆందోళనకారులు వెనుకాడలేదు. చిన్‌కుకి మెజార్టీ ఉన్న చుర్‌చాంద్‌పూర్‌వైపు ఈ ర్యాలీ నడుస్తుందని కోకోమి వెల్లడించింది. మైయిటీ మెజార్టీ ఉన్న బిష్ణుపూర్‌జిల్లాకు 35 కిలోమీటర్ల దూరంలోనే చుర్‌చాంద్‌పూర్ ఉంది. ఇక్కడ కకుకీలే మెజార్టీ జనాభా. ఈ రెండుజిల్లాలకు మధ్యలో బారికేడ్లను ఏర్పాటుచేసారు. అంతేకాకుండా సెక్యూరిటీ సిబ్బంది ఈ ప్రాంతాన్ని తాత్కాలిక బఫర్‌జోన్‌గా పిలుస్తారు. బారికేడ్లవల్ల తోర్బంగ్‌లోని తమ ఇళ్లకువెళ్లలేకపోతున్నామని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేసారు. ఫౌగక్‌చావో ఇకాయ్ వద్ద ఈ బారికేడ్లు ఏర్పాటుచేసారు.

# 'వన్ ఎలక్షన్' కమిటీ ఛైర్మన్‌తో అమిత్‌షా భేటీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన కేంద్ర కమిటీ వివిధ రంగా లనిపుణుల అభిప్రాయాలను సేకరిస్తోంది. ఇప్పటికే న్యాయశాఖ కార్యదర్శి కమిటీకి తన నివేదికను అందించారు. అలాగే లాకమిషన్ నివేదికను కూడా పంపించారు. ఇపుడు సంబంధిత మంత్రులు తమతమ అభిప్రాయాలను, వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌కు సంబంధించినబిల్లు వివరాలను చర్చించనున్నారు. ఇందులోభాగంగానే కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, అర్జున్‌రామ్ మేఘవాల్‌లు మాజీ రాష్ట్రపతితో భేటీ అయ్యారు. బుఏధవారంమధ్యాహ్నం వీరు కోవింద్‌ను కలిసి చర్చలుపరిపారు. కమిటీలో అమిత్‌షా సభ్యులుగా ఉన్న సంగతి తెలిసిందే.న్యాయశాఖమంత్రి మాత్రం ప్రత్యేకఆహ్వానితునిగా ఉన్నారు. లోక్‌సభ, శాసనసభ, పట్టణ స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికలు ఏకకాలంలో నిర్వహణపై సన్నాహాలకు జమిలి ఎన్నికల కమిటీ ఛైర్మన్‌గా ఉన్న మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్‌తో న్యాయశాఖ ఉన్నతాధికారులు ఈ ఆదివారం భేటీ అయ్యారు.ఎనిమిది మందితో కమిటీని కేంద్రం ఏర్పాటుచేసిన నేపథ్యంలో అంజెండాతో ఎలా ముందుకెళ్లాలనే అంవంపై న్యాయశాఖ కార్యదర్శి నితిన్‌చంద్ర, శాసనవ్యవహారాల కార్యరదర్శి రీటా వశిష్ట తదితరులు చర్చించారు. ఈ క్రమంలోనే కేంద్ర హోంశాఖ, న్యాయశాఖమంత్రులు మాజీరాష్ట్రపతితో భేటీ అయ్యారు. మరోవైపు జమిలి ఎన్నికలపై కేంద్రం హటాత్తుగా ఈ నిర్ణయం ఎందుకు తీసుకుందనేప్రశ్నలకు న్యాయశాఖ అధికారులు బదులిస్తూ లోక్‌సభ శాసనసభలకు 1951-52నుంచి 1967 వరకూ ఏకకాలంలో ఎన్నికలు జరిగాయనివివరించారు. ఆ తర్వాత ఆ సాంప్రదాయం కనుమరుగయి ఏటా ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. దీనివల్లప్రభుత్వానికి భారీ వ్యయం అవుతున్నదని భద్రతా బలగాలను సుదీర్ఘకాలంపాటు ఎన్నికలకోసమే వినియోగించాల్సి వస్తోందని వివరించారు. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా దేశంలో ఒకే సారి ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాల్సిన అవసర ఒఉందని కేంద్రం తీర్మానించింది. అందుకే పూర్తి విశ్లేషణచేసి సాధ్యాసాధ్యాలపై ఓ నివేదిక అందించేందుకే కేంద్రం కమిటీని ఏర్పాటుచేసినట్లు న్యాయశాఖ అధికారులు తెలిపారు.

# ప్రధాని భద్రత బృందం ఎస్పీజీ చీఫ్ కన్నుమూత



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** ప్రధాని నరేంద్ర మోడీ భద్రతను పర్యవేక్షించే స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ఎస్పీజీ) డైరెక్టర్ అరుణ్ కుమార్ సిన్హా కన్నుమూశారు. 61 యేళ్ల సిన్హా గత కొన్ని నెలలుగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఇటీవల ఆయన ఆరోగ్యం క్షీణించడంతో గురు గావ్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం ఆయన తుదిశ్వాస విడిచినట్లు సీనియర్ అధికారులు వెల్లడించారు. కేరళ కేడర్ నుంచి 1987 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయిన సిన్హా, 2016లో ఎస్పీజీ చీఫ్ బాధ్యతలు చేపట్టారు. ఇటీవలే ఆయన పదవీకాలాన్ని మరో యేడాది పాటు పొడిగించారు. గతంలో ఆయన కేరళ పోలీస్ విభాగలో పలు కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తిరువ నంతపురంలో డిసిపి కమిషనర్, రేంజ్ ఐజి, ఇంటెలిజెన్స్ ఐజి, అడ్మినిస్ట్రేషన్ ఐజీగా పనిచేశారు. 1984లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ హత్య నేపథ్యంలో ప్రధానులు, వారి కుటుంబాల భద్రత ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని నాటి ప్రభుత్వం నిర్ణయించింది.

# జగన్మోహనరెడ్డి! ప్రజలు తరిమే పరిస్థితి తెచ్చుకోకు

**-మాజీమంత్రి, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ ఫైర్**



విలేకరుల సమావేశంలో మాజీమంత్రి, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్.

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేయిస్తున్న అరాచకాలు అంతేకాలం కొనసాగవని, రేపటి రోజున ప్రజలు ఓడించి తరిమికొట్టే పరిస్థితిని తెచ్చుకుంటున్నారని మాజీమంత్రి, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రఘురామ్ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పరిపాలనపై నిప్పులు చెరిగారు. యువగళం పాదయాత్ర బేతపూడి గ్రామ శివారులోని క్యాంప్ సైట్‌లో వైసిపి గూండాలు, పోలీసులు ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి చట్టాన్ని పూర్తిగా అపహాస్యం చేస్తూ అర్ధరాత్రి యువగళం వాలంటీర్లపై అతి దుర్మార్గంగా వెంటబడి వాళ్లను వ్యాన్లలో కుక్కి అరెస్ట్ చేశారన్నారు. రాజ్యాంగ విలువలకు తూట్లు పొడుస్తూ పోలీసులు వైసిపి వారి కొమ్ముకాస్తూ కొనసాగిస్తున్న అరాచకానికి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. చంద్రబాబు పర్యటిస్తున్న ప్రాంతాలకు వచ్చి గలాటా సృష్టించి దాడులకు పాల్పడుతున్న వైసిపి వారికి సహకరిస్తూ టిడిపి కార్యకర్తలు, నాయకులే దాడులకు పాల్పడ్డారని తప్పుడు కేసులు బనాయిస్తున్న దారుణాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. నారా లోకేష్ పాదయాత్రతో అడుగడుగునా అడ్డంకులు కల్పిస్తున్న పరిస్థితులు గమనిస్తుంటే జగన్మోహనరెడ్డిలో భయం రోజురోజుకు పెరిగిపోతుందనేది సుస్పష్టం అవుతుందన్నారు. మరో నిరంగా పోలీసులు అర్ధరాత్రులు యువగళం క్యాంప్ సైట్‌కు వచ్చి వంటలు వండేవారిని, క్యాంప్ నిర్వహించే వారిని, పాదయాత్ర సజావుగా జరగడానికి నియమించుకున్న వాలంటీర్లను అరెస్ట్ చేశారంటే వీరిలో ఎలాంటి రాక్షస ప్రవృత్తి ఉందో తేటతెల్లం అవుతుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు జగన్మోహనరెడ్డిని ఎప్పుడు వదిలించుకుందామని ఎదురు చూస్తున్న విషయాలను గమనించి తన రాక్షస పరిపాలనను శాశ్వతం చేసుకునేందుకు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని, ప్రశ్నించే వారిని టార్గెట్ చేస్తూ అరెస్ట్‌చేసి అక్రమ కేసులు బనాయిస్తున్నారని ధ్వజమెత్తారు. కరెంటు కోతలతో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతుంటే సమస్యలు పెరిగిపోతుంటే ఏమాత్రం బాధ్యత వహించకుండా అరాచకాలతో అధికారం కాపాడుకోవాలని ప్రయత్నించటం హేయమైనదన్నారు. వైసిపి దుర్మార్గాలను ఎదుర్కొని లోకేష్ ముందుకు వెళుతున్నారని, 2,800ల కి.మీ పాదయాత్ర అత్యంత సాహసోపేతంగా లోకేష్ నిర్వహిస్తున్నారని 4 వేల కి.మీ పాదయాత్రను దిగ్విజయంగా పూర్తిచేయటం ఖాయమన్నారు. వైనాట్ 175 సీట్లు అంటున్న జగన్ నీకు 175 వ్యతిరేకంగా వచ్చే పరిస్థితిని గమనించలేక పోతున్నారని ఎద్దేవా చేశారు. ఓడిపంటమే కాదు పొత్తు చిపి బజార్లో వెంట తిరిమేసే పరిస్థితులు ప్రజల చేత తెచ్చుకోవద్దని జగన్మోహనరెడ్డికి హితవు పలికారు. కాగా సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి తూమ్మూరు వెంకటేశ్వర్లు కూడా పాల్గొన్నారు.

# ఇండియా పేరు భారత్‌గా మారిస్తే స్వాగతిస్తా - మంత్రి రోజా

**తిరుమల,సెప్టెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** మనదేశంపేరును ఇండియా నుండి భారత్‌గా మారుస్తున్నారనే అంశంపై పెద్దఎత్తున



చర్చజరుగుతోందని, ఇండియా పేరును భారత్‌గా మారిస్తే మంచిదేనని రాష్ట్ర పర్యాటక, క్రీడలశాఖ మంత్రి ఆర్‌కె రోజా చెప్పారు. ఆంగ్లంలో ఇండియా అని పిలవడం కంటే మన భాషలో భారత్ అని పిలవడం బాగుంటుందని ,ఇది నా అభిప్రాయం అన్నారు. భారత్‌గా మారిస్తే స్వాగతిస్తానని తెలిపారు. తిరుమల శ్రీవారిని బుధవారం ఉదయం ఆమె దర్శించుకున్నారు. ఆలయం వెలుపల ఈ విషయంపై తన అభిప్రాయం వెల్లడించారు.



# శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం శ్రీకాళహస్తిలో అంగరంగ వైభవంగా నిర్వహించిన సంబరాలకు స్థానిక శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి, ఆయన తనయ బియ్యపు పవిత్రారెడ్డి, తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి, దేశం పట్టణ అధ్యక్షుడు విజయకుమార్‌నాయుడు ఇతర రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. పట్టణానికి సమీపంలోని శ్రీకృష్ణుని ఆలయంలో వేకువ జాము నుంచి ఆధ్యాత్మిక చింతన చోటుచేసుకుంది. శ్రీకాళహస్తి,సత్యవేడు నియోజకవర్గాలకు సంబంధించిన యాదవ్ కులస్తులు హాజరయ్యారు. శ్రీకాళహస్తిలో కృష్ణాష్టమి సంబరాలుమిన్ను ముట్టాయి. అంగరంగ వైభవంగా ఊరేగింపులు జరిపారు. ఊరేగింపు ఆలయం నుంచి ప్రారంభించారు. మొదటి సారి శ్రీకృష్ణభగవానుని విగ్రహాన్ని సప్పరంలో ఏర్పాటు చేసి ఘనంగా ఉత్సవం జరిపారు. ఊరేగింపును ఎపి ఎన్‌జిఓ నాయకుడు చెంచురత్నం యాదవ్,డాక్టర్ చంద్రశేఖర్, హరియాదవ్,చిర్రినాగేశ్వరరావు,గోపాల్ యాదవ్‌ల సారధ్యంలో ఊరేగింపు జరిపారు. ఆసుపత్రి రోడ్డు, ఆర్‌టిసి సర్కిల్, పాత వరదయ్యపాళెం రోడ్డు, సినిమావీధి, నగరి వీధి, బజారువీది, తేరువీధి, నెహ్రూవీధుల మీదుగా సాగింది.గతంలో ఎన్నడూ లేని విధంగా సంప్రదాయ నృత్యాలు, కోలాటాలు,నాట్యాలు చేస్తూ, బ్యాండుమేళాలు,తప్పెట్ల మోతలతో దద్దరిల్లింప జేసారు.యువకులు నాట్యాలు చేస్తూ ఊరేగింపు సాగించారు.ఎలాంటి ఇబ్బందు ల్లేకుండా సిఐ అంజూయాదవ్ పర్యవేక్షణలో భారీ బందోబస్తుతో ఊరేగింపు సాగింది.

# ఇంద్రకీలాద్రిపై శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో బుధవారం శ్రీ కృష్ణాష్టమి పర్వదినమును పురస్కరించుకొని ఆలయ వైదిక, అర్చక సిబ్బంది శ్రీ అమ్మవారి ప్రధానాలయంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ భగవానులకు షోడశోపచార పూజలు, నివేదనలు, కర్పూర హారతులు, నీరాజన మంత్ర పుష్పాలు ఇత్యాది పూజాధికాలు నిర్వాహణ అనంతరం గోశాలలో గోవు పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్ట్‌బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, చింకా శ్రీనివాసరావు పాల్గొన్నారు. సాయంత్రం 6.30 నుండి 7 గంటల వరకు దేవస్థాన పండితులచే పురాణ ఉపన్యాసం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న విహెచ్‌పి ప్రధాన కార్యదర్శి మిలింద్ పరాండే

# తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి

## కర్నూలులో విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ ప్రధాన కార్యదర్శి మిలింద్ పరాండే

**కర్నూలు విద్య, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** స్థానిక కర్నూలు నందు నంద్యాల చెక్‌పోస్టు వద్ద భరతమాత గుడి అవరణలో విశ్వహిందూ పరిషత్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో విశ్వహిందూ పరిషత్ శతాబ్ది ఉత్సవాలను ప్రారంభించడానికి వచ్చిన విశ్వహిందూపరిషత్ కేంద్రీయ ప్రధాన కార్యదర్శి మిలింద్ పరాండే విచ్చేశారు. వారు మాట్లాడుతూ భారతదేశంలో మెజార్టీ ప్రజలుగా ఉన్న హిందువులు పాటించే సనాతన ధర్మం కరోనా వైరస్ లాంటిందని దాన్ని పూర్తిగా నిర్మూలించాలని దుర్భాషలాడిన తమిళనాడు క్రీడామంత్రి స్టాలిన్ కుమారుడైన ఉదయనిధి స్టాలిన్‌ను వెంటనే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నామన్నారు. రాజ్యాంగ బద్ధంగా అందరికి ఓట్లను స్వీకరించి మంత్రిగా ప్రమాణం చేసేటప్పుడు అన్ని మతాలను, వర్గాలను సమాన దృష్టితో చుస్తానని ప్రమాణం చేసిన ఉదయనిధి ఈరోజు హిందూ మనోభావాలను దెబ్బతినేలా తీవ్రమైన వ్యాఖ్యాలు చేయడం గర్హనీయమని అన్నారు. ఈయన ఈ వ్యాఖ్యాలు చేసేటప్పుడు అదే సభలో దేవాదాయశాఖ మంత్రి కూడ పక్కనే ఉండి వారిని నివారించకపోవడం దురదృష్టకరమని వారు వాపోయారు. ఈవిషయంపై ఉదయనిధి స్టాలిన్ వెంటనే హిందూ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేకుంటే దేశవ్యాప్తంగా ఉద్యమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. అయోధ్య భవ్యరామమందిరం వేగంగా జరుగుతుందని 2024 సంక్రాంతి తరువాత జనవరి 16 నుంచి 24 తేదిల మధ్యలో గర్భాలయంలో మూలవిరాట్ మహాప్రాణ ప్రతిష్ట కార్యక్రమం దేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులంతా గర్వించేలా ఈప్రతిష్ట కార్యక్రమం నిర్వహించబడుతుందని వారు తెలిపారు. విశ్వహిందూపరిషత్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేశవ్యాప్తంగా భజరంగ్‌దళ్ అధ్వర్యంలో "శౌర్య జాగరణ యాత్ర" పేరుతో యువకుల్లో దైవభక్తి, దేశ భక్తి పెంచడం యువత వ్యసనాలకు దూరంగా ఉండడానికి ప్రోత్సహించడం స్వతంత్ర్య సంగ్రామంలో తమ అసువులు బాసిన వీరులను తలుచుకొని వారితే ప్రేరణ పొందడం వంటి విషయాల కోసం ఈ యాత్ర నిర్వహించబడుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 80 శాతం గ్రామాలకు చేరుకునేలా ఈయాత్ర నిర్వహణ ఉంటుందని వారు కొనియాడారు. విశ్వహిందూ పరిషత్ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా నేడు కృష్ణాష్టమి నుండి 2024లో వచ్చే కృష్ణాష్టమి వరకు సంవత్సరం పాటు షష్టి శ్రీ ఉత్సవాలను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించబోతామని సమస్త గతంగా విస్తృతస్థాయిలో కార్యకర్తల జట్లను ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నాలు సాగుతాయని, ప్రస్తుతం దేశంలో ఉన్న 76 వేల కమిటీలను లక్ష కమిటీలుగా పెంచేలా యోజన చేయడం జరిగిందని అలాగే 72 లక్షల మందిగా ఉన్న కార్యకర్తలను కోటి మంది కార్యకర్తలుగా పెంచే ప్రయత్నం చేస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 4500 సేవా ప్రకల్పాలను 8 వేల సేవా ప్రకల్పాలుగా పెంచాలని దేశంలో 400 సేవా జిల్లాలను రెట్టింపు చేయాలని సంకల్పం చేశామన్నారు. రాష్ట్రంలో 40 సంవత్సరాలుగా 27 సేవా కార్యాలు ఎస్సీ, ఎస్టీలు నివసించే చోట నిర్వహిస్తామన్నారు. పాఠశాలలో 955 మంది విద్యార్థులు వసతి గృహాల్లో 55 మంది విద్యార్థులకు విశ్వహిందూ పరిషత్ సేవలను అందిస్తుందని వీటి సంఖ్యను మరింత పెంచే ప్రయత్నంలో లక్ష్యంగా తీసుకుంటామన్నారు.

# ఖబడ్దార్ లోకేష్.. రక్తపాతం సృష్టిస్తే చూస్తూ ఊరుకోం

**- తనిఖీలు తర్వాతే పాదయాత్ర కొనసాగింపు**

**- యువగళంలో ఘటనలపై డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ**



**తాడేపల్లిగూడెం,సెప్టెంబర్06,ప్రభాతవార్త** ఖబడ్దార్... లోకేష్....అంటూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. పచ్చని ప్రశాంత పశ్చిమగోదావరి జిల్లాకు వచ్చి రక్తపాతం సృష్టిస్తే చూస్తూ ఊరుకోమని తెగేసి చెప్పారు. పాదయాత్రలో పాల్గొంటున్న ప్రతీ ఒక్కరినీ తనిఖీలు చేసిన తర్వాతే పాదయాత్రను కొనసాగించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. చంద్రబాబు అరెస్టు కావడమే కాదు జైలుకు వెళ్లడం కూడా ఖాయమని స్పష్టం చేసారు. అవినీతి కేసుల్లో చంద్రబాబుతో పాటు లోకేష్ కు కూడా జైలు తప్పదన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యువగళం పేరుతో లోకేష్ నిర్వహిస్తున్న పాదయాత్రలో వరుసగా చోటు చేసుకుంటున్న ఘటనలపై డిఫ్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోకి పాదయాత్ర ప్రవేశించినప్పటి నుంచి మొన్న బువ్వనపల్లి, నిన్న భీమవరంలో జరిగిన ఘటనలను ఆయన తీవ్రంగా ఖండించారు. బువ్వనపల్లిలో సామాన్యులను యువగళం వాలంటీర్లు చావగొట్టడం, భీమవరం సమీపంలోని తాడేరు వద్ద రాళ్లు రువ్వి సామాన్యుతో పాటు పోలీసులను సైతం గాయాలకు గురి చేయడం లోకేష్ లోని క్రిమినల్ మనస్తత్వాన్ని బయట పెట్టిందన్నారు. పాదయాత్ర చేసేవాడు వివిధ వర్గాలకు చెందిన సామాన్య జనాలను కలిసి వారి కష్ట సుఖాలు తెలుసుకోవాలి గాని కిరాయి మూకలను వెంటేసుకుని దండయాత్ర చేయడం ఏమిటని మంత్రి కొట్టు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అయినా పాదయాత్ర లో వందలు, వేల మంది కిరాయి గూండాలు, రౌడీలు, అల్లరి మూకలను కూడా తిప్పుకోవడం ఏమిటని ప్రశ్నించారు.

# ప్రతి ఒక్కరు రైతులకు అండగా ఉండాలి

## త్రిదండి అహోబిలం జీయర్ స్వామి

**విజయవాడ,సెప్టెంబర్6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి ఒక్కరు రైతులకు అండగా ఉండాలని త్రిదండి అహోబల జీయర్ స్వామి అభిభాషించారు. సామాన్యుల ఆహారం మొదలు గుడి పెట్టే నైవేద్యం వరకు వినియోగించే పదర్థాలు రైతులు పండించేవేనన్నారు.బుధవారం మిషన్ కర్షదేవోభవ అవగాహన కార్యక్రమాన్ని విజయవాడ శివారుల్లో సీతానగరం చిన్న జీయర్‌స్వామి వేద పాఠశాల సమీపంలోని విజయ కీలాద్రి క్షేత్రంలో నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ ప్రతి రోజు ఈ సమయంలో సుందరకాండ ప్రవచనం జరుగుతుందన్నారు.రైతుల సంక్షేమం కోసం చేస్తున్న కర్షకదేవో భవ అవగాహన సదస్సు మరింత సుందరమైందన్నారు.వేదం.పురాణాల్లో అన్నం ఆహార తదితర పదార్థాల ప్రభావం మనుషులపై ఎలా ఉంటుందో స్వామిజీ వివరించారు. [illegible] అహమన్నం,అహమన్నం అనే పదాలకు వివరణ ఎలా ఉన్నదో తెలియచేసారు.మిషన్ కర్షదేవోభవ జాతీయ చైర్మన్ ఆడారి కిశోర్‌కుమార్ ప్రసంగించిన అనంతరం మిషన్ కర్షదేవోభవ పోస్టర్‌ను త్రిదండి అహోబిలం జీయర్ స్వామి ఆవిష్కరించారు.

# అనంతపురంలో బిందు, తుంపర సేద్యాలే శరణ్యం!

**-50వేల ఎకరాల్లో సామూహిక బిందు, తుంపర సేద్యం ప్రారంభిస్తే వైఎస్సార్సీపీ నాశనం చేసింది**

**-సంపద సృష్టించడంపై దృష్టి పెట్టకుంటే కరవు కాటకాలతో రైతులు దివాలా తీసే పరిస్థితి వస్తుంది**

**-పి.కొకుంట్లవద్ద పంట పొలాలలో మీడియాతో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు**




కొకుంట్లవద్ద హంద్రీనీవా కాలువతో సెల్ఫీ తీసుకొంటున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**ఉరవకొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా సస్యశ్యామలం కావాలంటే బిందు, తుంపర సేద్యాలే శరణ్యమని వాటిపై వైసీపీ ప్రభుత్వం దృష్టి సారించకుండా కరువు కాటకాలు, పేదరికాన్ని పెంచి పోషిస్తోందని మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా ఉరవకొండ మండల పరిధిలోని పి.కొకుంట్లలో జరిగిన పయ్యావుల కేశవ్ తనయుడు పయ్యావుల విక్రమ్‌సింహా వివాహ రిసెప్షన్‌కు హాజరైన ఆయన గ్రామ సమీపంలో హంద్రీనీవా కాలువ నీటితో బిందు సేద్యం ద్వారా సాగు చేస్తున్న కంది పంటను పరిశీలించి అక్కడే మీడియాతో మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో తాను 50వేల ఎకరాలకు సామూహిక బిందు, తుంపర సేద్యం అందించేందుకు ప్రాజెక్టును తీసుకొస్తే దాన్ని వైసీపీ ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. నాడు తాము ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్‌వల్ల నేడు రైతాంగం కొంత నిలదొక్కుకోగలుగుతున్నారు. దాన్ని వైసీపీ ప్రభుత్వం కొనసాగించలేదన్నారు. హంద్రీనీవా కాలవ పక్కనే డ్రిప్, తుంపర సేద్యం ద్వారా పంటలు పండించుకొంటున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు ఒక్క ఎకరాకు కూడా డ్రిప్, స్ప్రింక్లర్లు ఇవ్వలేదన్నారు. కేంద్రం ఇచ్చిన మైక్రో ఇరిగేషన్‌కు కూడా సహకారం అందించలేదని 40 నుండి 50శాతం కేంద్రం నిధులిస్తే దానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వలేదన్నారు. తాను హంద్రీనీవా కాలువను వెడల్పు చేయాలని పనులు ప్రారంభించి జీఓ ఇచ్చి 45శాతం పనులు పూర్తి చేస్తే నాడు ఏదో చేస్తామని కథలు చెప్పినవారు నేడు దాని గురించి పట్టించుకోవడంలేదన్నారు. హంద్రీనీవా కాలువకు ఎవరెవరి అడ్డు పెట్టారో చెప్పాలన్నారు. ఉండే వనరులను వినియోగించుకొని అద్భుత సంపద సృష్టించడం టీడీపీ ప్రభుత్వానికే తెలుసని దానిపై ఈ ప్రభుత్వం దృష్టి పెట్టడంలేదన్నారు. రైతులకు వివిధ పద్దతుల ద్వారా సాగునీరు ఇస్తే ఈ భూముల్లోనే బంగారం పండిస్తారని లేకపోతే కరువు కాటకాలు ఏర్పడుతుంటాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రైతులు కరువు కాటకాలకు గురై ఆర్థికంగా దివాలా తీసే పరిస్థితులు నేడు కనబడుతున్నాయన్నారు. విండ్ ఎనర్జీకు తానే శ్రీకారం చుట్టానన్న చంద్రబాబు దానికోసం ప్రత్యేకమైన పాలసీను తెచ్చానని దీంతో ఈ ప్రాంతంలో రైతుల భూములకు విలువ పెరిగిందన్నారు. గ్రీన్ ఎనర్జీవల్ల వాతావరణ కాలుష్యంలేని కరెంటు వస్తుందన్నారు. మైక్రో ఇరిగేషన్, హంద్రీనీవా, విండ్ ఎనర్జీ, సోలార్ ఎనర్జీలు ఇవే రాయలసీమ విధానాలు ఇలా వ్యవస్థలను నిర్వీర్యం చేయడం దారుణమని ఎద్దేవా చేశారు. ఇలాంటి మంచి పనులు చేయకుండా తప్పుడు విధానాలు చేస్తూ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని పూర్తిగా నాశనం చేసే పరిస్థితులు రావడం చాలా దారుణమన్నారు. సోలార్ ఎనర్జీ పెట్టిన వారు వాటాల కోసం వైసీపీ నాయకులు భయంకరమైన వేధింపులతో పారిపోయారన్నారు. హంద్రీనీవా ఎక్కడికక్కడ మోయిడ్ చేసిందన్న చంద్రబాబు జిల్లాకు నీళ్లు వస్తే రైతాంగం ఎంతో అభివృద్ధి చెందుతారన్నారు. కష్టపడే రైతాంగం భూములకు నీళ్లు ఇస్తే రైతులు కోట్ల రూపాయలు సంపాదిస్తారని లేకుంటే రైతులు చితికిపోయే పరిస్థితి వస్తుందన్నారు. ఆయన వెంట మాజీ మంత్రులు కాలువ శ్రీనివాసులు, పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడి, జిల్లా అధ్యక్షుడు బి.కె.పార్థసారధి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వంలో ఈర్ష్య, భయం మొదలైంది

## టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**అమరావతి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** యువగళం పాదయాత్రను చూసి ప్రభుత్వంలో ఈర్ష్య, భయం మొదలైందని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు.బుధవారం డిజిపి కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చిన అనంతరం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర పోలీసు వ్యవస్థ రోజురోజుకీ నవ్వులపాలు అవుతోందని అన్నారు. ఎందుకిలా అవుతోందని డిజిపి ఏమైనా ఆలోచిస్తున్నారా? అని అన్నారు. ఫిర్యాదిదారులు పోలీసు స్టేషన్‌కు వెళ్లాలంటనే భయపడతున్నారని అన్నారు. తమకు న్యాయం జరుగుతుందా? లేక పోలీసులు, అధికార పార్టీ వారితోకుమ్మక్కై కేసులు పెడతారా? అన్న భయంతో ఉన్నారని అన్నారు.. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగిన యువగళం పాదయాత్రలో భీమవరంలోనే సమస్యలు వచ్చాయన్నారు.. లోకేష్‌ను చూడాలని, అతనికి మద్దతు తెలపాలని పాదయాత్రకు జనం తండోపతండాలుగా వస్తున్నారని, దాంతో ఈ ప్రభుత్వానికి కన్నుకుట్టిందన్నారు. ఈ ప్రభుత్వం పాదయాత్రపై ఈర్ష్యపడిందని, భయపడిందన్నారు యువగళం పాదయాత్రకు సంబంధించి పోలీసులు అనుమతించిన రూట్‌లో వైకాపా వారు ఫ్లెక్సీలు ఎలా కడతారని ప్రశ్నించారు?. వైకాపా ఫ్లెక్సీలను పోలీసులు ఎలా అనుమతిస్తారని అన్నారు.. అక్కడ కట్టే ఫ్లెక్సీలు తీసేయాలని మావాళ్లు అంటే, వాళ్లపై రాళ్లేశారని, టిడిపి వాళ్లకు, యువగళం వాలంటీర్లకు రాళ్లు తగిలి గాయాలైతే వారిపైనే 307 కింద కేసులు పెడతారా? అని ప్రశ్నించారు.తెల్లవారుజామున దాడిచేసి 50 మంది వాలంటీర్లను బలవంతంగా తీసుకెళతారా? అని అన్నారు.. ఏం కేసని అలా తీసుకెళ్లారని అన్నారు. లోకేష్ వేస్తున్న ప్రతి అడుగు ఈ ప్రభుత్వాన్ని అధ: పాతాళానికి తొక్కేస్తుందని అన్నారు. పాదయాత్ర సాగకుండా చేయాలన్న ప్రభుత్వ కుట్రలు సాగవన్నారు యువగళం పాదయాత్రలో జరిగిన, జరుగుతున్న పరిణామాలను గమనించి, తగిన చర్యలు తీసుకోవాలని డిజిపిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని భావించి తాము మెయిల్ పెట్టామన్నారు. తెదేపా మెయిల్‌పై డిజిపి కార్యాలయం స్పందించలేదని, మేం ఇవాళ డిజీ కార్యాలయానికి వెళ్లాలనుకుంటే ముట్టడించటానికి వస్తున్నామని పోలీసులు వారికి వారే అనుకుని టిడిపి నేతలను గృహనిర్బంధంలో ఉంచారన్నారు. వందలాది పోలీసులను కాపాలా పెట్టి ప్రజలకు ఇబ్బంది కల్గించారన్నారు. తాము ఇచ్చిన వినతి పత్రాన్ని డిజిపి కార్యాలయంలో ఎవరూ తీసుకోలేదని, మంగళగిరి డిఎస్పీ తీసుకున్నారని తెలిపారు. ఓడిపోతున్నామని, ప్రజలు ఛీ కొడుతున్నారని తెలిసే ఈ ప్రభుత్వం ఇలా చేస్తోందన్నారు. అరాచకపాలనకు స్వస్తిపలకటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నరని అన్నారు. టిడిపి కార్యకర్తలు, వాలంటీర్ల తరపున కోర్టులో వాదించటానికి న్యాయవాదులను నియమించామన్నారు. అడ్డగోలుగా వ్యవహరిస్తున్న పోలీసులపై భవిష్యత్‌లోకచ్చితంగా చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. సమావేశంలో తెదేపా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, మాజీ మంత్రి, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ప్రసంగించారు.



పోలీసు అధికారికి వినతి పత్రం అందజేస్తున్న వర్ల రామయ్య,ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, బొండా ఉమామహేశ్వరరావు, నక్కా ఆనందబాబు తదితరులు



# లోకేష్ పాదయాత్రలో పోలీసులు నోటీసులు

## వాలంటీర్ల అరెస్ట్ భీమవరంలో ఉద్రిక్త పరిస్థితి

**పాలకోడేరు(గణపవరం)ప్రభాతవార్త,సెప్టెంబరు6** పశ్చిమలో లోకేష్ పాదయాత్ర రకరకాల మలుపులు తిరుగుతుంది ఆయన రెచ్చగొట్టే ధోరణిలో మాట్లాడుతున్నారని వాహనాల సంఖ్యను పెంచారని తదితర ఆరోపణలపై లోకేష్‌కు భీమవరం రూరల్ సీఐ నాగమురళిప్రసాదు ఇచ్చేందుకు ప్రయత్నించారు.అయితే లోకేష్ వీటినీ తీసుకునేందుకు అంగీకరించాలేదు.రూట్ మ్యాప్ ప్రకారమే తీను పర్యటిస్తున్నానని ఏలాంటి చట్టవ్యతిరేఖ పనులు చేయడం లేదని తనపై చర్యకు అవకాశలులేవని ఆయన తన వాదనను పోలిసులుకు వినిపించారు.ఈ యాత్రలో మరో మలుపు భీమవరం ప్రాంతంలోనే వెన్నంటి ఉండి పలు విధులు నిర్వహించే వాలంటీర్లుదాదాపు 50మందిని భీమవరం టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకోన్నారురెండు బస్సుల్లో వారినితీసుకోవెళ్లి రోయ్యల కంపెనీకి చెందిన గోడౌన్‌లో ఉంచినట్లు ఈ సందర్భంగా వారిని కొట్టినట్లు ఆరోపణ పోలీసులు తమను హీనంగా చూసారని కొట్టారని టిడిపి నేతల వద్దవాలంటీర్లు వాపోయారు.ఈ సంఘటనతో తెటుగుదేశం పార్టీ నాయకులు దేవినేని ఉమా,కె.రవింద్ర,గన్ని వీరాంజనేయులు పాల్గోన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాన్యుని చెంతకు చేర్చటమే లక్ష్యం : ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ



**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాన్యుని చెంతకు చేర్చటమే లక్ష్యంగా తిరుపతి ఐఐటి పని చేస్తుందని డైరెక్టర్ ప్రొఫెసర్ కేయన్ సత్యనారాయణ అన్నారు.బుధవారం ఏర్పేడులోని తిరుపతి ఐఐటిలో 29వ అంతర్జాతీయ ఫ్యాబ్రికేషన్స్ అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ అనే అంశంపై మూడు సమావేశాలను ఆయన ప్రారంభించారు.దేశ విదేశాల నుంచి 15 ప్రముఖ కంపెనీలు సారధ్యంలో ముఖాముఃి చర్చలు సమావేశాలు నిర్వహించారు. జాతీయ సమావేశాలకు సత్యనారాయణ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ డిఆర్‌డిఓ ఎపివిఎస్ ప్రసాద్ జ్యోతి ప్రజ్వాలన చేసారు.ఈ సమావేశాలకు 30 దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.దేశ వ్యాప్తంగా ఉన్న 15 ఐఐటిలు,ఎన్ఐటిలు,ఇస్రో, డిఆర్‌డిఓలాప్స్ తదితర ప్రముఖ కంపెనీల ఇంజనీర్లు పాల్గొన్నారుమూడు రోజుల జాతీయ సెనినార్‌ను ప్రారంభించిన డైరెక్టర్ ప్రొఫేసర్ సత్యనారాయణ మాట్లాడుతూ నేడు మారుతున్న వాతావరణంతో సామాన్యునికి కూడా సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమన్నారు. క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసిన తాము ఈ విజ్ఞానాన్ని సామాన్యులకు అందజేయుటకు ప్రయత్నిస్తున్నట్లు వివరించారు.విద్యార్థులకు చదువులతో పాటు సామాజిక అవగాహనను కల్పించుటకు తీర్చి దిద్దుతున్నట్లు వివరించారు. తిరుపతి ఐఐటిని జాతీయ అంతర్జాతీయ స్థాయి సామర్థ్యాలతో తీర్చి దిద్ది దేశంలోనే తిరుపతి ఐఐటి అంటే నెంబర్ వన్ లా తీర్చి దిద్దుటకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రతి నెల ఏదో ఒక సెమినార్‌ను నిర్వహిస్తున్నామని విద్యార్థులకు అన్ని రంగాల్లో విజ్ఞానం అందించుటకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రస్తుతం మెకానిక్ విభాగంలో మూడు రోజుల అంతర్జాతీయ సెమినార్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఆయా కంపెనీలు,ప్రభుత్వ రంగ సంస్థలు వివిధ ఉత్పత్తులు టెక్నాలజీని ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలనే అంశంపై చర్చలు జరుగుతాయని తెలిపారు.

# వార్తలు మీరు ఆపితే ఆగే రోజులు పోయాయి చంద్రబాబు:ఎంపి విజయసాయిరెడ్డి

**సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** మేం కూయకపోతే తెల్లారదు...అని భ్రమపడే చంద్రబాబు గారి పచ్చమీడియా కోళ్ళు ఇకనైనా వాస్తవాలు గ్రహించాలి. తమ యజమాని అక్రమ కమిషన్ల సొమ్ము రూ118 కోట్లకు సంబంధించిన వార్తలు రాయకుండా ఆపారు. కాని శివుడి మూడో నేత్రం వంటి షోషల్ మీడియా దేశమంతా చాటింపు చేసింది. మీరు ఆపితే ఆగే రోజులు పోయాయని ఇప్పటికైనా గ్రహించండి చంద్రబాబునాయుడు అనుకూల మీడియా బాసులూ..అని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు.-సాక్ష్యాధారలు లేకుండా నేరాలు చేయడం, వెన్నుపోటు పొడవడం బాబుగారికి వెన్నతో పెట్టిన విద్య , కానీ కాలం బలమైనది, వ్యవస్థలను జీవితాంతం మేనేజ్ చేయగలిగారుకానీ, ఇక మీకు శిక్ష అనుభవించే కాలం దగ్గరపడిందన్న తత్వం భోధపడినట్టుందికాదా:చేసిన తప్పులు ఏదో ఒక సమయంలో వెంటాడతాయని చంద్రబాబుకి బాగాతెల్సు.

# రైతు సాధికారత సంస్థ కార్యనిర్వాహక వైఎస్ చైర్మన్ తల్లం విజయకుమార్‌కు డాక్టర్ ఎమ్మెస్ స్వామినాథన్ అవార్డు



ఎంపి కనిమెళి కరుణానిధి చేతుల మీదుగాడాక్టర్ ఎమ్మెస్ స్వామినాథన్ అవార్డు అందుకుంటున్నరైతు సాధికారత సంస్థ కార్యనిర్వాహక వైఎస్ చైర్మన్ తల్లం విజయకుమార్

**విజయవాడ,సెప్టెంబరు6, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రైతు సాధికార సంస్థ కార్యనిర్వాహక వైఎస్ చైర్మన్ తల్లం విజయకుమార్ కు డాక్టర్ ఎమ్మెస్ స్వామినాథన్ అవార్డు-2023అవార్డు లభించింది.ప్రపంచవ్యాప్తంగా పర్యావరణఫ పరిరక్షణకు అత్యున్నత సేవలను అందించే వారికి చెన్నయి ఈష్ట్ రోటరీ క్లబ్బు ఈ అవార్డును అందిస్తోంది.రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ దోహదం చేస్తున్న నేపథ్యంలో విజయకుమార్ ఈ అవార్డు లభించింది.ఈ అవార్డు ప్రధానోత్సవం చెన్నయిలో బుధవారం జరిగింది.ఎంపీ కనిమెళి కరుణానిధి చేతుల మీదుగా రాష్ట్ర రైతు సాధికార సంస్థ కార్యనిర్వాహక వైఎస్ చైర్మన్ విజయకుమార్ డాక్టర్ ఎమ్మెస్ స్వామినాథన్ అవార్డు-2023 అవార్డును అందుకున్నారు.ఈ అవార్డును అందుకున్న విజయకుమార్ 33 ఏళ్ళ పాటు ఆయన వివిధరంగాల్లో సేవలను అందించారు.ఆంధ్రప్రదేశ్ బాగస్వామ్య సాధికార సంస్థ ద్వారా ప్రకృతి వ్యవసాయంను ప్రోత్సహిస్తున్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం, 7 సెప్టెంబర్, 2023


## సిసి డ్రైన్ నిర్మాణానికి మేయర్ శంకుస్థాపన



11లో

## 3.45కోట్ల వ్యయంతో ఊటగెడ్డ పార్కు అభివృద్ధి

నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి



11లో

వార్తలు మీరు ఆపితే...

## ఆగే రోజులు పోయాయి చంద్రబాబుగారు

ఎంపి విజయసాయిరెడ్డి



జగదాంబ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

మేం కూయకపోతే తెల్లారదు...అని భ్రమపడే చంద్రబాబు గారి పచ్చమీడియా కోళ్ళు ఇకనైనా వాస్తవాలు గ్రహించాలి. తమ యజమాని అక్రమ కమిషన్ల సొమ్ము రూ118 కోట్లకు సంబంధించిన వార్తలు రాయకుండా ఆపారు. కాని శివుడి మూడో నేత్రం వంటి షోషల్ మీడియా దేశమంతా చాటింపు చేసింది. మీరు ఆపితే ఆగే రోజులు పోయాయని ఇప్పటికైనా గ్రహించండి చంద్రబాబునాయుడు అనుకూల మీడియా బాసులూ..అని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు. సాక్ష్యాధారలు లేకుండా నేరాలు చేయడం, వెన్నుపోటు పొడవడం బాబుగారికి వెన్నతో మిగతా 11లో

## శ్రీకృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ సీఎం బూడి





విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

దేవరాపల్లి మండలం కేంద్రంలోని శ్రీకృష్ణా ఆలయంలో న్విహించిన శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం యాదవ కాలనీ సంఘం సభ్యులు మంత్రిని ఘనంగా సత్కరించారు. చిన్నారులు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని వీక్షించారు. తదుపరి లక్షల రూపాయలతో నిర్మాణ దశలో ఉన్న రజకుల విశ్వ ప్రేమ భవనలను పరిశీలించి స్థానిక కాలనీలో పర్యటించారు. ఈకార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే జగనన్న లక్ష్యం



11లో

కనుమాం పంచాయితీలో వై.వి.సుబ్బారెడ్డి



## ఇదేమి సన్మానం మంత్రి....

గురుపూజోత్సవం రోజున గురువును పూచికపుల్లతో సమానంగా తీసిపడేశారు -మంత్రి ఆదిమూపు సురేష్ వ్యాఖ్యలపై ట్విట్టర్ వేదికగా గంటా శ్రీనివాసరావు ఫైర్



విశాఖపట్నం, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త

ఈ ప్రపంచంలో ఉపాధ్యాయునికి ఏది ప్రత్యామ్నాయం కాదన్న సంగతి తెలుసుకోండి... గూగుల్‌కు కంటెంట్‌ను మిగతా 11లో

59వ వార్డు నక్కవానిపాలెంలో

## నూతన పార్టీ కార్యాలయం ప్రారంభం



11లో

## కోడికత్తి కేసు విచారణ మరోసారి వాయిదా

విశాఖ సెంట్రల్ జైలుకు నిందితుడు శ్రీనివాసరావు

విశాఖపట్నం, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త

కోడికత్తికేసు విచారణ మళ్లీ వాయిదా పడింది. బుధవారం విశాఖపట్నం ఎన్ఐఎ కోర్టులో కోడి్త కేసు విచారణ జరిగింది. విచారణలో భాగంగా న్యాయవాదుల వాదోపవాదాలను న్యాయస్థానం పరిగణలోకి తీసుకుని తదుపరి విచారణను నెల 20కి వాయిదా వేసింది. అలాగే నిందితుడు శ్రీనివాసరావును విశాఖ సెంట్రల్ జైలుకు లించాలన్న ఎన్ఐఎ అభ్యర్థనను కోర్టు అంగీకరించింది. విచారణ అనంతరం నిందితుడు శ్రీనివాసరావు తరపు న్యాయవాదులు మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ ఎడ్డి కోడి కత్తికేసు విచారణకు జరుకాకుండా విదేశీపర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. నాలుగున్నరేళ్ల నుంచి సీఎం జగన్మోహన్ రెడ్డి శ్రీనివాసరావుని తన తల్లికి దూరం చేశారని ఆగ్రహించారు. సీఎం జగన్ కోర్టుకు వచ్చి విచారణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో ఎన్వోసి అయినా ఇవ్వాలని న్యాయవాదులు కోరారు.

**విశాఖసెంట్రల్ జైలుకు జనపల్లి శ్రీనివాసరావు....**

విశాఖ విమానాశ్రయంలో కోడి కత్తితో జరిగిన ఘటనపై నమోదైన కేసు విచారణ గత నెల వరకు విజయవాడలోని ఎన్ఐఎ కోర్టులో విచారణ సాగింది. అక్కడి నుంచి తాజాగా విశాఖకు బదిలీ చేశారు. క్రమంలో కోడికత్తి కేసు నిందితుడు జనపల్లి శ్రీనివాసరావు నాలుగేళ్లుగా రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు. ఆయనను ప్రతీ వాయిదాకు రాజమండ్రి నుంచి విశాఖకు తీసుకు మిగతా 11లో





## వెలుగు చూస్తున్న చంద్రబాబు వరుస స్కాంలు

అమరావతి కాంట్రాక్టుల తరహాలో స్కిల్ స్కాం :ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

చంద్రబాబు స్కాంలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని అమరావతి కాంట్రాక్టులు స్కాం తరహాలోనే స్కిల్ ముడుపులు బయటపడ్డాయని నదులన్నీ చివరికి సముద్రంలో కలిసినట్లు అన్ని స్కాంల ముడుపులు చంద్రబాబుకే చేరుతున్నాయని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా బుధవారం పలు అంశాలపై ఆయన స్పందించారు అమరావతి కాంట్రాక్టులు తరహాలోనే స్కిల్ స్కాంలో కొల్లగొట్టిన నిధులు చివరకు చంద్రబాబు నివాసానికే చేరాయని అన్నారు.

**సాధారణ నోటీసులంటూ చిన్నమ్మ సమర్ధన**

కోట్ల రూపాయల ముడుపులు అందుకున్నందుకు చంద్రబాబుకు వచ్చినవి సాధారణ నోటీసలు కావని లంచం రూపంలో కోట్ల రూపాయలు ముడుపులు అందుకున్నందుకు ఇచ్చిన నోటీసులని బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి గ్రహించాలని అన్నారు. బాబు హెరిటేజ్ డెయిరీ కి ఐటీ నోటీసులు వస్తే ప్రతి కంపెనీకి ఎప్పుడో ఒకప్పుడు ఈ విధమైన నోటీసులు రావడం సహజమేనని సమర్థించుకోవచ్చని అయితే లంచం కింద కోట్లు చేరవేసిన బ్రోకర్ ఇచ్చిన వాంగ్మూలం అధారంగా ఇచ్చిన నోటీసులు సాధారణ నోటీసులంటూ సమర్థించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బాబుకు ఇచ్చినవి సాధారణ నోటీసులైతే ఆయన పెనాల్టీ చెల్లించి బయటపడేవాడని లంచం అందుకున్న నోటీసులు కావడంతో తప్పించుకోలేక తేలు కుట్టిన దొంగలా కిమ్మనలేక పోతున్నాడని అన్నారు.

**చేసిన తప్పులకు శిక్ష తప్పదు..**

సాక్షాధారలు లేకుండా నేరాలు చేయడం వెన్నుపోటు మిగతా 11లో



శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున అనంతపద్మనాభస్వామిని దర్శించుకోవడం

## జీవితంలో మరచిపోలేని ఘట్టం

ఎంపి విజయసాయిరెడ్డి



11లో

ఘనంగా స్వర్గీయ మేడపాటి సీతారామరెడ్డి

## క్యాంస విగ్రహావిష్కరణ

ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి



విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

రాజమహేంద్రవారం హైటెక్ బస్టాండ సమీపంలో స్వర్గీయ మేడపాటి సీతారామరెడ్డి కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో టీటీడీ మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి , కీ.శే.మేడపాటి సీతారామరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం రాజమహేంద్రవరం ఆనంకళా కేంద్రం నందు స్వర్గీయ మేడపాటి సీతారామరెడ్డి అమృతోత్సవం పేరిట 75వ జయంతి వేడుకల కార్యక్రమంలో గౌరవ అతిధులుగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, నగర ప్రముఖులు, వివిధ రంగాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



భాజపా విశాఖ జిల్లా కార్యాలయంలో

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాఖపట్నం సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ విశాఖ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రవీంద్రమేడపాటి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార యక్రమంలో రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి విష్ణుకుమార్‌రాజు, రాష్ట్ర కార్యదర్శి సురేంద్రమోహన్, రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జి కేశవకాంత్ రాష్ట్ర నాయకులు ఎస్ వి ఎస్ ప్రకాష్‌రెడ్డి విజయానందరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దానేష్ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉమ్మడి సుజాత రోహిణీ వాత్సల్య పాల్గొన్నారు. చిన్నారులకు బహుమతులు అందజేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతేఊ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉమ్మడి సుజాత, ఇతర బృందం జిల్లా కార్యాలయంలో ఒక చక్కటి ఏర్పాట్లు చేయడం జరిగిందని భారతీయ జనతా పార్టీ నాయకులుఅందరూ ఎంతో సంతోషంగా ఈకార్యక్రమంలో ఉట్టికొట్టి కట్టా పద్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిన్నారులు ప్రదర్శించిన పలు సంస్కృతిక కార్యక్రమాలను విచ్చేసినటువంటి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్‌రాక్ కంపెనీ ఎదురుగా ఉపాధి కల్పించాలంటూ నిర్వాసిత కూలీలు నిరసన



మాకవరపాలెం సెప్టెంబరు 6 ప్రభాతవార్త

పయినీర్ అల్యుమినియం కంపెనీలో నిర్మాసితులకు ఉపాధి కల్పణలో వివక్షత సరికాదని అప్రాంత ఎంపిటిసి మాజీ సర్పంచ్ తదితర పెద్దలు ఆరోపిస్తున్నారు. ఈమేరకు మాకవరసపాలెం మండలంలోని అప్పటి అన్‌రాక్ ప్రస్తుత పయినీర్ అల్యూమినియం కంపెనీలో ఉపాది పనుల్లో నియమించేందుకు సైతం కంపెనీ యాజమాన్యం విముఖకత వ్యక్తపరచడం పట్ల వారు తీవ్ర స్థాయిలో దుయ్యపడుతున్నారు. ఈమేరకు నిరాసిత గ్రామాలయిన జి.వెంకటాపురం జి.కోడూరు పంచాయితీ పరిదిలోని సుబ్రద్రయ్యపాలెం జి.నగరం గ్రామాలకు చెందిన కూలీలలకు సైతం ఉపాధి కల్పించడంతో కంపెనీ వివక్షత చూపుతున్నారని అయా గ్రామాల పెద్దలు ఆరోపిస్తున్నారు. దీనిపై నిర్వాసిత గ్రామాల ప్రజలతో సెప్టెంబరు 17తేదిన కంపెనీ నిరసన కార్యక్రమాలు చేపడుత్నుట్లు వారు హెచ్చరించారు. కంపెనీలో యాజమాన్యానికి అనుకూలంగా ఉండే కొంతమంది వ్యక్తులు సిపార్సు చేసిన వారికి మాత్రమే కంపెనీలో ఉపాధి కల్పిస్తున్నారంటూ వారు విమర్శించారు. దీంతో నిజమైన నిర్వాసిత గ్రామాలకు చెందిన నిరుపేద కటుంబాలకు చెందిన కూలీలు ఉపాదిలేక నానా అవస్థలు పడుతున్నట్నుట్లు తెలిపారు. దీనిపై స్థానిక భూనిర్వాసిత గ్రామాలకు చెందిన కూలీలతో కలిసి కంపెనీ గేటు ఎదురుగా 7తేదిన నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు జి.వెంకటాపురం ఎంపిటిసి సబ్బవరపు అప్పలనాయుడు మాజీ సర్పంచ్ గ్రామ పెద్దలు యర్రంశెట్టి వెంకటరమణ కోడూరు నాయకులు మళ్లజగన్నాధరావు (జయబాబు) తదితరులు స్థానిక ఎస్పై పి.రామకృష్ణారావుకు వినతి పత్రం అందజేసారు.

## అత్యధికంగా జనసేన క్రియాశీలక సభ్యత్వాలు

### అభినందించిన గెడ్డంబుజ్జి

పాయకరావుపేటరూరల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



అత్యధికంగా జనసైనికుల క్రియాశీలక సభ్యత్వాలు నమోదుచేసిన జనసైనికులను రాష్ట్రనాయకులు ఆపార్టీరథసారథి గెడ్డంబుజ్జి చెప్పారు. పాయకరావుపేట నియోజకవర్గంలో అత్యధికంగా 434 క్రియాశీలక సభ్యత్వాలు నమోదుచేసిన జనసేన క్రియాలశీలక వాలంటీర్ తుమ్మలగణేష్‌ను గెడ్డంబుజ్జితో పాటుగా మాజీఎమ్మెల్సీ లక్ష్మీశివకుమారి అభినందించారు. అలాగే వీరిచేతులమీదుగా పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్‌రాయవరం, కోటఉరట్ల, మండలాలకు చెందిన జనసేననాయకులకు సభ్యత్వం కిట్లను పంపిణీచేసారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన జనసేన నాయకులు, మాజీ ఎంపిటిసి పల్లిదుర్గారావు, నల్లలరత్నాజీ, శివశంకర్ దివాణం, వేములగంగాధర్, గర్లంకశ్రీధర్, తుమ్మలవీరబాబు, దొర వేముల సురేష్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ సేవా పురస్కారం పొందిన సుజాత



రాజవొమ్మంగి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయంలో 15సం.లుగా డేటా ఎంట్రీ కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న యం.సుజాత జిల్లా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాడేరు జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే కొట్టగుళ్లి బాగ్యలక్ష్మి, పిఓ అభిషేక్, యంపిపి రత్నకుమారి చేతులు మీదుగా సత్కారాన్ని పొందారు. శాలువా కప్పి ప్రశంసాపత్రాన్ని ఇచ్చారు. ఉత్తమ పురస్కారం అందుకున్న సుజాతను మండల విద్యాధికారి కె.తాతబ్బాయిదొర, యంఇఓ..2 తూము సూరయ్యరెడ్డి, సిఆర్పీలు డి.శ్రీనివాస్, చవల సతీష్, కొప్పిలి ఆదినారాయణరెడ్డి, మంగరాజు, విష్ణువర్ధన్, సిబ్బంది ఉష, ఏసుబాబులు అభినందనలు తెలిపారు.

## శ్రీరాంపురంలో జగనన్న పాలవెల్లువ

పాయకరావుపేట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం శ్రీరామపురం గ్రామంలో బుధవారం జగనన్న పాలవెల్లువ కార్యక్రమం నిర్వహించారు. డ్వాక్రామహిళలకు జగనన్న పాలవెల్లువ ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గారాకృష్ణప్రసాద్, ఇఓపిఆర్‌డి సత్యనారాయణ, వెటర్నరీడాక్టర్ సాయిశంకర్, వెలుగు ఏపియం సత్తిబాబు, ఎంపిటిసి వీరంతా పాల్గొన్నారు.

## ఎఆర్ఎస్ఐగా యువకుడుని సన్మానించిన పోలీసులు



రాజవొమ్మంగి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త

నిరుపేద కుటుంబంలో పుట్టి తల్లిదండ్రులు కష్టపడి చదివించగా పట్టుదలతో చదివిన ఆయువకుడు ఎ.ఆర్.ఎస్.ఐ.గా ఎంపిక కావడం జరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామానికి చెందిన పోతంశెట్టి త్రిమూర్తులు, నూకరత్నం దంపతుల మూడో సంతానం అయిన పోతంశెట్టి వీరచక్రదొర ఇటీవల తెలంగాణాలో చార్మినార్ జోన్‌లో జరిగిన పోలీసు రిక్రూర్మెంట్ పరీక్షల్లో ఎఆర్ఎస్ఐగా ఎంపిక కావడం జరిగింది. బుధవారం రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్‌లో రాజవొమ్మంగి సిఐ షేక్ బాజీలాల్, ఎస్‌హెచ్ఓ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్‌లు శాలువా కప్పి సత్కరించారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమని వీరచక్రదొర నిరూపించాడని సిఐ బాజీలాల్ అన్నారు. యువకులు వీరచక్రదొరను ఆదర్శంగా తీసుకుని ఉన్నతస్థాయి ఎదగాలని ఎస్‌హెచ్ఓ టి.గోపి నరేంద్రప్రసాద్ అన్నారు. ఈకార్యక్రమంలో సిఐ షేక్ బాజీలాల్, ఎస్.హెచ్.ఓ. టి.గోపి నరేంద్రప్రసాద్, అడిషినల్ ఎస్ఐ వి.జాన్‌కుమార్, కుటుంబీకులు పాల్గొన్నారు.

## పాల్తేరులో కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ

పాయకరావుపేట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామ సచివాలయంలో బుధవారం కొత్తగా మంజూరైన 40పింఛన్లను గ్రామసర్పంచ్ గోసలకృష్ణ ఆధ్వర్యంలో పంపిణీచేసారు. ఈ కార్యక్రమంలో పాల్తేరు ఎంపిటీసీలు, వైఎస్సార్‌సిపి నాయకులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

## 6 తేదీ నుండి సచివాలయాల్లో ఆధార్ మేళా

రాజవొమ్మంగి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల 16 సచివాలయాల్లో 56 రోజులు పాటు జరిగే ఆధార్ మేళాను వినియోగించుకోవాలని రాజవొమ్మంగి యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు తెలియజేస్తున్నారు. ఒక్కో సచివాలయంలో వారంరోజులు వంతున ఆధార్ కార్యక్రమాలను చేయడానికి రెండు టీమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని యంపిడిఓ తెలిపారు. 6 తేదీ నుండి 10 వరకూ శరభవరం, 6తేదీ నుండి 12 వరకూ శరభవరం సచివాలయంలో ఆధార్ అన్ని సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. 11 తేదీ నుండి 18 తేదీ వరకూ జెడ్డంగి, 11 తేదీ నుండి 18 తేదీ వరకూ లబ్బర్తి, 19 తేదీ నుండి 25 వరకూ చెరుకుంపాలెం, కింద్ర సచివాలయాలు, 26 తేదీ నుండి 30 వరకూ అమీనాబాద్, బడదనాంపల్లి సచివాలయాలు, అక్టోబరు 2తేదీ నుండి 10 తేదీ వరకూ వంచంగి, రాజవొమ్మంగి.2 సచివాలయం, 11 తేదీ నుండి 18 తేదీ వరకూ చికిలింత, రాజవొమ్మంగి..1 సచివాలయం, 19 తేదీ నుండి 25 తేదీ వరకూ వాతంగి, తంటికొండ సచివాలయాలు, 26 తేదీ నుండి 31 తేదీ వరకూ లోదొడ్డి, దూసరపాము సచివాలయాల్లో జరిగే ఈఆధార్ మేళాను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని యంపిడిఓ తెలియజేస్తున్నారు. ఆధార్‌లో జిల్లా మార్పు, కొత్తగా ఆధార్, పేర్లు, చిరునామాలో తప్పులు, బయోమెట్రిక్ వంటి పలు ఆధార్ సమస్యలను పరిష్కరించు కోవడానికి ఆధార్ మేళా ఉపయోగపడుతుందని అన్నారు.

## 9న రాజవొమ్మంగిలో ఎముకల వ్యాధులకు మెగా ఉచిత వైద్యశిబిరం

రాజవొమ్మంగి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 9 తేదీ ఎముకల సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఏలేశ్వరం శ్రీకృష్ణ ఎముకల హాస్పటల్ వైద్యులు డా. ఎన్.ఉమామహేష్ తెలిపారు. హాస్పటల్ ప్రారంభించి ఏడాది అయిన సందర్భంగా నిర్వహించే ఉచిత మెగా వైద్యశిబిరానికి సంబందిత సమస్యలతో బాధపడుతున్న వారు వచ్చి సేవలను పొందాలని కోరుతున్నారు.

## మన్యంలో జోల్డ పండుగ సందడి

### వరిపంట పొలాల్లో గిరిజన రైతులు ప్రత్యేక పూజలు



పాడేరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా ఏజెన్సీలో వరిపంట పొలాల్లో జోల్డ పండుగను గిరిజన రైతులు ఘనంగా నిర్వహించుకుంటున్నారు. జోల్డ పండుగ సందర్భంగా గిరిజన రైతు కుటుంబాలు వరి పంట పొలాల్లోకి వచ్చి గ్రామ శంఖుదేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. వరి పంట పొలాల్లో పూజలు నిర్వహించడానికి చిత్త పంట పొలాల్లో చేరకుండా పొలంలో జోల్డ, సీతకొమ్మ, జంత్రంగి, చిడి, కోమళ్లవేసి గ్రామ పూజారి ఇచ్చిన అఖిఓంతలు పొలాల్లో జల్లి ఈ సంవత్సరం పంట బాగా పండాలని ప్రత్యేక పూజలు రైతు కుటంబ సమతంగా మ్రొక్కుతారు. అనంతరం అక్కడే రైతులు వంటలు వండుకుని కుటుంబ సమేతంగా అలాగే బందు మిత్రులను ఆహ్వానించి అందరూ సరదాగా భోజనాలు చేసి గ్రామాలకు వెళతారు. ఏజెన్సీ దశాబ్దాలుగా గిరిజన రైతులు వరిపంట పొలాల్లో జోల్డ పండుగను నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ సంప్రదాయాన్ని గిరిజన రైతు బిడ్డలు కొనసాగిస్తూ వస్తున్నారు. ఈ సీజన్‌లో వరి పంట పొలాల్లో జోల్డ పండుగలు జరుపుకుంటూ గిరిజన రైతులు సరదాగా గడుపుకుంటున్నారు. పాడేరు, కొత్తపాడేరు, సుంద్రుపుట్టు, నక్కలపుట్టు, కిండంగి తదితర గ్రామాల్లో ఉన్న వరిపంట పొలాల్లో ఈ జోల్డ పండుగతో పొలాల్లో సందడిగా మారింది.

## రెండు పంచాయితీల్లో సాగిన చంద్రన్న ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ



రాజవొమ్మంగి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం చికిలింత, వంచంగి పంచాయతీల్లో బుధవారం మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన చంద్రన్న ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం రెండో రోజూ జరిగింది. రంపచోడవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి వంతల రాజేశ్వరి రచ్చబండ నిర్వహించి ఇంటింటా చంద్రబాబు ప్రవేశపెట్టిన ఆరు మినీ సంక్షేమ పథకాలు కరపత్రాలను పంపిణీ చేసారు. టిడిపి పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని అన్నారు. అమలు చేసే పథకాలను వివరిస్తూ చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఉపాద్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, రెడ్డి రమణ, ముప్పన సావిత్రి, పెదిరెడ్ల సత్యనారాయణ, కోటం శెట్టి సత్యనారాయణ, నందా రాంబాబు, కొచ్చా రాజు, కొచ్చా రాంబాబు, కాకర శంకురమయ్య, మాజీ యంపిటిసి కాకర చంటమ్మ, చెక్కా లోవరాజు, అద్దేపల్లి శివ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేక పింజరుకొండ కాలువలో జారి గిరిజనుడు మృతి

రాజవొమ్మంగి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ అడ్డతీగల మండలం పింజరుకొండ గ్రామం వెళ్ళే ఏలేరు కాల్వలో బుధవారం రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీ గొబ్బిలమడుగు గ్రామానికి చెంది మతిస్థిమితం లేని కేశెల వీర్రాజు (54)సం. అనే గిరిజనుడు కాలు జారిపడి మరణించడం జరిగిందని కుటుంబీకుల సమాచారం మేరకు అడ్డతీగల ఎస్ఐ అప్పలరాజు తెలిపారు. మృతదేహాన్ని అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబీకుల సమక్షంలో శవపంచనామాను నిర్వహించి పోస్ట్‌మార్టమ్ అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించామని ఎస్ఐ అన్నారు. ఈకార్యక్రమంలో గొబ్బిలమడుగు గ్రామానికి చెందిన కేశెల బాలరాజు, కేశెల పండబ్బాయి, కొండ్ల వెంకటస్వామి, పీరి శివాజీరెడ్డి తదితరులు పాల్గొన్నారు. వీర్రాజు మృతి పట్ల సర్పంచ్ సవిరాల చంద్రుడు, మాజీ సర్పంచ్ చలుమర్తి నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. గొబ్బిలమడుగు గ్రామానికి చెందిన కేశెల వీర్రాజు ఆగ్రామంలో ఒక్కడే నివాసం ఉంటున్నాడని సర్పంచ్ తెలిపారు. భార్య చనిపోయిందని, కుమార్తె దుర్గాదేవిని అదే గ్రామానికి చెందిన లాజర్‌బాబుతో వివాహం అయ్యి అదే గ్రామంలో నివాసం ఉంటున్నారు. మంగళవారం వీర్రాజు అడ్డతీగల వారపుసంతకు వెళ్ళి తిరిగి రాలేదని స్థానికులు అంటున్నారని సర్పంచ్ అన్నారు..

## పాడేరులో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

### చిన్నారులకు రాధాకృష్ణుల వేషధారణతో సందడి



పాడేరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులను రాధా కృష్ణుల వేషదారణలో వారివారి తల్లిదండ్రులు అలకంరిస్తూ ముస్తాబు చేసి వారి పిల్లల్లో చిన్నికృష్ణుడు, రాధాలను చూసుకుంటూ మురిసిపోయారు. అయితే ప్రతీ ఏడాది పాడేరు అంబేద్కర్‌జంక్షన్ సమీపంలో ఉన్న డిఆర్‌డిపో ఎదుట శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించే వారు అయితే వర్షం కారణంగా అలాగే అక్కడే శ్రీ కృష్ణదేవాలయం నిర్మాణం పూర్తయిన తర్వాత ఘనంగా నిర్వహించనున్నామని నిర్వాహాకులు పేర్కొన్నారు.

## యువగళం క్యాంపుపై వైసీపీ గుండాల దాడి దుర్మార్గం




### బుద్ద నాగజగదీష్

అనకాపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 200రోజులుగా ప్రశాంతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు సహకారంతో ప్రజల్లో మన్ననలను పొందుతూ ప్రజా సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కారం చూపుతున్నామని భరోసా ఇస్తూ పశ్చిమ గోదావరి భీమవరం మండలం తాడేరులో వైసీపీ శ్రేణులు కర్రలు రాళ్లతో దాడి చేసిన ప్రభుత్వం సహకారంతో పోలీసులు తో అర్ధరాత్రి క్యాంపు కార్యాలయం వద్దకు వచ్చి దాడి చేసి తెలుగుదేశ పార్టీ శ్రేణులును వాలంటీర్లను వంట వాళ్లపై విరుచుకుపడి పోలీస్ స్టేషన్లకు తరలించడం దుర్మార్గ మైన చర్యని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగజగదీశ్ జగన్ రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రతి నియోజకవర్గంలో పాదయాత్రకు మందస్తు అనుమతులతోనే పాదయాత్రకొనసాగిస్తున్న లోకేష్ కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ఇప్పటికే సర్వేల్లో తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలో తెలుగుదేశంఅన్ని నియోజకవర్గాలు కైవసం చేసుకుంటుందని తెలిసినప్పుడు నుంచి యాత్రను ఏ విధంగా భంగం కలిగించాలన్న దురుద్దేశంతో సకల శాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి జగన్‌రెడ్డి సూచనలతో వైసీపీ ముకలను దొంగలు, రౌడీలను రెచ్చగొట్టి పాదయాత్ర క్యాంపు కార్యాలయాలపై పెద్దపెద్ద మేడల మీద నుంచి రాళ్ల వర్షం కురిపించి భీభత్యాన్ని సృష్టించి యువగళం యాత్రను భగ్నం చేయడానికి కుట్ర చేశారని దానికి పోలీసులు సహకారంతో తిరిగి టీడీపీ శ్రేణులను పోలీస్ స్టేషన్‌కి తరలించి అక్రమ కేసుల నమోదు చేశారని మండిపడ్డారు. పశ్చిమ గోదావరి జిల్లాలో లోకేష్ ప్రవేశించినప్పటి నుంచి రోడ్డుకి ఇరువైపులా వైసీపీ ఫ్లెక్సీలను పోలీసులతో అధికారులు దగ్గర ఉండి కట్టించారని ఏపీలో ఇటువంటి దుస్థితిని ఏనాడూ కూడా చూడలేదని పోలీసు అధికారల పార్టీకి బాధ్యతలు మరిచి అధికార పార్టీకి తొత్తులుగా పనిచేస్తున్నారని ఇటువంటి సంఘటనలు పోలీసుల సంఘాలకు కనబడడం లేదా అని ప్రశ్నించారు. ఇటువంటి సంఘటన ఎప్పుడైనా చూశారా? మనస్సాక్షిగా ఆలోచించిలని భవిష్యత్తులో శాంతిభద్రతలను కాపాడాలని ఇటువంటి చర్యలు జరగకుండా చూడవలసిన భాద్యత డిజిపి కి ఉందని అన్నారు రాష్ట్ర టిఎన్టియుసి కార్యదర్శి దనాల విస్సుచౌదరి, పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్ , పట్టణ శాఖ ఉపాధ్యక్షులు బోడి వెంకటరావు, కార్యదర్శి సాలాపు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అగనంపూడి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



విశాఖ 6వ జోన్ 79వ వార్డులో ఒకకోటి 15లక్షల రూపాయలతో సీసీరోడ్లు విఆర్‌సి సి డ్రైన్లు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమె మ్మెల్యే తిప్పల నాగిరెడ్డి , కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసారు. ఈకార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యధికంగా అభివృద్దిలో ముందు ఉందని అన్నారు స్థానిక వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ మాట్లాడుతూ 79వ వార్డు పరిధి మూడు ఏరియాలని అన్ని ఏరియాలలో డ్రైనేజీలు సీసీ రోడ్లు చేశామని అలాగే లైటింగ్ సమస్య కొంత ఉందని అది కూడా త్వరలో పూర్తి చేశామని అలాగే లైటింగ్ సమస్య కొంత ఉందని అది కూడా త్వరలో పూర్తి చేస్తామని అన్నారు ఈకార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయుకులు కరణం సత్యారావు, వార్డు ప్రధాన కార్యదర్శి బొబ్బరి సూర్య కరణం పైడి రాజు, దండులూరు సుబ్బరాజు గొల్లవిల్లి కనక భవాని, మామిడి నరసింహారావు, అప్పారావు, పల్లెలు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఐసీసీ నేపధ్యంలో థమ్స్ ఆప్ నూతనప్రచారం ఆవిష్కరణ


విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

థమ్స్ ఆప్ కోకా కోలా కంపెనీకి చెందిన ఐకానిక్ స్వదేశీ పానియాల బ్రాండ్ థమ్స్ అప్ ఉఠా, ఇండియా ఇండియా మచా అనే ప్రచారం ద్వారా ఐసీసీ పురుషుల క్రికెట్ ప్రపంచ కప్‌తో అనుబంధం తదుపరి అధ్యాయాన్ని ఆవిష్కరించామని ఐసీసీ ప్రతినిధులు వెల్లడించారు. క్రికెట్ దిగ్గజాలు రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా మహమ్మద్ సిరాజ్ డైనమిక్ కెప్టెన్ రోహిత్ శర్మల చుట్టూ కేంద్రీకృతమైన ఉన్న చిత్రం మేకింగ్ ఇండియా బిలీవ్ ఇన్ టీమ్ ఇండియా ప్రచారం ఉద్దేశ్యం దాని ప్రత్యేక కథనంలో ఉందన్నారు. దీనికి వాయిస్ ఆఫ్ బిలీఫ్ గా బాలీవుడ్ కింగ్ షారుఖ్ ఖాన్ జీవం పోశారన్నారు. భారతీయ క్రికెట్ అభిమానుల ప్రస్తుత భావోద్వేగాలను పరిశోధిస్తుందని, ఇండియా గెలుస్తుందని ఇండియా గెలుస్తుందా! అని ఆలోచించే మనస్సుతో ఇండియా గెలుస్తుంది ! అని తీవ్రంగా విశ్వసించే ఉద్వేగభరితమైన హృదయం భారత్ గెలుస్తుందా? ఈ భావోద్వేగాల గొడవ థమ్స్ ఆప్ ఐకానిక్ స్లిట్ క్యాన్‌లో అద్భుతంగా పొందుపరచబడిందని తెలిపారు.

## వైభవంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



గాజువాక, సెప్టెంబర్06, ప్రభాతవార్త



నియోజకవర్గంలోని ప్రతీ వార్డులో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు బుదవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పెదగంట్యాడ, స్టీల్‌ప్లాంట్, అక్కిరెడ్డిపాలెం, గాజువాక, అగనంపూడి, కూర్మన్నపాలెం మాల్కాపురం తదితర ప్రాంతాలలోని వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు ఆలయాలలో శ్రీకృష్ణభగవానునికి పుజారుల సమక్షంలో పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకొని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. విశ్వగురు శ్రీకృష్ణుని ఆరాధించడం వలన శుభం కల్గుతుందని వేదపండితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. జీవీయంసీ 87వ వార్డులో.....కణితికాలనీ వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆద్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాజవాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 87వ వార్డు వైకాపా సీనియర్ నాయకులు ప్రగఢవేణుబాబు, బొడ్డ గోవింద. ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, చిత్రాడ రమణ, బొండా గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు. గాజువాక వేణుగోపాలస్వామి ఆలయంలో.......శ్రీకృష్ణాష్టమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శించుకొని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నియోజక ప్రజలకు శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేసారు. జీవీయంసీ 65వ వార్డులో శ్రీకృష్ణాష్టమి సంధర్బంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో వార్డు కార్పోరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. జీవీయంసీ 69వ వార్డులో జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకలలో వార్డు కార్పోరేటర్ కాకి గొవిందరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలను వితరణ చేసారు.

## సంక్షేమ పథకాలతో బాగుపడిన లబ్ధిదారుల జీవితాలు

### -రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్

అనకాపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో లబ్ధిదారుల జీవితాలు బాగుపడ్డాయిని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ చెప్పారు. స్థానిక అంజయ్య కాలనీలో పట్టణ అధ్యక్షుడు మందపాటి జానికిరామరాజు ఆధ్వర్యంలో బుధవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందజేశారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఆయనతెలుసుకున్నారు. ఒకరిద్దరూ అంగవైకల్యంతో బాధపడుతు ప్రభుత్వ నుంచి ఆర్ధిక సహాయం కావాలని మంత్రి ని కోరారు. వాటిక సంబంధించిన వివరాలను తనకు అందజేస్తే ప్రభుత్వం ఆదుకుంటామని హామీ ఇచ్చారు అలాగే ఈ ప్రాంతంలో కొన్ని చోట్ల పైప్ లైన్లను మార్చాలని స్థానికులు మంత్రికి విజా ప్తి చేశారు. సంబందిత అధికారులను పిలిచి దీనికి సంబందించిన చర్యలు తీసికోవాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ ప్రభత్వాన్ని తిరిగి తీసుకుని అధికారంలో రావల్సి న బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు. పట్టణాలు పల్లెల్లో మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వ తమదేనని అన్నారు. విశాఖకు దీటుగా అనకాపల్లి విశాఖ నగరానికి దీటుగా పట్టణాన్ని తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనకాపల్లి పట్టణ సుందరీకరణంలో భాగంగా ఆయన బుధవారం పలు శంకుస్థాపన లు చేశారు వైజాగ్ నుంచి సుంకరమెట్ట జంక్షన్ వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు శారదా బ్రిడ్జి వరకు 361లక్ష రూపాయల ఏమిటో నిరి్మంచనున్న తారు రోడ్డు సెంట్రల్ మెరీడియన్ ఫుట్ పాత్ నిర్మాణం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు అలాగే బయ్యవరం, లో 30సీసీ కెమిరాలను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. అనకాపల్లిలో ని నూకాంబిక అమ్మవారి దేవాలయ అభివృద్ధి పనులకు సంబందించిన వివరాలను ఆలయ చైర్మన్ కొణతాల మురళికృష్ణ ఈవో బండారు ప్రసాద్ మంత్రికి వివరించారు.

## ఇస్కాన్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న మేయర్

విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



కృష్ణం వందే జగద్గురమ్ సృష్టికర్త అయిన మహా విష్ణువు బ్రహ్మాండాన్ని ఉద్ధరించడానికి కృష్ణుడిగాఎనిమిదవ అవతారమని జన్మించిన కృష్ణ జన్మాష్టవిని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె బీచ్ రోడ్డు లో ఉన్న ఆంధ్రయూనివర్సిటీ కన్వీనెంట్స్ హాల్ లో ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో వేడుకలలో ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందువులు ఎంతో పవిత్రంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుపుకుంటారని భక్తి శ్రద్ధలతో ఆ మహావిష్ణువు శ్రీకృష్ణుని పూజిస్తారని తెలిపారు. ఈపర్వదినాన్ని కృష్ణాష్టమి గోకులాష్టమి లేదా అష్టమి రోహినీ అని పిలుస్తారని తెలిపారు. శ్రావణ మాసంలో లభించే పళ్ళు శొంఠి, బెల్లం కలిపిన వెన్న పెరుగు మీగడ స్వామికి నైవేద్యం పెడతారు. ఊయలలు కట్టి అందులో శ్రీకృష్ణ విగ్రహాల్ని పడుకోబెట్టి ఊపుతూరకరకాల పాటలు, కీర్తనలు, పాడతారు. వీధుల్లో ఎత్తుగా ఉట్లు కట్టి పోటీపడి వాటిని కొడతారు. అందుకే ఈ పండుగని ఉట్ల పండుగ లేదా ఉట్ల తిరునాళ్ళు అని పిలుస్తారని తెలిపారు.

## శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



98వ వార్డు పరిదిలో లక్ష్మీనరసింహ నగర్ రోడ్డు అప్పన్నపాలెం లో శ్రీ గోపిజన వల్లభస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పాల్గొన్నారు. ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేక పూజా నిర్వహించి తీర్థప్రసాదములు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ పెద్దలు స్వామివారి చెంత వున్న శాలువా వేసి ఎమ్మెల్సీ ని సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ ప్రపంచ నలుమూలలా కృష్ణుని ఆరాధిస్తారని అన్నారు. సృష్టికర్త మహావిష్ణువు బ్రహ్మాండాన్ని ఉద్దరించడానికి శ్రీకృష్ణుడిగా జన్మించిన కృష్ణ జన్మాష్టమిని కృష్ణాష్టమి గోకులాష్టమి అని పిలుస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు, వైసీపీ నాయకులతో పాటు చలపతి ఈశ్వరరావు, సింహాచలం అప్పలరాజు, విష్ణుమూర్తి పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు ప్రారంభం

### -సాగర్‌ఇస్కాన్ అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంస్థ

విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



అత్యంత వైభవంగా శ్రీకృష్ణజన్మాష్టమి ఉత్సవాలు ప్రారంభించాయి. సాగర్ నగర్ ఇస్కాన్ అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్యసంస్థ విశాఖ శాఖ అధ్యక్షులు సాంబదాస్ ప్రభూజీ ఇస్కాన్ మాతాజీ నితాయ్ సేవిని సారధ్యంలో అత్యంత వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి ముందుగా మందరంలో వేంచేసి ఉన్న దివ్య మంగళ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సన్నిధిలోహరే కృష్ణ మహా మంత్ర సామూహికంగా సంకీర్తన మధురంగా సాగింది. సాంస్కృతిక కార్య క్రమాల్లో భాగంగా ఇస్కాన్ అధ్యక్షులు సాంబదాస్ ప్రభూజి సారధ్యంలో సాగర్నగర్ ఇస్కాన్ లో నిర్వహిస్తున్న కృష్ణ జన్మాష్టమి ఉత్సవాల్లో భాగంగా ఈ తొలిరోజు విజయమ్యూజిక్ అకాడమి బృందంచే గాత్రకచేరి నృత్యభారతి డాన్స్ అకాడమీ కూచిపూడి నృత్యప్రదర్శన నాట్య పరమళ మ్యూజిక్ అండ్ డ్యాన్ స అకాడమీ కూచిపూడి నృత్యప్రదర్శన వ్యాఖ్యతగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఇస్కాన్ పిఆర్ఓ ఎం వి రాజశేఖర్ వ్యవహరించారు. ఈకార్యక్రమంలో వంశీకృష్ణ ప్రభు అర్చకులు జీవితకాల సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



**ఇస్కాన్ మందిర్‌లో ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ దివ్యమూర్తులను దర్శించుకుని అభిషేకం నిర్వహించి అనంతరం ఉయ్యాల సేవ చేసారు**

## దామా సుబ్బారావు తనయుని వివాహ వేడుకలలో అతిరథ మహారథులు







విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

దామా సుబ్బారావు తనయుడు సుమంత్ చౌదరి మౌలిక వివాహ వేడుకల లో భాగంగా నూతనదంపతులను ఆశ్వీరదించడానికి నగరంలో పలువురు వైసీపీ నాయకులు, అతిరథ మహారథులు విచ్చేసి నూతన దంపతులను శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి వై.వి.సుబ్బారెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, దక్షిణ నియోకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ , నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు, మాజీ మంత్రి టీడీపీ నాయకులు ఉత్తర నియోకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ని పర్మినెంట్ చేయాలని కోరుతూ వైవి.సుబ్బారెడ్డికి వినతిపత్రం అందజేత



విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

విశాఖపట్నం సర్క్యూట్ హౌస్‌లో జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు , విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు , వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి ల ఆధ్వర్యంలో విశాఖ అనకాపల్లి, విజయనగరం జిల్లాల కోవార్డినేటర్ మాజీ టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. గతంలో 2003 సెప్టెంబర్ నుంచి 2019 అక్టోబర్ వరకు కాంట్రాక్ట్ లెక్చరర్‌గా పనిచేసి 2019అక్టోబర్ లో మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సచివాలయాలు ఏర్పాటు చేసి ఎంతో మందిని పెర్మెనెంట్ ఉద్యోగులుగా నియమించారు. మేము కూడా కాంట్రాక్ట్ లెక్చరర్ ఉద్యోగం వదలి ఆ సచివాలయం ఉద్యోగంలో చేరాము ప్రస్తుతంమన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెగ్యులర్ చేస్తున్న తరుణంలో గతంలో కాంట్రాక్ట్ లెక్చరర్ గా పనిచేసి ప్రస్తుతం గ్రామ వార్డు సచివాలయంలోకి వెళ్లిన వారిని మరలా జూనియర్ కాలేజీలో రెగ్యులర్ లెక్చరర్స్‌గా రెగ్యులర్ చేయసే అవకాశం కల్పించాలని అని కోరారు. ఈకార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీనివాసరావు, ఆర్మీ మేజర్ జనరల్ పైడి హరినారాయణ, లక్ష్మణ్, ప్రతాప్, దిలేశ్వర్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రీయల్ ఏరియాలో పార్టీ కార్యాలయం ప్రారంభించిన ఆడారి



విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

ఇండస్ట్రీయల్ ఏరియా పార్టీ కార్యాలయం లో 7వార్డులు ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ ఎదురుగా 59వ వార్డు నందు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపిఎంఎస్ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ చేతుల మీదుగా మహూర్తానికి కొబ్బరికాయ కొట్టడం జరిగింది. ఇండస్ట్రీయల్ ఏరియా 14వ వార్డు కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు మాజీ కార్పొరేటర్లు అనుబంధ సంఘాల సభ్యులు రాష్ట్ర కార్పొరేషన్ సభ్యులు సచివాలయం క్లస్టర్ కన్వీనర్లు సచివాలయం కన్వీనర్లు గృహ సారధులు మహిళలు యువత పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



జగదాంబ, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త

మహావిశాఖనగర శాఖ రాజీవ్‌నగర్ శ్రీకుసుమ హరనాధ ఆశ్రమంలో ఆశ్రమ కమిటి ఆధ్వర్యంలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు ఘనంగా రిగాయి. ఈ సందర్భంగా సంకీర్తన ఏకాహం నిర్వహించారు. భక్తుల సమక్షంలో నిర్వహించిన బాలకృష్ణుని ఉయ్యాల ఉత్సవం కన్నుల పండువగాజరిగింది. కార్యక్రమంలో ఆశ్రమ కమిటీ అధ్యక్షులు బివి బాబాజీ, ఆర్‌వీఎస్ రమేష, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, సంయుక్తకార్యదర్శి ఎం.మంగరాజు, కోశాదికారి ఎస్.అనా న్జీరావు తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో క్తుఉ హాజరై శ్రీరాధాకృష్ణ అభినవస్వారూపులైన శ్రీకుసుమహరనాధులను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## గాంధీనగర్‌లో న్యూట్రీషన్ వీక్ వారోత్సవాలు



ఆరిలోవ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

స్థానిక 11వ వార్డు పరిధిలోగల గాంధీనగర్‌లో బుధవారం మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యూట్రీషన్ వీక్ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా యుపిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కె. కిరణ్‌లలితదేవి హాజరయ్యారు. వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వంటలు పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంసొంతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యుపిహెచ్‌సి సభ్యులు కె. వరలక్ష్మి, ఎఎన్‌యం పి. వరలక్ష్మి, ఆశా వర్కర్లు, మ్యాజిక్ బస్ సభ్యులు సౌజన్య, ఆర్.శంకర్, డి.సాయి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## వైజాగ్‌లో ఫినోలెక్స్ హౌస్ ప్రారంభం

జగదాంబ, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రికల్ ,కమ్యూనికేషన్‌కేబుల్స్ తయారీదారైన ఫినోలెకస కేబుల్‌స లిమిటెడ్ తన ప్రత్యేక బ్రాండ్ రిటైల్‌స్టోర్ ఫినోలెక్స్ హౌస్‌ను సిటీఆఫ్ డెస్ట్నీ వైజాగ్‌లో ప్రారంభించారు. ఛత్తీస్‌ఘడ్,ఉత్తరప్రదేశ్, కర్నాటక, తమిళనాడు,గుజరాత్, ఒడిశా తర్వాత ఇప్పుడు విశాఖపట్నంలో ఫినోలెక్స్ కేబుల్స్ ప్రారంభంతో ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించినట్టు అయ్యింది. ఈ సందర్భంగా ఫినోలెక్స్ కేబుల్స్‌లిమిటెడ్ ఎగ్జిక్యూఇవ్ చైర్మన్ దీపక్ కే ఛాబ్రియా మాట్లడుతూ మైమరిపింపచేసే ఆఫర్‌స,భవిష్యత్ ఎలక్ట్రికల్ సొల్యూషన్స్‌ను అనుభూమతి చెందడం, నిపుణుల ద్వారాకస్టమర్ల సందేహ నివృద్తిచేసేలా ఫినోలెకస హౌను సృష్టించామన్నారు.వినియోగదారుల విభిన్న అవసరాలను ఒకే కప్పుకింద తీర్చాలన్న మా అంకితభావానికి ఈవేదిక ప్రతిబింబంగా నిలుస్తుందన్నారు.మార్కెటింగ్ ప్రెసిడెంట్ అమిత్‌మాధూర్‌మాట్లాడుతూ వైజాగ్‌లో ఫినోలెక్స్‌హౌస్ ప్రారంభించడం మా ప్రయాణంలో ఒక కీలకమైలురాయి అన్నారు.

## వీడియో జర్నలిస్టు రాజశేఖర్‌కు సన్మానం



జగదాంబ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

కల్వకుంట్ల చంద్రశేఖర్ గుప్తా జయంతి ఉత్సవాల్లో భాగంగా 'వాసవీ వీక్' వారం రోజులపాటు జరిగే వేడుకలకు ఆరోరోజు బుధవారం నగరంలో జరిగిన జర్నలిస్ట్ డే ను పురస్కరించుకుని ఎబిఎన్ చానల్ వీడియోజర్నలిస్టులు కెవివి రాజశేఖర్, సంతోష్‌కుమార్‌లకు సన్మానం చేసారు.

## కొత్త వేరియంట్లతో స్కోడా

ఆరిలోవ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

స్కోడా ఆటో ఇండియా సంస్థ కుషాక్ ఒనిక్స్ ప్లస్, స్లానియా యాంబిషన్ ప్లస్లతో రెండు కొత్త ఉత్పత్తి వేరియంట్లను ప్రకటించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. రెండు వేరియంట్లు పండుగ ధర, ఆకర్షణీయమైన కొత్త ఎక్స్చేంజ్ ప్రయోజనాలు, ప్రతేక కార్పొరేట్ ప్లాన్లు కలిగి ఉంటాయని తెలిపారు. అన్ని పరిమిత కాలానికి మాత్రమేనని తెలిపారు. రెండు కార్లు ప్రత్యేకమైన క్రోమ్ ప్యాకేజీతో పాటు ఆకర్షణీయమైన ధరలో అదనపు యాక్సెసరీలతో వస్తాయని తెలిపారు.

## అరుదైన వ్యాధికి చికిత్స అందించి చిన్నారిని కాపాడిన మెడికవర్ వైద్యులు



జగదాంబ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

అధునాతన పద్ధతిద్వారా అరుదైన వ్యాధికి చికిత్స అందించి 8సంవత్సరాల చిన్నారిని మెడికవర్ వుమన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ వైద్యులు మెరుగైన వైద్యం అందించి కాపాడారు. దీనిలో భాగంగా ఈ చిన్నారి శా వ్సతీసుకోవడంలో ఇబ్బంది, నడవడం, కూర్చోవడం, అవయవాలు కదిలించడంలో కష్టంగా ఉండటంతో మెడికవర్ హాస్పిటల్‌స ఎమర్జెన్సీ విభాగానికి తీసుకొచ్చారు. అక్కడ డాక్టర్ సాయి సునీల్‌కిషోర్-పిడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ అండ్ నియోనాటాలజిస్ట్ ఆధ్వర్యంలో మెడికవర్ ఆసుపత్రిలో చేరారు. డాక్టర్ పిల్లవాడిని క్షుణ్ణంగా పరీక్షించిన తర్వాత 'గిలియన్‌బారే సింద్రోమ్ అమన్' అనే వ్యాధితో భాధపడుతున్నట్టు నిర్ధారణ చేసారు. సాధారణంగా ఇటువంటి వ్యాధి లక్ష మందిలో ఒక్కరికి వస్తుందని, ఇది ఈ పిల్లవాడితో త్వరగా వ్యాప్తి చెందింది.కండరాలు పట్టివేయడం, పక్షవాతానికి దారి తీయడం వల్ల అడ్మిట్ ఐన దగ్గర నుంచివెంటిలేటర్‌పై ఉంచి వైద్య చికిత్సలు చేసినట్టు తెలిపారు.అధునాతన పద్ధతిలో ప్లాస్మాఫెరిసిస్ తీఇ రక్తకణాలను తగినరీతిలో పోషణచేసి, తిరిగి దాతకు ఎక్కించడం చేసామన్నారు. సిరల యొక్క చిన్నక్యాలిబర్ ,ఆచరణాత్మక ఇబ్బందుల దృష్ట్యా పిల్లలలోఈ ప్రక్రియ చాలా కష్టం అటువంటి ఇబ్బందులను అధిగమించి పిల్లవాడిని కాపాడటం జరిగిదనిడాక్టర్ సాయి సునీల్‌కిషోర్ తెలిపారు. ప్లాస్మాఫెరిసిస్ ద్వారా ఈ వ్యాధికిట్రీట్మెంట్ చేయడం వైజాగ్‌లో ఇది మొట్టమొదటిదని వివరించారు.

## తెలుగుదేశంలోనే ప్రజల భవిష్యత్తుకి గ్యారెంటీ ఇస్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబు

### -బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ల సురేంద్ర



అనకాపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

తెలుగుదేశంలోనే ప్రజల భవిష్యత్తుకి గ్యారెంటీ ఇస్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు మాత్రమే అని అనకాపల్లి పట్టణం 81వ డివిజన్ వేగి వీధిలో భవిష్యత్తుకి గ్యారెంటీ ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర బుధవారం అనకాపల్లి పట్టణం జీవీఎంసీ 81వ డివిజన్ వేగి వీధిలో భవష్యత్తుకు గ్యారెంటీ ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన బూత్ కమిటీ అధ్యక్షుడు తో కలిసి మల్ల సురేంద్ర పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి మల్ల సురే ం ద్ర మాట్లాడుతూ ఈ వైయస్సార్ ప్రభుత్వంలో నాలుగేళ్ళ ప్రభుత్వంలో నిత్యవసర సరుకులు ధరలు పెరిగి, కరెంటు చార్జీలు పెరిగి, గ్యాస్ రేట్లు పెంచి పెట్రోల్ డీజిల్ పెరిగి, అన్ని వర్గాలవారు విసుకు చెంది ఉన్నారని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చాక తల్లి వందనం పేరుతో ఏడాదికి 15వేల , ఆడబిడ్డ నిధి కింద 18 నుంచి 59సంవత్సరాల్లోపు ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉదో ్యగం లేని వారికి నెలకు 3వేలు వ్యవసాయం చేసుకునే వారికి ఏడాదికి 20వేల ప్రతి ఇంటింటికి సంవత్సరానికి 3గ్యాస్ సిలిండర్లు ఉచితమని, మహిళలకు జిల్లా వరకు బస్సు ప్రయాణం ఉచితమని భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో 81వ వార్డు డివిజన్ టీడీపీ నాయుకులు వేగి కృష్ణ మల్ల సూరిబాబు, తిప్పనా అప్పారావు, పెంటకోట శ్రీనివాసరావు, సూర్యప్రభ జామిరాజు, జోన్నాడ, సురేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పెదగదిలిలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



ఆరిలోవ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు పరిధిలోగల పెదగదిలి గ్రామంలో శ్రీకృష్ణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా వైఎస్సాఆర్ సీపీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాసరావు పాల్గొన్నారు. కమిటీ సభ్యులందరూ శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక ఆకర్షణగా శ్రీకృష్ణుడు, రాధ, గోపిక వేషధారణలు అందరిని ఆకట్టుకన్నాయి. గ్రామస్తులు ఎంతో ఉత్సాహంతో ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని వేడుకలు అంగరంగ వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కోల బంగారయ్య,దూళి రఘుతో పాటు కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ఫిషింగ్ హార్బర్‌లో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు



విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

ఫిషింగ్ హార్బర్ లో ఉదయం 6గంటల నుంచి 10గంటల వరకు విపరీతమైన రద్దీ చేపల వేలంపాట వద్ద ఉండటంతో గంటలు తరబడి ట్రాఫిక్ నిలిచిపోతుండటంతో ఈ విపరీతమైన ట్రాఫిక్ సమస్యతో బోటు యజమానులు మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర మరపడవల సంఘం అధ్యక్షుడు వాసుపల్లి జానికరామ్ ఈ సమస్యను జిల్లా కలెక్టర్ మల్లికార్జున దృష్టికి సోమవారం నాడు స్పందన జగనన్నకు చెపుదాం కార్యక్రమంలో తీసుకుని వెళ్లారు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పోలీస్ యంత్రాంగం సమస్య పరిష్కరించడానికి అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రాజీవ్‌కుమార్ ఆద్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. పది రోజులపాటు పోలీసులతో నియంత్రణ చేయడానికి అసోసియేషన్ సహకారంతో అన్ని చర్యలు తీసికుంటామని పర్యవేక్షించిన అనంతరం ఎక్కువగా ఆటోలు వేలం చేపల కేంద్రం వద్ద నిలుపుదల చేయటం వల్ల ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటుంది అని గుర్తించిన పోలీసు అధికారులు ఆటోలను ఫిషి ంగ్ హార్బర్ లోపలికి చేపలు వేలం వేసే సయయంలో రాకుండా చర్యలు తీసుకొని ట్రిఫిక్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని ఏసిపి రాజీవ కుమార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసుపల్లి జానికిరామ్‌కు హామీ ఇచ్చారు.

## శ్రీగీతాభవన్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



జగదాంబ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

వన్‌టౌన్ రాజప్పనాయుడు వీధిలో గల శ్రీగీతాభవన్‌లో శ్రీగీతా ప్రచారసమితి ఆధ్వర్యంలో అత్యంతవైభవంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గోపూజ నిర్వహించి అనంతరం గో సహిత శ్రీకృష్ణబగవాన్ పంచలోహ ఉత్సవమూర్తికి పంచామృత అభిషేకం నిర్వహించి సర్వాంగసుందరంగా అలంకరించి లడ్డుపూజ అష్టోత్తరము నిర్వహించారు. బాలకృష్ణుని ఉయ్యాల ఉత్సవం నేత్రపర్వంగా జరిగింది. కార్యక్రమంలో శ్రీగీతారపచార సమితి రవాధ్యక్షుల వై.కష్ణమూర్తి, అధ్యక్షులు సిహెచ్ విశ్వేశ్వరరావు, ఉపాధగ్క్షులు పి.పగన్‌మెహ న్రావు, కార్యదర్శిఎం.వనజాదేఇ, కోశాధికారి జివిఆం ప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. విచ్చేసిన వారందరికి తీర్థప్రసాదాలు అందచేసారు.

## నేటి నుంచి హోమ్ షాపింగ్ ఫ్రీ

జగదాంబ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

హిండ్‌వేర్, యురేకా ఫోర్బ్స్,స్లీప్‌వెల్, లివ్‌ప్యూర్; హెచ్‌ఐటి, జగర్‌స్మిత్,కింబర్లీక్లార్క్, బిల్ట్ స్కిల్, బిఎస్బీహోమ్‌ఎన్నో ప్రముఖ బ్రాండ్‌లలో అనేక డీల్‌లు,ఆఫర్‌లను అందచేస్తున్న అమెజాన్‌డాట్ ఇన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న హోమ్ షాపింగ్ ఫ్రీ సమమయంలో అనగా ఈనెల 7 నుంచి 10వ తేదీ వరకు అమెజాన్‌డాట్ ఇన్‌లో గృహాలంకరణ, ఇంటిని మెరుగుపరచడం,కిచెన్ ఉపకరణాలు, లాన్‌క అండ్ గార్డెన్ పరికరాలు, వాల్ డెకర్‌లు, మిక్సర్‌గ్రైండర్లు,ఫ్యాన్‌లు తదితర ఉత్పత్తులు, బాత్రూమ్ ఫిట్టిరేలు నుండి కస్టమర్‌లు 70 శాతం వరకు తగ్గింపు పొందవచ్చఉనని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

## దక్షిణ నియోజకవర్గంలో జర్నలిస్టు డే వేడుకలు



విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

ప్రతిక్షణం సమాజ సేవలో ముందుండే జర్నలిస్టుల సేవలు మరువలేనివని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందులనాగరాజు అన్నారు బుధవారం జర్నలిస్ట్ డే వేడుకలను అల్లిపురం డాక్టర్ కందుల నాగరాజు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మీడియా టీవీ అధినేత దుర్గాప్రసాద్ తో పాటుగా పలువురు జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజలు సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కరం దిశగా ముందుకు సాగుతుండే వ్యక్తులు జర్నలిస్టులని కొనియాడారు. ఈసందర్భంగా ప్రింట్ అండ ఎలక్ట్రానిక్ మీడియా ఫోటో జర్నలిస్టు మిత్రులకు జర్నలిస్టు డే శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీ అధికారంలో వస్తే జర్నలిస్టులకు కీలక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు, కిరణ్ ప్రసాద్, నాగలక్ష్మీ, నందితారావు, ఉసిరికల యజ్ఞేశ్వరి లుక్స్ గణేష్, ప్రణీత్, గాజుల శ్రీను అనిల్ నాగేంద్ర, సతీస్, శ్రీను, ప్రసాద్ కందుల నలినిదేవి, జనసేన యువ నాయులు కందుల బద్రీనాథ్, కందుల కేదారినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన

### ముఖ్యఅతిధులుగా నగర మేయర్, ఎంవీవీ



ఆరిలోవ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు పరిధిలోగల ఆరిలోవ దుర్గానగర్‌లో బుధవారం వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ ఆధ్వర్యంలో సీసీ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ హాజరయ్యారు.అనంతరం వాళ్ళు చేతుల మీదుగా పూజ కార్యక్రమాలతో రూ. 13 లక్షల వ్యయంతో సీసీ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహాన్‌రెడ్డి సారధ్యంలో విశాఖ నగరం ఎంతో అభివృద్ధి చెందుతుందని, 12వ వార్డు పరిధిలో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఎంవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమము రెండు సమదృష్టితో ముఖ్యమంత్రి ప్రజలకు మంచి పరిపాలన సాగిస్తున్నారన్నారు. జీవీయంసీ నిధులు, అదే విధంగా పార్లమెంటు నిధులు కలిసి విశాఖ నగరాన్ని మరింత సు ందర నగరంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సత్తి మందారెడ్డి, కన్నెటీ సుబ్బారెడ్డి, చొక్కర శేఖర్‌తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు ప్రారంభం

జగదాంబ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త




సాగర్‌నగర్ ఇస్కాన్ అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంస్థ విశాఖపట్నం శాఖ అధ్యక్షులు సాంబదాస్ ప్రభూజి, ఇస్కాన్ మాతాజీ నితాయ్‌సేవిని సారథ్యంలో అత్యంత వైఎవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు ప్రారంభమయ్యాయిన ముందుగా మందిరంలో వేంచేసిఉన్న దివ్య మంగళమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సన్నిధిలో హరేకృష్ణ మహామంత్ర ఆసమూహికంగా సంకీ్తన మధురంగా సాగింది. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఇస్కాన్ అధ్యక్షులు సాంబదాస్ ప్రభూజీ సారథ్యంలో సాగర్‌నగర్ ఇస్కాన్‌లో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు విజయ మ్యూజిక్ అకాడమి బీందంచే గాత్రకచేరి, నృత్య భారతి డాన్స్ అకాడమికూచిపూడి నృత్య ప్రదర్శన, నాట్యపరిమళ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమి కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. పాల్గొన్న కళాకారులందరికిఇస్కానన్ మాతాజీ నితాయ్‌సేవిని జ్ఞాపికలను అందచేసారు. సాంస్కృతిక కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ వ్యవహరించారు. కార్యక్రమంలో వంశీకృష్ణప్రభు, అర్చకులు జీవితకాల సభ్యులు, అధిక సంఖ్యలోభక్తులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య యువజన సంఘంలో కృష్ణాష్టమి వేడుకలు



జగదాంబ, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త

వన్‌టౌన్‌లో గల ఆర్యవైశ్య యువజనసంఘంలో నిర్వహిస్తున్న శ్రావణమమసాం సంబరాల్లో భాగంగా కృష్ణాష్టమి సందర్భంగా బుదశారం 12 సంవత్సరాల వు బాలబాలికలచే కృష్ణాష్టమివేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకలు సంధ్యా సమయంలో రాధాకృష్ణుల అల్లరి అనేఉపశీర్షికతో నిర్వహించారు. ఈకార్యక్రమంలో చిన్నారులచే కృష్ణుడు, రాధ, గోపికలు ష్ఘషధారణ పోటీలు,చిన్నారి కృష్ణుల చిలిపిపనులు,, ఉట్టికొట్టడం వంటి కార్యక్రమాలు ఉత్సాహభరితంగానిర్వహించారు. సుమారు 45 మంది చిన్నారులు పాల్గొన్న ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహంగా ఆనందంగా సాగింది.ఈ సందర్భంగా ఆర్యవైశ్యయువజన సంఘం అధ్యక్ష,కార్యదర్శులు నల్లూరు నూకరాజు, పూసర్ల సురేష్‌కుమార్ మాట్లాడుతూ చిన్నారుల్లో దేవునిపట్ల భక్తిభావం, కృష్ణతత్వం, మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల విశ్వసం ఫరిడవిల్లేలా వారికి అర్తమయ్యేరీతిలో శ్రీకృష్ణుని ఆటపాటల గీతాలతో వివరించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి యాంకర్‌గాతమ్మన నీరజ ,కోయాంకర్ మాదేటిజ్యోతి సహాయంతో చిన్నారులను ఉత్సాహభరితంగా ఉంచేందుకు సంవత్సరం మూడునెలల చిన్నారి కృష్ణునికి సంబంధించిన విషయాలను వారికి వివరించి ఉత్తేజపరిచారు.ఈ సందర్భంగా వియాన్స్ గుప్త అనే చిన్నారి శ్రీకృష్ణుడి వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.

## వియత్నాం హంగ్‌బంగ్ వర్సిటీతో గీతం ఎంఓయు

### -బోధన పరిశోధనలలో సంయుక్త అధ్యయనాలు




విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

వియత్నాం కు చెందిన ప్రముఖ విశ్వవిద్యాలయంలో ఒకటైన హాంగ్‌బంగ్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయంతో గీతం డీమ ్డ విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ హంగబంగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ంతర్జాతీయ వ్యవహారాల ఉపాధ్యక్షుడు సయాన్ గాక్టాన్ సమక్షంలో బుధవారం అవగాహన ఒప్పందంపై సంతాకలు చేశారు. హంగ్‌బంగ్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం వైద్య కళాశాల డీన్ డాక్టర్ నయాన్ తన్వ డక్, అంతర్జాతీయ విద్యావిభాగం డిప్యూటీ డైరెక్టర డాక్టర్ ఉతిపునాగ , ప్రత్యేక అధికారి లీహోక్వాక్‌హేన్‌లతో కూడిన బృందం గీతం డీమ్ ్డ విశ్వవిద్యాయలంలోని వైద్య విభాగాలను మూర్తి పరిశోధనశాలను సందర్శించింది అవగాహన ఒప్పందం సందర్భంగా జరిగిన సమావేశంలో గీతం రిజిస్ట్రార్ ప్రొ.డి గుణశేఖరన్ మాట్లాడుతూ బోధనతో పాటు పరిశోధనలకు తాము అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.అంతర్జాతీయంగా పేరొ ందిన విశ్వవిద్యాలయాలతో సంయక్త భాగస్వామ్యాల ద్వారా నూతన బోధనాంశాలను తీసుకురావచ్చునన్నారు. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి ప్రొ వైస్ ఛాన్ ్సలర్ ప్రొఫెసర్ బి గీతాంజలి, డీన్ డాక్టర ఎస్ పి రావు, జిమ్‌సర్ ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతిపద్మజ తదితరులు పాల్గొన్నారు. కాగా రెండు విశ్వవిద్యాలయాల మద్యకు దిరిన ఒప్పందంలో భాగంగా విశ్వవిద్యాలయాలు బోధన, పరిశోధనలతో పాటు సంయుక్తంగా సదస్సులు వర్క్‌షాప్‌లుస్వల్పకాలిక కోర్సులు నిర్వహించనున్నా యని గీతం అంతర్జాతీయ విద్యా విభాగం డైరెక్టర్ డాక్టర్ కె పి కిషన్ వెల్లడించారు

## లవ్ ఆల్ మ్యూజిక్ డిస్ట్రిబ్యూషన్ హక్కులు వింక్ స్టూడియోకి

విశాఖపట్నం సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

డౌన్‌లోడ్స్ రోజువారీ క్రియాశీల యూజర్స్ ద్వారా భారతదేశం ప్రముఖ మ్యూజిక్ భారతదేశంలోని అతిపెద్ద మ్యూజిక్ స్ట్రీమింగ్ యాప్ అయిన వింక్ మ్యూజిక్ స్టూఇయో పి గోపీచంద్ అనే బ్యాడ్మింటన్ సూపర్ స్టార్ జీవితం ఆధారంగా తెరకెక్కిన కె కె మీనన్ నటించిన లవ్ ఆల్ అనే చిత్రం డిస్ట్రిబ్యూషన్ హక్కులను గెలుచుకున్నట్లు ప్రకటించింది. లవ్ ఆల్ చిత్రాన్ని మహేశ్ భట్ , పి గోపిచంద్ లు ఆనంద్ పండిట్ తో కలిసి నిరి ్మంచారు. ఇది ఎమ్ రమేశ్ లక్ష్మీగణపతి ఫిల్ ్మ స్టూడియోస్ ద్వారా సెపె ంబర్ 1వ తేదీన విడుదల చేయబడుతుంది. ఈ చిత్రానికి సుధాంశు శర్మ దర్శకత్వం వహించగా స్వస్తిక ముఖర్జీ రాబిన్ దాస్, శ్రీశ్వర, అతుల్‌శ్రీవాస్తవ రాజా బుందెల నటించారు. ఈ సినిమాలో ఇప్పటికే వింక పై అందుబాటులో ఉన్న ఐదు చిరకాలం గుర్తిండిపోయే పాటలు ఉన్నాయి. వింక్ మ్యూజిక్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.

## CLASSIFIEDS

VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, **CHOPPALA RAMBABU** D.No 5-2-17/6, Kapu Tunglam, Vizag, have Changed my younger child's Name from Akhil to **AKHIL JOHNSON** vide affidavit **NO.372477.** **(Ro.No.25297)**

★ I, **CHOPPALA RAMBABU** D.No 5-2-17/6, Kapu Tunglam, Vizag, have Changed my elder child's Name from Choppala Abhishek to **CHOPPALA ABHISHEK PAUL** vide affidavit **No.372478.** **(Ro.No.25361)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## 24వ వార్డులో సిసి రోడ్డు పనులు ప్రారంభం



నర్సీపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ 24వ వార్డు శివపురం నూకాలమ్మ తల్లి గుడి దగ్గర ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ మంజూరు చేసిన నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ, వైస్ చైర్మన్ కోనేటి రామ కృష్ణ, పట్టణ అధ్యక్షులు ఏకశివ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అన్ని వార్డుల అభివృద్ధికి చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు ధనిమిరెడ్డి ప్రసాద్, కొణతాల వరలక్ష్మీ, జాన్ పాల్గొన్నారు.

## తాండవ ఆయకట్టు రైతుల పరిస్థితి వర్ణణాతీతం

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

వర్షాభావ ప్రభావంతో ప్రస్తుతం తాండవ ఆయకట్టు రైతుల పరిస్థితి వర్ణణాతీతంగా మారిందని జనసేన పార్టీ నర్సీ పట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. బుధవారం ఆయన నాతవరంలో విలేకరులతో మాట్లాడారు. తాండవ నీరు కేవలం 30 రోజుల వరకే సాగు భూములకు అందుతుందని ఇరిగేషన్ అధికారులు చేతులు ఎత్తే పరిస్థితి వచ్చిందన్నారు. పంట చివరి దశ వరకు నీరు వచ్చే అవకాశం లేక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే ముందస్తుగా తాండవ ప్రధాన గేట్ల లీకేజీలను అరికట్టడంలో విఫలమయ్యారన్నారు. దీంతో తాండవ నీరు వృధాగా పోయి. పంట పొలాలకు అంతంత మాత్రంగానే చేరుతుందన్నారు. లీకేజీలు అరికట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. వర్షాలు లేక జలాశయం నీటిమట్టం పెరగక ఈ ఏడాది పంటలు చేతికి వచ్చేలా కనిపించడం లేదన్నారు. ఇప్పటికైనా ఆయకట్టు రైతులకు పూర్తి స్థాయిలో నీరు అందేలా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, మండల యూత్ అధ్యక్షులు బైన మురళీ, గొలుగొండ మండల సీనియర్ నాయకులు రేగుబళ్ల శివ, వాసం వెంకటేష్ పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో శ్రీ చైతన్యపాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



నర్సీపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

నర్సీపట్నం శ్రీ చైతన్య పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టీచర్స్ డే సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాలల ప్రిన్సిపాల్ సి.హెచ్. శ్రీనివాస్ ఉపాధ్యాయులందరికి శుభాకాంక్షలు తెలుపుతూ గురువులకు విశిష్టమైన గౌరవం ఉందని అ,ఆల నుంచి గుణింతాల వరకు, అంకెల నుంచి లెక్కల వరకు, పిల్లల పాటల నుంచి చరిత్ర వరకు, ఆటల నుంచి సైన్స్ వరకు అన్నీ దగ్గరుండి నేర్పించి, విద్యార్థులను తీర్చిదిద్దే క్రమంలో వెలకట్టలేని త్యాగాలు చేసిన, చేస్తున్న ఉపాధ్యాయులందరికీ నమస్కరిస్తూ గురుపూ జోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గత కొన్నేళ్లుగా విధులు నిర్వహిస్తూ, ప్రతిభావంతులైన విద్యార్థు లను తయారు చేస్తున్న ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులతో పాటు ప్రశంసాపత్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చైతన్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయుల పాత్ర వెలగట్టలేనిదని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కారాన్ని రంగరించి, వ్యక్తిత్వాన్ని నిర్మించి, విద్యను బోధించి, విజ్ఞానాన్ని పెంపొందించి, సుశిక్షితులైన పౌరులను అందించడంలో గురువుల పాత్ర కీలకమన్నారు. విద్యతో పాటుగా విచక్షణా జ్ఞానాన్ని నేర్పి భావిభారత పౌరులను తయారుచేసే గురువులందరికి మా వందనాలు అని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ఉల్లాసంగా గడిపారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ స్వాధీనం



కోటవురట్ల, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

కోటవురట్ల మండలం పందూరు – గొట్టువాడ రహదారిలో ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్ను స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్సై నారాయణరావు తెలిపారు. ముందుగా అందిన సమాచారం మేరకు పోలీసులు ట్రాక్టర్‌పై దాడి చేసినట్లు ఎస్సై నారాయణరావు తెలిపారు. రికార్డులు పరిశీ లించగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు ట్రాక్టర్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నారాయణరావు తెలిపారు.

## కోటవురట్లలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం



కోటవురట్ల, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

కోటవురట్ల మండలంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు జానకి శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బ్రతుకు లాభాలు గురించి చెప్పి చంద్రబాబు వస్తేనే మనకి మన రాష్ట్రానికి మేలని మండల అధ్యక్షులు శ్రీను ఆధ్వర్యంలో గడప గడపకు వెళ్ళి వివరించారు. ఎంపీటీసీ బాబు, పార్టీ అధ్యక్షులు ఏసు, జానకి హరి, మండల తెలుగు యువత ప్రెసిడెంట్ తిరుమల్ రావు, సుంకర బాబ్జి పాల్గొన్నారు.

## తరుణోపాయమే విద్య



మాధవధార, సెప్టెంబరు 6, ప్రభాతవార్త

పరమ పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తి వలన విద్యార్థులు సంస్కరించబడడంతోపాటు ఉపాధ్యాయులు కూడా తరిస్తారని జగద్గురుపీఠం డైరెక్టర్ డా,చింతలపాటి సత్యదేవ్ ప్రబోధించారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మురళినగర్‌లోగల బాలభాను విద్యాలయం ఘనంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ జగద్గురు పీఠం వ్యవస్థాపకులైన మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య ఆశయాలకు అనుగుణంగా ఈ విద్యాలయాన్ని నిర్వహిస్తున్నామన్నారు. బాలభాను కృషిని ఆయన కొనియాడారు. సభలో బాలభాను కార్యదర్శి బి.ఆర్.కె.రాజు ప్రసంగిస్తూ తమ విద్యాలయంలో ఆధునిక విద్యతో పాటు మానవతా విలువలను, సంప్రదాయ విశిష్టతను బోధిస్తామన్నారు. మాస్టర్ పార్వతీకుమార్ మార్గదర్శకత్వాన్ని అనుసరిస్తున్నామన్నారు. ఈ సభలో విద్యాలయం పూర్వ ప్రిన్సిపాల్ వారణాసి పార్వతి, ప్రిన్సిపాల్ ఎస్.శుభశ్రీ కూడా ప్రసంగించారు. విద్యాలయ ఉపాధ్యాయునులకు, బోధనేతర సిబ్బందికి ధర్మకర్తలు వస్త్రబహూకరణ చేశారు. మాస్టర్ ఇ.కె రచించిన సంభాషణలు- సమన్వయాలు అనే గ్రంథాన్ని కూడా బహుకరించారు. ఉత్సవ నిర్వహణకు వైస్ ప్రిన్సిపాల్ మనోరమణి, బి.వి.రమణారావు సహకరించారు.

## అట్టహాసంగా కృష్ణాష్టమి వేడుకలు... గ్రామాల్లో సందడి...





నక్కపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

కృష్ణాష్టమి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో భక్తులు అట్టహాసంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేకమైన పూజలు కృష్ణుడు ఆలయంలో వేదమంత్రాలు నడుమ చేపట్టారు. మండలంలోని జానకయ్యపేట, డిఎల్ పురం, వేంపాడు, ఉద్దండపురం, గుడిచర్ల, దేవవరం, సీతంపాలెం, ఉపమాక శివారు గ్రామాల్లో ఈ వేడుకలను యాదవులతోపాటు గ్రామాల ప్రజలు నిర్వహించారు. పలు వేషధారణలతో చిన్నారులు సందడి వాతావరణం చేశారు. ఈ కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణుడు ఆలయాన్ని వైఎస్సార్ పార్టీ మండల అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, వైఎస్ఆర్ పార్టీ జిల్లా కార్యదర్శి, మండల కో-ఆప్షన్ సభ్యులు లొడగల చంద్రరావు, బీసీ రాష్ట్ర నాయకులు గొర్ల బాబురావు, సొరకాసులు గోవింద తదితరులు దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వేంపాడులో సీరం నరసింహమూర్తి మాట్లాడుతూ అందరికీ అండగా ఉంటామని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అనేకమైన సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఆదుకుంటుందని అన్నారు. ఇది ఇలా ఉండగా వేంపాడు, ఉద్దండపురం గ్రామాల్లో వీరితోపాటు యాదవ సంఘం నాయకులు కురందాసు నూకరాజు, కురందాసు సింహాచలం, దేవర సత్యనారాయణ, గొర్ల నరసింహమూర్తి, రాఘవ కుమారి, అల్లు రమణ, వైబోయిన వెంకటరమణ, అల్లు చంటి పార్వతి, గింజల లక్ష్మణరావు, గింజల శ్రీనివాసరావు, జివి రమణ, కిల్లాడ కృష్ణ, పల్లా రాంబాబు, దారబాల అప్పారావు, గొర్ల నాగ అప్పలరాజు, గోనగాల రామకృష్ణ, మన బాల తాతారావు బుజ్జి పాము నాగేష్ మొల్లి శీను, పల్లా నాగరాజు, కురందాసు, నానాజీ, గింజలు నాగేశ్వరరావు, పంపన బోయిన నూకరాజు, మామిడి బాబ్జి, సత్తిబాబులతోపాటు ఆవాల బాబ్జి, రమణ తదితరులు దర్శించుకునే వారిలో ఉన్నారు.



రాయవరం మండలం కొనవానిపాలెంలో కృష్ణాష్టమి సందర్భంగా జనసైనికులు ఆహ్వానం మేరకు కృష్ణుడిని దర్శించికున్న జనసేన పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మి శివ కుమారి, బాబూరావు మాస్టర్ తదితరులు (నక్కపల్లి, ప్రభాతవార్త)

## కృష్ణాష్టమి వేడుకలు... గ్రామాల్లో సందడి...



ఎస్.రాయవరం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

కృష్ణాష్టమి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో భక్తులు అట్టహాసంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేకమైన పూజలు కృష్ణుడు ఆలయంలో వేదమంత్రాలు నడుమ చేపట్టారు. మండలంలోని కోనవాణిపాలెం, గుడివాడ, కొత్త పోలవరంతోపాటు పెట్టు గొల్లపల్లి శివారు గ్రామాల్లో ఈ వేడుకలను యాదవులతోపాటు గ్రామాల ప్రజలు నిర్వహించారు. పలు వేషధారణలతో చిన్నారులు సందడి వాతావరణం చేశారు. ఈ కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణుడు ఆలయాన్ని వైఎస్సార్ పార్టీ నక్కపల్లి మండల అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, వైఎస్ఆర్ పార్టీ జిల్లా కార్యదర్శి, మండల కో–ఆప్షన్ సభ్యులు లొడగల చంద్రరావు, బీసీ రాష్ట్ర నాయకులు గొర్ల బాబురావు, సొరకాసులు గోవిందు తదితరులు దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు. యాదవ సంఘం నాయకులు కోన అప్పలరాజు, లోవ రాజు, కురుందాసు గోవిందు తదితరులు దర్శించుకునే వారిలో ఉన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పలువురు ప్రముఖులు... స్వాగతం పలికిన గ్రామస్తులు...



నక్కపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

కృష్ణాష్టమి సందర్భంగా మండలంలోని చిన్నదొడ్డిగల్లు, పలు గ్రామాల్లో భక్తులు అట్టహాసంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేకమైన పూజలు కృష్ణుడు ఆలయంలో వేదమంత్రాలు నడుమ పూజలు చేపట్టారు. మండలానికి చెందిన పలు వురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు. యాదవుల తోపాటు గ్రామాల ప్రజలు కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొనేందుకు ఉద్దండపురం గ్రామానికి వచ్చిన పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వేంపాడు, గుడిచర్ల పిఎసిఎస్ అధ్యక్షులు, సీనియర్ వైకాపా నాయకులు అయినంపూడి బంగారు రాజు (మణిరాజు) పొడగట్ల పాపారావు, మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వర రావు, చందనాడ ఎంపీటీసీ గంట తిరుపతిరావు, సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావులు దర్శించు కున్నారు. పలు వేషధారణలతో చిన్నారులు సందడి వాతావరణం చేశారు. ఈ కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణుడు ఆలయాన్ని దర్శించుకున్న రామకృష్ణను యాదవ సంఘం పెద్దలు సత్కరించి ప్రసాదాలు అందజేశారు.


## ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ



నక్కపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

పారిశ్రామికవేత్త తాళ్ల వెంకటేష్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా అల్లుతాసు ఆధ్వర్యంలో మండలంలోని గుడిచర్ల హాస్పిటల్లో రోగులకు సర్పంచ్ భర్త అల్లు రమణ చేతుల మీదుగా పండ్లు పాలు రొట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నున్న లోకేష్‌లతోపాటు యూత్ సభ్యులు ఉన్నారు.

## కృష్ణాష్టమి వేడుకలకు ఉప్మాక వెంకన్న ఆలయం ముస్తాబు



నక్కపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయ క్షేత్రపాలకుడు నారద మహాముని ప్రతిష్టితమైన శ్రీ వేణు గోపాల స్వామి వారి సన్నిధిలో గురువారం సాయంత్రం నిర్వహించే కృష్ణాష్టమి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు తెలిపారు. దీనిలో భాగంగా గురువారం ఉదయం కొండపై గల మూలవిరాట్‌కు కొండ దిగువున ఆలయంలోనూ, ఉపాలయాలలోనూ ఉదయం నిత్య కార్యక్రమాలు పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. కృష్ణాష్టమి పర్వదినంలో గోదాదేవి అమ్మవారి ఉత్సవమూర్తులను యశోదా దేవి ఒడిలో కూర్చుని కృష్ణుడు పాలు తాగుతున్నట్టుగా అలంకరణ జరుగుతుందని చెప్పారు. దీనిలో భాగంగా సాయంత్రం 6గం.కు యశోదా దేవికి వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులకు రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారికి వరుసగా ధూపహారతి, చంద్ర హారతి, గరుడ హారతి, నక్షత్ర హారతి, పీఠ హారతి, గజహారతి, కుంభ హారతులు సమర్పించడం జరుగుతుందని చెప్పారు. తర్వాత విశేష అర్చనలు అష్టోత్తర శతనామ పూజలు పూర్తిచేసి విశేష ప్రసాదములు పిండి వంటలు ప్రత్యేకంగా నివేదనలు చేసి నీరాజన మంత్రపుష్పములు అనంతరం భక్తులందరకు తీర్థగోష్టి ప్రసాద వినియోగము నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. స్వామివారి ప్రత్యేక ఉత్సవంలో భాగంగా రాత్రి 7గం.కు కొండపై గల మూలవిరాట్ సన్నిధిలో స్వామివారికి ప్రత్యేక అభిషేకము బాల బాగా నివేదనలో తిరిగి ఆరాధనలు సాయంకాల నివేదనలు పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. కృష్ణాష్టమి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని రాజాధిరాజు వాహనంలో వేంచేపు చేసి దేవాలయం ప్రాంగణంలో గల స్వామివారి ఖాళీ స్థలంలో విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనము నిర్వహించి ఉట్ల పండుగ సంబరాన్ని నిర్వహించిన తర్వాత గ్రామ తిరువీధి సేవ చేయడం జరుగుతుందని చెప్పారు. నిజ శ్రావణమాసం నాలుగవ శుక్రవారం కూడా కావడంతో అదే రోజు సాయంత్రం గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తులను పల్లకిలో వేంచేపు చేసి గ్రామ తెలుగు సేవా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పేస్పాటు వెంకట శేషాచార్యులు, భాగవతం గోపాల ఆచార్యులు, దేవస్థానం సిబ్బంది గురవయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుడి ఆలయంలో సందడి



నక్కపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు యాదవ పేటలో ఉన్న శ్రీకృష్ణ ఆలయంలో పలు పూజా కార్యక్రమాలు కృష్ణుని జోలపాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు బుధవారం వందలాది మంది భక్తులు నడుమ ఈ కార్యక్రమం సందడి వాతావరణం ఏర్పాటు చేశారు. ఈ జోలపాట కార్యక్రమాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున మహిళలు చేరుకున్నారు. స్వామివారిని వేంపాడు పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగారు రాజు( మణి రాజు), ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు లతోపాటు ఎంపిటిసి కుంచె మధు దర్శించుకున్నారు. వీరితో పాటు పల్లా రాంబాబు నాగరాజు, పాము నాగేష్, దార బాలబుజ్జి అప్పారావు తదితరులు ఉన్నారు.

## మాస్టర్ లక్ష్మీనారాయణకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



నక్కపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా వేపగుంట హైస్కూల్‌లో పనిచేస్తున్న లక్ష్మీనారాయణ ఉపాధ్యాయుడుకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కింది. ఈ మేరకు విశాఖపట్నం జరిగిన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మల్లికార్జున్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు. లక్ష్మీనారాయణ నక్కపల్లి మండలం చిన్న దొడ్డిగళ్ళకు చెందిన ఉపాధ్యాయుడు కావడంతో గ్రామంలో గ్రామస్తులు ఆయన దగ్గర చదువుకున్న విద్యార్థులు అభినందనలు తెలిపారు. లక్ష్మీనారాయణ ఒక ఉపాధ్యాయుడిగా కాకుండా సంఘ సేవ కార్యక్రమాల్లో పాల్గొనే వ్యక్తి అటువంటి వ్యక్తికి అవార్డు రావడం పట్ల ఉపాధ్యాయ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

## భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు... గ్రామాల్లో సందడి...



నక్కపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

కృష్ణాష్టమి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పలు కార్యక్రమా లు నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేకమైన పూజలు కృష్ణుడు ఆలయంలో వేదమంత్రాలు నడు మ పూజలు చేపట్టారు. మండలంలోని జానకయ్య పేట, డిఎల్ పురం, వేంపాడు, ఉద్దండపురం, గుడిచర్ల, దేవవరం, సీతం పాలెం, ఉపమాక శివారు గ్రామాల్లో ఈ వేడుకలను యాదవులతోపాటు గ్రామాల ప్రజలు నిర్వహించారు. పలు వేషధారణలతో చిన్నారులు సందడి వాతావరణం చేశారు. ఈ కృష్ణాష్టమి సందర్భంగా ఉద్దండ పురం గ్రామంలో కృష్ణుడు ఆలయం వద్ద ఉట్టు కొట్టే కార్యక్రమాన్ని యువకులు ఘనంగా బుధవారం సాయంత్రం నిర్వహించారు ఉట్టుకొట్టేందుకు యువకులు ఎగబడ్డారు.





మండలంలోని వేంపాడు గ్రామంలో యాదవ సంక్షేమ సంఘం శ్రీకృష్ణ యూత్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పెద్దఎత్తున పాల్గొన్న సంఘ సభ్యులు అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించిన పల్లా రాంబాబు దంపతులు ఉన్న దృశ్యం. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## వృద్ధుడు అదృశ్యం...



నక్కపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి పట్టణానికి చెందిన తిరుపతి రామారావు అనే వ్యక్తి గత ఐదు రోజుల నుంచి కనిపించడం లేదు, బయట పని ఉందని వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు ఎక్కడికి వెళ్లి ఉంటారని వెతకడం మొదలుపెట్టారు. తిరుపతి రామారావు ఇలియాస్ (రాము) ఎవరికైనా కనిపిస్తే వెంటనే నక్కపల్లి ఎస్సై జి.శిరీష ఫోన్ నెంబర్ 94407 96105కి ఫోన్ చేసి సమాచారం చేయాలని కోరారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో టిడిపి రాష్ట్ర మహిళా నేత వంగలపూడి అనిత



నక్కపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

మండలంలోని చిన్న దొడ్డి గళ్ళులో బుధవారం రాత్రి జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు, స్థానిక మాజీ ఎమ్మెల్యే పొలిట్ బ్యూరో సభ్యురాలు, వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఉట్టుకొట్టే కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, వెలగ శ్రీనివాసరావు, పంపన బోయిన శ్రీను తదితరులు ఉన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో లక్ష్మీ శివకుమారి, గెడ్డం బుజ్జి



నక్కపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం వేంపాడు చిన్న దొడ్డి గళ్ళు ఎస్.రాయవరం మండలం పెట్టు గొల్లపల్లి గ్రామాల్లో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో జనసైనికులు ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మి శివకుమారిలు దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంక్షేమంతోనే ఆర్థిక అభివృద్ధి

### పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి -జోరు వానలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహణ



గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

జోరుగా వర్షం కురుస్తున్నా దానిని లెక్కచేయకుండా విశేష ప్రజాదరణ మధ్య గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి బుధవారం నిర్వహించారు. జీకేవీధి మండలం దారకొండ గ్రామ సచివాలయం పరిధిలోని పీత్రాయి, పెద్ద గంగవరం, చిన్న గంగవరం, నరమామిడి గొంది, రోలుగుంట, తోటనగరం, చెక్కల మద్ది, నిమ్మచెట్టు గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గడపగడపకు వెళ్లి ప్రభుత్వం చేస్తున్న సాయాన్ని వ్యక్తిగతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 285 గడపలను సందర్శించారు. నాలుగున్నరేళ్ల కాలంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇంటికి ప్రతి వ్యక్తికి చేసినటువంటి మేలును వివరించారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారు ఉంటే గ్రామ సచివాలయాల్లో సంప్రదించాలని సూచించారు. స్థానికులు తెలియజేసిన సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సంక్షేమంతోనే ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని నవరత్నాల పథకాలతో నిరూపితమైందని ఆమె పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందు చూపుతో ప్రణాళిక బద్ధంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వలన ప్రతి గడపలోనూ ప్రతి పేదవాడు ఆర్థిక సాయం పొందగలుగుతున్నారన్నారు. ఒకే కుటుంబంలో ఈ నాలుగున్నరేళ్ల కాలంలో ఐదు నుంచి ఏడు లక్షల వరకు సాయం పొందిన పరిస్థితులు చాలా కుటుంబాల్లో ఉన్నాయన్నారు. సంక్షేమ పథకాల ద్వారా వచ్చే ఆర్థిక వెసులుబాటు వలన కొనుగోలు సామర్థ్యం పేదవారిలో పెరుగుతుందన్నారు. గతం కంటే ఉన్నతమైన జీవనం సాగించేందుకు ప్రజలకు బడుగు బలహీన వర్గాల వారికి జగన్మోహన్ రెడ్డి వల్ల అవకాశం ఏర్పడిందని చెప్పారు.

**పేత్రాయి నుంచి ఒరిస్సా సరిహద్దు వరకు రూ.60 లక్షలతో జీఎస్పీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**

పేత్రాయి నుంచి ఒరిస్సా సరిహద్దు వరకు రూ.60 లక్షలతో జీఎస్పీ రోడ్డు నిర్మాణ పనులకు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి శంకుస్థాపన చేశారు. కొబ్బరికాయ కొట్టి పనుల ప్రారంభించిన అనంతరం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమానికి అభివృద్ధికి సమాన ప్రాధాన్యమిస్తున్నారని ప్రతిపక్షాలు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు, ఎం.ఎంపీటీసీ రామన్న, బీసీ సెల్ అధ్యక్షులు పిల్ల బుజ్జి, జిరామయ్య, పి.సాంబమూర్తి, అల్లూరి జిల్లా అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీపీ బోయిన కుమారి,ఏఎంసీ చైర్మన్ ఎం.మత్స్యరాజు, సర్పంచులు ఎం కమలమ్మ, పి దుర్గా, పి.వంశీకృష్ణ, కె.రాంబాబు, లిఎంపీటీసీలులి ఎం.సత్యనారాయణ, పి.నాగమణి, పీలా సాంబమూర్తి, వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్ సీనియర్ నాయకులు కంకిపాటి గిరిప్రసాద్, కే రామ్ రాజ్, ఆర్ మోహన్ రావు, అంజి లోవరాజు, సోషల్ మీడియా కన్వీనర్ అల్లాడ నగేష్, పిఎసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం

### ఆలస్యంగా పెద్దసుపత్రికి తరలించడంతో తల్లి..బిడ్డ మృతి-ఆలస్యంగా వెలుగులోకి ఘటన -ప్రసవ నొప్పుల కోసం హైడోస్ ఇంజక్షన్ చేయడంతోనే తల్లి బిడ్డ మృతి చెందారని ఆరోపిస్తున్న కుటుంబ సభ్యులు -వైద్యుల నిర్లక్ష్యంపై చర్యలు చేపట్టి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్






చింతపల్లి/గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

మండలంలో దారకొండ పంచాయితీ ఏనుగుబైలు గ్రామానికి చెందిన విమల కుమారి(25) అనే నిండు గర్భిణి చింతపల్లి ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతో తల్లి బిడ్డ మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యులు అందించిన వివరాల మేరకు గత సోమవారం రోజున చెకప్ నిమిత్తం చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు దీంతో కొద్దికొద్దిగా నొప్పులు రావడంతో ఆసుపత్రికి జాయిన్ చేశారు. దీంతో సోమవారం నాడు డెలివరీ కాకపోవడంతో మంగళవారం ప్రసవం కావడం కోసం మూడు ఇంజక్షన్లు చేయడంతో పిట్స్ బీపీ ఎక్కువయ్యి గృహ కోల్పోవడం జరిగింది. భయభ్రాం తులకు గురైన కుటుంబ సభ్యులు గమనించిన ఇంజక్షన్ చేసిన సిబ్బందిని అడగగా ఎటువంటి సమాధానం చెప్పలేదు. పరిస్థితి విషమించడంతో నర్సీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు గర్భిణీ పరిస్థితిని గమనించిన వైద్యులు చింతపల్లి ఆసుపత్రిలో నిర్లక్ష్యం కారణంగా ప్రాణా ప్రాయస్థితిలో ఉందని విశాఖపట్నం తరలించాలని రిఫర్ చేశారు. వెంటనే కుటుంబ సభ్యులు విశాఖపట్నం కెజిహెచ్‌కు తరలించిగా వైద్యులు హుటాహుటిన ట్రీట్మెంట్ ప్రారంభించి ఆపరేషన్ చేస్తుండగా ఆమెకు గుండెపోటు రావడంతో కడుపులోని బిడ్డ మరణించింది. వెంటనే వైద్యులు వెంటిలేటర్‌పై చికిత్స అందించగా ఆమె కొద్ది కొద్దిగా స్పృహలోకి వచ్చింది. దీంతో విశాఖపట్నం వైద్యులు చింతపల్లి ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఆమె ప్రాణాపాయానికి ప్రమాదం ఉందని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. బిడ్డ మరణించడంతో గ్రామానికి తీసుకువచ్చి దహన సంస్కారాలు నిర్వహించారు. విశాఖ కేజీహెచ్‌లోనే ఆమెకు ట్రీట్‌మెంట్ అందిస్తూ కొద్దికొద్దిగా కోలుకునే పరిస్థితికి తీసుకు వచ్చినప్పటికీ పిట్స్ కారణంగా బ్రెయిన్ పూర్తిగా దెబ్బతిందని వైద్యులు తేల్చారు. అనంతరం ఆమె కేజీహెచ్ ఆసుపత్రిలోని మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు చింతపల్లి వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తల్లి బిడ్డను కోల్పోయామని ఆసుపత్రి వర్గాలపై ఆరోపణలు చేస్తున్నారు. మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రులకు చేరితే వైద్యుల పర్యవేక్షణ లోపంతో అక్కడున్నటువంటి సిబ్బంది హైడోస్ ఇంజక్షన్లు వేసి తమ ప్రాణాలతో చెలగాటమాడుతున్నరని లబోదిబోమంటున్నారు. నిర్లక్ష్య వైద్యులపై తక్షణమే వైద్యశాఖ అధికారులు చర్యలు చేపట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పూర్తిస్థాయి వైద్యులను నియమించి గర్భిణి స్త్రీలపై పర్యవేక్షణ నిరంతరం ఉండేలాగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సంఘటనపై కుటుంబ సభ్యులు వివరణ కోరగా అందుబాటులో ఎవరూ లేకపోవడంతో నిరాశతో కుటుంబ సభ్యులు వెనుతిరిగారు.


## లబ్ధిదారులకు పెన్షన్లు అందజేత



దేవీపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

అల్లూరి సీతారామ జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం దేవిపట్నం మండలం దేవిపత్నం ఎంపీడీవో ఆఫీస్ వద్ద మండలం మొత్తం నూతనంగా మంజూరైన 89పెన్షన్లను 2750 చొప్పున లబ్ధిదారులకు ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అందజేశారు. దేవిపట్నం మండల కన్వీనర్, ఎంపీపీ, జడ్పిటిసి, వైస్‌ఎంపీపీలు, ఎంపీటీసీలు, సొసైటీ ప్రెసిడెంట్, వివిధ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్ కో–ఆప్షన్ నెంబర్, వైస్ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, సచివాలయం కన్వీనర్లు గృహసారదులు, ఎక్స్ సర్పంచ్లు ఎక్స్ ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉదయనిధి స్టాలిన్ అనుచిత వ్యాఖ్యలపై ఫిర్యాదు



పాడేరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

తమిళనాడు ముఖ్యమంత్రి డిఎంకె స్టాలిన్ తనయుడు తమిళనాడు క్రీడా శాఖ మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాని నిర్మూలన చేయాలని హిందూ ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూనే కోట్లాది మంది హిందువుల మనోభావా లను దెబ్బతిస్తూ మళ్లీ దాని కట్టుబడి ఉన్నానని ట్విట్టర్లో పోస్ట్ చేయడం ఖండించదగ్గ విషయం, గర్హనీయం కాబట్టి కోట్లాది మంది హిందువుల మనోభావాలు దెబ్బ తీస్తున్నటువంటి ఈ బచ్చా రాజకీయ నాయకుడిపై కేసు నమోదు చేయాలని ఈరోజు పాడేరు పోలీస్ స్టేషన్లో వివిధ హిందూ సంఘాల ప్రతి నిధులు ఫిర్యాదు చేశారు.

## సిసి డ్రైన్ నిర్మాణానికి మేయర్ శంకుస్థాపన

విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

నగరంలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె రెండవ జోన్ 12వ వార్డు పరిదిలో ఆరిలోవ లోని దుర్గా నగర్ లో సుమారు రూ13లక్షల వ్యయంతో సిసి డ్రైన్ నిర్మాణానికి తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త పార్లమెంటు సభ్యులు ఎం వి వి సత్యనారాయణ, కార్పొరేటర్ అక్రమాని రోహిణి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్బంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో విశాఖ నగరం ఎంతో అభివృద్ధి చెందుతుందని 12వ వార్డు పరిధిలో కోట్లాది రూపాయలు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి పని చేస్తు_న్నారని తెలిపారు. అనంతరం పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమురెండు సమదృష్టితో చూస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. వైఎయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి విశాఖ నగరం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. జీవీఎంసీ నిధులు అలాగే పార్లమెంటు నిధులు కలిపి విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తున్నాట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జీవీఎంసీ కార్యానిర్వహక ఇంజనీర్ సుధాకర్ ఉప కార్యనిర్వాహక ఇంజనీరు ప్రసాద్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 3.45కోట్ల వ్యయంతో ఊటగెడ్డ పార్కు అభివృద్ధి

విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

నగర ప్రజలకు ఆహ్లాదం కొరకు పార్కులను అభివృద్ధి పరుస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె 3వచనం 28వ వార్డు పరిధిలోని సుమారు రూ.3.45కోట్ల వ్యయంతో అభివృద్ధి పరిచిన ఊటగెడ్డ పార్కును తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త పార్లమెంటు సభ్యులు ఎం వి వి సత్యనారాయణ, వార్డు కార్పొరేటర్ పల్లా అప్పలకొండ తో కలిసి ప్రారంభించారు. ఈసందర్బంగా నగర మేయర్ మాట్లాడుతూ ఎంతో సుందరమైన విశాఖ నగరాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు నగరంలో పలు పార్కులను అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు. అందులో భాగంగా 28వ వార్డు ఊటగెడ్డ ప్రాంతంలో 1.77ఎకరాలలో అభివృద్ధి పరిచిన పార్కునను ప్రారంభించామన్నారు. పార్కులో ప్రహరీ పచ్చదనం, తాగునీరు, మరుగుదొడ్లు, వాకింగ్ ట్రాక్ మొదలైనవి ఏర్పాటు చేశామన్నారు. అలాగే లౌటింగ్ ఫౌంటేన్ పనులు త్వరలో చేపట్టనున్నట్లు తెలియజేశారు. విశాఖ నగరం అభివృద్ధికి పర్యాటకులకు సందర్శకులకు ఆహ్లాదం కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పెద్ద ఎత్తున నిధులు ఇస్తున్నారని తెలిపారు. అనంతరం పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ విశాఖ నగరానికి సువిశాలమైన తీర ప్రాంతం ఉందని ఎంతోమంది పర్యాటకులు నగరానికి వస్తారని వారందరికీ ఆహ్లాదం కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి అనునిత్యం పనిచేస్తున్నట్లు తెలిపారు. అలాగే జీవీఎంసీ పార్కుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసి అభివృద్ధి చేస్తుందని తెలిపారు ఈకార్యక్రమంలో కార్యనిర్వహక ఇంజనీర్ ప్రసాద్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే జగనన్న లక్ష్యం

విశాఖపట్నం సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏపిఐఐసి భూసేకరణ పరిహార పంపిణీ కార్యక్రమంలో భాగంగా కనుమాం పంచాయితీలో వై.వి.సుబ్బారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ఘనంగా నిర్వహించారు. పంపినీ కార్యక్రమంకి విచ్చేసిన సుబ్బారెడ్డి కి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆనందపురం మండలంలో గల కనుమాం పంచాయితీలో గల ప్రభుత్వ భూమి 157ఎకరాలు భూమి ని ల్యాండ్ పూలింగ్ ద్వారా 2017సంవత్సరంలో రైతులు ఆదీనంలో ఉన్న దగ్గర నుంచి 157.77ఎకరాలుకు ప్రభుత్వం కొని దానిని ఏపిఐఐసి ఆటో నగర్ వారికి అప్పగించడం జరిగింది. 89మంది లబ్దిదారులకు గాను అవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మూడు జిల్లాల కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి చేతుల మీదుగా వారికి 28,65,28,550రూ అందివ్వడం జరిగింది. రాబోయే ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గం వైసీపీ అభ్యర్థిగా ముత్తంశెట్టి వుంటారని ఆయనను గెలిపించుకునే బాధ్యత మీదు అని వైసీపి శ్రేణులు కు పిలుపు నిచ్చారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 2017వ సంవత్సరంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులు ద్వారా ల్యాండ్ పూలింగ్ లో భూములు తసీఉకుని వారికి ఎలాంటి నష్టపరిహారం అందివ్వకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉంటే వైసీపీ ప్రభుత్వం లో అవంతి శ్రీనివాసరావు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టిలో పెట్టడంతో ఈరోజు రైతులకు న్యాయం జరగడం చాలా సంతోషంగా ఉందని గత ప్రభుత్వాలు పాలన లో పథకాలు ఎలా ఎగ్గొట్టాలా అని అలోచిస్తే గత పాలన విదానం మార్చి పేదల సంక్షేమం కోరే ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని పేదలకు మంచి చేయడానికి కావల్సిం ది పెద్ద వయసు అనుభవం కాదు పెద్ద మనస్సు ఉండాలని అది జగన్ కి ఉందని పాదయాత్రలో ఇచ్చిన హామీలకు గానుమాట తప్పకుండా మడం తిప్పకుండా నాలుగేళ్ళలో పాలనలో వివక్ష చూపకుండా పైసా కూడా లంచం లేకుండా సచివాలయం వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజలకే సేవలు అందించిన గొప్ప నాయకుడు జగనన్న అని మీరంతా బాధ్యతతో పనిచేయాలని వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. టీడీపీ ప్రభుత్వం లో ల్యాండ్ పూలింగ్ కి భూములు ఇచ్చిన మాకు వారు న్యాయం చేయకపోయిన వైసీపీ ప్రభుత్వంలో అవంతి శ్రీనివాసరావు ద్వారా న్యాయం జరిగిందని సంతోషం తో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మండల వైసీపీ శ్రేణులు, ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వీనర్లు గృహసారధులు పాల్గొన్నారు.

## వార్తలు మీరు ఆపితే...

7వ పేజీ తరువాయి..

పెట్టిన విద, కానీ కాలం బలమైనది, వ్యవస్థలను జీవితాంతం మేనేజ్ చేయగలిగారుకానీ, ఇక మీకు శిక్ష అనుభవించే కాలం దగ్గరపడిందన్న తత్వం భోధపడినట్టుందికాదా:చేసిన తప్పులు ఏదో ఒక సమయంలో వెంటాడతాయని చంద్రబాబుకి బాగాతెల్సు. మీకే కాదు మీతోపాటు ఇన్నాళ్ల తప్పించుకు తిరిగిన చెరుకూరి రామయ్య అలియాస్ రామోజీకి కూడా శిక్ష తప్పదు. చేసిన పాపాలకు శిక్ష అనుభవించాల్సిందే.

### -చంద్రబాబుకు ఐటి నోటీసులు సాధారణ అంశమంట...

చంద్రబాబునాయుడుకు ఐటి నోటీసులు సాధరణ అంశమంట అని 'బావ'సారూప్య పార్టీ అధ్యక్షురాలు ఆయనకు క్లీన్ సర్టిఫికేట్ ఇచ్చారు. ఎల్లో మీడియా కూడా ఇదే భజన చేస్తుంది. షాపూర్జీ పల్లోంజి.ఎల్ అండ్ టి లకు బాబుతో వ్యాపార సంబంధాలునానయా? అంచనాలు పెంచి కాంట్రాక్టులు ఇస్తేనే కదా 118.9కోట్ల కమిషన్ 'స్టీల్ టన్నులు' కోడ్ భాషవాడి ముట్టచెప్పారని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ఆరోపించారు.

### -చంద్రబాబు కొత్త టెక్నాలజీని కాదు పదాలను కూడా సృష్టిస్తారు..

వాడుకలో ఉన్న కొత్తపదాలను గుర్తించి ఆక్స్‌ఫోర్డ్ డిక్షనరీ ఏటా నిఘంటువులో చేరుస్తు ంది. కోటి రూపాయలంటే ఒక 'టన్నుస్టీల్' అనే పదజాలాన్నికూడా చేర్చాలని ఉతాశీహవంతులైన యువతీ, యువకులు ఆక్స్‌ఫోర్డ్‌కు మెయిల్స్ మీద మెయిల్స్ పెడుతున్నారట. ఆ క్రెడిట్‌కూడా బాబుగారికే దక్కుతుంది.కొత్త టెన్నాలజీనే కాదు పదాలను కూడా సృష్టిస్తారు ఆయన.

### అధ్యక్షా.. చిన్నమ్మా పురందేశ్వరి

హెరిటేజ్ డెయిరీకి ఐటి నోటీసులోస్తే ప్రతి కంపెనీకి ఎప్పుడో ఒకసారి అలా రావడం సహజమే, సాధారణ నోటీసులే అనుకోవచ్చు. లంచంకింద కోట్లు చేరవేసిన బ్రోకర్ ఇచ్చిన వాగ్మూలం ఆధారంగా ఇచ్చినవి సాధారణ నోటీసులు అవుతాయా? సాధారణ నోటీసు అయితే ఎప్పుడో పెనాల్టీ చెల్లించి బయటపడేవాడు. తప్పించుకోలేకనే తేలుకట్టిన దొంగలా కిమ్మనలేక పోతున్నాడు.

-'స్టీల్ టన్నుల' పేరుతో షాపూర్జీ నుంచి నేరుగా 18.93 కోట్లు, బోగస్‌కంపెనీలు హయగ్రీవకు 11.12, శకలక, అన్నెకి 33.76, ఎవరెట్, నయోలిన్‌లకు 50.43, పౌర్ ట్రేడింగ్ 9.42, ఫోనిక్స్‌కు 18.14, లక్‌స్టోన్‌కు 1.23, దుబాయ్‌లో దినార రూపంలో అందినవి 15.13కోట్లు ఈ వివరాలు ఫేక్ అని చెప్పే దమ్ముందా చంద్రబాబు అని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

## ఇదేమి సన్మానం మంత్రి....

7వ పేజీ తరువాయి..

అందించేది కూడా ఒక గురువు అనే సంగతి గమనించండి మంత్రి అని తెలిపారు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిన ప్రపంచ దేశాల్లో ఎక్కడ కూడా గూగుల్ చదువులు లేవు గురువులే చదువులు చెబుతున్నారనే సంగతి గుర్తించండి. గూగుల్ కంటెంట్ మాత్రమే ఇస్తుంది.... విద్యార్థులకు విజా్ఞనాన్ని అందించి వారిని బాధ్యతయుతమైన పౌరులుగా తీర్చిదిద్ద ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో గురువల పాత్ర ఎంతో విలువైందని గమనించండి .... గూగుల్ సీఈఓ సుందర్ పిచై కూడా తన గురువల నుంచి జ్ఞానాన్ని సంపాదించినవాడే గురువు అంటే సమసమాజ స్థాపనలో ప్రధాన పాత్ర పోషించాల్సిన వారు..రేపటి సమాజం ఎలా ఉంటుందో నేడు గురువులను బట్టే ఉంటుంది. నేటి సమాజం సహజంగా నిన్నటి గురువల సృష్టే.... అలాంటి గురువును మీరు గురుపూజోత్సవం సభలో ఆ గౌరవ పరుస్తూ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని వారికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను....

## వెలుగు చూస్తున్న చంద్రబాబు వరుస స్కాంలు

7వ పేజీ తరువాయి..

- పొడవడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని విజయసాయిరెడ్డి అన్నారు. కాలం చాలా బలమైనదరి వ్యవస్థలను జీవితాంతం మేనేజ్ చేయగలిగినా శిక్ష అనుభవించాల్సిన కాలం దగ్గర పడిందన్ని తత్వం బాబుకి బోధపడినట్లుందని అన్నారు. చేసిన తప్పులు ఎప్పడో ఒకప ్పడు ఏదో సమయంలో వెంటాడుతాయని చంద్రబాబుకి బాగా తెలుసుని ఆయనతో పాటు ఇన్నాళ్లు తప్పించుకు తిరిగిన ఆయన స్నేహితుడు చెరుకూరి రామయ్య అలియాస్ రామోజీకి కూడా శిక్ష తప్పదని అన్నారు.

### ఆధార్ లింక్ తో దొంగ ఓట్లు మాయం

ఓటర్‌కు ఆధార్ లింక్ చేయడం ద్వారా దొంగ ఓట్లు సమూలంగా నిర్మూలించవచ్చని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా విశ్వసిస్తోందని విజయసాయిరెడ్డి అన్నారు ఈమేరకు రాష్ట్ర చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనాను కలిసి వైఎస్సార్సీపీ బృందం విజ్ఞాప్తి చేసిందని అన్నారు. చంద్రబాబు హయాంలో ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలు సీఈఓ దృష్టికి తీసుకువెళ్లిందని అన్నారు. ఓటర్ల జాబితాలో జరిగిన అక్రమాలు సరిచేస్తుంటే ఓటమి భయంతో టీడీపీ గగ్గోలు పెడుతోందని విజయసాయిరెడ్డి అన్నారు.

## 59వ వార్డు నక్కవానిపాలెంలో

విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని కష్టపడి పని చేసే వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని బుధవారం ఉదయం 59వ వార్డు నక్కవానిపాలెంలో వైఎస్ఆర్సిపీ పశ్చిమ నియోజకవర్గం నూతన పార్టీ కార్యాలయాన్ని పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు ఉంటాదని ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గానికి సంబందించి వివిధ వార్డుల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోడికత్తి కేసు విచారణ మరోసారి వాయిదా

7వ పేజీ తరువాయి..

రావాల్సి వస్తుండడంతో ఇటీవలే నిందతుడు శ్రీనివాసరావును విశాఖ సెంట్రల్ జైలుకుతరలించాలని ఎన్ఐఏ అభ్యర్థించింది. ఆ అభ్యర్థనను విశాఖపట్నం ఎన్ఐఏ కోర్టు అంగీకరించడంతో కోడి కత్తి కేసు నిందితుని విశాఖ సెంట్రల్ జైలుకు అధికారులు తరలించారు.

### శ్రీనుకు బెయిల్ ఇవ్వాలని ఎస్సీ సంఘాల డిమాండ్....

కోడి కత్తి కేసుఘటనపై ఎస్సీ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఇన్నేళ్ల నుంచి శ్రీనివాసరావుకు బెయిల్ లేకుండా వేధిస్తున్నారని ఆరోపించాయి. వాయిదాలు వేసి కేసును ఇనాళ్ల లాక్కొచ్చారని, ఈ కేసులో జనుపల్లి శ్రీనివాస్‌కు బెయిల్ ఇవ్వాలని ఎస్సీ సంఘాలు తరపున డిమాండ్ చేశారు.

## యువత ఆకాంక్షలను తీర్చే రియల్‌మి

జగదాంబ, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త

భారతదేశంలో అత్యంత విశ్వసనీయ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ రియల్‌మీ..రియల్‌మీ నార్జో 60ఎక్స్ 5జీ, రియల్‌మీ బడ్స్ 300 ను సరికొత్తగా ఆవిష్కరించింది. ఇవి 5జీ స్పీడ్‌ఫ్రాంటీయర్ యువత ఆకాంక్షలను తీర్చడానికి అంకితం చేయబడింది. ఇది నెక్స్ట్ జెన్ టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా తన స్థానాన్ని పటిష్టం చేస్తుంది. రియల్‌మి బడ్స టి 300 అత్యాధునిక డిజైన్ అసాధారణమైనసౌండ్‌క్వాలిటీతో ఉంది.వినియోగదారులకు మునుపెన్నడూలేని విధంగాఆడియో అనుభూమతిని అందిస్తుంది. ఈ సందర్భంగా రియల్‌మీ ప్రతినిధి మాట్లాడుతూ వినియోగదారులకు అత్యాధునిక సాంకేతికతను అందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు.భారతదేశంలో పద్నాలుగు మిలియన్ల ఆకట్టుకునే యూజర్ బేస్‌ను కల్గి ఉందన్నారు.తమ ప్రత్యేక వ్యక్తిత్వాన్ని వ్యక్తపరుస్తూనే సాంకేతిక ధోరణులలో ముందంజలో ఉండేలా వారిని శక్తివంతం చేస్తుందన్నారు.

## నేత్రపర్వంగా కృష్ణాష్టమి వేడుకలు

### భక్తులతో కిటకిటలాడిన అన్నవరం దేవస్థానం -రాధాకృష్ణులకు ప్రత్యేక పూజలు సప్త హారతులు

అన్నవరం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకటసత్యనారాయణ స్వామి వార దేవస్దానంలో గత నెల 6వ తేదీన అత్యంత వైభవంగా ప్రారంభమైన హిందూ ధర్మప్రచార మాసోత్సవములు నెలరోజుల అత్యంత వైభవముగా కొనసాగి శ్రీకృష్ణమి పర్వదినం సందర్భంగా సెప్టెంబర్ 6వ తేదీ బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించిన వేడుకలతో ప్రచార మాసోత్స్వములు ఘనంగా ముగిసాయి. ఈసందర్భంగా బుదవారం ఉదయం సత్యదేవుడు అమ్మవార్లకు ప్రతే ్యక పూజలు నిర్వహించారు. గోమాతలకు విశేష పూజలు సత్యదేవుడు అమ్మవారిని ఊరేగింపుగా రామాలయం వద్దకు తీసికువచ్చి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర ్భంగా 108మంది చిన్నారులు శ్రీకృష్ణుడు రాధా గోపికల వేషధారణలతో ఆలయ ప్రాంగణం శోభాయమానంగా మారింది. అనతరం రామాలయం వద్ద శ్రీకృష్ణులతో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విజేతగా నిలిచిన చిన్నారి సత్యచైత్రకు రూ. 558 రూపాయలు పారితోషకంగా శ్రీయుత కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ ఆజాద్ బహకరించారు. ఈసందర్భంగా కృష్ణుడు గోపిక రాధా వేషధార్లకు కార్యనిర్వహణాధికారి సత్యకలము, వెన్న పంచదార కలిపిన ప్రసాదములు గా పంపిణీ చేశారు.

## శ్రీకృష్ణజన్మాష్టామి రోజున అనంతపద్మనాభస్వామిని దర్శించుకోవడం జీవితంలో మరచిపోలేని ఘట్టం

-ఎంపి విజయసాయిరెడ్డి

జగదాంబ, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త

తిరువనంతపురంలో గల ఎంతోప్రసిద్దికెక్కిన అనంతపద్మనాభస్వామి దర్శనం చేసుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ఆనందాన్ని వ్యక్తం చేసారు. అంతేకాకుండా శ్రీకృష్ణజన్మాష్టమి రోజున ఇక్కడ పద్మనాభస్వామివారిని దర్శనం చేసుకోవడం జీవితంలో మరచిపోలేని ఘట్టంగా ఆయన వ్యాఖ్యానించారు. అనంతపద్మనాభస్వామి వారిని పార్లమెంట్ స్టాండింగ్‌కమిటీతోను,ట్రాన్స్‌పోర్టు, టూరిజం,కల్చర్ విభాగాల అధికారులతో దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

# పవిత్ర పుణ్యస్థలం.... సింహాచలం

విశాఖపట్నం,సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

పవిత్ర పుణ్యస్థలం... సింహాచలం... ఇది ఎంతో పవిత్ర స్థలం... భక్తులు కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనృసింహస్వామి.శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, సింహాచలం అనే గ్రామంలో విశాఖపట్నంనకు 11 కి.మీ దూరంలో తూర్పు కనుమలలో పర్వతంపై ఉన్న ప్రముఖ హిందూ పుణ్యక్షేత్రం. ఈ క్షేత్రమున విశాఖ పరిసర ప్రాంతాల్లో ప్రజలు సింహాద్రి అప్పన్నగా పిలిచే వరాహ లక్ష్మీ నృసింహస్వామి కొలువై ఉన్నాడు. ఈ దేవాలయము సముద్ర మట్టానికి 244మీ ఎత్తున సింహగిరి పర్వతంపై ఉంది. ఇది దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన వైష్ణవ పుణ్యక్షేత్రాలలో ఒకటి. తిరుపతి తర్వాత అత్యధిక ఆదాయం (52 కోట్ల రూపాయలు) కలిగిన దేవాలయము. సంవత్సరానికి 12 గంటలు మాత్రమే ఈ దేవుని నిజరూప దర్శనం భక్తులకు లభిస్తుంది. మిగిలిన సమయంలో ఈ విగ్రహం చందనంతో కప్పబడి ఉంటుంది. నిజరూప దర్శన సమయాని ్న చందన యాత్ర లేదా చందనోత్సవం అని అంటారు. ఇది ప్రతీ సంవత్సరం వైశాఖ మాసం శుద్ధ తదియనాడు మే నెలలో వస్తుంది.

### స్థల పురాణం

సింహాచలం చరిత్ర ఆధారాలతో సహా పదకొండవ శతాబ్ధం వరకు కనిపిస్తుంది. కానీ భారత ఇతిహాసాల ప్రకారం ఇది ఇంకా పురాతనమైనదై ఉండవచ్చు. సింహాచలం అంటే సింహం యొక్క పర్వతము అని అర్థం. ఇక్కడ మహావిష్ణువు దశావతారాలలో నాల్గవదైన లక్ష్మీ నరసింహ అవతారమూర్తిగా వెలశాడు. ఇతిహాసం ప్రకారం రాక్షస రాజు హిరణ్యకశిపుడు విష్ణువుకు బద్ధవైరి. తన కుమారుడైన ప్రహ్లాదుడుని పుట్టుకతోనే విష్ణు భక్తుడు. అనేక విధాలుగా ప్రయత్నించి కూడా కుమారుని విష్ణు విముఖుణ్ణి చెయ్యలేకపోతాడు. చివరికి చంపించేందుకు కూడా ప్రయత్నిస్తాడు. కానీ ప్రతీసారి ప్రహ్లాదుని విష్ణుమూర్తి రక్షిస్తాడు. విసిగిన హిరణ్యకశిపుడు విష్ణువు సర్వవ్యాప్తమని చెబుతున్నావు కదా.. ఏడీ ఈ స్తంభంలో ఉన్నాడా? చూపించు అని స్తంభాన్ని పగులకొట్టగా శ్రీ మహావిష్ణువు నరసింహస్వామిగా స్తంభాన్ని చీల్చుకొని వచ్చి, హిరణ్యకశిపుని సంహరించి, ప్రహ్లాదుడిని రక్షించాడు. స్థల పురాణం ప్రకారం ప్రహ్లాదుడు ఇక్కడ మొట్టమొదటిగా వరాహనరసింహ స్వామి విగ్రహాన్ని ఆరాధించాడు. ఆ తరువాత కాలంలో చంద్రవంశానికి చెందిన పురూరవుడు అనే రాజు విమానం మీద వెళుతుండగా ఈ స్థలానికి ఉన్న అత్యంత ప్రశస్తమైన శక్తి ప్రభావం వల్ల పురూరవుడి విమానం క్రిందకు ఆకర్షించబడింది. అతడికి పుట్టలో కప్పబడి ఉన్న వరాహేనరసింహస్వామి కనిపించాడు. విగ్రహాన్ని సంవత్సరకాలం పాటు చందనంతో కప్పి ఉంచి వైశాఖ శుద్ధ తదియ రోజు మాత్రమే చందనం లేకుండా నిజరూప దర్శనం కలిగేటట్టు చేయమని ఆకాశవాణి పురూరవుడికి చెబుతుంది. ఆకాశవాణీ పలికిన పలుకుల మేరకు పురూరవుడు వరాహనరసింహ స్వామికి దేవాలయాన్ని నిర్మించాడు. ఆ సాంప్రదాయం ఇప్పటికీ పాటించబడుతోంది. స్వామిలోని వేడిని చల్లార్చడానికి చందనంతో పూత పూస్తుంటారు. వరాహము నరుడు, సింహము రూపాలు కలిసిన ఈ నరసింహుని అవతార నిజరూపం త్రిభంగ ముద్రలో (ఆసనంలో) వరాహము తల సింహం తోక కలిగిన మనిషి శరీరంతో ఉంటుంది. మిగిలిన సమయంలో చందనంతో కప్పబడి లింగాకృతిలో స్వామి వారి నిత్యరూపం ఉంటుంది. ప్రతీ సంవత్సరం వచ్చే వైశాఖ శుద్ధ తదియ (వైశాఖ పూర్ణిమకు దగ్గరలో) నాటికి చందనం తీసివేసి నిజరూప దర్శనం ఇస్తారు.

### శాసన సమృద్ధి

క్రీ.శ.1087లో సింహగిరి స్వామి నరసింహదేవరగా ప్రఖ్యాతుడు. స్వామి వారి ప్రసూనాల కోసం తిరునందనవనం కల్పించే శాసనం. ఇప్పటి నుండి ఈ దేవాలయంలో ద్రావిడ శ్రీ వైష్ణవ సంప్రదాయం కనబడుతోందిక్రీ.శ.1198లో వాయు స్పటికామలాభవపుషి సింహాచల స్థాయినే... సింహాద్రి నాథుని స్పాటికామలాభ వపువుగా వర్ణించబడింది.క్రీ.శ. 1266లో గాంగ నరసింహ చక్రవర్తి స్వామి సన్నిధిలో సంకీర్తనం కోసం నూరుగురు స్త్రీలను స్వామివారికి సమర్పిస్తాడు.క్రీ.శ.1268లో ఒక శాసనం ఈనాటికీ వ్యవహారంలో ఉన్న అడవివరాన్ని పేర్కొన్నది. క్రీ.శ. 1201, 1291 లో రెండు శాసనాలు దేవాలయంలో వేద పఠన, అధ్యయన వైభవాన్ని తెలియజేస్తున్నాయి. క్రీ.శ.1293లో అక్షయ తృతీయనాడు చందన కర్పూరాలు దాచడానికి ఒక నిబంధన చేస్తూ, ఆనాడే పాయసము, అప్పాలు మొదలైన పర్యావరణాల ఆరగింపు కోసం నిబంధన కనబడుతోంది. క్రీ.శ.1342లో స్వామికి ఒక మహారాణి అనంత లక్ష్మీదేవి అనేక ఆభరణాలు సమర్పించింది. అందులో బంగారు పొగడపూల మాల, సంపెంగ మాలలున్నాయి.క్రీ.శ. 1350లో వీర నరసింహదేవుల రాణి గంగా మహాదేవి దేవునికి అనేక సమర్పణలు కావిస్తూ వేయించిన శాసనం.క్రీ.శ. 1371లో సింహాచలం అన్న పేరు సింహికారోగిరి నుండి వచ్చినట్టు చెబుతోంది.క్రీ.శ.1394లో సింహగిరి నరహరిని అహోబల దేవరగా పేర్కొనటం జరిగింది. దేవాలయము లాంగూల గజపతిచే నిర్మించబడినది. పలు శాసనములు తెలుపుచున్నవి. ఈ ఆలయము నందలి శాసనకాలము క్రీ.శ.1100 నుండి 7 శతాబ్ధముల వరకు వ్యాప్తము తూర్పు గాంగులు, రెడ్డి రాజులు, సందపురమును పాలించిన శిలావంశయుజులు, మత్స్య వంశీయులు, గజపతులు స్వామికి అనేక దానములు గావించిరి. శక సం.1438, 1441లలో కృష్ణదేవరాయులు స్వామిని సేవించినాడు. శక సం.1438లో కృష్ణదేవరాయులు చిన్నాదేవీ తిరుమల దేవి సహితుడై ఇక్కడకేతించి స్వామిని అనేక అలంకారములు అర్పించెను. కైంకర్యములను అర్పించెను. అనేక గ్రామములను క్రీ.శ.1441లో ధారపోసినాడు. గజపతులు పతనమైన తరువాత కుతుబ్ షాహీ వంశము వారు ఈ ప్రదేశముపై దండెత్తి దేవాలయ సంపదను దోచుకొనినారు. క్రీ.శ.1604లో పద్మనాయక కులుడను విప్పర్ల గోత్రుడును, అగు సర్వప్ప అశ్వరాయుడు స్వామికి నిత్య నైవేద్య రాగభోగములను పునరుద్ధరించి అవి యవిచ్ఛిన్నముగా జరుగునిమిత్తము సరవ అనుగ్రామమును సమర్పించెను.మిధ్య యుగమున ఈ క్షేత్రము విద్యా కేంద్రమని పెక్కు శాసనములవలన అవగతమగుచున్నది. శక సం.1275లో గంగానరసింహ భోగకాలమున పురాణములు పఠించు బ్రాహ్మణులకు జీతమిచ్చు నిమిత్తము ఈ భండారమున 52 మాడలను గంగాదేవి యొసగినది. శా.సం.1305లో సింహాచల మందలి బ్రాహ్మణులకు వేదము చెప్పుటకు జంపూ మహాసేనాపతి యొద్య పెద్దిభట్టును నియమించెను. పురాణ కావ్య నాటక వ్యాకరణ కాండవ తైత్తిరీయశాఖలను బోధించు బ్రాహ్మణులకు అదే విధముగా నారాయణా సేనాపతి నిబంధముల నిచ్చెను. కూచిమంచి తిమ్మకవి (1690-1757) కట్టమూరి కామేశ్వరకవి (1830-90) సింహాచల మహత్య్మ శ్రీ లక్ష్మీ నృసింహ చరిత్రములను పేర పేర రచించిన ప్రబంధముల సింహసైల మహాత్మ్యమును వర్ణించిరి. కూచిమంచి తిమ్మకవి 5 అశ్వాసముల కావ్యముగా తెలుగులో రచియించి గౌరీ వల్లభునికి అంకితమిచ్చినాడు. ఆలయాన్ని సందర్శించిన ప్రముఖులు - సమర్పించిన కానుకలువిశిష్టాద్వైతమునకు ఆద్యుడైన రామానుజులవారు శైవాగమ పద్ధతిని వైష్ణవ సాంప్రదాయంలోకి (ప్రస్తుత గర్భగుడిలో ఉండే విగ్రహం) మార్చారని ఇక్కడి పరిసర ప్రాంతాల ప్రజలు చెబుతుంటారు. క్రీ.శ.1098 నాటి చోళరాజు కులోత్తుంగ చోళుడు వేయించిన శాసనం ద్వారా ఈ ఆలయ నిర్మాణంలో ఆయన పాత్ర ఉన్నట్టు విశదమవుతుంది. మరికొన్ని శాసనముల ద్వారా ఈ ఆలయ నిర్మాణంలో 11వ శతాబ్ధంలో వేంగి చాళుక్యులు, 13వ శతాబ్ధంలో తూర్పు గంగా సామ్రాజ్యధిపతి మొదటి నరసింహుడు పాలు పంచుకున్నట్టు తెలుస్తుంది. ఈ ఆలయ ప్రాంతంలోనున్న దాదాపు 252 శాసనాలు సింహాచలం ప్రాముఖ్యతను వివరిస్తున్నాయి. శ్రీ కృష్ణదేవరాయులు గజపతి ప్రతాప రుద్రుడుని ఓడించిన తర్వాత సింహాచల పుణ్యక్షేత్రాని ్న రెండు సార్లు క్రీ.శ.1516, క్రీ.శ.1519లో దర్శించుకుని స్వామివారి సేవల కోసం కొన్ని గ్రామాలను ఏర్పాటు చేశాడు. స్వామివారికి ఎన్నో విలువైన ఆభరణములను సమర్పించాడు. ఇప్పటికీ ఒక పచ్చల హారంలో ఆలయంలో ఉంది. 14-15 శతాబ్ధములలో 1428 కళింగ దిగ్విజయ యాత్ర ముగించుకుని, సింహాద్రి నాధుని దర్శించి నిర్మించిన శ్రీ కృష్ణదేవరాయుల విజయ ధ్వజము శిలా శాసనము ఉంది. ఇదే కాక, క్షేత్ర పరిసరాలలో క్రీ.శ.1098 తరువాత చెక్కిన దాదాపు ఐదు వందల శిలాశాసనాలు ఉన్నాయి. గత రెండు శతాబ్ధాలుగా విజయనగర రాజుల కుటుంబ సభ్యులు ఈ ఆలయానికి వంశపారంపర్య ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్నారు.

### ఆలయ విశేషాలు.. గాలి గోపురము-సింహద్వారం

సింహాచల దేవాలయం మిగిలిన అన్ని దేవాలయాలు ఉన్నట్టు తూర్పు ముఖముగా కాకుండా, పడమర వైపు ముఖమును కలిగి ఉంటుంది. సాధారణంగా తూర్పున ముఖద్వారము ఐశ్వర్యమును ప్రసాదిస్తే, పడమర ముఖద్వారము విజయాన్ని ఒసగుతుందని హిందువుల నమ్మకం. కొండ మీద నుంచి గాలి గోపురము మీదుగా ఆలయాన్ని చేరుకోవడానికి 41 మెట్లు ఉంటాయి.

### కప్ప స్తంభం

దేవాలయపు గర్భగుడికి ఎదురుగా ఉన్న ప్రాకారములో కప్ప స్తంభం ఉంది. ఈ స్తంభం సంతాన గోపాల యంత్రంపై ప్రతిష్టితమై ఉంది. ఇది అత్యంత శక్తివంతమైనది అని భక్తుల నమ్మకం. సంతనాం లేనివారు ఈ కప్పస్తంభమును కౌగిలిఒంచుకొంటే సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. స్వామి వారికి భక్తులు ఇక్కడే కప్పాలు (కప్పం, పన్ను) చెల్లించేవారు కనుక దీనిని కప్పపు స్తంభం అనేవారు. కాలక్రమేణ అది కప్ప స్తంభం అయింది.

### జలధారలు

సింహాచలం కొండల మధ్యలో దేవుని గుడి ఉంది. సింహగిరి జలసమృద్ధి గల ప్రాంతం. ఈ కొండలపై సహజసిద్ధమైన జలధారలు ఉన్నాయి. వీటిలో కొన్ని గంగాధార, ఆకాశధార, చక్రధార, మాధవధారలు. భక్తులు ఈ ధారలలో స్నానాలు చేసి, దైవదర్శనం చేసి తరిస్తారు. స్వామికి తలనీలాలు సమర్పించుకొన్ని భక్తులు సమీపంలో గంగాధారలో స్నానం చేసి దైవదర్శనానికి వెళతారు. ప్రధాన దేవాలయానికి ఈశాన్య భాగములో సమజసిద్ధమైన నీటి సెలయేరు ఉంది. స్వామి కళ్యాణము తరువాత ఈ ఘట్టంలో స్నానము ఆచరిస్తారు. ఈ ధారపై యాత్ర నరసింహస్వామి విగ్రహం ఉంది.

### భైరవవాక

సింహగిరికి మెట్ల మార్గంలో వస్తే కనిపించేది భైరవ వాక, అడవివరం గ్రామంలో మెట్ల వద్ద భైరవ ద్వారం ఉంది. ఇక్కడ భైరవస్తామి విగ్రహం ఉంది. ఈ విగ్రహం ఎటువంటి పూజలు పునస్కారాలుఅందుకోదు. 13-16వ శతాబ్దాల మధ్య ఈ ప్రాంతం భైరవపురంగా ప్రాముఖ్యత పొందింది.

### వరాహపుష్కరిణి

వరాహ పుష్కరిణి సింహగిరికి కొండ క్రింద అడవివరం గ్రామంలో ఉంది. ఉత్సవమూర్తులను సంవత్సరానికి ఒకమారు తెప్పోత్సవంనాడు ఇక్కడికి తీసుకొని వచ్చి నౌకావిహారం చేయిస్తారు. ఈ పుష్కరిణికి మధ్యలో ఒక మండపం ఉంది.

### మాధవధార...

మాధవస్వామి దేవాలయం ఉంది. గిరిప్రదక్షిణం సమయంలో భక్తులు ఈ ఆలయాన్ని దర్శిస్తారు.

### పండుగలు

పెళ్లికొడుకును చేయడం, ముహూర్తపురాట, కళ్యాణ మహోత్సవాలు, చందనోత్తరణం, చందనోత్సవం, వైశాఖ పూర్ణిమ, జ్యేష్ట పూర్ణిమ, శయనోత్సవం, ఆషాఢ పూర్ణిమ, గిరిప్రదక్షిణ, కరాళ చందనం, పవిత్రోత్సవం, శరన్నవరాత్రులు, విజయదశమి, శమీపూజ, క్షరాబ్ధి ద్వాదశి, గోదా కళ్యాణం, మకరివేట, తెప్పోత్సవం, డోలోత్సవం, నరసింహ జయంతి తదితర పండుగలను సంవత్సరం పొడవునా చేస్తారు.

### గిరిప్రదక్షిణ


ఆషాఢ శుద్ధ చతుర్ధశి నాటి రాత్రి సింహగిరి మెట్ల వద్ద ప్రారంభించి, కాలి నడకన సింహగిరి చుట్టూ ప్రదక్షిణ చేసి, కొండపైన స్వామిని దర్శించడం. ఆషాఢ పౌర్ణమి నాడు గిరి పౌర్ణమిని సింహాద్రి అప్పన్న ఉత్సవంగా చేస్తారు. కొండ దిగువన వున్న తొలిపావంచా దగ్గర నుంచి భక్తులు గిరి ప్రదక్షిణ మొదలు పెడతారు. 32కి.మీ వైశాల్యం కలిగిన అప్పన్న కొండ చుట్టూ భక్తులు ప్రదక్షిణ చేస్తారు. గిరి ప్రదక్షిణం చేసిన భక్తులు మరునాడు ఆలయంలో అప్పన్నను దర్శించుకుంటారు. కొండచుట్టూ తిరగలేని భక్తులు ఆలయంలోనే ప్రదక్షిణం చేస్తారు. గిరి ప్రదక్షిణం చేసిన రోజున భక్తులకు ఆ గిరి ప్రదక్షిణం జరిగే బాటలో ఉన్న గ్రామాల వారు, స్వచ్ఛంద సంస్థల వారు భక్తులకు, నీరు, మజ్జిగ, పులిహోర పొట్లాలు అందించి భక్తులకు సేవ చేస్తారు. సింహాచలం అప్పన్న గిరిప్రదక్షిణ సందర్భంగా ఎన్ఎడి, గోపాలపట్నం, పరిసరాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తారు. సింహాచలంలో సాయంత్రం అప్పన్న రథం ప్రారంభం నుంచి ఉదయం వరకు గిరి ప్రదక్షిణ చేసి భక్తులకు రక్షణ కల్పించి అవసరమైన సహాయం అందేలా సిబ్బందిని నియమిస్తారు. కంచరపాలెం నుంచి సింహాచలం వరకు 15 పాయింట్‌లు ఉండగా ప్రతీ పాయింట్ వద్ద పోలీసు సిబ్బంది పరాహా కాస్తారు. అత్యధికంగా స్త్రీలు గిరి ప్రదక్షిణలో పాల్గొంటున్నందున భద్రతను మరింతగా పెంచారు. భక్తులు సింహాచలం, తొలిపావంచా నుంచి బయలుదేరి హనుమంతవాక మీదుగా అప్పుఘర్ చేరుకొని, సముద్రస్నానాలు చేసి మాధవధారలోని మాధవస్వామిని చేరడానికి రాత్రి 2.30 నిమిషములకు బయలు దేరుతారు. వీరు పోర్టు వెనుక నుంచి కైలాసపురం నివాసప్రాంతాల మీదుగా ఎన్ఎడి చేరుకుంటారు.

### ఇతర దర్శనీయ స్థలాలు

అండాల్ సన్నిధి (గోదాదేవి), సింహవల్లీ తాయారు సన్నిధి, లక్ష్మీనారాయణ సన్నిధి, త్రిపురాంతక స్వామి ఆలయం, కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం, శ్రీ సీతారామస్వామి ఆలయం, గంగాధార, అడవివరం గ్రామం నుంచి 3 కి.మీల దూరంలో భైరవస్తామి సన్నిధి, కొండ దిగువన వరాహ పుష్కరిణి, కొండ మెట్ల మార్గంలో ఆంజనేయ స్వామి ఆలయం, కొండపై శ్రీకృష్ణదేవరాయులు వేయించిన విజయస్థూపం, సింహాచలానికి 8కి.మీ దూరంలో శ్రీమాధవ స్వామి, వేణుగోపాల స్వామి, మల్లికార్జున స్వామి ఆలయాలు ఇక్కడికొచ్చే పర్యాటక భక్తులను విశేషంగా ఆకట్టుకుంటాయి.

### రవాణా సౌకర్యం

సింహాచల క్షేత్రం విశాఖపట్నం ద్వారా నౌకా, రైలు, రోడ్డు, విమాన మార్గాల్లో అనుసంధానమై ఉంది. విశాఖ విమానాశ్రయం నుంచి కేవలం 11 కి.మీ, విశాఖ ప్రధాన రైల్వే స్టేషన్ నుంచి 11 కి.మీ, విశాఖపట్నం బస్ స్టేషన్ నుంచి 12 కి.మీ దూరంలో ఉంది. సింహాచలానికి 5 కి.మీల దూరంలో గోపాలపట్నం వద్ద సింహాచలం రైల్వే స్టేషన్ కూడా ఉంది. ఆయా ప్రాంతాల నుంచి సింహాచలానికి విస్తృత రవాణా సదుపాయం ఉంది. అన్ని చోట్ల నుంచి నిత్యం పదుల సంఖ్యలో ప్రైవేటు క్యాబ్‌లు, ఆటోలతో పాటు ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా ఉంది. సింహాచలం కొండ దిగువ నుంచి ఎగువకు మాత్రం సింహాచలం దేవస్థానమే ప్రత్యేక వాహనాలను నడుపుతోంది. సొంత వాహనాలు ఉంటే నామమాత్రపు రుసుపు 10రూ. చెల్లించి ఆ వాహనాల్లోనే చేరుకోవచ్చు. కొండపైకి చేరుకునేందుకు దేవస్థానం వారు నాలుగు, ఆర్టీసీ వారు 20 బస్సులు నడుపుతున్నారు. ప్రతీ 15 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉంటుంది. ఇక చందనోత్సవం, గిరి ప్రదక్షిణలు, ముక్కోటి ఏకాదశి, బ్రహ్మోత్సవాలు వంటి ప్రతే ్యక సందర్భాల్లో ఆర్టీసీ మరిన్ని ప్రత్యేక సర్వీసులు నడుపుతుంది. వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేకంగా స్వామి వారి ఆలయం, గాలిగోపురం పక్కన లిఫ్టు సౌకర్యం ఏర్పాటు చేశారు.




# పవన్-సురేందర్‌రెడ్డి మూవీ సమాచారం





పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ఇపుడు వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు.. పొలిటికల్‌గా యాక్టివ్‌గా ఉంటూనే వరుస సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇప్పటికే ఓజీ,ఉస్తాద్ భగత్‌సింగ్, హరిహరవీరమల్లు షూటింగ్‌లు జరుగుతున్నాయి. కాగా స్టైలిష్ ఫిల్మ్ మేకర్ సురేందర్ రెడ్డితో పవన్ కళ్యాణ్ మూవీ అనౌన్స్ అయిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది పవన్ బర్త్‌డేకు ఈసినిమా నుంచి ఎలాంటి అప్‌డేట్ రాలేదు. కాగా, ఆఫీస్ స్టార్ట్ చేసి ప్రీప్రొడక్షన్‌పనులు చేస్తున్నట్టు తెలిసింది. ఈచిత్రం స్ట్రెయిట్‌సినిమా అని తాజా సమాచారం. మరిన్ని అప్‌డేట్స్ ను మేకర్స్ వెల్లడించనున్నారు.

# 'జవాన్' టీంకు సూపర్‌స్టార్ విషెస్

బాలీవుడ్ బాద్‌షా, కింగ్‌ఖాన్ షారూఖ్ ఖాన్ ప్రధాన పాత్రలో, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్‌టైనర్ జవాన్ గురువారం విడుదల కానుంది.. హిందీలో మాత్రమే కాకుండా తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది..ఈచిత్రం రిలీజ్ సందర్భంగా సూపర్‌స్టార్ మహేష్‌బాబు సోషల్ మీడియావేదికగా బెస్ట్ విషెస్ తెలిపారు.. ఇట్స్ టైమ్ ఫర్ జవాన్ ..పవర్‌ఫుల్ షారూఖ్‌ను చూసేందుకు ఎగ్జయిట్ అయ్యారు ఆయన.. సినిమా బ్లాక్‌బస్టర్ సాధించాలని విష్ చేశారు..కుటుంబ సభ్యులతో సినిమా చూసేందుకు ఎదురుచూస్తున్నట్టు పేర్కొన్నారు. సూపర్‌స్టార్ చేసిన పోస్ట్ ఇపుడు వైరల్‌గా మారుతోంది.

**టాలీవుడ్ యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి, స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం మిస్ శెట్టి-మిస్టర్ పోలిశెట్టి..ఈనెల 7న (నేడు) విడుదల కానుంది.. యూవీ క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్‌లు నిర్మించారు. మహేష్‌బాబు. పి. దర్శకత్వం వహించారు. రిలీజ్ సందర్భంగా హీరోయిన్ అనుష్కశెట్టితో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**



## నా హార్ట్‌కు దగ్గరైన మూవీ:

**ఈచిత్రం ఎలా స్టార్ట్ అయ్యింది? రిలీజ్ గురించి ఎలా ఫీలవుతున్నారు?**

కథతో దాదాపు రెండేళ్ల ప్రయాణం చేశాను. 2019లో కథ విన్నాను.. సినిమా నా మనసుకు చాలా దగ్గరైంది. విడుదల గురించి చాలా భయాందోళనకు గురవుతున్నాను.. ఎందుకంటే, రోజు చివరిలో ప్రేక్షకులు, తమ అభిప్రాయాన్ని తెలియజేయాలి. షూటింగ్‌లో మొదటిరోజు , సినిమా విడుదల సమయంలో నేను నెర్వస్‌గా ఉన్నాను.

**మీ పాత్ర గురించి చెప్పండి?**

సినిమా చూస్తే కేవలం అభ్యుదయవాదం మాత్రమే కాదు. ఆమె లండన్‌లో మాస్టర్ చెఫ్. ఆమె కెరీర్ ఓరియెంటెడ్.. కానీ ఇతర విషయానికి వస్తే. ఆమె ఎమోషన్స్‌ను కలిగి ఉన్న చాలా సాధారణ వ్యక్తి.. కథ సిద్ధు పోలిశెట్టి, అన్విత రావెలిశెట్టి గురించి వీరు ఎవరు? ఎందుకు కలిసి వచ్చారు.? వారి ప్రయాణం ఏంటి? చాలా మందికి అన్వితతో సంబంధం ఉందని నేను భావిస్తున్నాను.

**నవీన్‌తో కలిసి వర్క్ చేయటం ఎలా అన్పించింది?**

నాచురల్ పెర్ఫార్మర్... కామెడీ మాత్రమే కాదు.. ఎమోషన్స్‌ను కూడ బాగా పండిస్తాడు. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టిలో నవీన్ యొక్క ఇంకో కోణాన్ని చూస్తారు.. అతనితో స్క్రీన్ స్పేస్‌ను పంచుకోవటం చాలా ఆనందంగా ఉంది.

**దర్శకుడు మహేష్‌బాబు తో వర్క్ చేయటం ఎలా అన్పించింది?**

ఈ కథ గురించినాకు ఒక కామన్ ఫ్రెండ్ ద్వారా తెలిసింది. అతను మహేష్‌గారికి , యూవీ క్రియేషన్స్‌కు కూడ తెలుసు.. నేను స్క్రిప్ట్ విన్నాను.. వెంటనే నాకు నచ్చింద.. ఇది చాలా సింపుల్ స్టోరీ. కామెడీ, ఎమోషన్స్‌ను చక్కగా బ్యాలెన్స్ చేసి మహేష్‌గారు అందంగా ప్రజెంట్ చేశారు.

**సినిమా గురించి మెగాస్టార్ చిరంజీవి చేసిన ట్వీట్ చూసి మీకు ఎలా అన్పించింది**

ఇది చాలా హృదయపూర్వకంగా ఉంది.. చిరంజీవిగారు సినిమాలోని ఒక్కో సన్నివేశం గురించి చెప్పారు. ఇలాంటి సినిమాలు చాలా తరచుగా రావాల్సిన అవసరం ఉందన్నారు.. చిరంజీవిగారి లాంటి వారు తమ సమయాన్ని వెచ్చింది మా సినిమా గురించి మాట్లాడుకోవట చాలా గొప్ప అనుభూతి ప్రేక్షకులకు కూడ సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నాను.

**మళ్లీ యూవీ క్రియేషన్స్‌తోకలిసి ఈసినిమా చేయటం ఎలా అన్పించింది?**

చాలా సంతోషంగా ఉంది.. పనిచేసే ప్రతిఒక్కరితో, వారు సానుకూలతను,ప్రేమను కురిపిస్తారు.. ఎపుడూ ఏదో ఒక విభిన్నమైన పని చేయటానికి ప్రయత్నిస్తారు. వాళ్లకు కూడ స్క్రిప్ట్ బాగా నచ్చింది.. యూవీ క్రియేషన్స్ లాంటి బ్యానర్‌లో పనిచేయటం నిజంగాఅద్భుతం. మిర్చి, భాగమతి సినిమాల్లో నాకు అద్భుతమైన పాత్రలు ఇచ్చారు.

**ఫ్యూచర్‌లో మీ నుంచి అరుంధతి లాంటి సినిమాలు ఆశించవచ్చా?**

ఖచ్చితంగా, నేను ఇష్టపడతాను.. నా కెరీర్‌లో అరుంధతికి ప్రత్యేక స్థానం ఉంది. శ్యామ్ ప్రసాద రెడ్డిగారు , కోడి రామకృష్ణ గారు లేకుండా ఇది సాధ్యం అయ్యేది కాదు.. వారికి విజన్ ఉంది.. నేను ఆ పాత్రను చేయగలనని నమ్మారు. అన్నీ సరిగ్గా జరిగినపుడు అరుంధతి లాంటి క్లాసిక్స్ వస్తాయి అని ఎపుడూ నమ్ముతాను.. అరుంధతి జ్ఞాపకాలు జీవితాంతం గుర్తుంచు కుంటాను.

**ఈసినిమా గురించి మీ ఫ్యాన్స్‌కు ఏం చెప్పదలచుకున్నారు?**

కెరీర్ ప్రారంభం నుంచి నాకు సపోర్ట్‌గా నిలిచిన నా అభిమానులకు థాంక్స్ చెప్పాలను కుంటున్నాను.. వారు నా నిర్ణయాలను గౌరవించారు.. నా కుటుంబం వలే ఎలాంటికండిషన్స్ లేని ప్రేమను కురిపించారు. ఈచిత్రం చాలా కామెడీ, ఎమోషన్స్‌తో నిండి ఉంటుంది.. అన్నివర్గాల ప్రేక్షకులు సినిమాను ఆదరిస్తారని ఆశిస్తున్నాను.



# బ్యూటీకి టాలీవుడ్ ఆఫర్లు!

ఇటీవల కాలంలో సంచలనం సృష్టించిన హీరోయిన్ యంగ్ బ్యూటీ సాక్షి వైద్యే.. డాక్టర్ అయిన ఈ నార్త్ ఇండియన్ భామ తనతొలి సినిమా అవకాశం రాకముందే సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యింది.. ఆ తర్వాత అక్కినేని అఖిల్‌తో ఏజెంట్‌లో నటించింది. కానీ ఆమె అందం, అభినయం ఆకట్టుకుంది. వరుణ్‌తేజ్‌తో కలిసి గాండీవధారి అర్జున లో నటించింది. టాలీవుడ్‌లో ఈ భామకు మంచి అవకాశాలే వస్తున్నాయి. ఇదిలా ఉండగా ఎప్పటికపుడు స్టైలిష్‌ఫొటోషూట్లతో అభిమానులను ఆకట్టుకుంటోందిభామ.

# 'స్కంద' రిలీజ్ డేట్ ఫిక్స్..

బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ స్కంద... ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ నిర్మిస్తున్న ఈచిత్రం రిలీజ్ కోసం బెస్ట్ డేట్‌ను లాక్ చేశారు.. డెడ్లీకాంబినేషన్‌లోరూపొందిన ఈ క్రేజీయెస్ట్ ప్రాజెక్టు సెప్టెంబర్ 28న విడుదల కానుంది.స్కంద గురువారం విడుదల కానుంది.. కాబట్టి లాంగ్ వీకెండ్ అడ్వాంటేస్ ఉంటుంది.. ఆ తర్వాత సోమవారం గాంధీ జయంతి శెలవు..దసరా శెలవులు కూడ కలిసి రాబోతున్నాయి... ఈ రకంగా హైబడ్జెట్ ఎంటర్‌టైనర్‌కు ఇది పర్ఫెక్ట్ డేట్. రిలీజ్ డేట్ పోస్టర్‌లో రామ్, శ్రీలీల అందమైన చిరునవ్వులు చిందిస్తున్నారు. పంచెకట్టులో రామ్ చాలా అందంగాకూల్‌గా ఉన్నారు. శ్రీలీల గాగ్రా చోళీతో చాలా అందంగా కన్పి స్తోంది. ఇద్దరూ ఆహ్లాదకరమైన చిరునవ్వుతో కన్పిస్తున్నారు. ఈ సినిమా పాటలు, టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. ట్రైలర్ విడుదల అయ్యాక క్రేజ్ మరింత పెరిగింది. స్కంద రామ్‌కు మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ సినిమా. ఈ చిత్రం ప్రీరిలీజ్ బిజినెస్‌లో కూడ రికార్డు సృష్టించింది. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. థమన్ సంగీతం అందించారు. జీ స్టూడియోస్ సౌత్, పవన్ కుమార్ సమర్పిస్తు న్నారు. స్కంద మూవీ తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో పాన్‌ఇండియా విడుదల కానుంది.



# మెగాస్టార్ ప్రశంసలతో బిగ్ సక్సెస్ అందుకున్న ఫీలింగ్




'రారా కృష్ణయ్య' మూవీతో దర్శకుడిగా ఎంట్రీ అయిన మహేష్‌బాబు.తొలి చిత్రంతోనే మంచి లవ్‌స్టోరీని రూపొందించి ప్రతిభగల దర్శకుడిగా గుర్తింపు పొందారు.కొంత గ్యాప్ తర్వాత ఇపుడు మిస్‌శెట్టి-మిస్టర్ పోలిశెట్టిని తెరకెక్కించారు. యూవీ క్రియేషన్స్ ఈచిత్రాన్ని నిర్మించింది.. గురువారం ఈచిత్రం విడుదల సందర్భంగా దర్శకుడు మహేష్‌బాబు మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే. .మా సొంతూర భీమవరం.. అక్కడి నుంచి వైజాగ్‌కు వచ్చాం... సినిమా లంటే చాలా ఇష్టం. కాలేజీ రోజుల్లోనే కథలు రాయటం, దర్శకత్వంపై ఇంట్రెస్ట్‌కలిగింది.అలా ఇండస్ట్రీకి వచ్చాను. రారా కృష్ణయ్య నా తొలి చిత్రం. ఆ తర్వాత కొన్నింటిక్ టాక్స్ జరిగాయి.అనుకోని కారణాలతో సెట్స్‌మీదకు రాలేదు . ఈ గ్యాప్‌లో కథలు రాసుకుంటూ వచ్చాను. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి కథను అనుష్క ఫ్రెండ్‌కి చెప్పాను. అనుష్క ఒకరోజు పిలిపించి కథ చెప్పమంది. అక్కడే యూవీ ప్రొడ్యూసర్లు ఉన్నారు.. ఈ కథను చెప్పగానే ఆమెకు నచ్చింది. ఆమె ప్రాజెక్టులోకి వచ్చారు. యూవీ సంస్థ కూడ ఇంప్రెస్ అయ్యింది. 2019లో నవీన్‌గారికి కథ చెప్పా.3 నెలలు టైమ్ తీసుకుని ఒకే చెప్పారు. ఈ సినిమాలో బోల్డ్‌కంటెంట్ ఉంటుంది కానీ అడల్ట్ మూవీ కాదు.అనుష్క, నవీన్ లాంటి యాక్టర్స్‌కు ఒక ఇమేజ్ , క్రెడిబిలిటీ ఉంటుంది.. సెన్సార్ నుంచి యుబైఎ సర్టిఫికెట్ వచ్చింది. చిరంజీవిగారు మాసినిమా చూసి మాకు ఫోన్ చేశారు..నేను ఫోన్‌లోనే సంతోషంలో ఉగిపోయాను. ఆయన మాట్లాడటం సర్‌ప్రైజ్ చేసింది. ఆయన మమల్ని ఆయన ఇంటికి పిలిపించి అభినందించారు.ఇది పెద్ద సక్సెస్ కొట్టిన ఫీలింగ్ కలిగింది.





# 'మా నాన్న సూపర్‌హీరో' షూటింగ్ కంప్లీట్

సుధీర్‌బాబు హీరోగా లూజర్ సిరీస్ ఫేమ్ అభిలాష్‌రెడ్డి కంకర దర్శకత్వంలో చేస్తున్నయూనిక్ కంటెంట్‌మూవీ మానాన్న సూపర్ హీరో... సిఎఎం ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి విసెల్యులాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. షూటింగ్ పూర్తయిన సందర్భంగా యూనిట్‌తో ఉన్న సెల్ఫీస్ వీడియోను సుధీర్‌బాబు తన సామాజిక మాధ్యమంలో షేర్ చేశారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. పాదర్స్ డే సందర్భంగా మనసుని హత్తుకునే పోస్టర్ ద్వారా సినిమా టైటిల్‌ను అనౌన్స్ చేశారు. తండ్రి కొడుకల మధ్య అనుబంధానికి నిజమైన అర్థం చెబుతూ మనసుల్ని కదిలించే ఓ అద్భుతమైన ప్రయాణంగా ఉండబోతున్నట్టు తెలిసింది.. సుధీర్‌బాబు సరసన అర్ణ హీరోయిన్‌గా నటిస్తోంది. సాయిచంద్, షాయాజీ షిండే, రాజుసుందరం, శశాంక్, ఆమని, అన్నీ నటిస్తున్నారు.



# డబ్బింగ్ పనులు స్టార్ట్



దక్షిణాది నుంచి రిలీజ్‌కు రెడీగా ఉన్న భారీ చిత్రాల్లో ప్రభాస్ నటించిన సలార్ కూడ ఉంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది... ఈనెల 28నరిలీజ్ కావాల్సి ఉంది.. అయితే ప్రస్తుతం వాయిదా పడింది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోవెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈచిత్రానికి సంబంధించిన పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కారణంగా రిలీజ్ వాయిదా పడి నట్టు తెలిసింది. డబ్బింగ్ వర్క్ షురూ అయినట్టు తెలుస్తోంది.. తెలుగు, కన్నడ భాషల్లో స్టార్ట్ అయ్యింది. ప్రభాస్ ఈ డబ్బింగ్‌వర్క్‌ను స్టార్ట్ చేసినట్టు సమాచారం. ఈచిత్రాన్ని వీలైంత త్వరగా కంప్లీట్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. శృతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రశాంత్‌నీల్ దర్శకత్వం వహిస్తున్నారు.

# నిత్యం ఫ్యాన్స్‌తో టచ్‌లోనే.!

ప్రణీత సుభాష్ తన అందంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది.. అగ్ర హీరోల సరసన కూడ ఆమె నటించింది. కొన్నింట రెండో హీరోయిన్‌గా పేరొందింది. అంతేకాదు ఇపుడు సినిమాలకు ఒకింత దూరంగా ఉన్నా, సోషల్‌మీడియాలో మాత్రం అభిమానులతో నిత్యం టచ్‌లోనే ఉంటుంది. నిత్యం ఒక ఫొటో పోస్ట్ చేస్తూ తన ఫాలోవర్స్‌ను పెంచు కుంటూనే ఉంది. ఆమె తల్లి అయిన తర్వాత గ్లామర్‌లో ఏమాత్రం తగ్గలే దనేటాక్ ఉంది రీసెంట్‌గా భిన్నమైన డ్రెస్‌లోతన గ్లామర్‌ను మరింత హైలెట్ చేసే యత్నం చేసింది. ఈ ఫొటోలు ఇపుడు అంతర్జాలాన్ని వేడెక్కిస్తున్నాయి.





న్యూ మూవీ లుక్: 'క్రిమినల్'లో తనీష్

## ఇంటి పట్టాల పేరుతో మారుమూల గిరిజనులను ఇబ్బంది పెట్టడం తగదు : సిపిఎం



వి.ఆర్.పురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులైన మండలంలోని మారుమూల రహదారి సౌకర్యం లేని ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజన నిర్వాసితుల లబ్ధిదారులకు ఏలూరు జిల్లా, బుట్టా యిగూడెం మండలం, రామన్న గూడెం గ్రామంలో ప్రభు త్వం పునరావాసం క్రింద కల్పిస్తున్న, ఆర్ అండ్ ఆర్ కాలనీల ఇంటి పట్టాలు వారికి ఇచ్చేందుకు, మాటి మాటికి వారిని మండల కేంద్రానికి పిలిపించటం తగదని, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పూనెం సత్యనారాయణ ఆరోపించారు. బుధవారం రేఖపల్లిలో సిపిఎం ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడారు. కొల్లూరు, గొందూరు, తుమ్మిలేరు, కొండెపూడి గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రావాలంటే, గోదావరి నదిలో కిలోమీటర్ల కొద్ది పడవ ప్రయాణం చేసి మండల కేంద్రం వి.ఆర్.పురంకు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం ఒక్కొక్క మనిషికి రూ.400 ఖర్చు అవుతుందని, ఒక రోజంతా వారి విలువైన సమయం వృధా అవుతుందన్నారు. వారి ఖర్చు, వారి కష్టం ఎవరు భరోసా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్ట్ కోసం కన్న తల్లిలాంటి ఉన్న ఊరిని త్యాగం చేస్తున్న నిర్వాసితుల ఊర్లకు వెళ్ళి వారి ఇళ్ళ పట్టాలు వారికి అందించాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక వి.ఆర్.ఒ, వాలంటీర్ల ద్వారా ఎక్కడికి అక్కడ గ్రామాల్లో గ్రామాల్లో పట్టాలు పంపిణీ చేయాలని కోరారు. సమావేశంలో ప్రజా ప్రతినిధులు ఎంపిపి కారం లక్ష్మి, రామవరం సర్పంచ్ కారం బుచ్చుమ్మ, శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, ఆ పార్టీ మండల నాయకులు పంకు సత్తిబాబు, కుంజా నాగిరెడ్డి, వడ్లాది రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రం పాడేరులో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

### ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులకు కలెక్టర్, పీఓ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి -ఘన సన్మాన సత్కారాలు -అన్నిరంగాల కన్నా విద్యారంగ మొదటి స్థానం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

2023 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాడేరు కాఫీ అతిధి గృహంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ముఖ్య అతిథిగా హాజరు కాగా పాడేరు ఎంపిపి ఎస్.రత్నకుమారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా సర్వేపల్లి రామ కృష్ణన్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, పిఓ చేశారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందిస్తున్న 60 మంది ఉపాధ్యాయులు, ఉపాధ్యాయనులను ఎంపిక చేసి అవార్డులను అందజేస్తున్నా మని కలెక్టర్ తెలిపారు. విద్య, వ్యవసాయం, వైద్యం లలో అన్ని రంగాలకన్నా విద్య రంగం మొదటి స్థానం ఉందనీ కలెక్టర్ అన్నారు. విద్యార్థులకు శ్రమ శిక్షణలో ఉండాలంటే ఉపాధ్యాయుడుకే సాధ్యం అని కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తే అత్యుత్తమమైనదనీ గిరిజన బిడ్డలను ఉన్నత స్థానంలో నిలపాలనీ అది ఉపాధ్యా యులకు సాధ్యం అన్నారు. గిరిజన బిడ్డలు ఉన్నత స్థానంలో నిలవాలని దానికోసం ఉపాధ్యాయులే కీలకం కావాలని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని 60 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేయడం అనేది చాలా సంతోషకరమన్నారు.సమాజంలో ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలన్నా గొప్ప ఉద్యోగాలలో గౌరవం పొందుతున్నాంన్న ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. సమాజంలో చాలా గౌరవప్రదమైన, బాధ్యతాయుతమైన ఉద్యోగం ఏదైనా ఉందంటే అది ఉపాధ్యాయ వృత్తేనని భాగ్య లక్ష్మి పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించుకోవడం అనేది చాలా సంతోషకరమైన విషయమని భవి ష్యత్తు తరాలకు ఉన్నతమైన విద్య అనేది ఎంతో అవసరం దానికి పునాది విద్యార్థుల నుంచే ఉపాధ్యా యులు తీర్చిదిద్దాల్సి ఉంటుందన్నారు. ఈ పోటీ ప్రపంచంలో పోటీ పడాలంటే మన పిల్లలు కూడా ఉన్నతమైన ప్రమాణాలు కలిగిన విద్యను అభ్యసించాలని దీనిలో ఉపాధ్యాయులు కీలకపాత్ర వహిస్తారని విద్యార్థిలో దాగివున్న ప్రతిభ సామర్థ్యాలను వెలికి తీసే శక్తి కేవలం ఉపాధ్యాయులకే ఉందన్నారు. టీచర్స్ బోధించడమే కాకుండా విద్యార్థుల నుంచి ఆ తరహా ఫలితాలను రాబడినప్పుడే ప్రయోజనాలు చేకూరు తాయని భాగ్యలక్ష్మి చెప్పారు. గిరిజన బిడ్డలంతా ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఉపాధ్యాయులు పాత్ర కీలకమని అదే ఈ ప్రభుత్వం ఆశిస్తుందని తెలిపారు. గిరిజన ప్రాంత బిడ్డలు వేపగుంట వైటీసీలో శిక్షణ పొంది డీఎస్పీగా జీవన ఎంపిక అవడం అనేది నిజంగా అభినందనీయమని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పేర్కొ న్నారు. గిరిజన ప్రాంతంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ ఈ సందర్భంగా ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా 10 మంది హెడ్ మాస్టర్లను, 20 మంది స్కూల్ అసిస్టెంట్లకు, 30 మంది సెకెండరీ గ్రేడ్ టీచర్లకు, ఎంఈఓలకు, ఎటిడబ్లుఓలకు, మరో 60 మంది భోధనేతర సిబ్బందికి కలెక్టర్, పీఓ, ఎమ్మెల్యేలు చేతుల మీదుగా శాలువాలు కప్పి, జ్ఞాపికలను, ప్రశంసాపత్రాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సలీం భాషా, డిప్యూటీ డిఈఓ చెల్లయ్య, ఎడి అప్పారావు నాయుడు, ఎటిడబ్ల్యుఓలు, ఎంఈఓలు, స్కూల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## పాడేరు ఐటిడిఏ స్పందన కార్యక్రమం తాత్కాలికంగా రద్దు : ఐటీడీఏ పీవో వి.అభిషేక్

పాడేరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

ఈనెల ఎనిమిదో తేదీన ఐటీడీఏలో నిర్వహించనున్న స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ బుధవారం ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఈనెల 10న అరకులోయలో పర్యటిస్తున్న నేపథ్యంలో శుక్రవారం నిర్వహించవలసిన స్పందన కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని వెల్లడించారు. అర్జీదారులు స్పందన కార్యక్రమానికి రావద్దని సూచించారు.

## రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ అరకువ్యాలీ పర్యటన ఖరార్

### 10న అరకు వ్యాలీలో రాక : పాడేరు ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ వెల్లడి



పాడేరు,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త

రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ఈనెల 10న అరకు వ్యాలీ పర్యటన ఖరారైందని ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈనెల 10న (ఆదివారం) ఉదయం 10.25గం.కు విశాఖపట్నం లో బయలు దేరి 11గం.కు అరకువ్యాలీలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకుంటారు. హెలిప్యాడ్ నుండి రోడ్డు మార్గంలో ట్రైబల్ అతిథి గృహానికి చేరుకుంటారు. 11.30గం.కు ట్రైబల్ అతిథి గృహం వద్ద బయలు దేరి పద్మాపురం గార్డెన్ చేరుకుంటారు. పద్మాపురం గార్డెన్ లో నిర్మించిన ట్రీ కాటేజ్ ను సందర్శిస్తారు. ఆ తరువాత మ.12గం.కు ఐటిడిఏ మ్యూజియం సందర్శిస్తారు. మ.12.25గం.కు మ్యూజియం నుండి బయలు దేరి సుంకర మెట్ట కాఫీ తోటలను పరిశీలిస్తారు. అనంతరం 1.15గం.కు సుంకర మెట్టలో బయలు దేరి ఐటిడిఏ అతిథి గృహానికి చేరుకుంటారు. అక్కడ నుండి 1.50గం.కు బయలుదేరి హెలిప్యాడు చేరుకుని తిరిగి విశాఖపట్నం ప్రయాణమవుతారని పీఓ అభిషేక్ తెలిపారు.

## అధ్వానంగా దర్శనమిస్తున్న చెత్తకుప్పలు డ్రైనేజీ వ్యవస్థ



యలమంచిలి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీలో ప్రజా ఆరోగ్య శాఖ అధికారులు కేవలం కార్యాలయాలు పరిమితం అవుతున్నారు తప్ప పట్టణంలో ప్రజా ఆరోగ్యాన్ని పట్టించుకున్నట్టు కానరావడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అసలే వర్షాకాలం ఆపై వ్యాధుల సీజన్ అయినప్పటికీ పట్టణంలోని పలుచోట్ల చెత్తకుప్పలు డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. పట్టణంలో ఇప్పటికే డెంగ్యూ మలేరియా వ్యాధి సోకిన వారు లేకపోలేదు. ప్రస్తుతం వర్షాలు మొదలవడంతో మరింత అంటువ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని మున్సిపల్ ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా మున్సిపాలిటీలో ప్రజారోగ్యాన్ని పర రక్షించే క్రమంలో భాగంగా వర్షాకాలం సీజనకు ముందే ప్రధాన డ్రైనేజీలో పూడుకతీత పనులు చేపట్టాల్సి ఉండాల్సి ఉన్నప్పటికీ అధికార చర్యలు చేపట్టినట్టు కాన రాలేదు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్ యుద్దాలతో పాటు సిల్టు పేరుకుపోయి ఉన్నప్పటికీ సతతం పూడికతీత పనులు చేపట్టలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రధాన రోడ్డు విరుపక్కల ఉన్న డ్రైనేజీల్లో పూడుకతీత పనులు చేపట్టక్కు ఉన్నప్పటికీ ఒకపక్క డ్రైనేజీలో సిటు తొలగించి మరోపక్క డ్రైనేజీలో పెల్లు తొలగించకపోవడం ప్రజారోగ్య శాఖ అధికారుల నిర్లక్ష్యానికి ఉదాహరణగా చెప్పవచ్చని పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పట్టణ ఆరోగ్య శాఖ వారు వర్షం పడితే కాలంలోని నీరు రోడ్డుపై ప్రవహించడంతో వాటి ద్వారా అనారోగ్యాలు గురవుతున్నా మని భావన వ్యక్తం అవుతుంది. ముఖ్యంగా ఎక్కువగా మంచినీటి వనరులు దగ్గర బ్లీచింగ్ ఎప్పటికప్పు డు శుభ్రం చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు ఎప్పటికైనా ప్రజా ఆరోగ్య శాఖ వారు కార్యా యాల్లో కాకుండా వివిధ నిర్వహణలో అలసత్వం ప్రదర్శించకుండా తమ విధులను సక్రమంగా నిర్వహిం చాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. యలమంచిలి పట్టణంలో ముఖ్యంగా సబ్బవరం సాయిటి దగ్గర కాలువ రోడ్డుపైన ప్రవహిస్తుంది దీనితో ఆ ప్రాంతమంతా చాలా దారుణంగా తయారవుతున్నది. ఇక్కడే కాకుండా స్వయంగా ఎమ్మెల్యే కార్యాలయం వద్ద కూడా వర్షపు నీరు నిల్వ ఉంటుంది ఇక ధర్మవరం వీధుల్లో కొన్ని ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ అలాగే ఉంటుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## నవజీవన్ నిరాశ్రిత పిల్లల సేవా కేంద్రంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



అరకులోయ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

అరకులోయ మండలం ఉప్పువల్లి వలస గ్రామంలోని నవజీవన్ నిరాశ్రిత పిల్లల సేవా కేంద్రంలో బుధవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా సేవా కేంద్రంలో నిర్వాహకులు జలంధర్, సిబ్బంది, పిల్లలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు జలంధర్ మాట్లాడుతూ నవజీవన్ నిరాశ్రిత పిల్లల సేవా కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో పిల్లలతో కలిసి పూజలు జరుపుకున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి పిల్లలకు తీర్థ ప్రసాదాలను అందించామని చెప్పారు.

## యలమంచిలిలో భారీ వర్షం

యలమంచిలి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఒక్కసారిగా వాతావరణంలో మార్పు వచ్చి భారీ వర్షం పడింది. రోడ్డుపై వరద నీరు ప్రవహించింది. యలమంచిలి మండలంలో గత నెలలో కనీస వర్షపాతం నమోదు కాకపోవడం వల్ల పూర్తిస్థాయిలో వరినట్లు వెయ్యలేదు వర్షం కోసం ఎదురుచూస్తున్న సమయంలో కురిసిన ఈ వర్షానికి రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎండిపోతున్న వరి పొలాలకు ఈ వర్షం ప్రాణం పోసినట్లు అయిందని రైతులు అంటున్నారు.

## గిరిజనేతరుడికి నకిలీ కులధృవీకరణ జారీపై ఐటీడీఏ పీవోకు ఫిర్యాదు

### సమగ్ర విచారణజరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్



అరకులోయ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకులోయ మండలం పెద లబుడు పంచాయితీ సచివాలయం-1 పరిధిలో అరకు లోయ టౌన్ షిప్ కొండవీధిలో నివాసముంటున్న గిరిజనేత రుడు పిట్టల రాంబాబు, కాపు బీసీ(డీ) ఇటీవల 29న అరకులోయ తహశీల్దార్ కార్యాలయం నుండి ఎస్టీ భగత కుల ధృవీకరణపత్రం పొంది ఉన్నారని, దీనిపై తక్షణమే సమగ్ర విచారణజరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మరియు సబ్ కలెక్టర్ వి.అభిషేక్‌కు ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్, మండల మండల నాయకులు కె.మగ్గన్న, కే.జగన్నాథం, కె.సహదేవ్‌లు ఆధారాలతో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసి షెడ్యూల్ ప్రాంతంలో వ్యాపారం నిమిత్తం నివాసం ఏర్పాటుచేసుకున్న గిరిజనేతరులు, ఆదివాసి హక్కులను చట్టాలను ధిక్కరించి అక్రమ నిర్మాణం చేపట్టడమే కాకుండా నేరుగా నకిలీ ఎస్టీ కులధ్రువీకరణ పత్రాలు పొందడం అత్యంత దుర్మార్గమన్నారు. పాడేరు ఐటిడిఏ పరిధిలో మండల కేంద్రాలకు ఆనుకుని ఉన్న పంచాయితీల్లో గిరిజ నేతరులు రెవెన్యూ అధికారులకు ముడుపులు చెల్లించి నకిలీ కుల ధృవీకరణ పత్రాలు పొందుతున్నారని, సమగ్ర విచారణలు జరిపితే అనేక నకిలీ ఆదివాసి కుల ధృవీకరణ పత్రాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. జిల్లావ్యాప్తంగా సమగ్ర విచారణ జరపాలని ఐటీడీఏ పీఓకు ఫిర్యాదు ద్వారా తెలిపారు. పిట్టల రాంబాబు అనే వ్యక్తి కాపు కులానికి చెందిన గిరిజనేతరుడని పిట్టల ఇంటి పేరుతో ఆదివాసి భగత తెగలో అరకులోయ మండలంలో 14 పంచాయితీల పరిధిలోనే కాక ఐటిడిఏ 11 మండలాల పరిధిలో కూడా ఎవరూ లేరని, నకిలీ ఎస్టి ధ్రువీకరణ పత్రం పొందిన పిట్టల రాంబాబు కాపు బీసీ (డీ)పై క్రిమినల్ కేసు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు. అలాగే నకిలీకుల ధృవీకరణ పత్రాలు జారీ చేసిన అరకువేలి రెవెన్యూ కార్యాలయం సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ కార్యదర్శి మోర్దాన్ రమేష్, సమర్ధి రాజా, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు

### రెవెన్యూ, పోలీస్‌శాఖ అండదండలతో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా



హుకుంపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

మండలంలోని గెడ్డల గుల్లవుతున్నాయి. ఇష్టాను సారంగా ఇసుక తవ్వి తరలించేస్తున్నారని దీనివలన భూగర్భ జలాలు ఎండిపోయి ప్రమాదభరితంగా తయారవుతున్నాయని గెడ్డల వద్ద ఇసుక అధికంగా తీసి ఒక దగ్గర కుప్పలుగా పోసి మరీ అమ్మకాలు చేస్తున్నారని ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేస్తున్న సంబంధిత రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు అంటి అంటనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వ్యాన్లు, ట్రాక్టర్లు ఏకంగా గెడ్డల్లోకి తీసుకెళ్లి ఇసుకను లోడ్ చేస్తున్నారని దిగుడుపుట్టు, వై.గరడపల్లి, లీవిటీ, రాళ్లగెడ్డ, పెదగరువు, చీడి పుట్టు వంతెనల వద్ద రోజుకు సుమారు 50 నుంచి 70 వరకు వాహనాలు రోజుకు 100 నుంచి 150 వరకు ఇసుక లోడ్ తరలిస్తున్నారని కొండల నుంచి వస్తున్న నీరు గెడ్డల్లో చేరి నిత్యం ప్రవహిస్తూనే ఉంటాయి. గతంలో కొద్దిపాటి విస్తీర్ణంలో ప్రవహించే ఈ గెడ్డలు ఇసుక తవ్వటంతో విస్తీర్ణం పెరగటంతో గెడ్డలు దాటి వారి గ్రామాలకు వెళ్లి గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతు గుంతల్లో పడి మృత్యుపాలు అవు తున్నారని ఈ గెడ్డలు చేసేందుకు చిన్న సైజ్ నదులను తలపిస్తుందని గెడ్డల వద్ద ఇసుకలు తియ్యవద్దు అని గెడ్డలకు సమీపంలో ఉన్న గిరిజనుల గోడు సైతం పట్టకుండా పట్టుకుపోతున్నారని ఒకేసారి గుంపులుగా కూలీలు వచ్చి తవ్వి వ్యాన్లుకు, ట్రాక్టర్లకు ఎక్కిస్తున్నారని ఇసుక గుట్ట కనిపిస్తే చాలు తొలి చేసిన్నట్లు తవ్వేస్తున్నారని ఇష్టారాజ్యంతో ఇసుకలు తవ్వటంతో వాటికి ముప్పు తప్పేలా లేదని ఇలా ఉంటే వర్షాకాలంలో వరదల మూలంగా గెడ్డలు పొంగి ఉధృతంగా ప్రవహించడంతో వాటిలో నుంచి ఇసుక తీయలేని పరిస్థితులు ఉంటాయని కాబట్టి కొందరు వ్యాపారులు ముందుగానే ఇసుక తవ్వి సురక్షిత ప్రాంతాల్లో నిల్వ చేస్తున్నారని దీని కోసం ప్రస్తుతం అధికంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని దీంతో వర్షాకాలంలో వంతెనలు కోతకు గురై కూలిపోయే ప్రమాదం ఉందని పలు వంతెనలు బీటాలు కూడా వేస్తున్నాయని మండలంలో ఏగ్రామానికి తీసుకోళ్లాలన్న దాదాపు లోడుకు 3వేల ఐదు వందలు నుంచి 8 వేలు వరకు తీసుకొంటున్నారని ఇసుక ఇల్లు నిర్మాణాలకు ఉపయోగిస్తున్నామని వాహన యాజమానులు పేర్కొంటున్నారని అయితే ప్రభుత్వ బిల్డింగులు, సెల్ టవర్లు పనులకు అధికంగా తరలిస్తూ వ్యక్తిగత గృహాలు కట్టుకొనుటకు అని పేరు చెపుతున్నారు. అధికాక మనుషులతో ఇసుక తీయటం లేట్ అవుతుందని జేసీబీలతో మారి ఇసుకను తీస్తున్నారు.

### తహశీల్దార్ వివరణ.....



ఇసుక అక్రమ రవాణా అడ్డుకుంటాము. హుకుంపేట మండలంలో భారీగా గెడ్డల వద్ద నుంచి ఇసుక తరలిపోతుందనీ సమాచారం అందింది. గతంలో కూడా ఇసుక తీసే వాహనాలు పట్టుకోవటం జరిగింది. ఇకపై ప్రతి రోజు దిగుడుపుట్టు, వై.గరుడపల్లి, పెద్దగరువు గడ్డ వద్దకు మా సిబ్బందిని పంపించి ఈ అక్రమంగా ఇసుక తీసి అమ్మే వాళ్లకు, తలరించే వాహనాలకు చర్యలు తీసుకుంటాము.

## డ్రైనేజి పనులకు శంకుస్థాపన



హుకుంపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

మండలంలో గల పాతకోట పంచాయితీ సూదిమెట్ట, రంగస్థలం పంచాయితీ నందివలస, తాడేపుట్టు పంచా యితీ గడుగుపల్లి, దుర్గం పంచాయతీ బంగారుమెట్ట గ్రామాలలో బుధవారం జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులతో డ్రైనేజి పనులకు స్థానిక జడ్పీటీసీ రేగం మత్స్యలింగం శంకుస్థాపన చేశారు. గ్రామ స్తులు ముందుగా జడ్పీటీసీని సాధారంగా ఆహ్వానం పలుకుతూ బొట్టు పెట్టి హారతితో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ చైర్మన్ జల్లపల్లి సుభద్ర మండలంలోని గ్రామాల మాళిక సదుపాయాలు కల్పనకు 15 లక్షలు కేటాయించినందుకు ఆమెకు గ్రా మస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఇంత వరకు మా గ్రామంలో ఎటువంటి అభివృద్ధికీ నోచుకోలేదని, గతంలో ఏ ప్రభుత్వం అభివృద్ధికీ నిధులు కేటాయించిన దాఖలాలు లేవనీ గ్రామస్తులు తెలిపారు. జగన న్న ప్రభుత్వం మొదటగా డ్రైనేజీ కల్పనకు నిధులు కేటాయించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాటి. లక్ష్మి, ఉప సర్పంచ్ కొట్టగొల్లి, బాలమి, వార్డ్ మెంబర్లు జన్ని బొంజుబాబు, వెంగల బొంజుబాబు, స్థానిక వైసిపి నాయకులు పాటి చిన్నయ్య, కొట్టగొల్లి బాలన్న, సోనాభ చిన్నోడు, పంచాయితీ కార్యదర్శి ప్రదీప్ చంద్ర గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అతిధి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం



పాడేరు, సెప్టెంబర్6, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళశాలలో 2023-2024 విద్యా సంవత్సరానికి ఈ క్రింది సబ్జెక్టులకు కామర్స్ హిస్టరీ కంప్యూటర్ సైన్స్ కంప్యూటర్ అప్లికేషన్ లైబ్రేరియన్ ఫిజికల్ డైరెక్టర్ హార్టికల్చర్, తెలుగు మొదలగు సబ్జెక్టులకు అతిధి అధ్యాపక పోస్టు లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.వనము చిట్టబ్బాయి తెలియజేశారు. అభ్యర్థులు ఆయా సబ్జెక్టులలో 55%తో పీజీ ఉండాలి అన్నారు. ఎంఫిల్, పిహెచ్‌డి నెట్, సెట్‌కు ప్రాధాన్యం అన్నారు. అభ్యర్థులు దరఖా స్తులను ఈ నెల 15వ తేదీలోగా కళాశాలకు అందజేయాలన్నారు.

## యువగళం శ్రేణులపై దాడి.. వైకాపా దిగజారుడుతనానికి నిదర్శనం

### మాడుగుల నియోజకవర్గ టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు



మాడుగుల, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రలో యువగళం శ్రేణులపై దాడి చేసి అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం వైకాపా దిగజార్చుడు తనానికి నిదర్శనమని మాడు గుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు విమర్శించారు. బుధవారం చీడికాడ మండలం, చుక్కపల్లి గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ యువగళం పాదయాత్రకు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందనను చూసి వైకాపా తట్టుకోలేక ఇలాంటి దాడులకు పాల్పడుతున్నదని ఆరోపించారు. ముఖ్య మంత్రి జగన్, వైకాపాల తీరు అప్రజా స్వామికని, రాజ్యాంగ వ్యతిరేకమని అన్నారు. ఇటువంటి దమన కాండలతో యువగళాన్ని, తెలుగుదేశం పార్టీని అడ్డుకోలేరని చెప్పారు. యువగళం పాదయాత్రపై దాడి చేసిన వైకాపా శ్రేణులను వదిలి.. టీడీపీ శ్రేణులపై అక్రమ కేసులు పెట్టడం అప్రజా స్వామ్యం అన్నారు. కొందరు పోలీసు అధికారులు వైసీపీ నేతలకు సహకరిస్తూ ప్రజాస్వామ్యానికి మాయని మచ్చలా తయార య్యారని అన్నారు. రాజ్యహింసను ప్రేరేపిస్తూ అమాయకులపై అక్రమ కేసులు పెడుతూ ప్రజల కోసం పని చేసే తెలుగుదేశం శ్రేణులపై వైకాపా ప్రభుత్వం దమనకాండ సాగిస్తున్నదని అన్నారు. ఇలాంటి అరాచకాలను ప్రజలు గుర్తించారని, వైకాపాకు స్వస్తి పలికే రోజు త్వరలోనే వస్తుందని పైలా ప్రసాదరావు అన్నారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇన్‌చార్జిలు రెడ్డి సన్యాసినాయుడు, పేరపు కొండబాబు, చుక్కపల్లి గ్రామ టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ పేరపు అప్పారావు, మురుకుటి భోగి నాయుడు, చెట్టుపల్లి సర్పంచ్ గొర్లె గణేష్, రెడ్డి రాము, శరగడం శివ, జాజిమొగ్గల ప్రసాద్, పాతాళం సత్యారావు, పాతాళం గణేష్, కాకర ముసిలి నాయిడు, సేనాపతి జగ్గా రావు, విస్సారపు దుర్గారావు, తాటికొండ దేముడునాయుడు, గత్రెడ్డి కొండల రావు, రాపేటి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆచారాన్ని, సంస్కృతిని కాపాడాలి

### బీజేపీ గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు -కొత్త పాడేరు గ్రామంలో గిరిజన సంస్కృతి జోడ్డల పండుగ



పాడేరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా పాడేరు మండల కొత్త పాడేరు గ్రామంలో గిరిజన సంస్కృతి జోడ్డల పండుగ సందర్భంగా గ్రామంలో శంఖు దేవుడు పూజా చేసిన బియ్యపు గింజలతో జజ్జిక, కసిం, జతరెంగి, చిడ్డి, మంగ కొమ్మలతో పంట భూమి వేచి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్ర మం ఉద్దేశించి బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మన గిరిజన ప్రాంతంలో పూర్తి వ్యవసాయ పూర్తి అయిన తరువాత మొదటి కోర కొత్త పండగ చేసిన 5 రోజులు తరువాత జోడ్డల పండగ అందరూ చేసి గిరిజన ఆచారం పట్టించి మన సంప్రదాయం కాపాడాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య, మండల నాయకులు కొర్ర బొంజు బాబు, పాంగి భూషణం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోతనపూడిలో నా దేశం నా భూమి



మాడుగుల, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

మాడుగుల మండలం పోతనపూడి అగ్రహారం పంచా యితీ పరిధిలో ఉన్న గ్రామాల్లో బుధవారం నా భూమి నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఉండూరు రాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్లి మట్టి సేకరణ చేయడం జరిగిం దన్నారు. అమరవీరుల శృతి వనం నిమిత్తం మట్టి సేకరణ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజ కవర్గ అసెంబ్లీ కన్వీనర్ మేడపు రెడ్డి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ధర్మ శెట్టి నారాయణరావు, మండల ప్రధాన కార్యదర్శి మట్టా చంటి పాల్గొన్నారు.

## దేవీపట్నంలో లబ్దిదారులకు పెన్షన్లు అందజేత



దేవీపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

అల్లూరి సీతారామ జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం దేవీపట్నం ఎంపీడీవో ఆఫీస్ వద్ద మండలం మొత్తం నూతనంగా మంజూరైన 208 పెన్షన్లను 2750 చొప్పున లబ్ధిదారులకు ఎమ్మెల్సీ అనంత బాబు ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అందజేశారు. దేవీపట్నం మండల కన్వీనర్, ఎంపీపీ, జడ్పిటిసి, వైస్ఎంపీపీలు, ఎంపీటీసీలు, సొసైటీ ప్రెసిడెంట్, వివిధ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్ కోఆప్షన్ నెంబర్, వైస్ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, సచివాలయం కన్వీనర్లు గృహసారథులు, ఎక్స్ సర్పంచ్లు ఎక్స్ ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జర్నలిస్ట్ డే



చోడవరం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కేసి గుప్తా జయంతి చోడవరంలో నిర్వహిస్తున్న వాసవి వారోత్సవాలలో భాగంగా వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం జర్నలిస్టు డే ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది కూడా వాసవి వారోత్సవాల్లో సెప్టెంబర్ 6న జర్నలిస్టులను సత్కరించడం ఆనవాయితిగా వస్తుంది. దానిలో భాగంగా బుధవారం వాసవి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు అనంతరం పండిత ఆశీర్వాదం అందజేసి స్థానిక పత్రికా విలేకరులను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ అధ్యక్షులు కొల్లూరు మణికుమార్, కార్యదర్శి కేతవరపు రామకృష్ణ, ట్రెజరర్ పూసర్ల కిరణ్, వాసవి దేవాలయం అధ్యక్షులు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కలగర్ల శేషగిరిరావు, యూత్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ సత్యవరపు శ్రీనివాసరావు, పూర్వ అధ్యక్షులు పూసర్ల రామకృష్ణ, ఎస్ఎల్‌పిడి మూర్తి, ఉప్పల చిన్న రాజలింగ గుప్త క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. నేడు జరిగిన ఈ కార్యక్రమం అర్రెపు శ్రీనివాస్ వారి టీం అధ్యక్షతన జరిగింది.

## చుక్కపల్లిలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి

### 10 వేల విరాళం అందించిన పైలా ప్రసాదరావు



మాడుగుల, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

చీడికాడ మండలం చుక్కపల్లి గ్రామంలో మాడుగుల నియోజ కవర్గం తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు శ్రీ కృష్ణా ష్టమి సందర్భంగా శ్రీ కృష్ణుని ఆలయంలో పూజా కార్య క్రమం నిర్వహించారు. గ్రామంలో నిర్వహిస్తున్న అన్నసంతర్పణ, సాం స్కృతిక కార్యక్రమాలకు తనవంతుగా రూ.10వేలను విరాళం గా అందజేశారు. ప్రసాదరావుతో పాటు తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు పేరపు అప్పారావు, మురుకుటి భోగినాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జి రెడ్డి సన్యాసి నాయుడు, రెడ్డి రాము, యాదవ సంఘం ప్రతినిధులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ పాస్టర్ ఆవిష్కరణ




మాడుగుల, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మాడుగుల మండలం గాదిరాయి గ్రామం బుధవారం మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మినీ మేనిఫెస్టోని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు, కార్యదర్శి ఉండూరు దేముడు, సర్పంచ్ జగన్నాథం, మాజీ సీడీసీ చైర్మన్ మజ్జి తాత బాబు, వైస్ సర్పంచ్ బాబ్జి, గ్రామ అధ్యక్షులు అప్పారావు, సూర్యనారాయణ, జోగినాయుడు, మాలిబాబు, కొయ్య రమణ, చంటి, గోవిందా, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, యువత, పాల్గొన్నారు.

## నర్సీపట్నం రోడ్డు విస్తరణకు 107 మందికి టిడిఆర్ బాండ్ల ఆమోదం

### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రధాన రోడ్డు విస్తరణకు సంబంధించి 107 మంది భవన యాజ మానులు టిడిఆర్ బాండ్లకు ఆమోదం ఇవ్వడం జరిగిందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అదే విధంగా రోడ్డు విస్తరణలో భవనాలు. కోల్పోతున్న మిగతా 92 మంది భవన యాజమానులకు సంబంధించి 100 అడుగుల విస్తరణ చేయుటకు గాను ల్యాండ్ ఎక్వజేషన్ ద్వారా 100 అడుగుల విస్తరణ చేయుటకు ప్రభుత్వం నుండి జిఒ జారీ చేయడం జరిగిందని తెలిపారు.

## ఓట్ల కోసం ఖాతాలో డబ్బు తప్పా రాష్ట్రంలో అభివృద్ధి లేదు

### సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ



నర్సీపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

నర్సీపట్నం ఓట్ల కోసం ఖాతాలో డబ్బు తప్పా రాష్ట్రంలో అభివృద్ధి లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ ఆరోపించారు. బుధవారం నర్సీపట్నం బ్యాంక్ కాలనీ వద్ద సిపిఐ ప్రచార బస్సు జాతా ముగింపు బహిరంగసభ గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర మంత్రులు కుర్చీలు కాపాడుకోవాలని రాజకీయ అహంకారంతో పథకాల పేరుతో అకౌంట్లో డబ్బులు వేసి ఓట్లు కోసం వెరవేసి ప్రజాధనాన్ని కూని చేస్తూ గ్యాస్, పెట్రోల్ ధరలు, విద్యుత్ చార్జీలు, బస్ చార్జీలు అధిక ధరలతో సామాన్య ప్రజలపై భారం మోపుతున్నారన్నారు. గ్రామాల్లో అభివృద్ధి లేక ఎన్నికైన సర్పంచులకు కన్నీరు పెట్టిస్తున్నారన్నారు. ఈ రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలను అనేకమైన సమస్యలపై ఆగస్టు 17న ప్రారంభమైన జాతా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల బస్సు జాతాను నిర్వహించి ఈ నెల 8న తిరుపతిలో భారీ ర్యాలీ ఊరేగింపుతో ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, టౌన్ కార్యదర్శి జి. గురుబాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జీ.ఫణీంద్ర, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి దేవస్థానం ముందు భాగం దౌర్జన్యంగా కూల్చాలన్న నిర్ణయాన్ని విరమించుకోవాలి



నర్సీపట్నం,సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

నర్సీపట్నంలోని స్వామి అయ్యప్ప దేవస్థానం ముందు భాగం దౌర్జన్యంగా కూల్చాలన్న నిర్ణయాన్ని విరమించు కోవాలని అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ వారు బుధవారం నర్సీపట్నం ఏఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా, మున్సిపల్ కమిషనర్ కనకారావుకు విజ్ఞప్తి చేశారు. పట్టణ మెయిన్ రోడ్డు విస్తరణలో భాగంగా స్వామి అయ్యప్ప దేవాలయం ముందు భాగం పోతున్న నేపథ్యంలో దానికనుగుణంగా దేవాలయ కమిటీ వారు పూజలు చేసి ఆ ముందర భాగాన్ని తొలగించవలసిన ఆవశ్యకత ఉన్నదని చెప్పినా వినకుండా దౌర్జన్యంగా తొలగిస్తామని బెదిరిస్తున్నారన్నారు. శాంతిభద్రతకు విఘాతం కలగకుండా భక్తులు మనోభావాలు దెబ్బకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ చింతకాయల రాజేష్, నీటికొండ గోవిందు, కౌన్సిలర్ మధు తదితరులు పాల్గొన్నారు.



బుధవారం హైదరాబాద్‌లో ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య

## ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### వేలాదిమంది విద్యార్థులతో భారీ ప్రదర్శన, మహాధర్నాలో ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ చదివే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు గత రెండు సంవత్సరాలుగా ఉన్న ఐదు వేల కోట్ల ఫీజుల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో వైన్ షాపులు, బెల్ట్ షాపులు వద్దు, విద్య కావాలి అంటూ నినదిస్తూ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వేలాదిమంది విద్యార్థులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం నిర్వహించిన మహాధర్నా కార్యక్రమంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఫీబకాయిలు ఉన్నందున కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై వత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, తక్షణమే ఫీబకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మరో 119 బీసీ గురుకుల పాఠశాలలను మంజూరు చేయాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క బీసీ విద్యార్థికి గురుకులాలలో సీటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 295 బీసీ కాలేజీ హాస్టళ్లకు, 321బీసీ గురుకుల పాఠశాలలకు ఒక్కదానికి కూడా సొంత భవనాలు లేవని ధ్వజమెత్తారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షం రాబోయే ఎన్నికలలో ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రాష్ట్ర బీసీవిద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ మహాధర్నాలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, బర్క కృష్ణ, అనంతయ్య, నందగోపాల్, రాజ్‌కుమార్, రాజేందర్, మల్లేష్‌యాదవ్, శివముదిరాజ్, బలరామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఎం.పురుషోత్తమాచార్యను ఘనంగా సత్కరిస్తున్న రమణాచారి, అనిల్‌కుర్మాచలం, సత్యనారాయణ, దైవజ్ఞశర్మ తదితర అతిథులు

## శాస్త్రీయసంగీతంలో జాతీయ అవార్డు అభినందనీయం

### తెలంగాణ ఎఫ్‌డిసి చైర్మన్ అనిల్ కూర్మాచలం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక, సత్కళా భారతి సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు చలనచిత్ర గీతాలలో శాస్త్రీయ సంగీతం, ఫిలిమ్ క్రిటిక్ విభాగంలో జాతీయ అవార్డును సాధించడం విశేషం, అభినందనీయమని రవీంద్రభారతిలోని సమావేశంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి. రమణాచారి, విశిష్ట అతిథులు తెలంగాణ రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ అనిల్ కూర్మా చలం, ప్రముఖ కవి, రచయిత డా. వడ్డేపల్లికృష్ణ, సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ, సత్కళాభారతి వ్యవస్థాపక అధ్యక్షుడు జి.సత్యనారాయణ, అశ్వినికుమార్ తదితరులతో కలిసి జాతీయ అవార్డు విజేత డా. ఎం.పురుషోత్తమాచార్యను ఘనంగా సత్కరించి ఆయన్ను ప్రశంసిస్తూ అన్నారు. సభకుముందు తెలుగు సినీగీతాలు-శాస్త్రీయసంగీతం-విశ్లేషణ గానం పాలకంటి దక్షిణామూర్తి, డా.ఎం. పురుషోత్తమాచార్యులు కావించి ఆహుతులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థఉపాధ్యక్షుడు,ప్రధానకార్యదర్శులు రఘురాం, యదుమోహన్‌లు పాల్గొన్నారు.

## కవిత లేఖలకు కౌంటర్ ఇచ్చిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

### మహిళలకు బిఆర్ఎస్ టికెట్లు ఇచ్చిన తరువాత మాట్లాడాలన్న మంత్రి

**హైదరాబాద్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** పార్లమెంటు ప్రత్యేక సమావేశాలలో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని అన్ని రాజకీయ పార్టీలకు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖలు రాసింది. ఈ నేపథ్యంలో కవిత బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. రిజర్వేషన్ బిల్లులో పేర్కొన్న ప్రకారం బిఆర్ఎస్ ఎమ్మెల్యేల టికెట్లను మహిళలకు కేటాయించిన తరువాత కవిత మాట్లాడాలన్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్ల అంశాన్ని అసెంబ్లీలో బిఆర్ఎస్ లేవనెత్తాలంటూ సెటైర్ వేశారు. ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపులో మహిళలకు రిజర్వేషన్‌ను పాటించిన తరువాతే దానిపై మాట్లాడే హక్కు బిఆర్ఎస్‌కు ఉంటుందన్నారు. ఇటీవల కెసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో కేవలం ఏడుగురు మహిళలు మాత్రమే ఉన్నారన్నారు.

## మహిళా రిజర్వేషన్‌పై మీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

### కవితకు వైఎస్ షర్మిల లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** మహిళా రిజర్వేషన్‌పై ముందుకు మీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎమ్మెల్సీ కవితను కోరారు. ఈమేరకు ఒక బహిరంగ లేఖ రాశారు. మహిళా బిల్లుకు మద్దతు కోరుతూ మీరు రాసిన లేఖ అందిందని, అయితే తెలంగాణలో మహిళలకు న్యాయం చేయకుండా ఈ పోరాటాన్ని జాతీయ వేదికపై ఎలా తీసుకుని వెళ్తారని ప్రశ్నించారు. మీ పార్టీ పుట్టినప్పటికీ నుంచి ఐదు శాతం కంటే ఎక్కువ సీట్లు కేటాయించలేదన్నారు. మంత్రి వర్గంలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. సిఎం కూతురిగా మీ తండ్రిని ఏనాడు ఈ అంశంపై ప్రశ్నించలేదన్నారు. మీ పార్టీలో, ప్రభుత్వంలో ప్రాధాన్యత ఇవ్వకుండా ఢిల్లీ వేదికగా ఉద్యమం చేయడం హాస్యాస్పదం అన్నారు. తెలంగాణ మహిళా వాదాన్ని మీరు భుజంపైకి ఎత్తుకుంటే మీతో కలిసి పోరాటం చేసే తొలి మహిళలను నేనే అన్నారు. ఇటీవల బిఆర్ఎస్ అభ్యర్థుల జాబితా మీకు పంపుతున్నానని, ఈ జాబితా చూసి ఢిల్లీ విమానం ఎక్కేముందు మహిళలకు ఎంత శాతం ఇచ్చారో చూసుకోవాలన్నారు. మహాత్మ ఒక మాట చెప్పారు. మీరు చూడాలి అనుకుంటున్న మార్పు, మీ నుంచే మొదలు పెట్టాలన్నారు. ఈ విషయాన్ని మీకు గుర్తుచేస్తున్నా అన్నారు.

## కాంట్రాక్టు లెక్చరర్ల పెండింగ్ జీతాలు చెల్లించండి

### ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయండి

### సిఎం కెసిఆర్‌కు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ లేఖాస్త్రం

**హైదరాబాద్,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:** కాంట్రాక్టు లెక్చరర్లకు ఐదారునెలలుగా పెండింగ్‌లో వున్న వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి డిమాండ్‌చేశారు. టిపిసిసి అధ్యక్షుడు, మల్కాజిగిరి ఎంపి రేవంత్‌రెడ్డి ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు బహిరంగ లేఖరాశారు. 2014కు ముందు తెలంగాణ కోసం జరిగిన పోరాటంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారని వారికి అప్పుడు కెసిఆర్ తెలంగాణ ఏర్పాటు కాగానే ఉద్యోగులను క్రమబద్దీకరణ చేస్తానని హామీ కూడా ఇచ్చారని 2014లో ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పెట్టారని తెలంగాణ వచ్చినా బిఆర్ఎస్ 9ఏళ్ళుగా పరిపాలిస్తున్నా వారికి రెగ్యులర్ చేయలేదని ఎద్దేవా చేశారు, మే నెలలో రెగ్యులర్ అయిన లెక్చరర్లకు ఏప్రిల్ నెల జీతంఇంకా రాలేదు. విధులు నిర్వర్తించినా జీతాలు రాకపోవడంతో వారు తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈఎంఐలు కట్టుకోవడానికి, ఇంటి అద్దెలు చెల్లించుకోవడానికి, మానసికంగా ఇబ్బంది పడుతున్నారు. దేశభవిష్యత్ క్లాస్‌రూమ్‌లో రూపుదిద్దుకుంటుందని కొఠారి వంటి విద్యావేత్తలు అంటారు. దేశభవిష్యత్ రూపొందించే అధ్యాపకులను వేధించడం మీకు తగదు అని ముఖ్యమంత్రికి తెలిపారు.ప్రతినెల కాంట్రాక్టు లెక్చరర్లకు జీతాలు ఇవ్వండి, రెగ్యులర్ కానీ వారిని రెగ్యులర్ చేయండి.

# నకిలీ బాండ్ పేపర్లు జప్తు: ఇద్దరి అరెస్టు

**హైదరాబాద్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులకు నకిలీ బాండ్ పేపర్లు విక్రయిస్తున్న ఇద్దరు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా పెద్ద మొత్తంలో నకిలీ బాండ్ పేపర్లతో పాటు, బల్దియా పేరిట వున్న నకిలీ మరణ ధృవీకరణ పత్రాలు, ఎంఆర్ఓ, విఆర్ఓల పేరిట వున్న నకిలీ స్టాంపులు, రెండు సెల్ ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి నరసింహారావు బుధవారం మీడియాకు వెల్లడించారు. పాత బస్తీలోని బహదూర్‌పురా చందూలాల్ బారాదరికి చెందిన మహమ్మద్ సయ్యద్ అజరుద్దీన్ (41) ఓ చిరుద్యోగి. ఇదే సమయంలో ఇతని మిత్రుడు మహమ్మద్ ఇనాయత్ అలి అతయాసక షకీల్ ల (46)లు మంచి మిత్రులు. ఇద్దరు ప్రైవేటు ఉద్యోగులవడం, అంతంతమాత్రంగానే సంపాద న వస్తుండడతో పక్కదారి పట్టారు. ఇద్దరు కలిసి నకిలీ బాండ్ పేపర్లను తమకు తెలిసిన వారి నుంచి సేకరి దం తో పాటు వాటి ద్వారా భూముల స్కాంలకు పాల్పడడం, బల్దియా జారీ చేసే జనన, మరణ ధృవపత్రాలను నకివి ఇచ్చేవారు. ఇందుకోసం 20, 50, వంద రూపాయల బాండ్ పేపర్లను ఎవరికి అనుమానం రాకుండావాడేవారు. ఇదే సమయంలో ఎంఆర్ఓ, విఆర్ఓల పేరిట నకిలీ రబ్బర్ స్టాంపులీనే తయారు చేసేవారు. ఈ ముఠాలో వీరితో పాటు జహనుమాకు చెందిన ఫెరోజ్ అనే వ్యక్తి సహకారం కూడా వుంది. కాగా నకిలీ బాండ్ పేపర్లను వీరు అధికధరలకు విక్రయించేవారు. ఇందుకుగానూ దండిగా సంపాదించారు. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అజయ్ కుమార్ నేతృత్వంలోని పోలీసులు మం గళవారం రాత్రి పక్కా సమాచారంతో దాడిచేశారు. ఈ సందర్భంగా 100 రూపాయల బాండ్ పేపర్ల 109, 50 రూపాయల బాండ్ పేపర్ల 40, 20 రూపాయల బాండ్ పేపర్ల 23, 10 రూపాయల బాండ్ పేపర్ల ఆరు., ఐదు రూపాయల బాండ్ పేపర్ల బాండ్ పేపర్లు ఐదు, రెండు రూపాయల బాండ్ పేపర్ల 1, 75 పైసల బాండ్ పేపర్ల రెండింటిని రెండు నకిలీ మరణ ధృవీకరణ పత్రాలు రెండు సెలఫోన్లను 20 రబ్బరు సాంపులను నకిలీ జప్తు చేశారు.




టాస్క్‌ఫోర్స్ పోలీసులు జప్తు చేసిన నకిలీ బాండ్ పేపర్లు

# తొమ్మిదేళ్ల బాలుడిపై అసహజ లైంగికదాడి

## మసీదులో పనిచేసే వ్యక్తికి 20 యేళ్ల కఠిన కారాగార శిక్ష

**హైదరాబాద్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** మసీదులో ప్రార్థనలకు వచ్చిన తొమ్మిదేళ్ల బాలుడిపై అసహజ లైంగిక దాడికి పాల్పడిన అక్కడి ఉద్యోగికి నాంపల్లి 12వ మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు ఐదు వేల రూపాయల జరిమానా విధించింది. 2018 మార్చి ఐదవ తేదీన ఈ ఘటన జరిగింది. ఫలక్ నుమాకు చెందిన బాధిత బాలుడితో పాటు అతని సోదరుడు సాయంత్రం వేళలో స్థానిక మసీదులో ప్రార్థనలకు వెళ్లేవారు. ఆ రోజున బాధిత బాలుడిని మసీదులో పనిచేసే ఇర్ఫాన్ (27) అనే ఉద్యోగి బలవంతంగా బాత్‌రూం లోకి తీసుకువెళ్లి అసహజ లైంగిక దాడికి పాల్పడ్డాడు. కాగా ఈ ఘటన తరువాత ఒక్కసారిగా తీవ్రంగా అనారోగ్యానికి గురైన ఆ బాలుడు ఇంటికి వస్తూనే కుప్పకూలగా తల్లిదండ్రులు వాకబు చేయగా అతనిపై లైంగిక దాడి జరిగినట్లు తెలుసుకుని దీనిపై వెంటనే ఫలక్‌నుమా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన ఫలక్‌నుమా పోలీసులు నిందితుడు ఇర్ఫాన్‌ను అరెస్టు చేసి అతనిపై ఫోక్సో సెక్షన్ నమోదు చేసి జైలుకు తరలించి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసును అప్పటి ఎసిపి ఫయాజ్, ఆ తరువాత వచ్చిన ఎసిపి రషీద్‌లు స్వయంగా విచారించి కోర్టుకు కావాల్సిన ఆధారాలను అందించారు. ఇదే సమయంలో ప్రస్తుత ఫలక్‌నుమా ఇన్ స్పెక్టర్ రాఘవేంద్ర నేతృత్వంలో పోలీసు బృందం నిందితుడికి కఠిన శిక్ష పడేలా తమవంతు కృషి చేసింది. ఈ కేసుకు సంబంధించిన వాదోపవాదాలు ఐదేళ్లకు పైగా జరిగాయి. దీనిపై 12వ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి అనిత దీనిపై బుధవారం తీర్పు ఇస్తూ నిందితుడు ఇర్ఫాన్‌కు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు ఐదువేల రూపాయల జరిమానా విధించారు. ఇక ఈ కేసును సిటీ కొత్వాల్ ఆనంద్‌తో పాటు సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ స్వయంగా పర్యవేక్షించారు.



శిక్షకు గురైన ఇర్ఫాన్

# గాలికి తిరుగుతున్న పురపాలక శాఖ మంత్రి

### నాలాల్లో మృత్యువాత పడుతున్నా పట్టించుకోవడం లేదు

### కమీషన్లు, కాంట్రాక్టుల కోసమే పనులు

### బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్



**హైదరాబాద్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** మ్యాన్‌హోల్ మరణాలు, నాలాలు కుంగుతున్న, భవనాలు కూలుతున్న, చెరువుకట్టలు తెగుతున్నా, కుక్కలు స్వైర విహారం చేస్తున్న చేస్తున్న వీటిని ఏమాత్రం పట్టించుకోకుండా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు గాలికి తిరుగుతున్నారని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు కెసిఆర్ కుటుంబ సభ్యులే ఎక్కువ కాలం పురపాలక శాఖకు ప్రాతినిధ్యం వహించారన్నారు. కానీ హైదరాబాద్- పరిసరన ప్రాంతాలలో వరదనీటి ఇబ్బందులు తొలగించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అనేక మంది మృత్యువాత పడుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. మంగళవారం నాలుగేళ్ల మిథున్, కొద్ది రోజుల క్రితం మౌనిక, 2021లో ఆనంద్ సాయి, మల్కాజిగిరి సుమేధ సంఘటనలు ఇంకా మరిచిపోలేదన్నారు. 80 సంవత్సరాల వృద్ధురాలు ఇలా చాలా మంది మృత్యువాత పడ్డారన్నారు. ఈ ఘటనలన్నింటికి తండ్రి కొడులు, కెసిఆర్, కెటిఆర్ బాధ్యత వహరించాలన్నారు. మిషన్ కాకతీయ గురించి గొప్పగా చెబుతారని, కాని తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో సుందరీకరణ చేసిన పూడిక తీసిన, ఆనకట్టు పదిలం చేసిన పిల్లకాలువలు తవ్వించిన పని నగరంలో ఒక్కటైనా చూపాలన్నారు. మిషన్ కాకతీయ ఓ మిథ్యగా మారిందన్నారు. వానలు పడోద్దని మేయర్ దండం పెట్టుకుంటారని, జరిగిన ఘటనలన్ని వానదేవుడి వల్లేనని నెపం ఆయనపై వేసే పనిలో మున్సిపల్ మంత్రి ఉన్నారన్నారు. హైదరాబాద్ నగరానికి రూ.67వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని చెప్పుకుంటురన్నారు. వర్షం పడితే పడవ లేనిదే బైట అడుగు పెట్టలేని దుస్థితి నెలకొందన్నారు. కేవలం కమిషన్లు, కాంట్రాక్టుల కోసమే పనులు చేస్తున్నారన్నారు. కానీ ప్రజల అవసరాల కోసం నిర్ధిష్ట చర్యలు చేపట్టిన దాఖలాలు లేవన్నారు. కుత్బుల్లాపూర్, మియాపూర్, బేగంపేట తదితర ప్రాంతాల్లో మునుగుతున్న కాలనీలే మళ్లీ, మళ్లీ మునుగుతున్నా ఎలాంటి చర్యలు లేవని ప్రభాకర్ పేర్కొన్నారు. చెరువులు ఆక్రమిస్తున్నది, అక్రమ కట్టడాలనున ప్రోత్సహిస్తున్న, భారీ స్థాయిలో అనుమతులు సంపాదిస్తున్నది బిఆర్ఎస్ నేతలు అన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి ఏ మాత్రం దృష్టిపెట్ట డంలేదన్నారు.

# రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్‌కు ఉత్తమ పురస్కారం

### కరీంనగర్ డిసిసిబి, చొప్పదండి పిఎసిఎస్ ఎంపిక

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ (టెస్కాబ్) ఉత్తమ పురస్కారాలకు ఎంపికైంది. అలాగే అపెక్స్ బ్యాంక్ శిక్షణసంస్థ, కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు, చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి జాతీయ స్థాయిలో పురస్కారాలు లభించాయి. దేశంలోని ఉత్తమ సహకార బ్యాంకులకు ముంబాయిలోని రాష్ట్ర సహకార బ్యాంకుల జాతీయ సమాఖ్య (నాఫ్స్కాబ్) పురస్కారాలకు ఎంపిక చేస్తోంది. దేశవ్యాప్తంగా 34 రాష్ట్ర సహకార బ్యాంకులు ఉండగా, ఇందులో తెలంగాణ రెండు సంవత్సరాలకు గాను ప్రథమ, ద్వితీయ పురస్కాలను దక్కించుకుంది. ఈ నేపథ్యంలో 2020-21 ఆర్థిక సంవత్సరానికి గాను దేశంలోని ఉత్తమ సహకార బ్యాంకుగా తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్‌ను ప్రథమ పురస్కారానికి, 2021-22 ఆర్థిక సంవత్సరానికి ద్వితీయ పురస్కారానికి రాష్ట్ర సహకార బ్యాంకుల జాతీయ సమాఖ్య ఎంపిక చేసింది. కాగా ప్రతీ ఏటా జాతీయ సమాఖ్య దేశంలోని రాష్ట్ర సహకార, జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు (డిసిసిబిలు), ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పీఏసీఎస్‌లు), సహకార శిక్షణ సంస్థల పనితీరుపై అధ్యయనం చేసి ఉత్తమ ప్రతిభకనపరచిన వాటికి పురస్కారాలను అందిస్తోంది. ఇందులో భాగంగా సహకార శిక్షణ సంస్థల విభాగంలో తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు శిక్షణ సంస్థ 2020-21, 2021-22 రెండు ఆర్థిక సంవత్సరాలకు ప్రథమ పురస్కారాలకు ఎంపికైంది. ఇక దేశవ్యాప్తంగా ఉన్న 351 జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో తెలంగాణలోని కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతిసంఘాల విభాగాల్లో రాష్ట్రంలోని చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకారపరపతి సంఘానికి ప్రథమ పురస్కారాలకు ఎంపికయ్యాయి.

# పెరిగిన చక్కెర ధర

### నిల్వలపై పరిమితులు విధించే యోచనలో కేంద్రం

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** టమాట, కందిపప్పు ఇలా రోజుకో నిత్యావసరాల ధరలు పెరుగుతుండగా ఇవి ఇప్పుడు తగ్గాయి. అయితే తాజాగా చక్కెర ధరలు పెరిగాయి. చక్కెర ఉత్పత్తి తగ్గిన ప్రభావం ఇప్పటికే ధరలపై కనిపిస్తోంది. కేవలం 15 రోజుల వ్యవధిలో చక్కెర ధరలు 5 శాతానికి పెరగాయి. బుధవారం మెట్రిక్ టన్ను చక్కెర ధర 37,760 రూపాయలు ఉందని మార్కెట్ వర్గాలు వెల్లడించాయి. జూలై 1వ తేదీన రిటైల్ మార్కెట్‌లో చక్కెర సగటు ధర కిలోకు 42.98 రూపాయలు ఉండగా, సెప్టెంబరు 5వ తేదీ నాటికి సగటున కిలో 43.42రూపాయలకు పెరిగినట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఇది మరింతగా 45 రూపాయలకు చేరినట్లు వ్యాపార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న చక్కెర నిల్వలపై పరిమితులు విధించే యోచనలో కేంద్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలియవచ్చింది. దీనిపై వచ్చే వారం నిర్ణయం తీసుకుంటుందని కేంద్ర అధికారవర్గాలు వెల్లడించాయి. చక్కెర నిల్వలు పడిపోతున్న క్రమంలో రాబోయే పండుగ సీజన్‌లో ధరలు మరింతగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నాయి. ప్రధానంగా దేశంలో సాగు చేసే చెరకుకు సంబంధించి ఈ సారి ఆశాజనకంగా లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తుతోందని అంటున్నాయి. ముఖ్యంగా దేశంలో చెరకు పండించే మహారాష్ట్ర, కర్నాటక తదితర రాష్ట్రాల్లోని ప్రధాన ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో సీజన్‌లో పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందని ఇప్పటికే కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు అంచనా వేశారు. అయితే చక్కెరను తక్కువ ధరకు విక్రయించేందుకు చెరకు మిల్లులు ఆసక్తి చూపించడం లేదని షుగర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్‌జైన్ పేర్కొన్నారు.

# డ్రగ్స్ కేసులో పట్టుబడిన సైబరాబాద్ ఎస్ఐ రాజేందర్ సస్పెన్షన్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** డ్రగ్స్ నిందితుల వద్ద స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌ను పక్కదారి పట్టించి, వాటిని బహిరంగ మార్కెట్‌లో అమ్మేందుకు ప్రయత్నిస్తూ నార్కోటిక్ అధికారులకు పట్టుబడిన సైబరాబాద్ సైబర్ క్రైమ్ ఎస్ఐ రాజేందర్‌ను అధికారులు సస్పెండ్ చేశారు. ఇప్పటికే రాజేందర్‌ను రాయదుర్గం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా, తాజాగా రాజేందర్‌ను సస్పెండ్ చేస్తూ సైబరాబాద్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు ఈ కేసులో మరింత సమాచారం రాబట్టేందుకు రాజేందర్‌ను కస్టడీ కోరుతూ రాయదుర్గం పోలీసులు పిటీషన్ దాఖలు చేయగా, రాజేందర్‌ను రెండు రోజల కస్టడీకి కూకట్‌పల్లి కోర్టు అనుమతించింది. దీంతో రాజేందర్‌ను రెండు రోజుల పాటు రాయదుర్గం పోలీసులు విచారించనున్నారు. సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని సిసిఎస్ విభాగంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రాజేందర్ తనటీమ్‌తో కలిసి గతకొన్ని రోజుల క్రితం ముంబయిలో ఓ డ్రగ్స్ రాకెట్‌ను ఛేధించారు. అక్కడ నైజీరియన్ వద్ద దొరికిన 1.700 గ్రాముల డ్రగ్స్‌ను పక్కదారి పట్టించిన ఎస్ఐ రాజేందర్, సదరు డ్రగ్స్‌ను బహిరంగ మార్కెట్‌లో డ్రగ్స్ సరఫరాదారులకు విక్రయించేందుకు ప్రయత్నిస్తూ నార్కోటిక్ అధికారులకు పట్టుబడ్డాడు. కాగా రాజేందర్ గతంలో రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సమయంలో లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు పట్టుబడి సస్పెన్షన్‌కు గురయ్యాడు. అనంతరం ఏసిబి కోర్టుపై హైకోర్టులో స్టేతెచ్చుకొని తిరిగి విధుల్లోచేరిన రాజేందర్ మరోసారి డ్రగ్స్ అమ్మేందుకు ప్రయత్నిస్తూ పట్టుబడి మరోసారి సస్పెండ్ కావడం విశేషం.

## సోనియాగాంధీ లేఖలో మహిళా బిల్లు ప్రస్తావన లేకపోవడం బాధాకరం: కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్6:** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై ప్రధాని నరేంద్రమోడీకి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ రాసిన లేఖలో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రస్తావన లేకపోవడం బాధాకరమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా తప్పు పట్టారు. అత్యవసరంగా చర్చించాలంటూ సోనియాగాంధీ ప్రతిపాదించిన తొమ్మిదిఅంశాల్లో మహిళా బిల్లును ఎందుకు ప్రస్తావించలేదని సోనియా గాంధీని (ఎక్స్)ట్విట్టర్ వేదికగా కవితప్రశ్నించారు. మహిళా బిల్లుపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని మరోసారి వెల్లడైందన్నారు. చట్టసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం ముఖ్యమైన జాతీయ అంశం కాదా? అని కవిత ప్రశ్నించారు. మహిళాబిల్లును కాంగ్రెస్ పూర్తిగావిస్మరిస్తున్నట్లు తేటతెల్లమైందని విమర్శించారు.చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించే ముఖ్యమైన మహిళా బిల్లుపై కాంగ్రెస్‌పార్టీకి చిత్తశుద్ధిలేదని నిరూపితమైందని స్పష్టం చేశారు.

## నేడు అంబేద్కర్ విగ్రహం నుంచి జోడో యాత్ర

### యాత్రలో పాల్గొననున్న టిపిసిసి చీఫ్ రేవంత్

### జోడో యాత్ర వార్షికోత్సవం ఘనంగా జరపండి

### టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 6ప్రభాతవార్త:** టిపిసిసి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుంచి నెక్లస్ రోడ్ ఇందిరా విగ్రహంవరకు భారత్ జోడో యాత్ర గురువారం జరుగుతుంది. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఏఐసిసి ఇంచార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే తదితరులుపాల్గొంటారు. ఇందిర విగ్రహం వద్ద సభలో ఆయన ప్రసంగిస్తారు. ఏఐసిసి అగ్రనేత రాహూల్‌గాంధీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భారత్ జోడో యాత్ర వార్షికోత్సవం సందర్భంగా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పాదయాత్రలు చేయాలని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ ఒక ప్రకటనలో కోరారు. ఏఐసిసి ఆదేశాల మేరకు ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ సూచించిన విధంగా జిల్లాకేంద్రాలు, మండల కేంద్రాలలో సాయంత్రం ఐదు గంటల నుంచి ఆరుగంటల వరకు భారత్ జోడో యాత్ర బహిరంగసభలు జరుపాలని మహేష్ కుమార్‌గౌడ్ పేర్కొన్నారు.గత సంవత్సరం రాహూల్ గాంధీ భారత్‌జోడో యాత్ర సెప్టెంబర్ ఏడున మొదలు పెట్టి విజయవంత చేశారని ఆయన గుర్తుచేశారు.

## మరో రూ.2,500 కోట్ల అప్పు చేసిన సర్కార్

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** బహిరంగ మార్కెట్‌లో తెలంగాణ ప్రభుత్వం బాండ్లను వేలం వేయడం ద్వారా మరో 2,500 కోట్ల రూపాయల మేర అప్పు చేసింది. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ నిర్వహించిన ఈ వేలంలో సెక్యూరిటీ బాండ్లను తనఖా పెట్టి ఈ అప్పు తీసుకుంది. ఇందుకుగాను 1,000 కోట్ల రూపాయల అప్పును 7.44 శాతం వడ్డీతో 16 ఏళ్ల కాలపరిమితితోను, 1,500 కోట్ల రూపాయలను 20ఏళ్ల కాలపరిమితికి 7.40 శాతం వడ్డీతో అప్పు చేసింది. తాజాగా తీసుకున్న ఈ 2,500 కోట్ల రూపాయల అప్పులతో ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అప్పు 23,500 కోట్ల రూపాయలకు చేరింది. గత నెల వరకూ రాష్ట్ర ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయల అప్పులు చేయగా, ఈ నెలలో తాజాగా తొలిసారి తీసుకున్న 2,500 వేల కోట్ల రూపాయలతో 23 వేల కోట్ల రూపాయల మార్క్‌ను దాటినట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ అధికార వర్గాలు వెల్లడించాయి.

## సోలార్ విద్యుత్ ప్లాంట్ 232 మెగావాట్లకు టెండర్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** సింగరేణి 232 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు దేశ వ్యాప్తంగా టెండర్లను అహ్వానించినట్లు ఆ సంస్థ సిఎండి శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో సింగరేణి వ్యాప్తంగా 8 చోట్ల నిర్మించనున్న ఈ ప్లాంట్ల నిర్మాణ అంచనా వ్యయం 1,348 కోట్ల రూపాయలు కాగా, దీన్ని ఏడాదిలోగా పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. సింగరేణి తొలిసారిగా 300 మెగావాట్ల సామర్థ్యం గల సోలర్ ప్లాంట్ల నిర్మాణాన్ని 2020లో శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటికే పూర్తయిన 224 మెగావాట్ల ప్లాంట్‌ల నుండి ఇంత వరకూ 731 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడం జరిగిందని, ఫలితంగా సంస్థకు 515 కోట్ల రూపాయల మేర ఆదా అయిందని చెప్పారు. సింగరేణి ఏటా 700 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను వినియోగిస్తుండగా, దీని నిమత్తం 490 కోట్ల రూపాయలను తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు చెల్లిస్తోందని తెలిపారు.

## హోంగార్డుల సర్వీసు క్రమబద్ధీకరించండి

### సిఎంకు లేఖ రాసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త :** హోంగార్డుల సర్వీసును శాశ్వత ప్రాతిపదికన క్రమబద్ధీకరించి వారికి సకాలంలో వేతనాలు చెల్లించాలని ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు జీవన్‌రెడ్డి బహిరంగ లేఖ రాస్తూ వేతనాలు సకాలంలో అందక ఎం రవీందర్ అనే హోంగార్డు ఆత్మాహుతికి పాల్పడినాడని ఆయన కుటుంబంకు పదిలక్ష రూపాయలు,కుటుంబ సభ్యులకు పోలీసు శాఖలో ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. హోంగార్డులు చాలీ చాలని వేతనాలతో పనిచేస్తుంటారని వారు మృతి చెందితే కారుణ్య నియామకాలు కూడా లేవని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణలో హోంగార్డులకు ఏలాంటి ప్రోత్సహకాలు కూడా లేవని ఆయన అన్నారు. హోంగార్డు సర్వీసును క్రమబద్ధీకరణ చేస్తామని గతంలో కెసిఆర్ హామి ఇచ్చారని కానీ ఆదిశగా ఏ చర్యల తీసుకోలేదని ఆయన ఆరోపించారు. హోంగార్డులకు రిటైర్డుమెంట్ బెనిఫిట్ ఇవ్వాలని పోలీసు నియామకాల్లో 25శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన కోరారు. విధినిర్వహణలో మృతిచెందిన కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనం కల్పించాలని ఆయన కోరారు.

## ముస్లింల అర్బాయిన్ సందర్భంగా నేడు ఆప్షనల్ హాలిడే

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్త మనవడు హుస్సేన్ బలిదానానికి సంస్మరణగా 40వ రోజు షియా ముస్లింలు అర్బాయిన్ జరుపుకొంటారు. దీన్ని పురస్కరించుకుని గతంలో ఈ నెల 6వ తేదీన తెలంగాణ ప్రభుత్వం ఆప్షన్ హాలిడేగా ప్రకటించింది. దీనికి సంబంధించి ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఒక సర్క్యులర్‌ను కూడా జారీ చేశారు. అయితే తాజాగా ఆ సెలవును 7వ తేదీకి మార్పు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ విజ్ఞప్తి మేరకు 6వ తేదీన ప్రకటించిన ఆప్షన్ హాలిడేకు బదులుగా 7వ తేదీన సెలవు ఇవ్వడం జరిగింది. అరబియన్ ఐచ్ఛిక సెలవు ప్రకటించారు. దీంతో అర్బాయిన్ జరుపుకొనే ప్రాంతాల్లో గురువారం సెలవు ఉండనుంది.

## సామాజిక ఆర్థిక రాజకీయ అభివృద్ధి దిశగా బిసి డిక్లరేషన్

### డిక్లరేషన్ కమిటీ చైర్మన్ పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో సామాజికంగా, ఆర్థికంగా,రాజకీయంగా వెనుకబడిన తరగతుల ప్రజలు అభివృద్ధి చెందే విధంగా బిసి డిక్లరేషన్ రూపొందిస్తామని బిసి డిక్లరేషన్ కమిటీ చైర్మన్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇందిరాభవన్‌లో బుధవారం ఆయన అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజి పిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్, ఓబిసి సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్,మాజీ విప్ ఈరవత్రి అనిల్, ఉపాధ్యక్షుడు సంగిశెట్టిజగదీష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు తదితరులు పాల్గొని బిసిసంక్షేమం కోసం రూపొందించాల్సిన కార్యచరణ ప్రణాళికపై చర్చజరిపారు. బిసిలకు విద్యావకాశాలు పెంచాలని కెజిటు పిజి వరకు ఉచిత విద్య నేర్పాలని పొన్నం ప్రభాకర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.బిసిలకు కార్పొరేషన్ ఏర్పాటు చేశారు కానీఅందులో నిధులు లేవని ఆయన దుయ్యబట్టారు. బిఆర్ఎస్ బిసిలను నిర్లక్ష్యంచేసింది. బిసిలను రాజకీయంగా ఎదిగేలా వచ్చే శాసన సభ ఎన్నికల్లో సీట్లు పెంచాలని తీర్మానంచేశారు.అనంతరం విలేఖరులతో బిసి డిక్లరేషన్ బృందం మాట్లాడుతూకాంగ్రెస్ బిసిలకు అండగా నిల బడుతుందనే నమ్మకం కలిగించేలా బిసి డిక్లరేషన్ వుంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు వల్ల బిసిలు ఉన్నతవిద్యకు దూరమైనారని ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు.

## వరద వాస్తవాలు ట్విట్టర్‌లో పెట్టే దమ్ముందా

### కెటిఆర్‌కు సవాల్ చేసిన టిపిసిసి చీఫ్ రేవంత్

**హైదరాబాద్, సెప్టెంబర్6,ప్రభాతవార్త:** మీ ఆస్తులు, దోస్తుల అంతస్తులు, అద్దాల మేడలు కొలువైన ఉన్న ప్రాంతం కాదు కెటిఆర్ ...వరద వాస్తవాలు ట్వీట్ చేసే దమ్ము వుందా అని రేవంత్‌కెటిఆర్‌ను నిలదీశారు. న వేదికపై రేవంత్ ట్వీట్ చేస్తూ హైద రాబాద్ గల్లీలు, సామాన్యుడు బతికే కాలనీలు పేదవాడు ఉండే ప్రాంతాలు కున్నీటి'లో కొట్టుకుపోతూవుంటే... ట్విట్టర్ వేదికపై పెడతావా అని అడిగారు.

## విషమంగానే హోంగార్డు రవీందర్ ఆరోగ్య పరిస్థితి

**హైదరాబాద్(గోషామహాల్) సెప్టెంబర్ 6ప్రభాతవార్త:** సకాలంలో జీతాలు రావడంలేదని,జీవితంపై విరక్తి చెందివంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న హోంగార్డు రవీందర్ డిఆర్‌డిఎల్ అపోలో ఆసుపత్రికి మెరుగైన వైద్యకోసం తరలించారు.ప్రస్తుతం అతని పరిస్థితి ఆందోళనకరంగాఉందని వైద్యులు తెలిపారు. మంగళవారం గోషామహల్‌లోని హోంగార్డు కమాండెంట్ కార్యాలయం ఎదురుగా రవీందర్ పెట్రోల్ పోసుకుని వంటికి నిప్పంటించుకున్న విషయం తెలిసిందే.ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రవీందర్‌కు మెరుగైన వైద్యాన్ని అందించేందుకుగాను డిఆర్‌డిఎల్ అపో ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం రవీందర్ మృత్యువుతోపోరాడుతున్నాడు. ఈవిషయం తెలుసుకున్న సాటి హోంగార్డులు ఉస్మానియా ఆసుపత్రికి చేరుకుని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.జీతం కోసం రవీందర్ ఆత్మహత్యయత్నానికి పాల్పడేంత పిరికివాడు కాదని రవీందర్ సహచరులు అన్నారు.

# కిట్టయ్య ఒదిగిన అందమైన నగలు

శ్రీకృష్ణుడు నగల రూపంలో! బాలుడిగా, వేణువూదుతూ, రాధతో జతగా.. ఇలా ఎన్నో రూపాల్లో నగల్లోకి కిట్టయ్య ఒదిగిపోయాడు. మీకు నచ్చిన తీరులో బంధించుకోవడమే తరువాయి!







# శ్రీ కృష్ణస్మరణం భక్తజన రక్షణం





హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే
హరేరామ హరేరామ రామ రామ హరేహరే

ఇది దివ్యనామ ప్రకాశనము. ఇది మన మనస్సునే అద్దము మీద పడిన కల్మషమును తుడిచివేయును. దీని ద్వారా మన వాస్తవ రూపమును స్పష్టముగా చూసే అవకాశము కలుగుతుంది. ఈ హరేకృష్ణ సంకీర్తన నుంచే మన బుద్ధి శుద్ధము కాగా, మన భౌతిక అశాంతులు మాయమైపోవును. తనయందు భక్తిగత వాని యెడ కృష్ణుడు వాత్సల్యము కలిగి రక్షకుడుగా వుంటాడు. కృష్ణ పాదపద్మములను ఆశ్రయించిన తరువాత కర్మ పంజరములు పటాపంచలగును. భగవంతుని సర్వ అవతారములలో శ్రీకృష్ణ అవతారమే సంపూర్ణావతారము. సర్వ కళా సమన్వితము. సకల జన ఆలంబనము. సకల శాస్త్ర పారంగతము. సకల విద్యా కౌశలము, సకల ప్రేమ సుధాభరితము. నిత్యము చింతలతో, భరించలేని ఒంటరితనముతో ఉండే మధుర కారాగారము దేవకీ వసుదేవుల అష్టమ గర్భాన దేవదేవుడు జనియించటంతో నిలువెల్లా, తనువెల్లా పులకించి పోయింది. బ్రహ్మాండము వింత కాంతుల విరాజిల్లింది. కష్ట నష్టాలకు కాలం చెల్లించి, శిష్ట జనులు సంతోష పరిపుష్టమై ఇష్టకామ్య సిద్ధి పొందు తరుణము ఆసన్నమైనదన్న శుభ సంకేతాలు లోకమంతటా ప్రసరించిన దివ్య, భవ్య, శుభ తిథి శ్రావణ మాసములోని కృష్ణ పక్షములో రోహిణీ నక్షత్రయుక్త అష్టమి తిథి. జననంతోనే మహిమా సమన్విత సంపన్నమై జీవితాలకు కొత్త అర్థాలు అందించినది శ్రీకృష్ణావతారము. పరిపీడిత జనులు, పశుపక్ష్యాదులు, ప్రకృతి మాయలో మునిగి ఏదో తెలియని లోకాలలో విహరించేలా చేసినది శ్రీకృష్ణజన్మాష్టమి. శరణుఘోష నిడు శరణాగతులకు పావనకర కర్పూరమై, వేదన వేడికోలు విధివంచితులకు తాపహరణ నీహారమై, మందమతులకు శోకహరణ దమయాసారమై, నళిల జీవకోటులకు భయహరమై నిలిచింది. లీలా అనుష వేషధారి శ్రీకృష్ణపాదకమలము. శ్రీకృష్ణుని సమ్మోహనా తత్త్వము మృదుత్వమై, శుచిత్వ పురస్కృత దుష్కృతముల నుంచి నివృత్తి కలిగించి, సుకృత ప్రకృతులు జాగ్రత్తము చేయును. వరుల సొమ్ములు అపహరించే దొంగగా ముద్దవొయించుకున్న ముకుందుడు, తామరాకుపై నీటి బిందువు వోటి భవబంధాలకు, రాగద్వేషాలకు అతీతమై లోక కళ్యాణానికై తమ సంపదలను వినియోగించాలన్న సందేశాన్ని మనకు అందించాడు. ధనధాన్యాలు, మణి మాణిక్యాలు, రత్నపు రాశులు కొరవగా, చిన్న తులసి దళంతోనే శ్రీకృష్ణుని సొంతం చేసుకోవచ్చు నని మనకు భాగవతం తెలియచేస్తోంది. నిష్కామ కర్మాచరణం, నిష్కల్మష ఆత్మ నివేదనం శ్రీకృష్ణ సంతృప్తి కారకాలు. అణురేణు పరమాణు వ్యాపకమైన లీలామానుష వేషధారి శ్రీకృష్ణ లీలావైభవం అనన్య సామాన్యం. కుచేలుని వృత్తాంతము, కుబ్జ చందన పూతల పులకరింత, పేద పూలవాని మాలాధారణము, విదురుని ఆతిథ్య స్వీకరణ మొదలైన ఘట్టాలు మన అంతరంగాలలో కలకాలం గూడు కట్టుకుని వుంటాయి. నిస్వార్థ జీవనాన్ని, ప్రేమ తత్త్వాన్ని ప్రేరేపిస్తుంటాయి. గోపాలురతో సహజీవనం సమ సమానత్వానికి చిహ్నం. తెలిసిగాని, తెలియకగాని అగ్నిని తాకిక కాల్చక మానదు. అదేవిధంగా తెలిసిగాని, తెలియకగాని, ద్వేషంతోగాని, ప్రేమతోగాని చేసే శ్రీకృష్ణ స్మరణ నిస్వార్థమైన ప్రేమామృతాన్ని పంచి ఇస్తుంది. ఎదుటివారు శత్రువువైనా, మిత్రులైనా సమభావనమే. ఇంకా చెప్పాలంటే తనను ద్వేషించిన వారిపైన అనురాగం ఎక్కువ. అందుడైన ధృతరాష్ట్రునికి అపురూపమైన విశ్వరూప సందర్శనభాగ్యాన్ని ఇచ్చాడు. యుగయుగాలుగా నియమ నిష్ఠలతో తపస్సు చేసిన వారికి కూడా అది లభ్యం కాలేదు. కాళీయుని శిరస్సుపై తన పాద ముద్రలు అలంకరించి శాశ్వతంగా సర్ప భయంకరుడైన గరుత్మంతుని భయం లేకుండా చేశాడు. నూరు దూషణలు చేసిన శిశుపాలుని తనలో ఐక్యం చేసుకున్నాడు. ఇనుమును బంగారంగా మార్చే పరుసవేదికి స్వార్థ భావనలుండవు.

శ్రీకృష్ణుడు ప్రకృతి ప్రేమికుడు. పరమాత్మ ప్రకృతిలోనే అంతర్లీనంగా ఉంటాడన్న సందేశము మనకు ఆయన జీవిత వైభవం తెలియచేస్తుంది. ఆయన అలంకార ప్రియుడు. రకరకాల పూవులతో, సుగంధ చందనాలతో అలరారుతూ ఉంటాడు. ఇవన్నీ మనకు ప్రకృతి నుండి లభిస్తాయి. అంటే శ్రీకృష్ణుని అర్చనతో మనం ప్రకృతిని ప్రేమించ వలసినదే. మనం జీవించాలంటే పశు పక్ష్యాదులు ఉండి తీరవలసినదే. వాటి ఫల సంపద మన జీవన చేతుకాలు. పశు పక్ష్యాదులు జీవించాలంటే ప్రకృతి నుంచి లభించే ఆకులు, అలములు, గడ్డి, స్వచ్ఛమైన జలము, కాలుష్య రహిత వాతావరణము అవసరము. ఇదే సందేశాన్ని మనకు గోవర్ధనోద్ధరణము, ఉట్ల సంబరాలు, యుద్ధ సమయంలో అర్జునునికి అస్త్ర ప్రయోగ జాగ్రత్తలు తెలిపే వైనం మొదలైనవి తెలియ చేస్తాయి. అల్లరి చేష్టలతో దుందుడుకు స్వభావముతో ఉండే శ్రీకృష్ణుడు అరువది నాలుగు కళల పరిపూర్ణుడు. అనతి కాలం విద్యాభ్యాసము, సృష్టిని శాసించే అపూర్వ గురు దక్షిణ, శత్రు దుర్భేధ్యమైన ద్వారక నిర్మాణము, కాలయవన సంహారము, అగోచరంగా ద్రౌపదీ మాన రక్షణము, రాయబార రాజనీతి కౌశలము, వేద శాస్త్ర జ్ఞాన భరిత గీతా బోధనము, అర్జునుని రథసారధిగా యుద్ధ నైపుణ్యము మొదలైన ఘట్టాలు శ్రీకృష్ణుని పరిపూర్ణ తత్త్వాన్ని మనకు తెలియచేస్తాయి.

సాగరంలో కలిసే ఉప్పు కణానికి ఎట్లా ఉనికి ఉండదో, అట్లాగే మనం కూడ ఆ శ్రీకృష్ణ ప్రేమ సాగరంలో కలిసి కలకాలం ఆయన హృదయంలో నిలిచిపోవాలి. శ్రీకృష్ణుడు లోకానికి అందించిన సమతత్త్వము, పరోపకార తత్త్వము, సహజీవనము మొదలైనవి మనం అలవరచుకుంటే మన జీవనం నందన వనం అవుతుంది. ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి అందరం భక్తి శ్రద్ధలతో ఆచరించి ఆ పరమాత్మ కరుణకు పాత్రులవుద్దాం. ఆయన కరుణ ఉన్నంత వరకు మనలను ఏ విధమైన చింతలు దరిజేరవు. శ్రీకృష్ణ పరమాత్ముడు సజీవ చైతన్యమూర్తి, నవచేతన విలసిత దివ్యమూర్తి. శ్రీకృష్ణుని లీలలు అగణితములై, భావసంజనితములై, శాశ్వత ముక్తి సోపానములై, జీవుని శివునితో కలిపి అనుష్టానములై, నిర్గుణ నిరాపేక్ష పరంధాముని ఆత్మ దర్శన విబూతులై విలసిల్లును. వేదాలకు వేదమైనవాడు, విధికి కూడా విధియైనవాడు, పరబ్రహ్మ స్వరూపుడు ఆ శ్రీకృష్ణ పరమాత్ముడు. కృష్ణ నామస్మరణ చేస్తే సకల కష్టాలు తొలగిపోతాయి. గలగల నవ్వుల చిన్మయ రూపం గజి బిజి చేష్టల చాతుర్యం సరిసరి నటనల నైపుణ్యం తికమక పలుకుల పాండిత్యం గజిగిజి చింతల తరుణోపాయం తహతహ మనసుల కైవల్యధామం

శ్రీకృష్ణ కరుణా కిరణం !! నిఖిల లోక మణిహారం !!
మురళి ఆటపాటలుండ భోగయోగ చింతలేల
కృష్ణ నామ మంత్రముడ యజ్ఞ యాగ క్రతువులేల
అభయముద్ర అండనుండ గీతసార సాధేనేల
కృష్ణసివ యుద్రలుండ భీతినొంనేల!!

సర్వం శ్రీకృష్ణార్పణమస్తు !!

**డా. దేవులపల్లి పద్మజ**

# చిక్కులు తప్పాలంటే..



ఓ రోజు చలి మరో రోజు వేసవిని తలపించే వేడి. ఈ మార్పులు మనపైనే కాదు కురులపైనా ప్రభావం చూపుతాయి. ఫలితమే గడ్డిలా మారి, వెంట్రుకలు జీవంకోల్పోవడం, అస్తమానం చిక్కులు వగైరా. మరి ఈ ఇబ్బందులన్నీ తొలగాలంటే ఈ ప్యాక్‌లు ప్రయత్నించండి.

**పెరుగు-ఆముదం:** అరకప్పు పెరుగుకు మూడు టేబుల్ స్పూన్ల ఆముదం కలిపి మాడు నుంచి కురుల చివర్ల వరకు పట్టించండి. అరగంటయ్యాక గాఢత తక్కువున్న షాంపూతో తల స్నానం చేస్తే సరి. క్రమంగా మాడు పొడి బారడం, చుండ్రు అదుపులోకి వస్తాయి. శిరోజాలకు కావాల్సిన తేమ అంది మెరుస్తాయి.

**తెల్లసొన :** పట్టుకుచ్చు లాంటి జుట్టు ప్రతి అమ్మాయి కోరికే! కానీ, ఈ వాతావరనానికేమో అది గడ్డిలా మారుతుంది. గుడ్డు తెల్లసొనకు రెండు క్యాప్సూల్స్ విటమిన్ ఇ నూనెను కలిపి తలకు రాసి.షవర్ క్యాప్ పెట్టి అరగంట వదిలేయండి. ఆపై రసాయనాల్లేని షాంపూతో తలస్నానం చేస్తే కురులకు కావాల్సిన పోషణ అంది పట్టుకుచ్చులా మెరుస్తాయి.

**కలబంద:** మాడు నుంచి చివర్ల వరకూ జుట్టుకి కలబంద గుజ్జును పట్టించి ఆరాక గోరువెచ్చని నీటితో కడిగేస్తే సరి. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఇన్‌ఫెక్షన్లను దరిచేరనీయవు. పోషకాలు జుట్టును మెరిసేలా చేస్తూనే చికుల్నీ పడనీయవు.

**నిమ్మతో:** గుడ్డు తెలసొనకి స్పూను ఆముదం, అరచెక్క నిమ్మరసం, స్పూను గ్లిజరిన్ కలిపి తలకు పట్టించండి. ఓ గంటయ్యాక షాంపూతో తలస్నానం చేస్తే చాలు. చిక్కుల్లేని పట్టులాంటి కురులు మీ సొంతం. ❑

# పాలకూర పలావ్



కావలసినవి : పాలకూర - 300 గ్రా, రైస్ - కప్పు, ఉప్పు- తగినంత, చిన్న టిమాటో-1, పల్లీఉ - అరకప్పు (పొడి చేసుకోవాలి), నూనె-సరిపడా, పసుపు- చిటికెడు, నీళ్లు - సరిపడా.

**తయారీ :** ముందుగా పాల కూర ఆకులను కడిగి, ముక్కలుగా తరిగి దోరగా వేగించి పెట్టుకోవాలి. చల్లారాక మిక్సీలో వేసి, టొమాటోతో కలిపి మెత్తగా పేస్ట్‌లా చేసుకోవాలి. తరువాత అన్నం వండి, కడాయిలోకి తీసుకోవాలి. అందులో పాలకూర, టొమాటో పేస్టు, ఉప్పువేసి పొయ్యి మీద ఉడికిస్తూ బాగా కలపాలి. అంతే పాలకూర పలావ్ రెడీ, పల్లీపొడి, కూర లేదా రైతాతో తింటే రుచిగా ఉంటుంది.

# ఎర్ర బియ్యంతో ఎన్నో లాభాలు



మనందరికీ మల్లెపూలను తలపించే తెల్లతెల్లటి అన్నమే ఇష్టం కానీ ఎప్పుడూ కాకున్నా.. వర్షాకాలంలో రెడ్‌రైస్‌తో వండిన అన్నం తినడం శ్రేష్టం అంటున్నారు ఆహార నిపుణులు. అందుకు కారణమూ ఉంది. మామూలు బియ్యంలో కంటే వీటిలో పదింతలు యాంటీ ఆక్సి డెంట్లు ఉంటాయి. కాపర్, ఐరన్, జింక్, సి,బి,ఇ విట మిన్లు విస్తారంగా ఉన్నాయి. అందువల్ల రెడ్ రైస్ అన్నం తింటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వర్షాల వల్ల వచ్చే సాధారణ అనారోగ్యాలు దరిచేరవు. అంతేకాదు. ఈ అన్నంతో రక్తపోటు తగ్గుతుంది. ఎముకలు దృఢంగా ఉంటాయి. ఆర్థరైటిస్, ఆస్టియో పోరాసిస్ లాంటి సమస్యలు తలెత్తవు. జీర్ణప్రక్రియ సజావుగా ఉంటుంది. ఉబకాయం వస్తుందనే బెంగ ఉండదు. బరువు తగ్గ డానికి దోహదం చేస్తుంది గుండె జబ్బులను నిరోధి స్తుంది. ఉబ్బసంతో బాధపడే వారికి ఇది దివ్యౌషదం. ఎర్రబియ్యం తో వండిన అన్నం ఇన్సులిన్ స్థాయిని క్రమబద్ధం చేస్తుంది. అన్నిటినీ మించి ఇందులో ఉన్న ఆంథోసియానిన్ వల్ల చర్మం ముడతలు పడదు. మృదుత్వం, నిగారింపు వస్తాయి. 40 దాటినవారు ఈ అన్నం అలవాటు చేసుకుంటే మంచి పోషకాహారం అందినట్లవుతుంది. ఎర్రబియ్యం కొంచెం దళసరి కనుకవండే ముందు అరగంట నానబెట్టాలి. మామూలు బియ్యం కంటే కొంచెం ఎక్కువ నీళ్ల పోసి ఉడికించాలి. ❑

# అడుగు వేయలేని నొప్పికి..



పిల్లలు పుట్టాక సహజంగానే క్యాల్షియం తగ్గుతుంది. దీనికితోడు వంట గదిలో గంటలకొద్దీ నిల్చొనే పని.. వెరసి 30 దాటగానే కీళ్లనొప్పులు పలకరించేస్తాయి. ఒక్కోసారి అడుగు వేయడమూ కష్టమే. ఇక ఆర్థరైటిస్ వచ్చిందంటే కూర్చోవడం, నిల్చొవడమూ సమస్యే. దూరం చేసుకోవాలా. వీటిని ప్రయత్నించేయండి.

**నడక:** కీళ్లనొప్పులని కదలడానికే చాలామంది ఇష్టపడరు. కానీ అది సమస్యను తీవ్రం చేస్తుందట. రోజూ కొంత సమయం పెట్టుకొని నడవండి. ఇది దీర్ఘకాలంలో కీళ్లను దృఢం చేసి, నడుస్తున్నప్పుడు కలిగే అసౌకర్యాన్నీ దూరం చేస్తుంది.

**సైక్లింగ్..** మెరుగైన రక్తప్రసరణ జరిగేలా చూస్తూనే కాళ్ల కండరాలను దృఢంగా చేస్తుందీ వ్యాయామం. కీళ్లపై ఎక్కువ ఒత్తిడీ పడనీయదు. కండరాలు పట్టినట్లుగా ఉన్నా దీన్ని ప్రయత్నించవచ్చు.

**స్ట్రెంత్ ట్రెయినింగ్..** ఇప్పుడు గుంజీలేంటీ అనుకోకుండా రోజుకు కనీసం పది తీయండి. నెమ్మదిగా అయిదు చొప్పున పెంచుకుంటూ వెళ్లండి. ఆపై రోజుకు 50 తీస్తే చాలు. ఇవి జాయింట్లకు మేలు చేస్తాయి. రెసిస్టెన్స్ బ్యాండ్లని మార్కెట్‌లో దొరుకుతాయి. వాటితో చేసే వ్యాయామాలూ సమస్యను దూరం చేసేవే.

**స్ట్రెచింగ్..** మరీ కఠినమైనవి కాకుండా తేలికైనవి ప్రయత్నిస్తే చాలు. కాళ్లు పట్టేసినట్లు ఉండటం, నడవడానికి అసౌకర్యంగా అనిపించడం వంటి సమస్యలు దూరమవుతాయి. వీటతోపాటు ఒంటి కాలిపై నిల్చొని శరీరాన్ని బ్యాలెన్స్ చేయడం, మునివేళ్ల మీద నడవడం వంటి ప్రయత్నాలు శరీరాన్నే కాదు మనసునీ దృఢంగా మారుస్తాయి. ❑

# జాగ్రత్తలతో మతిమరుపునకు స్వస్తి



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** నా వయస్సు 45 యేళ్ళు. మతి మరుపు సమస్య నన్ను వేధిస్తోంది. చిన్న చిన్న విషయాలు కూడ మరచి పోతుంటాను. ప్రతిరోజు స్టవ్‌పైన పాలు పొంగపెడుతుంటాను. ఒక్కోసారి కూరలు మాడిపోతుంటాయి. మావారు అడిగినవి కూడ మరచి పోతుంటాను. దీనివల్ల అప్పుడప్పుడు ఇద్దరి మధ్య వాదులాటలు తప్పడం లేదు. మాకు ఇద్దరు పిల్లలు. అబ్బాయి బి.టెక్ చదివి ఊర్లోనే చిన్న సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. అమ్మాయి ఎంబిఏ చదువుతున్నది. వారు చెప్పిన విషయాలు కూడ కొన్ని మరచి పోతుంటాను. గత కొద్ది రోజులుగా నాకు ఇష్టమైన సీరియళ్ళ సమయం కూడ మరచిపోతున్నాను. అలాగే చేసే పని మీద ఏకాగ్రత కుదరడం లేదు. అప్పుడప్పుడు పరధ్యానంగా ఉంటున్నాను. నాకు దేనిమీద ఆసక్తి ఉండటం లేదు. నేను 5 అడుగుల నాలుగు అంగుళాల ఎత్తు, 70 కిలోల బరువు ఉన్నాను. రాత్రుల్లో సరిగా నిద్రపట్టడం లేదు. మధ్య మధ్యలో మెలుకు వస్తుంది. తిరిగి నిద్రపోవడానికి అర్థగంట, గంట సమయం పడుతుంది. ఈ మధ్య బరువు తగ్గడం కోసం డైటింగ్ చేస్తున్నాను. ఉదయం పూర్తిగా టిఫిన్ మానేశాను. ఉదయం కాఫీ, పదకొండు గంటల సమయంలో టి మాత్రం తాగుతాను. మావారు బ్యాంకు మేనేజరుగా ఉన్నారు. ప్రక్క జిల్లాలో పనిచేస్తున్నారు. వారానికి ఒకసారి ఇంటికి వస్తారు. ఆసమయంలో కూడ ఆయనకు అన్ని సమకూర్చలేకపోతున్నాను. ఈ వయసులో మతిమరుపు జబ్బు ఏమిటని ఆయన హేళన చేస్తుంటారు. మంచి సైకాలజిస్టును కలిసి కౌన్సెలింగ్ తీసుకోమని అంటున్నారు. ఇదేమీ మానసిక సమస్యకాదని నా అభిప్రాయం కాబట్టి సైకాలజిస్టు లేదాసైకియాట్రిస్టును కలవ వలసిన అవసరం లేదని భావిస్తున్నాను. నేను కూడ డిగ్రీ చదివాను. పత్రికల్లో మానసిక సమస్యలపై వచ్చే వ్యాసాలు చదువుతుంటాను. ఈ పరిస్థితులలో నేను మతిమరుపును పోగొట్టు కునే మార్గం చెప్పండి. అలాగే బరువు తగ్గడానికి తగిన సలహా ఇవ్వండి.

**- ఒక సోదరి , కాకినాడ**



**జవాబు:** అమ్మా మీ సమస్య అర్థమయ్యింది. మీరు భావించినట్టు ఇదేమీ పెద్ద మానసిక సమస్యకాదు. జీవనశైలిలో కొన్ని మార్పులుచేసు కుంటే సరిపోతుంది, సహజంగా మీ వయస్సులో చురుగ్గా ఉండాలి. అయితే మీరు అధిక బరువు, నిద్రలేమి వల్ల మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అర్థమవుతున్నది. దీనివల్ల ఉత్సాహం తగ్గి పరధ్యానం ఆవహిస్తోందని భావించాలి. బరువు తగ్గడం కోసం మీరు ఉదయం పూట టిఫిన్ చేయడం మానేశాన్నారు. దీనివల్ల కూడ మతిమరుపు వచ్చే అవకాశాలు ఉన్నాయి. సహజంగా వృద్ధాప్యంలో అల్జీమర్స్, డిమెన్షియా అన్న రుగ్మతల వల్ల మతిమరుపు వస్తుంటుంది. అలాగే మెదడులో ట్యూమర్ ఉండటం బైపోలార్ డిజార్డర్, డిప్రెషన్ లాంటి రుగ్మతల వల్ల కూడ మతి మరుపు సమస్య ఉత్పన్నం అవుతుంది. అలాగే త్రాగుడు, మత్తుమందులు, మాదక ద్రవ్యాల వల్ల కూడ మతిమరుపు తలెత్తుతుంది. తలకు తీవ్రమైన దెబ్బలు తగిలి గాయాలు అయినా సమస్య రావచ్చు. అయితే మీ సమస్య చాల చిన్నదని నా భావన. మీరు ఎక్కువ ఒంటరితనం అనుభవిస్తుండవచ్చు. అభిరుచులు, సరదాలకు దూరంగా ఇంటికే పరిమితం అవుతుండవచ్చు. తెలియని నిరాశ, నిస్పృహ వెంటాడు తుండవచ్చు. సరైన లక్ష్యాలు లేక ఇంటిపని వంట పనికే పరిమితం అయి ఉండవచ్చు. ఇవన్నీ నా అంచనాలు మాత్రమే. ఏది ఏమైనా మానసిక ఒత్తిడి, నిద్రలేమి, అధిక బరువు మీ మతిమరుపుకు ప్రధాన కారణాలు అనడంలో సందేహం లేదు. అలాగే ఉదయం టిఫిన్ మానేయడం వల్ల మెదడుకు తగిన పోషకాలు అందక చురుకుదనం తగ్గిపోతుంది. నిద్రలేమి వల్ల ప్రతికూల రసాయనాలు ఎక్కువ ఉత్పత్తి అవు తాయి. దీనివల్ల ఒత్తిడి పెరిగి నిరాశ నిస్పృహలు ఆవహిస్తాయి. దీంతో పర ధ్యానం తలెత్తుతుంది. అలాగే నిర్లక్ష్యం వల్ల కూడ మరచి పోతుంటారు. కొన్ని సందర్భాలలో భయం, ఆందోళన కూడ మతిమరుపుకు కారణం కావచ్చు. ఇప్పటి వరకు మనం చెప్పుకున్నవన్నీ తాత్కాలిక మతిమరుపుకు కారణాలు మాత్రమే. ఈ సమస్య కొన్ని జాగ్రత్తలు పాటిస్తే తగ్గిపోతుంది. వృద్ధాప్యంలో వచ్చే అల్జీమర్స్, డిమెన్షియా లాంటి రుగ్మతలకు నిపుణుల ద్వారా చికిత్స చేయించాలి. ఇక మీ సమస్య తగ్గడానికి కొన్ని సూచనలు పాటించండి. బరువు తగ్గడం కోసం డైటింగ్ మాని వ్యాయామాల మీద దృష్టి పెట్టండి. ఉదయం ఎట్టి పరిస్థితులలోను తినడం మానకండి. మితమైన సమతుల ఆహారం తీసు కోండి. రోజు ఉదయం సాయంత్రం చిన్న వ్యాయామాలు వాకింగ్, యోగ లాంటివి సాధన చేయండి. దీనివల్ల బరువు తగడమే కాకుండా నిద్ర బాగా పట్టి శరీరం, మెదడు ఉత్సాహం, చరుకుదనం పొందుతాయి. నిద్ర బాగా పట్టడానికి అనువైన వాతావరణం నిర్మాణం చేసుకోండి. సాయంత్రం టీ, కాఫీలు తగ్గించడం ఆందోళన కలిగించే టి.వి కార్యక్రమాలు చూడకుండా ఉండటం మంచిది. అలాగే పడక గదిని అనువుగా మార్చుకోండి. దీనితో పాటు స్నేహసంబంధాలు, అభిరుచులు పెంచుకుంటే మనసు తేలికపడుతుంది. ఉత్సాహం వెల్లివిరుస్తుంది. ఉదయం నిద్రలేవగానే కాలకృత్యాలు తీర్చుకున్న తరువాత చిన్నపాటి వ్యాయామాలు చేసి, పది పదిహేను నిమిషాలు ధ్యానం చేయండి. ధ్యాన సమయంలో రోజువారీ కార్యక్రమాలను ఒకసారి తలచుకుని ముద్రించుకోండి. ఒక వేళ ఏదైనా మరచిపోతే కొద్దిగా నీళ్ళు తాగి, దీర్ఘంగా శ్వాస తీసుకోండి. అలాగే ఎక్కడ తీసిన వస్తువు అక్కడ పెట్టడం, సమయపాలన అలవర్చుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. ❑

వృధ



# వన్డే కప్‌కు ఎంపికకాలేని కీ ప్లేయర్లు!

**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్‌కు కీలక సీనియర్‌ప్లేయర్లను విస్మరించడంపై బిసిసిఐ సెలక్షన్ కమిటీపట్ల నెట్టింట ట్రోలింగ్ పెరిగిపోయింది.ఎంతోమంది ఆశించినా కేవలం 15 మందికే జట్టులోస్థానం లభించింది కొందరు చివరినిమిషంలో చేజార్చుకున్నారు. తుదిజట్టులో చోటసంపాదించలేకపోయారు. అలా ఛాన్స్ మిస్ అయిన వారు ముగ్గురు కీలక ప్లేయర్లే. గాయంనుంచి కోలుకున్న యంగ్‌పేసర్ ఐర్లాండ్‌పై రాణించాడు. ఇప్పటివరకూ ప్రసిద్‌కృష్ణ 14 వన్డేలు ఆడాడు. వీటిలో 25 వికెట్లు తీసాడు. గాయం కారణంగా ఏడాదిపాటు జట్టుకు దూరం అయ్యాడు. ఇక సంజూశాంసన్‌పరిస్థితి మరింత విచారకరం. ఛాన్స్ వచ్చినా నిలకడలేని ప్లేయర్ అని ముద్రవేసారు. వన్డేఫార్మాట్‌లో 60కిపైగా సగటుతో బ్యాటింగ్‌చేసి టీమ్‌లో కీలకంగా మారాడు.

వరల్డ్‌కప్‌లోమాత్రం వికెట్‌కీపర్‌బ్యాటర్ పొజిషన్ సొంతంచేసుకోలేకపోయాడు. కానీ గాయంనుంచి ఇటీవలే రికవరీ అయిన రాహుల్‌వైపు సెలక్టర్లు మొగ్గుచూపించారు. దీనివల్ల సంజూ మరోసారి ఛాన్స్ మిస్ అయ్యాడు. ఇకయుజ్వేంద్రచాహల్‌పరిస్థితికూడా అంతే. వన్డే టీమ్‌కు చాలాకాలంగా దూరంగా ఉన్న ఆటగాళ్లలో చాహల్ ఒకడు. ఈ లెగ్‌స్పిన్నర్‌కు విండీస్‌టూర్‌లోకూడా వన్డేలు ఆడే ఛాన్స్ రాలేదు. ఈ క్రమంలోనే వరల్డ్‌కప్ టీమ్‌లో స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్‌ను ఎంపికచేసారు. ఆతికి సహకారంగా జడేజా, అక్షర్‌పటేల్‌రూపంలో ఆల్‌రౌండర్లను ఎంపికచేసారు. ఆసియాకప్‌లోకూడా చాహల్‌కు ఛాన్స్‌రాలేదు. మెగా టోర్నీలో ఎంపికవుతారని భావించినా సాధ్యంకాలేదు.

# లొంగిపోయిన ఆఫ్‌స్పిన్నర్ సచిత్ర సేనానాయకే



**కొలంబో:** క్రికెట్‌లో మ్యాచ్ ఫిక్సింగ్‌కేసులో మాజీ దిగ్గజం శ్రీలంక ఆఫ్ స్పిన్నర్ సచిత్ర సేనానాయకే లొంగిపోయాడు. ఎలంక తరపున అద్భుతంగా రాణించిన ఆతడు 2020లో లంక ప్రీమియర్‌లీగ్‌లో మ్యాచ్‌ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. దుబాయ్‌నుంచి పలువురు క్రికెటర్లకు ఫోన్లుచేసిన సేననాయకే వారిని ప్రలోభ పెట్టేందుకు యత్నించినట్లు ఆరోపణలువచ్చాయి. శ్రీలంక క్రీడాశాఖకు చెందిన ప్రత్యేక దర్యాప్తుయూనిట్ విచారణచేసింది. ఈక్రమంలో తాజాగా ఈ యూనిట్‌ముందుసేననాయకే లొంగిపోయాడు. ఈ ఏడాది ఆగస్టులో సేననాయకేపై కొలంబో చీఫ్‌మేజిస్ట్రేట్‌కోర్టు ట్రావెల్‌బ్యాన్‌కూడా వేసదింది. సేననాయకేపై క్రిమినల్ విచారణ ప్రారంభించాలని అటార్నిజనరల్ కోరారు. అప్పుడే కొలంబోకోర్టు సేనానాయకేపై ట్రావెల్‌బాన్ విధించింది,తనపై వచ్చిన ఆరోపణలు నాయకే ఖండించాడు. ఇవన్నీ తనతోపాటు తన కుటుంబం పరువు తీయడానికి ఎవరో సృష్టించిన వదంతులని కొట్టిపారేసాడు. 38 ఏళ్ల మాజీ క్రికెటర్ తన అంతర్జాతీయ కెరీర్‌లో శ్రీలంక తరపున ఒక టెస్టు 49 వన్డేలు 24 టి20 మ్యాచ్‌లు ఆడాడు. 2012 నుంచి 2016వరకూ క్రికెట్ ఆడాడు. బంతిపైమంచి కంట్రోల్‌చూపించడంతో సేనానాయకే దిట్ట. క్యారమ్‌బాల్స్‌వేయడం ఆతనికి వెన్నతోపెట్టిన విద్యగా చెపుతారు. ఇపుడు మ్యాచ్‌ఫిక్సింగ్ ఆరోపణలు రావడంతో ఆయన ఫ్యాన్స్, సన్నిహితులు ఆతడి కెరీర్ మసకబారుతున్నదని ఆందోళన చెందుతున్నారు.

# వన్డేర్యాంకింగ్స్‌లో గిల్, కిషన్ భేష్

ఆట



**దుబాయి:** ఐసిసి బుధవారం ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో భారత యువ ఆటగాళ్లు శుభ్‌మన్‌గిల్, ఇషాన్‌కిషన్‌లు తమ స్థానాలు మెరుగుపరుచుకున్నారు. ఆసియాకప్‌లోభాగంగా నేపాల్‌తోజరిగిన మ్యాచ్‌లో 67 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచిన శుభ్‌మన్‌గిల్ కెరీర్‌లో అత్యుత్తమ రేటింగ్ పాయింట్లను సాధించాడు. ఆతడు 750 పాయింట్లతోమూడోస్థానంలో నిలిచాడు. వన్డేల్లో ఇప్పటివరకూ గిల్‌కిదే అత్యుత్తమ ర్యాంకు. ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 82 పరుగులతో సత్తాచాటిన ఇషాన్‌కిషన్ ఏకంగా 12స్థానాలు మెరుగుపరుచుకుని కెరీర్‌లో బెస్ట్‌ర్యాంకు సాధించాడు. ప్రస్తుతం ఆతడు 624 రేటింగ్ పాయింట్లతో 12వ స్థానంలో నిలిచాడుజ. మరోవైపు నేపాల్‌పై భారీ శతకం 151 బాదిన పాకిస్థాన్‌కెప్టెన్ బాబర్ అజమ్ 882 పాయింట్లతో మొదటిస్థానంలో ఉన్నాడు. దక్షిణాఫ్రికా బ్యాటర్ వాండర్ డస్సెన్ రెండోస్థానంలో నిలిచాడు. భారత యువ ఆటగాడు శుభ్‌మన్‌గిల్‌నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో 67 పరుగులతో అజేయంగా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ ఇన్నింగ్స్‌తో ఆతడు వన్డేక్రికెట్‌లో కొత్తరికార్డును సాధించాడు. వన్డేల్లో అత్యంత వేగంగా 1500 పరుగుల మైలురాయిని అందుకున్న ఆటగాడిగా నిలిచాడు. గిల్ ఇప్పటివరకూ 29 ఇన్నింగ్స్ ఆడి 1514 పరుగులుచేసాడు. ఇందులో ఒక డబుల్‌సెంచరీ, మూడు సెంచరీలు ఏడు అర్ధశతకాలున్నాయి. అంతకుముందు వేగంగా 1500పరుగులు చేసిన రికార్డు దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు ఆషీమ్ ఆమ్లా పేరిట ఉంది. ఆమ్లా 30 మ్యాచ్‌ల్లో 1500 పరుగులుచేసాడు. తాజాగా ఆ రికార్డును గిల్‌బ్రేక్‌చేసాడు.

# వన్డే ప్రపంచకప్‌కు ఆసీస్ జట్టు ఇదే!



**సిడ్నీ:** నాలుగు వారాల్లోప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక వన్డే వరల్డ్‌కప్‌కోసం ఆస్ట్రేలియా జట్టును బోర్డుప్రకటించింది. టోర్నీకోసం 15 మంది సభ్యులతోకూడిన టీమ్‌నుప్రకటించింది. గతంలో ఎంపికచేసిన 18 మందితోకూడిన ప్రాథమిక జట్టునుంచి ఆసీస్‌ముగ్గురిని తప్పించింది. ప్రాథమిక జట్టులో ఉన్న భారత సంతతి స్పిన్నర్ తన్వీర్ సంగా,యువ ఆల్‌రౌండర్ ఆర్డోన్ హార్డీలను ఇపుడు ఎంపికచేయలేదు. అంతేకాకుండా యువపేసర్‌నాథన్ ఎల్లిస్‌కు సైతం నిరాశకలిగింది. అనుభవానికే పెద్దపీటవేసిన ఆసీస్‌బోర్డు వరల్డ్‌కప్‌కోసం సీనియర్లనే ఎంపికచేసింద.ఇరైట్ ఆర్మ్ పేసర్‌స ఈన్ అబ్బాట్‌మాత్రం చోటు కల్పించింది. అంతేకాకుండా ప్రాథమిక జట్టులో చోటుసంప్ఆదించలేని స్టార్ బ్యాటర్ మార్నస్ లబుషేన్‌కి 15 మంది జట్టులోనూ స్థానంలేదు. అలెక్స్ క్యారీ ప్రధాన వికెట్‌కీపర్‌గా జట్టులో చోటుసాధించాడు. జోష్ ఇంగ్లీష్ రెండో వికెట్‌కీపర్‌గా వస్తున్నాడు. కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ సహా పలువురు కీలకాటగాళ్లు ఫిట్‌నెస్‌సమస్యలతో ఇబ్బందిపడటంతో జట్టును కలవరపెడుతోంది. ఆసీస్ చీఫ్ సెలక్టర్ జార్జ్ బెయిలీ మాత్రం ఆటగాళ్ల ఫిట్‌నెస్‌పై ధీమా వ్యక్తంచేసాడు. స్టీవ్ స్మిత్ ప్యాట్‌కమిన్స్ గ్లెన్ మ్యాక్స్‌వెల్, మిచెల్ స్టార్క్‌లు వన్డే వరల్డ్‌కప్‌నాటికిపూర్తి ఫిట్‌నెస్ సాధిస్తారని చీఫ్ సెలక్టర్ ప్రకటించారు. ఇక వన్డే వరల్డ్‌కప్ ముందు ఆసీస్‌క్రికెట్‌జట్టు 8 వన్డేలు ఆడనుంది. దక్షిణాఫ్రికాతో ఐదు వన్డేలు భారత్‌తో మూడు మ్యాచ్‌ల్లో తలపడనుంది. ఈనెల 22నుంచి భారత్ ఆస్ట్రేలియా మధ్య సిరీస్‌ప్రారంభం కానుంది. వన్డే వరల్డ్‌కప్‌కు ముందు కీలక జట్లతో వన్డేలు ఆడటం తమ జట్టుకు లాభిస్తుందని జార్జి బెయిలీ అన్నాడు. తమకు సరైన మ్యాచ్‌ప్రాక్టీసు లభిస్తుందని అనానడు. వన్డే వరల్డ్‌కప్ అక్టోబరు ఐదున ప్రారంభం కానుండగా ఆసీస్ తన తొలిమ్యాచ్‌లో అక్టోబరు 8నభారత్‌తో తలపడనుంది. జట్టులో కెప్టెన్‌గా ప్యాట్‌కమిన్స్ అలెక్స్ క్యారీ వికెట్‌కీపర్ సీన్ అబ్బాట్, ఆస్టన్ ఆగర్, కామెరూన్‌గ్రీన్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లీష్, మిచెల్‌మార్ష్, గ్రెన్‌మ్యాక్స్‌వెల్, స్టీవ్‌స్మిత్ మిచెల్‌స్టార్క్, మార్కస్ స్టొయినిస్, డేవిడ్ వార్నర్, ఆడమ్ జంపాలున్నారు.

# టీమ్ సెలక్షన్‌పై ప్రతి ఒక్కడూ మాట్లాడేవాడే!

## మాజీ చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కేప్రసాద్

**న్యూఢిల్లీ:** వన్డే ప్రపంచకప్ 2023 అనగానే ప్రతి ఒక్కడూ సెలక్టర్ అయిపోతాడని క్రికెట్‌పై అక్షరజ్ఞానంలేని వాడు కూడా జట్టు ఎంపికపై మాట్లాడతాడని మాజీ చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కేప్రసాద్ అన్నాడు. వన్డేప్రపంచకప్ బరిలోకి దిగే భారత జట్టునుప్రకటించేముందు అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో ఎమ్మెస్కే ఇష్టాగోష్టిలో ఈవ్యాఖ్యలుచేసాడు. బయటి వ్యక్తులు జట్టుగురించి ఎంత తక్కువ మాట్లాడితే అంతమంచిదని అన్నాడు. జట్టుగురించి ఏంమాట్లాడినా ఎవరూ పట్టించుకోరన్నాడు. ప్రపంచకప్‌కోసం ఏడాదిగాప్రణాళికలుచేస్తున్న టీమిండియా హెడ్‌కోచ్, కెప్టెన్, సెలక్టర్లకన్నా బయటివారికి ఏంతెలుస్తుందని అన్నాడు. టీమిండియా మేనేజ్‌మెంట్‌తోపాటు సెలక్టర్లతంతా ఏకాభిప్రాయానికి వచ్చినతర్వాతనే జట్టునుప్రకటిస్తారని ఎవరి వ్యక్తిగత అజెండాలు పనిచేయవని అన్నాడు. వన్డేప్రపంచకప్‌కుఎమ్మెస్కేప్రసాద్ నాయకత్వంలోని సెలక్షన్ కమిటీనే భారత్ జట్టునుప్రకటించింది. చివరినిమిషంలో అంబటిరాయుడిని కాదని ఆల్‌రౌండర్ విజయశంకర్‌ను ఎంపికచేసారు. 2019లో జరిగిన ఎంపికలో అంబటిరాయుడు కూడా ఘాటుగా స్పందించడం అప్పట్లో వివాదానికి దారితీసింది. ఈక్రమంలోనే ఎమ్మెస్కే టీమ్‌పై మాట్లాడేవారికి ఘాటుగా చురకలువేసాడు. వన్డే జట్టులోకి అశ్విన్‌ను తీసుకుంటే కొంత కలిసివస్తుందన్నాడు. కానీ అజిత్ అగార్కర్ సార్థ్యంలోని సెలక్షన్‌కమిటీ ఆసియాకప్ జట్టునే కొనసాగించింది. అదనంగా ఉన్న తిలక్‌వర్మ, ప్రసిద్‌కృష్ణలను పక్కనపెట్టి 15 మంది సభ్యులతోకూడిన జట్టు వివరాలను కెప్టెన్ రోహిత్‌తోకలిసి అగార్కర్ ప్రకటించాడు.

# సెమీస్‌కు చేరిన కోకోగాఫ్



**న్యూయార్క్:** యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ మహిళల సింగిల్స్ విభాగంలో అమెరికా టీనేజిస్టార్ ఆరోసీడ్ కోకోగాఫ్ తొలిసారి సెమీఫైనల్‌లోకి దూసుకువెళ్లింది. ముందురోజు జరిగిన తొలిక్వార్టర్‌ఫైనల్‌లోక ఓకోగాఫ్ 67 నిమిషాల్లో 6-0,6-2తో 20వ సీడ్ లాత్వియాకు చెందిన ఓస్టాపెంకోపై గెలిచింది. ప్రీక్వార్టర్‌ఫైనల్‌లో డిఫెండింగ్‌ఛాంపియన్ స్వియాటెక్‌ను బోల్తాకొట్టించిన 2017 ఫ్రెంచ్ ఓపెన్ ఛాంపియన్ ఒస్టాపెంకో క్వార్టర్‌ఫైనల్‌లో మాత్రంచేతులెత్తేసింది. గాఫ్ నాలుగు ఏస్‌లు సంధించడంతోపాటుప్రత్యర్థి సర్వీస్‌ను ఆరుసార్లు బ్రేక్‌చేసింది. ఒస్టాపెంకో 36 తప్పిదాలుకూడాచేసింది. మరో క్వార్టర్‌ఫైనల్‌లో కరోలినా ముకోవా, సిరెస్టియా మట్టికరిపించి తొలిసారి సెమీస్‌లోకి ప్రవేశించింది. పురుషుల సింగిల్స్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అల్కరాజ్ 12వ సీడ్ జ్వెరెవ్‌లు క్వార్టర్‌ఫైనల్‌లోకి ప్రవేశించారు.

వాణిజ్యం

# బ్రిటన్‌కు మేలు చేస్తేనే వాణిజ్య ఒప్పందం: ప్రధాని

**లండన్, సెప్టెంబరు 6:** భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ కీలక వ్యాఖ్యలు చేశారు. మొత్తం యునైటెడ్ కింగ్‌డమ్‌కు మేలు చేసేదైతేనే ఒప్పందానికి అంగీకరిస్తామని కేబినెట్ సమావేశంలో తెలిపారు. భారత్‌లో ఈ నెల 9వ, 10వ తేదీల్లో జరగనున్న జీ20 శిఖరాగ్ర సదస్సుకు సునాక్ రానున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ప్రధాని హోదాలో ఆయన భారత్‌కు రావడం ఇదే తొలిసారి. వాణిజ్య ఒప్పందంపై భారత్‌తో చర్చలు కొనసాగుతున్నాయని కేబినెట్‌కు సునాక్ వివరించారు. ఇప్పటికే 12 దఫాలు చర్చలు జరిగినట్లు తెలిపారు. బ్రిటన్‌కు భారత్ విడదీయలేని భాగస్వామి అని అన్నారు. ఆర్థిక సవాళ్లతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్య దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించేందుకు భారత్ పాత్ర చాలా కీలకమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భారత్‌తో అన్ని రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపర్చుకోవాల్సిన అవసరంఉందన్నారు. అయితే యావత్ యూకేకు మేలు చేసే వాణిజ్య ఒప్పందానికి మాత్రమే తాము అంగీకరిస్తామని స్పష్టం చేశారు. యూకే బిజినెస్, ట్రేడ్ సెక్రటరీ కెమీ బడెనోచ్ ఇటీవలే భారత పర్యటన ముగించుకొని బ్రిటన్‌కు వెళ్లారు. ఇక్కడ ఆమె భారత వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో చర్చలు జరిపారు. వాటి విశేషాలు ఆమె తాజాగా సునాక్ సమక్షంలో అక్కడి కేబినెట్‌కు వివరించారు. భారత్ ఇప్పటికే బ్రిటన్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అని తెలిపారు. ఇరు దేశాల మధ్య యేటా 36 బిలియన్ జిబిపిలు విలువ చేసే వ్యాపార సంబంధాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. భారత్‌తో వాణిజ్య, రక్షణ, సాంకేతిక రంగంలో సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని సునాక్ అభిప్రాయపడ్డారు. ఇది రానున్న దశాబ్దాల్లో బ్రిటన్ ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు.



# ద్రవ్యోల్బణ కట్టడి ప్రధాన లక్ష్యం ఆర్‌బిఐ గవర్నర్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో ప్రపంచ దేశాలు నేలచూపులు చూస్తున్న వేల, ఇండియా మాత్రం అభివృద్ధిలో దూసుకుపోతోంది. ఏకంగా 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ హోదా నుంచి మూడవ స్థానానికి ఎదిగేందుకు ప్రయత్నిస్తోంది. అయితే ఇందుకు ఆటంకం కలిగిస్తున్న ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొనేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ తెలిపారు. ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ (డిఎస్ఇ) డైమండ్ జూబ్లీ కార్యక్రమంలో దాస్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా 'ఆర్ట్ ఆఫ్ మానిటరీ పాలసీ మేకింగ్: ది ఇండియన్ కాంటెక్స్ట్' మీద మాట్లాడారు. కొవిడ్ మహమ్మారి, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వెరసి ద్రవ్య విధాన నిర్వహణలో సవాళ్లను



లేవనెత్తాయని అభిప్రాయపడ్డారు. తద్వారా సరఫరా గొలుసులో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు ఎదుర్కొనేందుకు ఆర్‌బిఐ సిద్ధంగా ఉందన్నారు. జూన్‌లో 4.81 శాతం ఉన్న కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సిపిఐ) ద్రవ్యోల్బణం జులై 15లో నెలల గరిష్ట స్థాయి 7.44ని తాకడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. కూరగాయలు, తృణధాన్యాలు, పప్పులు, సుగంధ ద్రవ్యాలు, పాల ఉత్పత్తుల ధరలు పెరుగుదల ఇందుకు కారణమన్నారు. సెప్టెంబరు 2022 నుంచి తరచుగా ఈ తరహా ఇబ్బందులు ఎదురవుతున్నట్లు వెల్లడించారు. దీనిని ఎదుర్కొనేందుకు తాము అప్రమత్తంగా ఉన్నట్లు చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి తగ్గించడంపై సెంట్రల్ బ్యాంకు దృఢంగా దృష్టిసారించిందని రిజర్వ్‌బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. గతాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవడం సమస్యలకు దారితీస్తుందన్నారు. ద్రవ్యవిధానం ఎప్పుడూ ముందుచూపుతో ఉండాలని అభిప్రాయపడ్డారు. మానిటరీ పాలసీ నిర్వహణలో ఇలాంటి స్పీడ్ బ్రేకర్లకు సరైన సమయంలో స్పందించకపోతే ప్రమాదం జరుగుతుందన్నారు.

# ఫ్లిప్‌కార్ట్‌లో లక్ష మంది నియామకాలు

**ముంబై, సెప్టెంబరు 6:** దేశవ్యాప్తంగా పండుగల సీజన్ ప్రారంభమైంది. ఈ సమయంలో 'బిగ్ బిలియన్ డేస్' సహా పలు ఆఫర్ సేల్స్‌ను ఫ్లిప్ కార్ట్ నిర్వహిస్తూ ఉంటుంది. ఇందుకోసం పెద్ద మొత్తంలో సిబ్బంది అవసరం ఏర్పడుతుంది. దీనిని అధిగమించేందుకు భారీగా సీజనల్ ఉద్యోగాలను సృష్టించాలని ఫ్లిప్‌కార్ట్ చూస్తోంది. సీజనల్ ఉద్యోగాల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఫ్లిప్‌కార్ట్ భావిస్తోంది.



స్థానికంగా పనిచేసే డెలివరీ భాగస్వాములను ఎక్కువగా తీసుకోవాలని చూస్తోంది. మహిళలతో పాటు వికలాంగులు కూడా ఈ డ్రైవ్‌లో ఉపాధి పొందుతారని, తద్వారా వారిలోని ప్రతిభను కూడా సరఫరా గొలుసులో ఉపయోగించు కోనున్నట్లు కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ఫ్లిప్‌కార్ట్‌కు చెందిన ఫుల్‌ఫిల్ మెంట్ సెంటర్, సార్టేషన్ సెంటర్లు, డెలివరీ హాబ్‌లలో ఈ లక్ష మందికి ఉద్యోగాలు కల్పించనుంది. బిగ్ బిలియన్ డేస్ ద్వారా మిలియన్ల కొద్దీ కొత్త కస్టమర్లు ఇ-కామర్స్ సేవలను చాలా తేలికగా పొందగలిగినట్లు కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ హేమంత్ బద్రీ నిర్వహించనున్నట్లు చెప్పారు.

# యుపిఐ ఎటిఎం వచ్చేస్తోంది!

**ముంబై, సెప్టెంబరు 6:** ఇంటర్నెట్ విస్తృతి పెరిగి టెక్నాలజీ అందరికీ అందుబాటులోకి వచ్చిన తర్వాత కొత్త కొత్త ఆవిష్కరణలు వస్తున్నాయి. ముఖ్యంగా ప్రజలకు ఉపయోగపడే స్టార్టప్స్ వెలుగుచూస్తున్నాయి. కరోనా తర్వాత భారత్‌లో యుపిఐ సేవలు గణనీయంగా పెరిగాయి. దాంతో బ్యాంకింగ్ సేవలు జనాలకు సులభతరం అయ్యాయి. ఎటిఎంలలో కూడా కార్డ్‌లెస్ సేవలు వచ్చాయి. ఇందులో మరో ముందడుగుగా యుపిఐతో ఏటిఎంలో నగదు విత్‌డ్రా చేసుకునే సౌలభ్యం అందుబాటులోకి రానుంది. ఈ ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించిన ఎటిఎంను ముంబైలో జరుగుతున్న గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో ప్రదర్శనకు ఉంచారు. ఈ ఎటిఎం డిస్‌ప్లేలో 100, 500, 1000, 2000, 5000 వేలు విత్‌డ్రా చేసుకునే ఆప్షన్ కనిపిస్తుంది. వేరే అమౌంట్ కావాలంటే మరో ఆప్షన్ కూడా ఇచ్చారు. మనకు ఎంత నగదు కావాలో దానిపై టచ్ చేస్తే డిస్‌ప్లేపై క్యూఆర్ కోడ్ వస్తుంది. మన ఫోన్‌లోని ఏదైనా యుపిఐ యాప్‌లోని స్కానర్‌ను ఓపెన్ చేసి ఆ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి పిన్ నంబర్ ఎంటర్ చేయగానే ఎటిఎం నుంచి డబ్బు వస్తుంది. ఎలాంటి ఎటిఎం కార్డు అవసరం లేకుండా ఖాతా నుంచి నగదు విత్‌డ్రా చేసుకునే ఈ సౌకర్యం త్వరలోనే పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.



# పెరగనున్న చక్కెర ధరలు!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** దేశంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా చక్కెర ధరలు పెరగడం ప్రారంభించాయి. ఈ క్రమంలో ఆరేళ్ల గరిష్టానికి వాటి ధరలు చేరుకున్నాయి. ప్రస్తుతం దేశంలో పండుగల సీజన్ ప్రారంభమవడంతో సాధారణం కంటే అధికంగా డిమాండ్ ఉంటుంది. అయితే పెరగనున్న డిమాండ్‌కు అనుగుణంగా ప్రభుత్వం ఇప్పటికే నిల్వలను నిర్వహిస్తోంది. ద్రవ్యోల్బణం, తగ్గిన ఉత్పత్తి వంటి కారణాలతో ఇప్పటికే భారత్ బియ్యం, గోధుమలు, ఉల్లి వంటి పంటల ఎగుమతిని నిరుత్సాహపరుస్తోంది. ఇందుకోసం అధిక ఎగుమతి సుంకాలను విధిస్తోంది. ఈ జాబితాలో ప్రస్తుతం చక్కెర సైతం చేరిపోతోంది. అక్టోబరు 1 నుంచి మొదలుకానున్న కొత్త పంట సీజన్‌లో చక్కెర ఎగుమతుల పై ఆంక్షలు విధించి, లిమిట్ తగ్గించే యోచనలో కేంద్రం ఉంది. దేశంలోని 90శాతం ఉత్పత్తైన చక్కెర వాణిజ్య ఆహార ఉత్పత్తులకు వెళుతుండగా, 10 శాతంకంటే తక్కువ గృహ వినియోగానికి వెళుతోంది. ఇలాంటి తరుణంలో ధరల కట్టడికి కేంద్ర ప్రభుత్వం చక్కెరపై స్టాక్ పరిమితి విధించడాన్ని పరిశీలిస్తోంది. తద్వారా అక్రమ నిల్వలను అడ్డుకుని మార్కెట్లో కృత్రిమ ధరల పెరుగుదలను అడ్డుకోవాలని చూస్తోంది.

# రోజంతా నష్టాలు..చివర్లో లాభాలు

**ముంబై, సెప్టెంబరు 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిసాయి. రోజంతా తీవ్ర ఒడుదుడుకుల మధ్య చలించిన మార్కెట్లు, చివర్లో కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లోకి మళ్లాయి. ఉదయం ఊగిసలాట మధ్య ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం పూర్తిగా నష్టాల్లోకి జారుకొని ఇంట్రాడే కనిష్టాలను నమోదుచేశాయి. చివరికి సెన్సెక్స్ 100.26 పాయింట్లు పుంజుకొని 65,880.52 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ



కూడా 36.15 పాయింట్లు లాభపడి 19,611.05 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.15 వద్ద నిలిచింది. భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టైటాన్ కంపెనీ, ఐటిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, నెస్లే ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి, ఐసిఐసిఐ బ్యాంకు, మారుతి సుజుకి, విప్రో, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్ వంటి షేర్లు క్షీణించాయి.

# చిన్న మొత్తంలో పెద్ద షేర్లలో వాటా..

**ముంబై, సెప్టెంబరు 6:** చిన్న రిటైల్ పెట్టుబడిదారులకు కూడా అధిక స్టాక్ ధర కలిగిన కంపెనీల్లో వాటాలు కొనాలని ఉంటుంది. అయితే వారి దగ్గర ఉండే మొత్తం కనీసం కొన్ని సార్లు ఒక్క షేరు కొనుగోలు చేసేందుకు కూడా సరిపోదు. దీనికి పరిష్కారం చూపాలని సెబి యోచిస్తోంది. భారతదేశంలో షేర్ల పాక్షిక యాజమాన్యాన్ని ప్రవేశపెట్టడానికి సెబి ఆసక్తిగా ఉంది. ఈ పద్ధతి ఇప్పటికే అమెరికా మార్కెట్లలో అనుమతించబడుతోంది. చాలా మంది భారతీయ పెట్టుబడి దారులు ఆపిల్, మెటా, ఆల్ఫాబెట్ వంటి ప్రముఖ కంపెనీల షేర్లలో పాక్షిక వాటాలను కొనుగోలు చేశారు. అయితే ఇలాంటి కాన్సెప్ట్ అమలు చేయాలంటే అందుకు సెబి చట్టాలు, కంపెనీల చట్టాల్లో మార్పులు అవసరమని తెలుస్తోంది. ఉదాహరణకు ప్రఖ్యాత టైర్ల తయారీ సంస్థ ఎంఆర్‌ఎఫ్ షేర్ ధర 1.09 లక్షల రూపాయలుగా ఉంది. ఒక చిన్న పెట్టుబడిదారుడు లక్షకు పైగా పెట్టుబడితో ఒక్కో షేరును కొనలేరు. ఇందులో కొంత నిర్దిష్ట భాగాన్ని కొనుగోలు చేయడం ద్వారా పాక్షికంగా యాజమాన్యం పొందేందుకు వెసులుబాటు కలుగుతుంది. దేశంలో 20వేల రూపాయల కంటే ఎక్కువ ధర కలిగిన కంపెనీలను గమనిస్తే, పేజ్ ఇండస్ట్రీస్ 39,612 రూపాయలు, హనీవెల్ ఆటోమేషన్ ఇండియా



39,308 రూపాయలు, శ్రీ సిమెంట్ 25,681 రూపాయలు, అబాట్ ఇండియా రూ.22,800, నెస్లే ఇండియా రూ.21,922గా ఉన్నాయి. ఇలాంటి ఖరీదైన షేర్లు భారత మార్కెట్లలో అనేకం ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.